# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-09-2025 సంపుటి -3 సెప్టెంబర్ (విజయ దశమి ) సంచిక-7 రూ.25/-

దసరా & దీపావళి

కథలు ,కవితలు , కార్టూన్ల

పోటీల వివరాలు






# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో

## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు

## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటుంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.



# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## 'సుమతి' దసరా& దీపావళి కథలు, కవితలు,కార్టూన్ల పోటీలు

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక దసరా &దీపావళి సందర్భంగా తెలుగు కవులు , కవయిత్రుల,కార్టూనిస్టు ల నుండి కథలను , కవితలను, కార్టూన్లను ఆహ్వానిస్తోంది .

### కథలు :

మొదటి బహుమతి :12 x 4=48 ఉత్తమ కథలకు రూ500 (**హాస్యం , క్రైం ,శృంగారం ,చారిత్రికం** )

రెండవ బహుమతి : 12 X 4=48 ఉత్తమ కథలకు రూ250 (**హాస్యం , క్రైం ,శృంగారం ,చారిత్రికం** )

సాధారణ ప్రచురణకు ఎంపికైన వాటిని పత్రికలో ప్రచురింపబడును

### కవితలు :

మొదటి బహుమతి :12 ఉత్తమ కవితలకు రూ116 /-

రెండవ బహుమతి : 12 ఉత్తమ కవితలకు రూ58 /-

### కార్టూన్లు :

మొదటి బహుమతి :12 ఉత్తమ కార్టూన్లకు రూ250 /-

రెండవ బహుమతి : 12 ఉత్తమ కార్టూన్లకు రూ116 /-

**ఆఖరు తేది**
**25-10-2025**

### నిబంధనలు

* కథలు డిటిపి లో 6 నుండి 8 పేజీలకు మధ్య ఉండాలి
* ప్రతి పేజీకి 20-25 లైన్లు ఉండాలి
* కవితలు డిటిపి లో 24 నుండి30 లైన్లు మధ్య ఉండాలి
* ప్రతి రచన మొదటినుండి చివరి వరకు చదివించే గుణం ఉండాలి
* ప్రతి రచనతో హామీ పత్రాలు తప్పనిసరి,రచయిత రచనలు అన్నీ యూనికోడ్లో టైప్ చేసి పంపాలి
* sumathi.kathalu2023@gmail.com/sumathi.kavithalu2023@gmail/sumathi.potilu@gmail.com

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి మినీ నవలల పోటీలు

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక

దసరా సందర్భంగా **మినీ నవలల** పోటిలకు ఇదే మా ఆహ్వానం.

ఉత్తమ నవలగా ఎంపిక అయిన వాటికి నగదు బహుమతితో పాటు వాటిని ఆడియోగా మార్చి ,సీరియల్ గా సుమతి యుట్యూబ్ ఛానల్ లో ప్రసారం చెయ్యబడతాయి .

## మినీ నవలలు:

మొదటి బహుమతి :3x2 =6 ఉత్తమ నవలలకు రూ.3000( **చారిత్రిక ,జానపద , పౌరాణిక**)

రెండవ బహుమతి : 3x2 =6 ఉత్తమ నవలలకు రూ .1000/-

**★ నిబంధనలు**

- ✻ నవలలు డిటిపి లో 80 నుండి 100 పేజీలకు మధ్య ఉండాలి
- ✻ ప్రతి పేజీకి 20-25 లైన్లు ఉండాలి
- ✻ ప్రతి రచన మొదటినుండి చివరి వరకు చదివించే గుణం ఉండాలి
- ✻ ప్రతి రచనతో హామీ పత్రాలు తప్పనిసరి
- ✻ రచయిత రచనలు అన్నీ యూనికోడ్లో టైప్ చేసి పంపాలి
- ✻ **చారిత్రిక ,జానపద , పౌరాణిక ఇతి వృత్తాలకు ప్రాధాన్యత**
- ✻ పంపవలసిన ఆఖరు తేది :25-10-2025

**రచనలను పంపుటకు చివరి తేది : 25-10-25**

**రచనలను పంపవలసిన ఈ మెయిల్ ఐ.డి.**

: sumathi.navalalu2023@gmail.com

సుమతి
మాసపత్రిక
సంపుటి :3 సంచిక:5
జూలై 2025

సంపాదకురాలు
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
జి .జ్ఞానిక

ముఖచిత్రం
మోక్ష

గ్రాఫిక్స్
జ్ఞానిక

చందా వివరాలు
సంవత్సర చందా రూ 250
ఐదేళ్ళ చందా రూ 1200
ప్రకటనలు , చందాలకు మరియు
రచనలు ,అభిప్రాయాలు
పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)
హౌస్ నం :26 -46 -79
వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్

# సంపాదకీయం

స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించనే లేదు. స్వావలంబన రాలేదు, ఆధునిక సమాజంలోనూ అనేక అగచాట్లకు ఆడపిల్ల గురవుతూనే ఉంది. ఆనాడు వారి అంతరంగాన్ని పూలకు విన్నవించినట్టే. నేడు కూడా బతుకమ్మ నినాదం స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం, ఆర్థిక స్వావ లంబన కోసం ఇవ్వవలసి ఉన్నది. వివక్షతలపై గళమెత్తాల్సి ఉంది. పువ్వుల్లా నవ్వులు చిందగల జీవితాలు అమ్మాయిలకు ఉండాలని కోరుకుందాం. ”గుమ్మడి పూలు పూయగబతుకు, తంగెడు పసిడి చిందగ బతుకు, గునుగుతురాయి కులుకగా బతుకు, కట్ల నీలిమలు చిమ్మగ బతుకు, బతుకమ్మా బతుకు” అని పాడిన కాళోజీ ఆశలు నెరవేరాలని కోరుకుందాం. పూల పండుగ చేద్దాం!బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు

సుమతి

## సుమతి – సుభాషితాలు

ప్రేమ అనే భావనను వ్యక్తపరచటానికి
మనకున్న భాషరహిత సాధనం పువ్వులే



## లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

### ఫీచర్స్ అందరి కోసం


7 ముఖచిత్ర కథ
9 ఈ నెల కవిత
10 నడుస్తున్న చరిత్ర
13 అంతర్నేత్రం
33 ధారావాహిక
56 నాలుగో కోతి
58 సెటైర్
61 యాత్ర
64 ఒకే ఒక తప్పు
67 జీవన చిత్రాలు
70 వ్యక్తి నుంచి వ్యవస్థదాక
84 నమ్మకాలూ –నిజాలు
86 కరెంట్ అఫైర్స్
90 అవగాహన
93 యువతా తెలుసుకో
95 భేతాళ భారతం
98 మన కథానాయకులు
102 కార్టూన్స్ పేజి
103 వార్తల్లో వ్యక్తి
115 చదవాల్సిన పుస్తకం
117 చూడాల్సిన సినిమా
121 క్రాస్ రోడ్స్ కబుర్లు
125 మన పురాణాలు
128 వాల్ పోస్టర్
130 వెబ్ పోస్టర్
147 ధర్మసందేహాలు
148 సైన్స్ కథలు
150 సృజన
151 పిల్లలు పిడుగులు
152 రాశి ఫలాలు


### సీరియల్స్


15 పంచవటి( కామెడి సీరియల్ )
37 రక్షకుడు (క్రైం సీరియల్ )
43 బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ )
51 ఓడిన గెలుపు
106 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
133 పది లేచిన కెరటం


### కథలు


20 భజగోవిందం రజతోత్సవం
23 నేను మనిషినే కదా ?
26 గడసరి కోడలు
51 యూనివర్సిటీ కథలు
73 సంక్రాంతి అల్లుడు
78 సంబడం సంతకు
138 వారసులు


### కవితలు


18 అగ్నిశిల


★★★

## ముఖచిత్ర కథ





## పండగ

### విజయదశమి

శ్రవణ నక్షత్రంతో కలిసిన ఆశ్వయుజ దశమికి విజయ అనే సంకేతముంది. అందుకే దీనికి విజయదశమి అనే పేరు వచ్చింది. తిథి, వారం, తారాబలం, గ్రహబలం, ముహూర్తం మొదలైనవి చూడకూండా దసరా పండగ రోజు చేపట్టిన ఏ పనిలోనైనా విజయం తథ్యం. ఆశ్వయుజ మాసంలో మొదటి తొమ్మిది రోజులను శరన్నవరాత్రుల పేరుతో రోజుకో రూపంలో అమ్మవారిని కొలుస్తారు. చివరి మూడు రోజులు దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి. దసరా పండుగ జరుపుకోవడానికి ఎన్నో పురాణ గాధలు, చరిత్ర ఉన్నాయి.

రాముడు విజయదశమి నాడే అపరాజితా దేవిని పూజించి.. రావణుడిని సహరించాడు. తెలంగాణలో శమీపూజ తర్వాత పాలపిట్టను చూసే సంప్రదాయముంది. విజయదశమి రోజు సాయంత్రం నక్షత్ర దర్శనం అనంతరం శమీవృక్షం వద్ద అపరాజితాదేవిని పూజిస్తార. తర్వాత “శమీ శమయతే పాపం శమీ శత్రు నివారిణీ, అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శినీ” అనే ఈ శ్లోకాన్ని స్మరిస్తూ జమ్మి చెట్టుకు ప్రదక్షిణలు చేస్తారు. ఈ శ్లోకం రాసుకున్న చీటీలు ఆ చెట్టు కొమ్మలకు తగిలిస్తారు. ఇలా చేయడం వల్ల అమ్మవారి కృపతో పాటు శనిదోష నివారణ జరుగుతుందని విశ్వసిస్తారు. శమీ పూజ దశమి రోజు ఎంతో ప్రత్యేకమైంది. శమీ వృక్షమంటే జమ్మిచెట్టు. పాండవుల అజ్ఞాతవాసంలో తమ



ఆయుధాలను శమీవృక్షంపైనే దాచిపెట్టారు. ఈ సమయంలో విరాటుడి కొలువులో ఉన్న పాండవులు.. ఏడాది అజ్ఞాతవాసం పూర్తి కాగానే ఆ వృక్షాన్ని ప్రార్థించి తిరిగి ఆయుధాలను పొందుతారు. శమీవృక్ష రూపంలో అపరాజితా దేవి ఆశీస్సులు పొంది కౌరవులపై విజయం సాధిస్తారు.

మనిషి తనలోని కామ, క్రోద, మధ, మత్సర, మోహ, లోభ, స్వార్ధ, అన్యాయ, అమానవత, అహంకార అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రులలో అమ్మ వారి శరణుజొచ్చి తమలో ఉన్న దుర్గుణాలను తొలగించు కునుటకు ఆధ్యాత్మికంగా ఉత్తమైన మార్గం ఈ శరన్నవరాత్రులు. బ్రహ్మదేవుని వరాల వలన వర గర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్ర పదవిని చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె పదునేనమిది చేతులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన ఉదద్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహం శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము, మానవ రూపముతో భీకరముగా పోరు. చివరకు మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము దసరా పర్వదినంగా పిలవబడింది.

దసరా పండుగకు నీలి రంగులో మెరుస్తూ కనిపించే పాలపిట్టకు సంబంధముంది. నవరాత్రులు పూర్తయ్యాక విజయదశమి రోజున పాలపిట్టను చూడటాన్ని అదృష్టంగా, శుభసూచికంగా ప్రజలు భావిస్తారు. ఎందుకంటే దసరా అంటేనే చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తు. ఇదే రోజు రావణాసురుడిని అంతమొందించిన శ్రీరాముడు యుద్ధంలో ఘనవిజయం సాధించాడు. మహిషారుడి వధ లాంటి విజయాలు ప్రతీకగా పాలపిట్టను



# చెరబండ రాజు
# “చితి పేర్చుకుందాం"

ఏయ్ ! సుఖీ !!
నిన్నే ముసుగులు తన్నేయ్
వెయ్యేండ్ల కలల తత్వంతో
వేసారిపోతున్న నీకు
క్షణం గ్యారంటీలేని
జీవితం మిగిల్చేదేమిటి ?

నిన్నేనోయ్ ఎదగని మనిషీ !
రేబవళ్ళ తిరుగలి మధ్య
నామరూప రహితుడవై
ఎప్పుడో గప్పున గాలిలో కలిసే ముందు
ఒక్కసారి వెనక్కి మళ్ళి చూసుకోవూ ?

వెన్నెల నీ కన్నుల్లో ఇంకి
చుక్కలు నీ చూపుల్లో చిక్కి
కన్నీటిని దూరం చేస్తాయా?
అందమైన ఆడదాన్ని వెతికితెచ్చి
ఊపిరాడని గదిలో బంధించి
వొయ్యారపు ఊహల పల్లకీలో
ఊరేగించి పాదాలు పట్టుక వ్రేలాడేకవీ!

కోలుకుంటూ వెప్పుడు
నీ తరతరాల వ్యాధి ?
జాతిని జాగృతం చేసే
చైతన్య పుంస్కోకిల కంఠాల మధురం జావలా
జారి జారి
ముసలిదాని ముద్దులోని తీపిలాగుందని
మహాశయా పాఠకుడా
మనస్సెప్పుడేని మళ్ళించావూ?

నీవూ నేనూ ఓటుతో పోటీపడి
నిర్మించుకున్న గూడు
అదే చూడు పుల్లమీద పుల్ల
పైనించి చూస్తే
కనిపిస్తుంది నేల
సిగ్గెందుకు లేదోయ్ రాజకీయవాదీ ?

ఈ మహాపాపంలో
మనమంతా భాగస్థులం
రాగల యుగాల కొరకు
అణువణువును చిదిమి చిదిమి
చైతన్యాగ్ని జ్వాలాముఖులమై
చితి పేర్చుకుందాం రండి.



## అమెరికా సుంకాలను భారత్ తట్టుకోగలదా ?

రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు డోనల్డ్ ట్రంప్ ప్రభుత్వం భారతదేశంపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. అంటే ఆగస్టు 27న ఇండియాపై మొత్తం 50 శాతం సుంకం అమలు కానుంది. భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య భాగస్వామి అమెరికా. భారతీయ వస్తువులపై 50 శాతం సుంకం విధించడం మోదీ ప్రభుత్వానికి, భారత ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బగా పరిగణిస్తున్నారు నిపుణులు.అయితే ఎప్పటికప్పుడు వచ్చే ఈ షాక్‌లను ఎదుర్కోవడానికి శాశ్వత ఏర్పాటు ఉండాలి . ఇంతకీ, భారత ఆర్థిక వ్యవస్థకు 'బయటి దేశాల షాక్‌లను' తట్టుకునే సామర్థ్యం ఉందా?. 'స్వావలంబన, స్వదేశీ' విశ్వాసం వెనుక బలమేంటి?.

నిజానికి, గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంపై విదేశీ పెట్టుబడిదారుల విశ్వాసం పెరిగింది. ఒడిదుడుకులు ఉన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ పురోగతి దిశలో ఉంది. సుంకాల వార్తల నేపథ్యంలో కూడా, రేటింగ్ ఏజెన్సీలైన ఎస్ అండ్ పీ, ఫిచ్ కూడా భారత ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం వ్యక్తం చేశాయి.ఫిచ్ ప్రకారం, భారత్ అమెరికాకు చేసే ఎగుమతులు దాని మొత్తం జీడీపీలో దాదాపు 2 శాతం, కాబట్టి భారత జీడీపీపై సుంకాల ప్రభావం స్వల్పంగా ఉంటుంది.2025-26 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 6.5 శాతంగా ఉంటుందని అంచనా.భారత్ ప్రపంచంలోనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందని రేటింగ్ ఏజెన్సీ అభిప్రాయపడింది. కోవిడ్ తర్వాత

ఇది బలంగా కోలుకోందని, స్థిరమైన వృద్ధిని చూపుతోందని తెలిపింది.

ప్రపంచ మొత్తం వినియోగంలో 2050 నాటికి



భారత వాటా 16 శాతానికి పెరగవచ్చు. ఇది 2023లో కేవలం 9 శాతం మాత్రమే. ఈ సంవత్సరం మెకిన్సే గ్లోబల్ ఇనిస్టిట్యూట్ విడుదల చేసిన నివేదికలో ఈ సమాచారం ఉంది.2050 నాటికి, ఉత్తర అమెరికా మాత్రమే 17 శాతం వాటాతో ఇండియా కంటే ముందుంటుందని తెలిపింది.కొనుగోలు శక్తి సమానత్వం(పీపీపీ) ఆధారంగా ఈ అంచనా వేసింది.ఇది దేశాల మధ్య ధర వ్యత్యాసాలను సమానం చేస్తుంది.ప్రపంచ మొత్తం వినియోగంలో భారత్ వాటా పెరగడానికి కారణం ఇక్కడ పెద్ద సంఖ్యలో యువ జనాభా ఉండటం.

జీఎస్టీ అధికారిక డేటా ప్రకారం, ఇండియాలో 2025 మే నెలలో జీఎస్టీ వసూళ్లు 16.4 శాతం పెరిగి, రూ. 2,01,050 కోట్లకు చేరుకున్నాయి. 2024 మేలో ఈ వసూళ్లు రూ. 1,72,739 కోట్లు మాత్రమే. అంతకుముందు, ఏప్రిల్‌లో జీఎస్టీ వసూళ్లు రూ. 2.37 లక్షల కోట్లు. జీఎస్టీ వసూళ్లు ప్రభుత్వ ఖజానా నింపుతున్నాయి. దేశీయంగా భారత ఆర్థిక వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తోందని ఇది నిరూపిస్తోంది.

ఈ ఏడాది జూలైలో విడుదలైన ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) నివేదిక ప్రకారం, బలమైన దేశీయ డిమాండ్, వడ్డీ రేట్ల తగ్గింపు తదితరాల కారణంగా భారత ఆర్థిక వృద్ధి 6.5 శాతం వరకు ఉంటుందని, వచ్చే ఏడాది కూడా బలంగా ఉంటుందని

అంచనా.ఈ సంవత్సరం దేశంలో ద్రవ్యోల్బణం 3.8 శాతం, 2026లో 4 శాతం ఉంటుందని నివేదిక పేర్కొంది.

ఏడీబీ ప్రకారం, ఆహార వస్తువుల ధరలు తగ్గడం

చైనా వంటి దేశాలతో పోటీ పడటానికి, విదేశీ కంపెనీలను ఆకర్షించడానికి, భారత్ ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను నిర్మించాల్సి ఉంటుంది. భూమి, నీరు, విద్యుత్తులో సంస్కరణల

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025 ఫిబ్రవరి 1న చేసిన బడ్జెట్ ప్రసంగంలో మౌలిక సదుపాయాలు, తయారీ రంగాలపై కీలక ప్రకటనలు చేశారు. ఇందులో మౌలిక



వల్ల ద్రవ్యోల్బణం అదుపులో ఉంది. జూలైలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 1.55 శాతానికి తగ్గింది. గత ఎనిమిది సంవత్సరాలలో ఇదే అత్యల్ప స్థాయి. జూన్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు 2.1 శాతంగా ఉంది.

అవసరాన్ని నిపుణులు ఇప్పటికీ నొక్కి చెబుతున్నారు.

అయితే, మోదీ ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిసారీ మౌలిక సదుపాయాలపై ఎక్కువ నిధులు ఖర్చు చేయడం గురించి మాట్లాడుతోంది.

సదుపాయాల అభివృద్ధి కోసం రాష్ట్రాలకు వడ్డీ లేకుండా రూ. 1.5 లక్షల కోట్ల వరకు రుణ మంజూరు కూడా ఉంది.

★★★



## అంతర్నేత్రం





# స్వీయ విచారణ

స్వీయ విచారణ ఎలా సాధన చేయాలి

“నేను ఎవరు?” అని అడగండి : ఆలోచనలు వచ్చినప్పుడల్లా, “నేను ఎవరు?” అని పదే పదే అడగడం ద్వారా వాటిని వాటి మూలానికి తిరిగి గుర్తించండి. ఇది దృష్టిని బాహ్యం నుండి అంతర్గతం వైపు మళ్ళిస్తుంది.

‘నేను’ అనే ఆలోచనపై దృష్టి పెట్టండి : ‘నేను’ అనే ఆలోచన, వ్యక్తిగత గుర్తింపు అనే భావన మీలో ఎక్కడ నుండి ఉద్భవిస్తుందో ఖచ్చితంగా తెలుసుకోవడానికి ప్రయత్నించండి.

విచారణతో ఉండండి : ఈ ప్రశ్నలను నిజాయితీగా మరియు తీవ్రతతో కొనసాగించండి, తప్పుడు గుర్తింపులు కరిగిపోయేలా చేయండి.

స్వీయ విచారణ లక్ష్యం

స్వీయ విచారణ యొక్క లక్ష్యం అహాన్ని అధిగమించి, భౌతిక శరీరం మరియు మానసిక నిర్మాణాలకు అతీతంగా స్వచ్ఛమైన అవగాహన అయిన నిజమైన ఆత్మను గ్రహించడం. ఈ



సాక్షాత్కారం శాశ్వత శాంతి మరియు విముక్తి (మోక్షం) స్థితికి దారితీస్తుంది.

నిజమైన స్వీయ స్వభావం స్వచ్ఛమైన అవగాహనగా నిజమైన స్వీయత నిజమైన ఆత్మ అనేది స్వచ్ఛమైన అవగాహన, మార్పులేనిది మరియు శాశ్వతమైనది అని రమణ మహర్షి బోధించారు. అన్ని అనుభవాలు మరియు దృగ్విషయాలు కనిపించే ఆధారం ఇదే. ఈ నిజమైన ఆత్మను గ్రహించడం వలన వేరు మరియు బాధ అనే భ్రాంతి అంతమవుతుంది.

నిజమైన స్వీయ స్వభావం స్వచ్ఛమైన అవగాహనగా నిజమైన స్వీయత నిజమైన ఆత్మ అనేది స్వచ్ఛమైన అవగాహన, మార్పులేనిది మరియు శాశ్వతమైనది అని రమణ మహర్షి బోధించారు.

అహం అనేది శరీరం మరియు మనస్సుతో తప్పుడు గుర్తింపు, ఇది వ్యక్తిత్వం మరియు విభజన భావనను సృష్టిస్తుంది. మరోవైపు, నిజమైన ఆత్మ అనంతం మరియు నిరాకారమైనది, అన్ని ద్వంద్వాలకు అతీతమైనది. స్వీయ విచారణ అహాన్ని కరిగించడానికి సహాయపడుతుంది, స్వీయ యొక్క నిజమైన స్వభావాన్ని వెల్లడిస్తుంది.

రమణ మహర్షి స్వీయ–సాక్షాత్కారానికి సాధనాలుగా నిశ్శబ్దం (మౌన) మరియు ధ్యానం యొక్క శక్తిని నొక్కిచెప్పారు. ఆయన తరచుగా నిశ్శబ్దం ద్వారా బోధించేవారు, అదే అత్యంత శక్తివంతమైన సంభాషణ రూపం అని నమ్ముతారు. క్రమం తప్పకుండా ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది, స్వీయ విచారణను సులభతరం చేస్తుంది.

★★★

కామెడి సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి





అలేఖ్య

స్వామిజి శిష్యులు మంత్రాలు చదువుతుంటే , హోమం లో నెయ్యి వేస్తున్నారు ఎదురుగా కూర్చున్న దంపతులు .
వారలు గారు తాతారావు , ఎవరు చూడకుండా ఓ మూలన దూరంగా కూర్చున్నారు .

స్వామిజి చెప్పినట్టు ,హోమం లోనుంచి చిన్నగా పొగలు రావటం మొదలు పెట్టాయి . పొగలతో పాటు , ఒక రకమైనా సువాసన పరిమళం అక్కడ వ్యాపిస్తోంది .దూరంగా కూర్చున్న వాళ్ళకు ఆ వాసన తగల లేదు . హోమం చుట్టూ కూర్చున్న వాళ్లకు మాత్రం అది బాగా తగలటం వాళ్ళ , వాళ్ళు దాన్ని పిలుస్తూ ఒక రకమైన మత్తులో కి వెళ్లి పోతున్నారు . ఆ మత్తులో చిన్నగా అందరు ఊగటం మొదలు పెట్టారు . తలలు ఆడిస్తూ స్వామీజీ పేరును కలవరిస్తున్నారు .అదే అక్కడున్న వాళ్లకు కావలిసింది . చాలా మంది స్వామిజిలు చేసే పనే ఇది . ఏ ప్రసాదం లోనో , తీర్థం లోనో ఇటువంటి మత్తు మందు కలిపి ఇస్తారు. వీటికి అలవాటు పది జనం వీళ్ళకు బానిసలుగా మరి

# కామెడి సీరియల్



**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టేర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు .కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకోస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .

**ఇక చదవండి**

పోతారు

దూరంగా కూర్చున్న వర్లుగారు , తాతారావుకి ఇది ఏమి అర్థం కాలేదు . వాళ్ళు దూరంగా ఉండటం వల్ల, ఆ వాసన పీల్చక పోవటం వల్ల జరుగుతోంది గమనించ గలుగుతున్నారు .ఎందుకు అందరు ఉగుతున్నారో అర్థం కాక మోహ మొహాలు చూసుకున్నారు . "ఏమిట్రా అందరు పూనకం వచ్చిన వాళ్ళ లా ఉగుతున్నారు , మనం కుడా ఉగాలా ..లేకపోతే అనుమానం వస్తుందేమో .." అంటూ అడిగాడు తాతారావు వర్లుగారిని

" ఒక్క నిమిషం ఉండు ..." అంటూ వారలు గారు చుట్టూ పరికించి చూసాడు . హోమం దగ్గర కూర్చున్న దంపతులు మాత్రమే ఉగుతున్నారు . హోమం చేయిస్తున్న స్వామిజిలు ఉగాట్లేదు . అంటే ఎదో జరుగుతోండి అని మనసులో అనుకుంటూ "నువ్వు ఇక్కడే ఉండు ..నేను ఇప్పుడే వస్తాను .." అంటూ లేచి వెళ్ళారు వర్లుగారు

★★★★

"ఉమా .. అక్కడ పరిస్తితి ఏమిటి .." ఫోన్లో అడిగాడు శంకరం



# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి
# కడుపుబ్బా నవ్వించే
# కామెడి సీరియల్

“ఏమోనండి ..నన్ను కుడా
లోపలికి వెళ్ళనివ్వ లేదు..డి
ఎస్ పై అడ్డం పడ్డాడు ..”
“ మరి ఇప్పుడు ఏమిటి
చెయ్యటం ..నాన్నగారికి
ఏదన్న ఆపద వస్తే ఎలా ?”

“ అదేనండి నేను
ఆలోచిస్తున్నా ..”
అమాయకంగా సమాధానం
ఇచ్చింది ఉమా

శంకరం ఇప్పుడు ఏమిటి
చెయ్యటం అని ఆలోచనలో
పడ్డాడు .

ఎలాగైనా లోపలి వెళ్ళాలి
..ఎలా

ఒకసారి హోమం జరిగే
స్టేడియం చుట్టూ తిరిగి
వచ్చాడు .ప్రతి గేటు దగ్గర
కట్టు దిట్టమైన ఏర్పాట్లు
చేసారు .ప్రతి ఒక్కరిని
నిశితంగా పరీక్షించి
పంపుతున్నారు .
ఇప్పుడు ఏమిటి చెయ్యటం ...
చిన్నతనం లో క్రికెట్
పోటీలు జరిగేటప్పుడు
టికెట్ కొనకుండా దొంగ
దారిలో స్టేడియం
లోపలికే వెళ్ళేవాడు తన
స్నేహితులుతో కలసి.
ఇప్పుడు ఆ అనుభవం
ఉపయోఇగా పడింది .

వెంటనే బండిని ఓ పక్కన
పార్క్ చేసి , స్టేడియం
వెనకనే ఉన్న జనరేటర్
రూమ్ గుండా లోపలి
వెళ్ళటానికి మనిషి
పట్టేటంత గోడ పగిలిన
సందు ఉంది .
దాని గుండా చిన్నగా లోపలి
ప్రవేశించాడు .

లోఅపలికి వెళ్ళటం అయితే
వెళ్ళాడు కాని . అక్కడ అంత
మందిలో తన తండ్రి ఎక్కడ
ఉన్నదో కనిపెట్టడం కష్టం
అని తెల్సి పోయింది .

అందరు కాషాయ
వస్త్రాలు కట్టుకుని ఒకేలా
ఉన్నారు .వాళ్ళ చుట్టూ
అడుగడుగునా పోలీసులు
పహారా కాస్తున్నారు .

తను అలాగే ముందుకు
వెళితే వాళ్ళు గుర్తు పట్టి
బంధించటం ఖాయం .

ఏమి చేయ్యాలోఅర్ధం కాక
అక్కడే కూలబడి పోయాడు
సంకరం

★★★

వారలు గారు నెమ్మదిగా
అడుగులో అడుగు
వేసుకుంటూ , హోమం
లోకి కావాల్సిన నెయ్యి
పుల్లలు వస్తువులు ఇచ్చే
చోటకి వెళ్ళాడు ..

అక్కడ ఉన్న ఓ శిష్యుడు
“ ఏమి కావాలన్నట్టు
అనుమానంగా చూసాడు
..”

అతని చూపులు అర్ధం
అయిన వారలు గారు



తడుముకోకుండా " నెయ్యి అయిప్యిందట తేమ్మన్నారు ..."అన్నారు తడబడుండా "ఓహో అలాగా ...సీట్ నో అన్నాడు .."
" పదిహేడు .." నోటికొచ్చిన నమ్బడు చెప్పాడు .." వారలు గారు

అతను పుస్తకంలో ఎదో రాసుకుని , ఓ ఇత్తడి చెంబు తీసి ఇచ్చాడు వారలు గారికి

అందులో నిడుగా నెయ్యి ఉంది ..కాని అది నెయ్యి ఉండాల్సిన రంగులో లేదు .. మాములుగా నేయి కాస్త తెల్లగా లేదా బంగారపు రంగులో ఉనుంది . కాని ఆ నెయ్యి ఆకుపచ్చగా ఉంది

అంటే ఇందులో ఎదో కలిపారు అని మనసులో అనుకుంటూ చెంబు తీసుకుని చిన్నగా ముందుకు నడవ సాగాడు .

హోమ గుండాల దగ్గర ఆగి నెయ్యి కావాలా అంటూ ఆడగా సాగాడు .

అక్కడున్న వాళ్ళు వారలు గారి వంక విచిత్రంగా చూడా సాగారు

ఇంతలో ఒక శిష్యుడు ," మిమ్మల్ని నెయ్యి అడగమని ఎవరు చెప్పారు " అంటూ అడిగాడు

"అదిగో అతను "అంటూ ఇందాక తనకు నెయ్యి చెబు ఇచ్చినా అతని వైపు చూపించాడు

ఆ సమాధానానికి సంతృపతి పది మరు మాట్లాడుకుండా వేల్లిపోయాడి అతను బఢుకుఇ జీవుడా అనుకుంటూ , మెల్లగా పదిహేడో నెంబరు హోమ గుండం దగ్గరకు వెళ్లి కాస్త దూరంగా కూర్చున్నారు

పూజ చేయిస్తున్న స్వమిజిలు ఏమిటి అన్నట్టు చూసారు వర్లుగారి వంక

వారలు గారు చెంబు చూపిస్తూ నెయ్యి అన్నట్టు సైగ చేసార్

సరే అక్కడే ఉండు అన్నట్టు సైగ చేసారు

వర్లుగారికి కుడా హోమం లోనుంచి వస్తున్న పొగ వాళ్ళ వచ్చే పరిమళం తగలటం మొదలు పెట్టింది .

ఆ వాసన పీలుస్తుంటే ఎదో అవుతున్నాట్టు ఉంది వార్లు గారికి

(ఇంకా ఉంది )





# “ రుధిరాగ్ని “

ఈ శ్రీనివాస రెడ్డి

కాలు బయట పెడితే చాలు
కామ పిశాచాలు కళ్ళతో నే
దేహాన్ని కాల్చుకు తింటున్నాయి

కాలేజిలో అడుగు పెడితే చాలు
మృగాళ్ళ మాటల తూటాల మధ్య
నిప్పుల వానలో నడుస్తున్నట్టుంది

క్లాసులో కూర్చుంటే చాలు
చుట్టూ వంద అగ్నిపర్వతాలు
ఒక్కసారిగా మండుతున్నట్టుంది

మాలు కెళ్ళినా సినిమా హాలు కెళ్ళినా
వంటిమీద ఎవరో మండుతున్న
నూనె చిలకరించినట్టుంటోంది

రైళ్ళలో, రద్దీగా ఉండే బస్సుల్లో
వంటి చుట్టూ ముళ్ళ కంపలు అల్లుకు పోయి
దేహాన్ని నిలువునా చీలిస్తున్నట్టుంటోంది

వరసకు బావలు వయసు మళ్ళిన మామలు
గడప లోపల నీతులు చెప్పే వాన పాములు
గుమ్మం దాటితే కామంతో బుసలు కొట్టే మిన్నాగులు

మరుని మట్టుపెట్టిన పరమ శివుడో
నరకుని తల నరికిన కేశవుడో
కలియుగ దుశ్శాసనులను కాలరాయాలి

ఆకాశ గంగనో , పాల సంద్రపు పొంగునో
కురిపించి గుండెల్లో మండుతున్న రుధిరాగ్ని
చల్లార్చలేకపోతే నేను నిలువెల్లా దహించుకుపోతాను

# భజగోవిందం రజతోత్సవం



గుండాన జోగారావు
9490185708

చిరు ఉద్యోగి భజగోవిందం ఆరని తీరని కోరిక తన " రజతోత్సవ రాత్రి " ట్రైన్లో ఏసీ ఫస్ట్ క్లాస్ కూపేలో జరుపుకోవాలని... ఈ బీజం నాటుకోవడానికి కారణం... ఒక రోజు కంపెనీ బాస్ ని ట్రైన్లో ఎక్కిస్తూ చూసిన అందమైన రాజభోగం లాంటి ఏసీ ఫస్ట్ క్లాస్ కూపే!...

ఆలోచన భార్య గజగామిని చెవిట్లో వేస్తే ఒక్కసారి ఘీంకరిస్తున్నట్టు నవ్వింది. బామ్మర్ది రామలింగం హైద్రాబాదులో ఉంటున్నాడు. ఇంకేం ఛలో హైద్రాబాద్... " తప్పకుండా రండి బావా...ఎంతో సంతోషం " అంటూ పంపు కొట్టాడు బామ్మర్ది.

టిక్కెట్ల రిజర్వేషన్ కై ప్రయత్నిస్తే సాయంత్రం ఏడింటికి బయల్దేరే విశాఖ టు సికింద్రాబాద్ స్పెషల్ ట్రైన్ ఏసీ ఫస్ట్ క్లాసులో
" కన్ఫర్మ్ " అయ్యాయి. ప్రయాణానికి సిద్ధమయ్యాడు భజగోవిందం .కాస్ట్లీ ప్రయాణంలో కూపేలో చల్లడానికి మత్తెక్కించే సెంటు స్ప్రే... మల్లెపూలు...స్వీటు ప్యాకెట్... ఇరగదియ్యాలి...రాత్రి అదిరిపోవాలెహె !

ప్రయాణం రోజు రైల్వే స్టేషన్లో కోచ్ కండక్టర్ని కలిసాడు. టిక్కెట్ చూసి... నాలుగు బెర్తుల క్యాబిన్లో ఒకవైపు అప్పర్ లోయర్ బెర్తులు రెండు తీసుకోమని చెప్పగానే భజగోవిందం గుండె గుభేల్మంది. క్యాబిన్లో మరో ఫ్యామిలీ ఉంటే ఇక ప్రైవసీ ఏముంటుంది ?...

కూపే ఇమ్మని బ్రతిమిలాడాడు భజగోవిందం. " కూపే కష్టం సార్. రేపట్నుండే



అమరావతిలో అసెంబ్లీ సమావేశాలు మొదలవుతున్నాయి. విఐపిల తాకిడి ఎక్కువగా ఉంది “ అంటూ రిజర్వేషన్ చార్ట్ స్టడీలో నిమగ్నమైపోయాడు కోచ్ కండక్టర్. మెల్లగా అతని చెవిలో “ మీ ఫోన్ పే నెంబరు చెప్పండి సార్ “ అన్నాడు భజగోవిందం. పది అంకెల నెంబరుకు ఐదొందలు బదిలీ అయింది. సన్నాయి నొక్కుడు పని చేసి రెండు బెర్తుల “ ఏ “ కూపే అలాట్ అయింది!

ఆనందంతో పొంగిపోయాడు భజగోవిందం. కూపేలో లగేజీ సర్దాడు. బెడ్ షీట్లు తళతళా తెల్లగా మెరిసిపోతున్నాయి. ఫస్ట్ నైట్ జ్ఞాపకమొచ్చింది భజగోవిందానికి. కూపేలో చుట్టూ సెంటు స్ప్రే చేసాడు. గజగామిని భర్త ఏర్పాట్లకు సంతసించి మరొక్కసారి ఘీంకరిస్తూ నవ్వింది.

ట్రైన్ కదిలింది. కూపే తలుపేసిన భజగోవిందం గజగామినిని ముద్దులతో ముంచెత్తాడు. కిస్సులూ కిసుక్కుల పర్వం నడుస్తోంది. ఇద్దరూ పెదాల మధ్య స్వీట్లు పెట్టుకుని చిలిపిగా సున్నితంగా లేత గాట్లు పెట్టేసుకుంటున్నారు. గాఢమైన కౌగలింతలతో కూపేలో చల్లదనం సిగ్గుపడి లగెత్తింది. ట్రైన్ రాజమండ్రి దాటి ఏలూరు వస్తోంది. కూపేలో వేడి క్రమక్రమంగా ఎక్కువైంది. ఇద్దరి మధ్య ఉద్రేక వేడి అనుకున్న భజగోవిందానికి ఎక్కడో ఏదో తేడా అనిపించింది.” అబ్బ... ఉక్కపోత “ అంది గజగామిని హూంకరిస్తూ. కోచ్ అటెండెంట్ ని పిలిచి అడిగితే “ చిన్న ప్రాబ్లం సర్...ఏసీ మెకానిక్ చూస్తున్నారు “ అన్నాడు మెల్లగా. ట్రైన్ విజయవాడ చేరింది. స్టేషను ఏసీ స్టాఫ్ వచ్చి చూసి పెదవి విరిచారు .చేతులెత్తేసారు...ప్చ్ !

ఏసీ ఫస్ట్ క్లాస్ పాసింజర్లు కండక్టర్ ని చెడామడా వాయించేస్తుంటే అతను సముదాయించడానికి ప్రయత్నిస్తున్నాడు. టెక్నికల్ ప్రాబ్లం అని విజయవాడ నుండి సికింద్రాబాద్ పోర్షనుకు రిఫండ్ సర్టిఫికేట్ ఇస్తూ అందర్నీ సెకండ్ ఏసీ లేదా థర్డ్ ఏసీలో సర్దుబాటు చేస్తానని భరోసా ఇస్తున్నాడు. భజగోవిందం హతాశుడయ్యాడు. తన అందమైన కల ఇలా పటాపంచలవడంతో మనసులోనే కుమిలిపోసాగాడు.

ట్రైన్ ఖమ్మం వస్తుండగా థర్డ్ ఏసీలో రెండు సైడ్ అప్పర్ బెర్తులు కేటాయిస్తూ” సారీ ఫర్ ఇన్ కన్వీనియన్స్ “ అన్నాడు కండక్టర్ మెల్లగా. ఒకటి ‘ ఎనిమిది’... మరొకటి ‘ ముప్పై రెండు’ . అప్పటికే రాత్రి రెండయింది. నీరసంగా గజగామినిని అతికష్టం మీద ‘ ముప్పై రెండు’ లో పడుకోబెట్టాడు. ఆమె భర్తని దీనంగా జాలిగా చూసింది. దుఃఖాన్ని దిగమింగుకుంటూ ‘ఎనిమిది ‘ లో సెటిలయ్యాడు భజగోవిందం.

# కథలు



నిద్రలేచి చూస్తే సికింద్రాబాద్ దగ్గర్లో ట్రైన్. దూరంగా గజగామిని. రైల్వేస్టేషన్లో బామ్మర్ది రామలింగం ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్ దగ్గర అక్కా బావకై ఎదురుచూస్తున్నాడు. థర్డ్  ఏసీ నుండి దిగిన భజగోవిందం దంపతుల కళ్ళు నిద్ర చాలక ఎర్రగా అగ్నిగోళాల్లా ఉన్నాయి. ఆశ్చర్యపోతున్న బామ్మర్దిని తప్పించుకుని ఏసీ ఫస్ట్ క్లాస్ కూపేలో లాక్ చేసిన లగేజీని దించబోతుంటే ,కోచ్ అటెండంట్ పరుగెత్తుకు వచ్చి అందుకుంటూ ప్లాట్‌ఫారమ్ పై పెట్టి ఇకిలిస్తూ చేతులు నలుపుకుంటున్నాడు. భజగోవిందం కోచ్ అటెండెంట్ ని చూస్తూ పళ్ళు పటపటాకొరుకుతుంటే గజగామిని భర్త చెయ్యినొక్కుతూ “ ఇందులో వాడి తప్పేముందండీ...టిప్ గా  చేతిలో ఓ యాభై పెట్టండి “ అంది మెల్లగా.

గజగామిని మాట వినక తప్పుతుందా భజగోవిందానికి !★★★

# నేను ... మనిషినే కదా !




బైతి దుర్గం

సుబ్బరాజు ఇంటిల్లిపాదిని తెల్లవారుజామునే నిద్ర లేపాడు.అందరిని తరుముతూ హడావిడి చేస్తున్నాడు.

“మీ చాదస్తం పాడుగాను ,ప్రశాంతంగా ఉండనివ్వరా “ సూర్యకాంతం విసుక్కుంది.

“ఏంటి...ఆ..అపశకునం కూతలు ,వచ్చేవారు మీ అమ్మ తరపులా అల్లాటప్పావారు కాదు.నోరు మూసుకుని చెప్పింది చెయ్యి “ సుబ్బరాజు గయ్యి మన్నాడు.

.

“ఆపండి సంత గోల “అప్పుడే నిద్రాభంగం నుండి తేరుకున్న సునీల్ అన్నాడు.

“అవునురా,తండ్రీ సంపాదన మీద ఆధారపడే నీలాంటోనికి కూడా నేను లోకువ అయ్యాను రా “

సుబ్బరాజు,సునీల్ మధ్యన మాటల తూటాల శబ్దానికి చెవులు పగిలిపోతాయనే భయంతో రమ్య ఇంటి నుండి బయటకు పరుగెత్తింది.

సుబ్బరాజు బ్యాంకు లో మేనేజర్. అతనికి చిన్నప్పటి నుండి అమెరికా వెళ్లి ఉద్యోగం చేయాలని విపరీతమైన కోరికుండేది. తల్లిదండ్రులు తమని విడిచిపెట్టి పోవడానికి ఇష్టపడ లేదు. తరాలు తిన్న తరగని ఆస్తిని సంపాదించి సుబ్బరాజు చేతిలో పెట్టి ఏదో పని ఉన్నట్లు ఒకరెనుక ఒకరు తొందరగానే వెళ్లిపోయారు.తానోటి



తలిస్తే, దైవమోటి ఇచ్చాడని బ్యాంకు ఉద్యోగంతో బండి లాగుతున్నాడు.

సూర్యకాంతం ను పెళ్లి చేసుకుని,సునీల్ రమ్యలకు తండ్రి అయ్యాడు. క్లర్క్ నుండి మేనేజర్ అయ్యాడు కాని అమెరికా కోరిక మాత్రం తగ్గలేదు.కొడుకుని అమెరికా పంపించి ఆ ముచ్చట తీర్చుకోవాలని సునీల్ ని బోలెడు డబ్బులు తగలేసి పెద్ద కాలేజీలో పేమెంట్ సీటు తీసుకుంటే,ఆ ప్రబుద్ధుడు బ్యాక్ లాగ్ సబ్జెక్టు లతో మూడేళ్ళ నుండి వీర పోరాటం చేస్తున్నాడు. తన ఆశలు ఆవిరి చేసిన కొడుకుతో రోజు గొడవ పడుతున్నాడు.

ఇలా కాదని యంబీఏ చదువుతున్న రమ్య కు విదేశీ సంబంధాలు చూసి అమెరికా పంపాలని దృఢ సంకల్పంతో అలుపెరుగని ప్రయత్నం చేసాడు.రమ్య ఆధునిక భావాలు గల అమ్మాయి. తనను అర్థం చేసుకుని,తన అభిప్రాయాలను గౌరవించే వ్యక్తినే పెళ్లి చేసుకోవాలని కోరిక.అందుకే ఉద్యోగం వచ్చిన తర్వాతే నచ్చిన వాడిని పెళ్లి చేసుకుని జీవితంలో సెటిల్ కావాలని రమ్య అనుకుంటే ,అమెరికా సంబంధాల పేరుతో సుబ్బరాజు చేస్తున్న హడావిడితో ప్రతి రోజు ఇబ్బందులు పడుతుంది.

ఎన్నో సార్లు తన అభిప్రాయం చెప్పాలని రమ్య ప్రయత్నించింది. కాని సుబ్బరాజు వినలేదు. అమెరికా వ్యామోహం లో నిండా మునిగిన సుబ్బరాజు చాదస్తం ఇంటిల్లిపాదికి నరకం చూపిస్తుంది. వారం కొక సంబంధం పేరుతో రమ్య ను కాలేజి మాన్పించడం.ఏదో వంకతో ఆగిపోవడం ఒక రివాజుగా మారిపోయింది.

తాజాగా ఒక మ్యారేజ్ బ్రోకర్ ద్వారా ఎంతో కష్టపడితే ఈ సంబంధం వచ్చింది. అబ్బాయి తల్లిదండ్రులు ఇండియా లోనే ఉన్నారు.అబ్బాయి నిరంజన్ మాత్రం అమెరికా లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.

సుబ్బరాజు కంటే నిరంజన్ రెండు ఆకులు ఎక్కువే చదివాడు. నిరంజన్ పెట్టిన కండిషన్లకు సుబ్బరాజు గంగిరెద్దులా తల ఊపాడు.ఈరోజే రమ్యను చూడడానికి నిరంజన్ వస్తున్నాడు. వారం రోజుల నుండి సుబ్బరాజు నిద్రపోవడం లేదు.తన కల నెరవేరువుతుందనే ఆశతో ఉబ్బితబ్బవుతున్నాడు. పది గంటలకు నిరంజన్,తల్లిదండ్రులు, మేనమామ తో వచ్చాడు. సుబ్బరాజు ఎదురెళ్ళి స్వాగతించి అతిథి మర్యాదలు ఘనంగా చేసాడు.

పెళ్లి చూపుల్లో రమ్య నిరంజన్ కు నచ్చింది. నిరంజన్ తన కండిషన్లు చెప్పడం మొదలెట్టాడు.

“ మీ అమ్మాయి నాకు నచ్చినట్లే. మీ ఆస్తిలో నాకు సగం వాటా ఇవ్వాలి

పెళ్లి రెండు కోట్లతో గ్రాండ్ గా జరిపించాలి..మీరు ఎప్పుడు కూడా అమెరికా రాకూడదు.మీరు మమ్మల్ని ఇక్కడకు రమ్మని ఫోన్ చేయవద్దు. మా ఇష్టం ఉంటే వస్తాము,లేకుంటే రాము మా పేరెంట్స్ ని కూడా మీరే చూడాలి.వారు ఇక్కడే ఉంటారు.మీ అమ్మాయి చేసే సేవ మీరు చేయాలి కదా ! "

"అన్ని మేము చేస్తే మీరేమి వెలగబెట్టుతారో " వెటకారంగా అన్నాడు సునీల్.

" ఇతడు నన్ను ఇన్సల్ట్ చేస్తున్నాడు.అమెరికా సంబంధము అంటే ఏమనుకున్నారు.
నేను ఊ.. అంటే క్యూ కడతారు"కోపంగా అన్నాడు నిరంజన్.

"వాడొట్టి జులాయి వెధవ,వాని మాటలు పట్టించుకోకు "బ్రతిమాలాడు సుబ్బరాజు.
మళ్లీ చెప్పడం ప్రారంభించాడు నిరంజన్.

అతని మాటలకు అడ్డుచెబుతూ "నేను ఒక్క విషయం మాట్లాడవచ్చా ?
" రమ్య లేచి అంది.
ఏంటో చెప్పుమన్నట్లు సైగ చేసాడు నిరంజన్.

"నువ్వు నాకు నచ్చలేదు "విసురుగా అని లోపలికి వెళ్ళింది రమ్య.

"వ్వా...వ్వాట్ " షాక్ తిన్నవాడిలా నోరు తెరిచాడు నిరంజన్.
" ఆడవారి అభిప్రాయాలకు విలువనివ్వని నీలాంటి అహంకారులకు మేము పిల్ల నివ్వము.మేము మీలాంటి మనుషులమే !"

దయచేయండి అన్నట్లు సూర్యకాంతం రెండు చేతులు జోడించింది.

"మీ కోసం క్యూ కడతారు కదా,అందులో ఎవరినైనా చూసుకోండి ,వెళ్ళండి "వ్యంగంగా సునీల్
అనేసరికి నిరంజన్ తల కొట్టేసినట్లయింది. ఏదో చెప్పబోతుంటే నిరంజన్ తల్లిదండ్రులు చేతులు పట్టుకుని

"ఎంత అమెరికా లో ఉంటే మాత్రం ,అందరు నువ్వు చెప్పినట్లు వింటారనుకోకు ,చేసిన ఘన కార్యం చాలు," లాక్కెళ్లారు.

నిమిషాల వ్యవధిలో ఏమి జరుగుతుందో అర్థం గాని అయోమయ ప్రేక్షకుడిలా సుబ్బరాజు కూలుతున్న ఆశల సౌధాన్ని చూసి బిత్తరచూపులు చూస్తూ సోఫాలో కూలబడ్డాడు.

@@@@@





# గడసరి కోడలు

పాండ్రంకి సుబ్రమణి

బొండ్లపాటి వారి ఇంటికి ఒక పారంపర్యం ఉంది.ఉన్నతమై  ఆచారం ఉంది.ముఖ్యంగా కలకాలమూ పాటిస్తూన్న కుటుంబ ధర్మం ఉంది.అదేమంటే–ఎంతమంది ఆడా మగా ఉన్నా,పిల్లాజెల్లా దోగాడుతూ ఉన్నా ఒకే ఇంటిలో సర్దుకుపోవడం. ఉమ్మడి కుటుంబంలో ఒదిగిపోయి ఒకరికొకరు ఆసరాగా ఉంటూ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ సహజీవనానికి నిలువెత్తు ప్రతీకగా మనుగడ సాగించడం.ఊళ్ళో వాళ్ళు ఇరుగు పొరుగు వాళ్ళు అనాదినుండీ బొండ్లపాటివారి ఇంటిని కుటుంబ వ్యవస్థ తీరుతెన్నులకు ప్రతిబింబంగాసత్సాంప్రదాయాలకు కాణాచిగా చెప్పుకుంటారు.మరైతే––కాలంతో పాటు గోదావరి నదీ ప్రవాహంలోని నీళ్ళు చాలా వరకు పొంగి పొరలి అవతలి దరికి తరలి పోయాయన్నది వాస్తవమే కదా!ఆ తీరున గోదావరి గట్టున తెలుగు వారి కుటుంబ జీవితాల పనుపున సహితం మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి కదా! నిదానంగా ఆ రీతిన అవలోకించి చూస్తే,బొండ్లపాటివారి యిల్లు మాత్రం ఉధృత కాల ప్రవాహ మలుపులకు మార్పుల కుదుపులకు లోనుకాకుండా ఉంటుందే మిటి––మంచికో చెడుకో మార్పుని కాదనలేని జీవన సూత్రం,ప్రకృతి పరిణామంలో ఒక భాగమేగా!ఇటువంటి మార్పుకి మినహాయింపనేదే ఉండదుగా––.

ఇక విషయానికి వస్తే,ఆ ఇంట్లో వృద్ధ దంపతులు మాధవయ్య వర్ధనమ్మతో సహా ముగ్గురు కొడుకులు ముగ్గురు కోడ ళ్ళూను.వాళ్ళతో బాటు అక్కడకి అప్పుడప్పుడు కూతుళ్ళిద్దరూ భర్తా పాపలతో చుట్టపు చూపుగా వచ్చి కొన్నాళ్ళుండి వెళ్ళి పోతుంటారు. ఐతే,ఇక్కడ తప్పని సరిగా ప్రస్తావించవలసిన విషయం ఏమంటే––మాధవయ్య దంపతులిద్దిరూ పండిన అనుభ వంతో విప్పార్చిన ముందు చూపుతో,ఇప్పటి పరిస్థితుల

అవగాహనతో ముగ్గురు వియంకులవద్దా ముగ్గురు వియ్యంకురాళ్ళ వద్దా తాంబూలాలు తీసుకుంటూ –ఆ తాంబూలాలతో బాటు ముత్యమంతటి మాట కూడా కొసరుగా తీసుకు న్నారు. అదేమంటే –వాళ్ల కతుళ్ళు సహజంగా యెదురయ్యే ఒడిదుడుగులకు సర్దుకుపోతూ బొండ్లపాటి వారింటనే ఉంటారని––ఎట్టి సందర్భంలో నూ ఎటువంటి ఒత్తిడికి లోనయినా– కూతుళ్లకు వత్తాసుగా నిలచి వేరే కుంపటి పెట్టుకోవడానికి ఆలంబనగా నిలువ కూడదని––ఎప్పుడైనా ఏదైనా కారణాలతో అటువంటివి యెదురైతే తమతో చర్చించి రిష్కరించుకోవాలని,తమకు తాముగా తాడో పేడో తేల్చుకోవడానికి పూనుకోకూడదని. వాళ్ళుకూడా బొండ్లపాటి వారికి తాంబూలాలు ఇస్తూ మాటిచ్చారు; తమబొందిలో ప్రాణం ఉండగా అటువంటిది జరగదని,ససేమిరా జరగనివ్వబోమని. నిజం చెప్పాలంటే వియ్యంకులూ వియ్యంకురాండ్రూ చిత్తశుద్ధితోనే మాటిచ్చారు. ఎందుకంటే వాళ్ళకు బొండ్లపాటి వారి కుటుంబ నేపథ్యం గురించి బాగానే తెలుసు కదా––తెలిసే కదా వాళ్ళ అమ్మాయిల్ని ఆ ఇంటికి పంపించడానికి సిద్ధపడ్డారు!

అకటా!కాలం ఎల్లప్పుడూ ఒకేలా ఉంటుందేమిటి? ఉండాలనుకున్నా పరిస్థితుల ఒత్తిడి ఉండనిస్తుందేమటి?కాల తరంగానికి సహితం ప్రాణపూర్ణమైన మార్పునీ లోకరీతినీ ఒడిసి పట్టుకోవాలన్న నిశ్శబ్ద నిగూఢ వాంఛ ఉండదేమిటి? ఆ వరసన బొండ్లపాటి వారి ఇంట్లో గుసగుసలు సణుగుళ్లూ అల్లనల్లన ఆరంభమయాయి. క్రమక్రమంగా ఎడముఖాలూ పెడ ముఖాలూ చోటు చేటుకోసాగాయి. ముఖ్యంగా ఇటువంటి కొత్తతరహా హోరుకీ డేషింగ్ వాతావరణానికీ నాంది పలుకుతున్నవారు పెద్దకోడలు ప్రియంవదా–రెండవ కోడులు హరిప్రియాను. కారణం,వాళ్లిద్దరి భర్తలూ రెండు చేతులా సంపాదించే స్థాయిగల కార్పొరేట్ సంస్థల్లో పని చేస్తున్నారు. హోదాగల స్థానాలలో కొత్తబ్రాండ్ కార్లలో వెలుగొందుతున్నారు. అలాంటప్పుడు అత్తా మామలతో ఒరసుకుంటూ,ఇరుకింట్లో తొక్కిసలాటకి లోనవుతూ స్వేఛ్ఛా ప్రియత్వాన్ని అణచుకుంటూ అలవిగాని అత్తగారి హితోపదేశాలూ అనునిత్యమూ వింటూ–నిత్య గండంలా దాపురిస్తూన్న మెట్టింటి వారి గదమాయింపులతో ఎందుకు సర్దుకు పోవాలి? ఎన్నాళ్ళు సర్దుకుపోవాలి? వయసులో ఉన్న తమబోటి యవ్వన దంపతులకు ప్రైవేసీ ఉండవద్దా!చెంగు



చెంగున మూడ్
పొర్లుకుంటూ వచ్చినప్పుడల్లా
అచ్చటా ముచ్చటా
తీర్చుకోవద్దా!కొసరి
కొసరి యవ్వన జీవితాన్ని
బెరుకు బెరుకుగా దాగుడు
మూతలాడుతూ ఎందుకు
అనుభవించాలి? ఇంకొక
అడుగు ముందుకెళ్లి
చెప్పాలంటే తమ కాళ్ళ
పైన తాము నిలబడ
గల స్తోమత సాధించు
కుంటున్నప్పుడు మరొకరి
పంచన చేరి ఇలా కుక్కిన
పేనులా ఎందుకు మనుగడ
సాగించాలి? ఇన్నాళ్ళూ
అణగిమణగి చేసిన ఊడిగం
చాలదూ!ఉమ్మడికుటుంబం
పేర అందరికీ ఖర్చు పెట్టూ
తమను తాము అరగదీసుకు
న్నది చాలదూ!ఇక--
కడపటి కోడలు
సౌదామిని విషయానికి
వస్తే,అంతరంగాన
ఏముందో ఎలా జ్వలిస్తుందో
చెప్పడం కష్టం గాని,పైకి
మాత్రం వేరు పడటానికి
అంతటి ఉషారూ ఆసక్తీ
చూపించడం లేదు.ఉత్సాహం
యేమాత్రమూ కనబర్చడం
లేదు. దానికి ఒక కారణం
కాదు–పెక్కు కారణాలు
ఉన్నాయి సుమా!మొదటిది–
తాను కలవారింట పుట్టి
పెరగలేదు.ఉమ్మడి కుటుంబ
వ్యవస్థ విఛ్చిన్నానికి
తను కూడా కారణమని
తెలియనివ్వకూడదు.తెలిస్తే
ఇంట్లోవాళ్ళు, ముఖ్యంగా
అమ్మానాన్నలూ భరించ
రు.తనిలా చేసానని తెలిస్తే
చిన్నమ్మలూ పెద్దమ్మలూ
గగ్గోలు పడిపోతారు.
రెండవ కారణం–తన భర్తది
తపాలా శాఖలో మామూ
లు గుమాస్తా ఉద్యోగం.
అంతంత రాబడే––
అంచేత తను గొప్పలకు
పోవడానికి ప్రయత్నించడం
స్వేఛ్ఛా వాయువుల పేరిట
డాంభికాలు పలుకుంతూ
విడిగా ఉండాలనుకోవడం
పులిని చూసి నక్క వాతలు
వేసుకోవడమే అవుతుంది.
అంచేత తటపటా యిస్తూ–
తనలో తాను పరిపరి విధాల
అంతర్మధనానికి లోనవుతూ
అత్యాశపు అలలను కాలి
పాదాలకు తాకనివ్వకుండా
ఒదిగి నిల్చుంది.ఆ
మాటకు వస్తే——
స్వఛ్ఛమైన ఆకాశంలో
స్వేఛ్ఛగా విహరించే
పక్షుల్లా హాయిహాయిగా
ఉండటానికి ఎవరు
మాత్రం ఇష్ట పడరని?మరి
పరిస్థితులు కూడా
అనుకూలించ వద్దూ!ఇక
పైకి చూస్తే,ముగ్గురు
తోడికోడళ్లూ అప్పుడప్పుడు
కబుర్లాడు తూ కలసి
వెళ్ళడం చూసి విషయం
పూర్తిగా తెలియని ఆ ఊరి
ఇరుగు పొరుగు మనసున
ముచ్చటపడుతుంటారు.
మరి కొందరేమో——
నిజంగానే మారు మూలన
అసూయ పడ్తుంటారు
కూడాను–‘ఎంతటి
పొందిక–మరెంతటి
ఐక్యత’అనుకుంటూ–
–కాని నిజానికి వాళ్లు
ముగ్గురూ అలా పట్టు చీరలు
కట్టుకుని కబుర్లాడుకుంటూ
కలసి వెళ్లడం వెనుక
ఒక రాచకార్యమే దాగి
ఉందన్నది అక్కడి
వాళ్ళకు తెలియదు.ఆ
ముగ్గురు కోడళ్ళూ అలా
పేరంటాలకూ పెండ్లి

మండపాలకూ కలసి వెళ్ళేది
కేవలం శుభ కార్యాలకు
హాజరు కావడానికి
మాత్రమే కాదు;అదను
చూసి పదునుగా తమ
తమ భవిష్యద్దర్పణానికి
రంగుల కలలు పూసి
బృత్తర పథక రచన
చేసుకోవడానికి--ఒన్ ఫైన
మార్నింగ్ ఇంటి నుంచి
మూటా ముల్లే సర్దుకొని
స్వేఛ్ఛా విహంగాలలా
రెక్కలు విదిలిస్తూ
యెగిరిపోవడానికి.
ఇక నాలుగు లోగిళ్ళ
మధ్యనే ఉంటూ ఇంటి
పెద్దల ముందు,అందునా
అత్తామామల ముం
దు వేరుగా పెట్టబోయే
కుంపట్ల వ్యవహారం
గురించి మాట్లాడుకోవడం
కుదరదుగా!చాప క్రింది
నీరులా పోవలసిన
వ్యవహారం కార్య
రూపం దాల్చక
ముందే రచ్చ బండకు
చేరడం యేమాత్రం
బాగుంటుందని-- ఈసారి
ముగ్గురూ మూడో వీధిలో
తెలిసిన వారి పిల్లకు
ఉయ్యాలు వేసే కార్యక్ర
మానికి ఉక్కుమ్మడిగా
హాజరయారు.జన
సమ్మర్ధం అంతగా
లేకపోవడం గమనించి
ముగ్గురూ సంబర
పడిపోయారు.
ఎందుకంటే–విడిపోయి
వేరుగా వెళ్లిపోవడానికి
తగు ప్రణాళిక
తీర్చడానికి బోలెడంత
తీరికా వెసులుబాటూ
దొరుకుతాయి కదా!
అది వాళ్ళ
నాల్గవ రహస్య
సమావేశం.చాలా సేపు
మాట్లాడుకున్నతరవాత
చివరిగా వాళ్లు ఒక
కొలిక్కి వచ్చినట్టున్నా
రు.అదేమంటే——
ఎక్కడెక్కడ అద్దె ఇండ్లు
దొరుకుతాయి,ఎక్కడ
ముగ్గురూ ప్రక్క ప్రక్కల
ఇరుగు పొరుగుగా
ఉండగలమన్నది
తేల్చుకున్నారు.
కాని వాళ్ళలో చిన్నది
సౌదామిని మాత్రం పెదవి
విరిచింది.నిస్సహాయత
తెలియ పరుస్తూ
చెప్పింది–"నాకు మీ లాగే
పూర్ణ విశ్వాసం ఉంది, మీ
మరది కూడా నామాట
జవదాటకుండా–నాకోసం
గడప దాటి ఎక్కడికైనా
వచ్చేస్తాడని.ఆ మాటకు
వస్తే నాకు సహితం ఆ
అపర సూర్యకాంతంలా
తయారయిన అత్తగారి వద్ద
ఒరసుకుంటూ ఉండాలన్న
ఉబలాటమా యేమిటి!
కాని–" అని చప్పున
ఆగిపోయింది సౌదామిని.
"కానీ అరణా అంటూ
నాన్చడం యేమిటే!ఈ
వ్యవహారాన్ని ఒక కొలిక్కి
తేవడానికి మనం ఎంతగా
మధన పడ్డామని.
ఎంత పకడ్బందీగా
ప్లాను వేసుకుంటూ
వచ్చామని——చివరి
నిమిషానికి ఇలా వెనక్కి
తగ్గడం ఏమిటే సౌదా?"
వాళ్ళలో వయసులోనూ
అనుభవంలోనూ
పెద్దదైన ప్రియంవద
కోపంగా చూస్తూ అంది.
అప్పుడు ఎటువంటి
అలజడికీ లోనుకా కుండా
నిదానంగా బదులిచ్చింది



సౌదామిని–"విషయం అది కాదక్కా!మీరు వెళ్ళబో యే వీధిలోకి మేం కూడా రావడానికి సిద్ధపడాలంటే చేతిలో మా బావల్లా కార్పొరేట్ జీతం ఉండొద్దూ?అది మరీ పోష్ ఏరియా కదూ!అంచేత మీరు మొదట దారి కట్టండి.ఆలోపల నేనేమి చేస్తానంటే——గంతకు తగ్గ బొంతలా దగ్గర్లో ముఖ్యంగా మీ మరది పని చేస్తున్న సబ్ పోస్టాఫీసుకి దగ్గరగా ఒక సింగల్ రూమో డబుల్ రూమో వెతుక్కుంటాను,ఆతరవాత "టాటా! బాయ్ బాయ్!" అన్నమాటే!"ఇద్దరూ మిలమిలా మెరిసే కళ్ళతో చూసి ఒకేసారి గొంతులు కలిపారు–"భళే గడుసుదానివే!"అంటూ––

అలలు ఎటాక్ తరవాత ఎటాక్ చేస్తూ ఉంటే విశాలమైన రామకృష్ణ సముద్ర తీరం నిశ్శబ్దంగా తరిగి కరిగి పోవడం లేదూ! అలాంటప్పుడు కుటుంబ పెద్దల మనసు మాత్రం పదే పదే తగిలే సుత్తి దెబ్బలకు తట్టుకోలేక అలా అలా మెత్త బడటానికి ఎంత సేపు పట్టుందని––అదే తీరున మాధవయ్య వర్ధనమ్మ పెద్ద ప్రాణాలు కూడా ఓర్పు కోల్పోయి కోడళ్లిద్దరూ వెడలి పోవడానికి మౌన సంకేతంతో అంగీకారం తెలిపాయి.అలా అంగీకారం తెలుపుతూ,తమలో తాము సంసిద్ధులవుతూ కడపటి కోడలి వేపు చూపులు సారించి–"ఇక నీ వంతెప్పుడు?మీ ఆయన పోస్టాఫీసు ప్రక్కనే బాడుగిల్లు వెతుకు తున్నావా?" అని అడిగారు. సౌదామిని మాటా పలుకూ లేకుండా మూలకు ఒదిగి మౌనం వహించింది. భార్యాభర్తలిద్దరూ అనూహ్యమైన అలజడికి లోనయా రు. ఎంతైనా ఆత్మాభిమానం గల వారు కదా!––ఇక పోతే కొడుకులిద్దరూ తోకల్లా పెళ్ళాల వెనుక మౌన మునుల్లా సాగిపోతుంటే వాళ్ళు మాత్రం ఏం చేయగలరు? యత్నించినా ఎన్నాళ్ళు ఆపగలరు,నలుగురు ముందూ పరువు పోగొట్టుకోవడం తప్ప?ఇక వాస్తవానికి వస్తే యింట్లో మనవడో మనవరాలో తచ్చాడే భాగ్యం వాళ్ళకు కలగలేదు.ఉంటే—— పిల్లల ద్వారా రాయబారం నడిపే వారేమో!వాళ్ళ వేర్పాటుకి అడ్డుకట్ట వేయగలిగేవారేమో! ఇక వేరుపడ్డ పర్యావసానంగా బొండ్లపాటివారి ఇంటికీ కోడళ్ళిద్దరికీ మధ్యా పలకరింపులు తగ్గాయి. తద్వారా రాకపోకలు కూడా తగ్గాయి.మునుపు అప్పుడప్పుడు వచ్చిపోయే ఇద్దరు కొడుకులు కూడా క్రమక్రమంగా రావడం మానుకున్నారు; ఉద్యోగ బాధ్యతలు పెరిగాయన్న కారణం చెప్పి––ఇక వాస్తవానికి వస్తే,ఎవరికి వారే యమునాతీరే అని ఊరకేనా అన్నారు పెద్దలు! రోజులు అలా గడచి పోతున్నప్పుడు ప్రియంవదా హరిప్రియా

అనుకోకుండా ఒకనాటి
వాళ్ళ మెట్టిల్లు బొండ్లపాటి
వారి వీధికి అటుప్రక్కగా
వెళ్ళాల్సి వచ్చింది.కారులో
వేగంగా సాగిపోతూ
న్నఇద్దరికీ అసంకల్పితంగా
వృద్ధ దంపతులిద్దరూ ఎలా
కాలం గడుపుతున్నారో
చూసి పోవాలనిపించింది.
ఎంత దూరాలకు పోయినా
ఇద్దరు వృద్ధ దంపతులూ
వాళ్ళకు అత్తామామలే కదా!
ఆ బంధుత్వం కాదంటే
మాత్రం చెరిగి పోతుందా
ఏమిటి!అంచేత ఇద్దరు తోడి
కోడళ్లూ కూడ బల్కుకుని
కారుని వెనక్కి మరల్చి
తిన్నగా బొండ్లపాటివారింటి
ముందు కారాపారు.
కారు దిగకుండా అలా
అవలోకగా చూసారు.ఎవరో
స్త్రీ యింటి వాకిట కల్లాపు
చల్లి హంసరథం ముగ్గు
వేస్తూంది.ఎవరది చెప్మా–
అనుకుంటూ ఇద్దరూ కారు
దిగుతూ అటు వేపు నడిచారు.
చూసి అవాక్కయారు.ఆ స్త్రీ
ఇంకెవరో కాదు.తమ చిన్న
తోడికోడలే!అంటే యిన్నాళ్ళ
వరకూ అది వేరు కుంపటి
పెట్టలేదన్నమాట!ఇన్నాళ్ళూ
కుక్కిన పేనులా
అత్తా మామల
అదుపాజ్ఞలకు అణగి
మణిగి ఉంటూ ఇక్కడే
న్నమాట!పాపం,ఎంతటి
దీనావస్థ సౌదామినిది. అలా
దివ్యధీమాగా ఫీలవుతూ వెళ్లి
పలకరించారు;మన్ననతో
కాదు అభిజ్ఞాతంతో,తోడి
కోడళ్ళిద్దరినీ చూసిన
వెంటనే సౌదామిని
ముఖం వెలిగిపోయింది.
చెంగున లేచి వచ్చి ఇద్దరినీ
వాటేసుకుంది.వాళ్ళు
కూడా ముఖాలను చాటంత
చేసుకుని అడిగారుఏమిటిది
సౌదా!బాగా
సన్నబడినట్లున్నావే–
–“ఆమె నవ్వి అంది–
“నేనిప్పుడు ఉద్యోగం
చేస్తున్నాను. అంతేకాక
నిమిది నెల్ల క్రితం పురుడు
పోసుకున్నాను కదా–స్తంత
సన్నబడి ఉంటాను”ఇద్దరూ
విస్తుపోయినట్టు
చూసారు.“పురుడు
పోసుకున్నావా! మాకు
చెప్పనే లేదే!”ఇద్దరూ
ఏక కంఠంతో అడిగారు.
“నేనెలా చెప్పగలనక్కా!మీ
ఇంటి విలాసం కూడా
తెలియదాయె——అందునా
పురుడు ఊళ్ళో కదూ
పోసుకున్నాను!” అంటూ
తొడి కోడళ్ళద్దరి చేతుల్నీ
అందుకుని ఇంట్లోపలకు
నడిపించింది సౌదామిని.
అప్పుడు మరొక
ఆశ్చర్యం వాళ్ళను తాకింది
ఎండాకాలపు వేడి తీగలా–
–అత్తా మామలిద్దరూ
చెరొక పాపనూ జోకొడ్తూ
కూర్చున్నారు.ప్రియంవద
ఉత్కంఠ ఆపుకోలేక
అడిగింది–అత్తామామలకు
నమస్కరించాలన్న ధ్యాస
కూడా మరచి–“ఇద్దరు
పిల్లలెవరూ!” సౌదామిని
నవ్వింది–“ఇంకెవరు?నా
పిల్లలే!కవలలు.పగలంతా
అత్తా మామలే పిల్లల
ఆలనా పాలనా చూసు
కుంటారు.లేక పోతే నేను
నెమ్మదిగా ఉద్యోగం
చేయగలనా?ఉద్యోగం
మాట అటుంచు–
నేను ఒక్కెతనూ ఇద్దరు
పిల్లల్నీ సాకగ లనా!
మన అత్తామామలే

అన్నిటా తామై ఉండి చూసుకుంటున్నారు.వాళ్ళ భరోసా గాని భద్రత గాని లేకపోతే నేను ఉద్యోగం లో చేరగలనా!అసలు నాకు పిల్లలను బోర్లా పడుకోబట్టి యెలా లాఘవంగా నీళ్ళు పోయాలో కూడా తెలియదాయె—— ఇప్పుడిప్పుడే అవన్నీ నేర్చుకుంటున్నానుకో--"

ఇద్దరికీ నడినెత్తిన సమ్మెట పోటు తగిలినట్లయింది.నిజమే మరి--ఎంతటి పెద్ద జీత భత్యాలిచ్చి పని సహాయానికి కుదుర్చుకున్నా,వాళ్ళు ఆయాలైనా బేబీ సిట్టర్సు లైనా స్వంత తాతా బామ్మల్లా చూసుకోవగలరా!వట్టి పాలూ జావా పెట్టి పెంచి పెద్ద చేస్తే కదా!మమతానురాగాలు పోసి కదూ మనవళ్ళనూ మనవరాండ్రనూ ప్రాణ ప్రదంగా పెంచి పెద్ద చేస్తారు! వయసులో చిన్నదైనా చిన్న తోడికోడలకు ఉన్నంత యింగితం తమకు లేకుండా పోయింది కదా!

ఇప్పుడు హరి ప్రియా ప్రియం వదా కడుపుతో ఉన్నారు.నిండు చూలాలిద్దరూ--ఇటీవల వాళ్లు కూడా కార్పొరేట్ వ్యవస్థలలో చేరి ఉద్యోగాలు చేస్తూన్న వర్కింగ్ ఉమెన్. పుట్టింటికి వెళ్ళి పురుడు పోసుకున్నా ఆ తరవాత బిడ్డల ఆలనా పాలనా చూడటానికి అమ్మానాన్నలూ ఆడపడుచులూ ఇల్లు వడిచి తమతో ఎక్కువ రోజులు గడపలేరు కదా!

వాళ్ళిద్దరి సందిగ్ధావస్థనూ గమనిస్తూ సౌదామిని మనసున లోతుగా అనుకుంది;ఎంతగా వయసులో తనకంటే పెద్దవారయినా,ఎంతగా ఉన్నవారి కుటుంబానికి చెందిన వారయినా తను కాలమంతా వాళ్ళ చెప్పు చేతల్లో వాళ్ళ మాట వింటూ ఉండలేదు కదా!ఏదో ఒక దశన తనకు తానుగా ఉండటం అలవర్చుకోవాలి కదా!అలా ఉంటేనే కదా రేపు కుటుంబ బాధ్యతల్ని అత్తామామల్లా తన స్వాధీనంలోకి తీసుకోగలదు



# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక

## ఎపిసోడ్ –7 :”ప్రతి బిస్కెట్ మీద మీ పేరు రాసుంటుంది “

ఆంజనేయులుచేసే ప్రతి  ప్రయత్నం  విఫలం అవుతున్న ప్రతి సారి తనలో పట్టుదల మాత్రం అంతకు అంతకు పెరిగి పోతూనే ఉంది  .ఎలాగైనా సరే , తన ఉళ్ళో , తన వారి మధ్య మంచి పేరు కొట్టెయ్యాలి అనే తాపత్రయం నిద్ర పోనివ్వటం లేదు ఆంజనేయులకు .

ఓ రోజు రాత్రంతా , తన కోతి మూకతో ఫోన్లో మాట్లాడి ,అలోచించి అలోచించి చివరకి తక్కువ ధరలో బంగారపు నగలు అమ్మితే ఆడవాళ్ళు ఎగబడి కొనుక్కుంటారు కాబట్టి , ఓ మంచి నగల దుకాణం ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నారు .పైపెచ్చు ఈ మధ్య సినిమా స్టార్లతో ప్రచారం చేయిస్తే జనం ఎగబడి కొంటున్నారు అని ఓ కొండముచ్చు సెలవిచ్చింది . తెలుగు సినిమా స్టార్లతో నే కాక తెలుగు , తమిళ , మళయాళ సినిమా స్టార్లతో ప్రచారం చేయిస్తే ఇంకా ఎక్కువ అమ్మకాలు జరుగుతాయి అని ఇంకో కొండ ముచ్చు విన్నవించుకుంది . కోతి ముక సలహాలు బాగా నచ్చి ఆంజనేయులు నగల దుకాణం ప్రారంభించాలని నిర్ణయం తీసేసుకున్నాడు .

ఇక అప్పటి నుంచి  మన ఆంజనేయులు, గుండు వాడిని తెగ ఫాలో అయ్యిపోవటం మొదలు పెట్టాడు .నిద్ర లో కుడా ,” డబ్బులు ఉరికే రావు అని కలవరించటం మొదలు పెట్టాడు “. తను కుడా గుండు వాడిలా ఏదన్న మంచి గెటప్పు తో ఓ ఊత  పదంతో



జనం లోకి వెళ్లి బాగా పేరు తెచ్చు కోవాలని కలలు కనటం మొదలు పెట్టాడు .ఆలోచించగా , ఆలోచించగా చివరకి మనోడికి ఓ ఉత పదం దొరికింది .అంతే ఇహ తన గేటప్పుకుడా పూర్తిగా మార్చేశాడు . ఓ నాటకాల కంపెని దగ్గర నగలు అరువుతెచ్చుకుని ,కుబెరుడిలా వేషం వేసుకుని ,"ప్రతి అన్నం మెతుకు మీదా తినేవాడి పేరుంటుంది .ప్రతి బంగారపు నగ మీద ధరించే వాళ్ళ పేరుంటుంది ,అది మీదే ఎందుకు కాకూడదు ..రండి అతి తక్కువ ధరకు బంగారము కొనండి" అంటూ ప్రచార చిత్రాలు తాయారు చేయించాడు .
ప్రచార చిత్రం జనాల్లోకి బాగానే వెళ్ళింది . ఎప్పుడెప్పుడు ఆంజనేయులి నగల షాపు ప్రారంభి స్తారా అని జనం ఎదురు చూడసాగారు .

★★★

సిటీ లో మంచి రద్దీ గా ఉండే చోట ఆంజనేయులు అద్దె ఎక్కువైనా భయపడకుండా ఓ మంచి షో రూము అద్దెకు తీసుకుని నగలషాపు ప్రారంభించాడు .

దుబాయ్ లో నాణ్యమైన బంగారం దొరుకుతుంది , డిజైన్లు కుడా బాగా దొరుకుతాయి అని చెప్పటం తో , ఖర్చు ఎక్కువైనా ,తన దగ్గర ఉన్న డబ్బు మొత్తం పెట్టుబడి పెట్టి రక రకాల డిజైన్ల తో నగలు కొనుగోలు చేసి తీసుకొచ్చాడు . తీరా తెచ్చిన తరువాత కాని తెలియలేదు , టాక్సులు ఎక్కువ కట్టటం వాళ్ళ నగల ధరలు బాగా పెరిగాయని . ఇప్పుడు ప్రారంభం లోనే ఆ ధరకు అమ్మితే ఎవ్వరు కొనరని చెప్పటం తో చేసేదది ఏమి లేక , నష్టం వచ్చినా తక్కువ ధరకే అమ్మాలని నిర్ణయించుకున్నాడు .

షాపు ప్రారంభం , మంచి క్రేజ్ ఉన్న సినిమా స్టార్ తో చేయిస్తే బాగుంటుందంటే , చేతిలో డబ్బు లేక పోయినా , అప్పు చేసి మరి ఓ లేడీ స్టార్ని తీసుకు రావాలని నిర్ణయించుకున్నాడు .

తీరా అ సినిమా స్టార్ని కలిసి ప్రారంభోత్సవానికి రమ్మని ఆహ్వానిస్తే , ఆవిడ పెట్టిన కండిషన్లు విని ఆంజనేయులుకు మూర్చ వచ్చినంత పని జరిగింది .

ఎసి కారు , ఎ సి రూము ,ఆవిడకే కాక , ఆవిడ సిబ్బందికి , ఆవిడతో వచ్చే సెక్యూరిటీ కి ..ఇలా ఓ ఓ యాభై మందికి రెండు రోజులు స్టార్ హోటల్లో సంతర్పణ చెయ్యాల్సి వచ్చింది .పై పెచ్చు షో రూము ప్రారంభించినందుకు ,రెండు లకారాల నెక్లెస్సు అదనం .

తీరా ఆవిడని బుక్ చేసిన తరువాత ,లోకల్ ఎం ఎల్ ఏ నుంచి ఫోను వచ్చింది ."ఏమయ్యా ఎవరో ఉరు పేరు లేని సినిమా స్టార్ని పిలుస్తున్నావట , ఇక్కడ ఉండే ఎం ఎల్ ఏ ని పిలవవా

" అని ఇంతెత్తున అరిచాడు . అరవటమే కాక పోలీసులకు బందో బస్తు ఇవ్వ వద్దు అని హుకుం జారి చేసి షోరూం ప్రారంభానికి అడ్డం పడ్డాడు .

ఎందుకంత కోపంగా ఉన్నాడు అని ఆరా తీస్తే ఆ మాహానుభావుడు ఆ సినిమా స్టారు కి పెద్దా ఫాన్ అట .చేసేది ఏమిలేక , ఎం ఎల్ ఏ ను , పనిలో పనిగా జిల్లా కలెక్టర్ను , ఎస్పిని పిల్చాడు .వాళ్ళు వస్తే బందో బస్తు ఎటు చేస్తారు కదా అని .

★★★★

షోరూం ప్రరంభించే రోజు రానే వచ్చింది , సినిమా స్టార్ని చూడటానికి జనం ఎగ బడ్డారు .ఇసక వేస్తే రాలనంతగా జనం వచ్చారు . ఎటు పోలీసులు బందోబస్తు చేసారు కాబట్టి ఎ ఇబ్బంది లేకుండా పోయింది .వచ్చిన జనాన్ని చూసి ఆంజనేయులు సంతోషానికి అవధులు లేకుండా పోయింది . ఇక తన షోరూం లో అమ్మకాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుందని ఆనంద పడ్డాడు .

ఆరాత్రి తన షోరూం లో అమ్మకాలు ఇబ్బడి ముబ్బడిగా సాగి . దేశం మొత్తం అటువంటి షోరూములు పెట్టినట్టు కలలు కంటూ నిద్రపోయాడు .

కానీ తెల్లవారిన తరువాత , న్యూస్ పపెర్ లో వచ్చిన వార్త ను చూసి గుండె ఆగినంత పనయ్యింది .

న్యూస్ పపేర్లో మొదటి పేజిలో , సినిమా స్టార్ని గోకిన ఎం ఎల్ ఏ ..అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో ..ఫోటో తో సహా వేసారు .

వెనక పేజి అమాంతంగా పెరిగిన బంగారం ధర ..లక్ష దాటినా పది గ్రాములు అంటూ ఇంకో వార్త

పేపరు చదవటం పూర్తి చేసాడో లేదో, మొబైల్ అదే పనిగా మోగటం ప్రారంభించింది. .చూస్తే అది ఎం ఎల్ ఏ నంబరు .

ఎం ఎల్ ఏ ఏమంటాడో అని భయం భయంగా ఫోన్ తీసాడు .



అంతే అవతల పక్కనుంచి .."నా ....నీ ...." అంటూ ఒకటే వినలేని బూతులు ...చివరికి అసలు వ్యాపారం ఎలా చేస్తావో చూస్తా అంటూ , ఆంజనేయులు చెప్పేది వినిపించుకోకుండా ఫోన్ పెట్టేసాడు .

ఆంజనేయులు చేసేది ఏమి లేక .. కోతి ముకను పిలిచి విషయం మొత్తం చెప్పాడు .విషయం విన్న కోతిముకా ఒకటే నవ్వటం ప్రారంభించారు .

వాళ్ళు ఎందుకు నవ్వుతున్నారో అర్ధం కాక ఆంజనేయులు తెల్ల మొఖం వేసి చూస్తూ ఉండి పోయాడు .

ఓ రెండు నిమిషాల తరువాత కోతిముకలోని ఒక కొండముచ్చు " అన్నా మనమేగా ఆ ఫోటో తీసింది . వాడి సినిమా స్టారు వచ్చిన దగ్గర నుంచి గోకటం మొదలు పెట్టాడు . ఎటు వాడు మనకు శత్రువేగా అని నలుగు ఫోటోలు టక టక లాగించేసాము "అంటూ చావు కబురు చల్లగా చెప్పాడు.వాళ్ళ మాటలకు ఆంజనేయులికి బుర్ర పాడయ్యి పిచ్చి చూపులు చూడటం ప్రారంభించాడు .

ఇంక చేసేదేమీ లేక ఏమి జరిగినా ఎదుర్కోటానికి సిద్దపడి , చిన్నగా షోరూం కి వెళ్ళాడు .షోరూం లో ఒక్క కస్టమరు కుడా కనపడలేదు . ఏమిటా అని వాకాబు చేస్తే బంగారం ధర పెరగటం వాళ్ళ కస్టమర్లు తమ కొనుగోళ్లను వాయిదావేసుకున్నారని తెలిసిన ఆంజనేయులికి ఏడుపు ఒక్కటే తక్కువ అయ్యింది .రెండురోజులు ఒక్క కస్టమరు కుడా తిరిగ చూడలా . మూడో రోజు మాత్రం , ఓ నాలుగు కార్లలో బిలాల బిల మంటూ ఓ పాతికమంది షోరూం లోకి జొరబడ్డారు .వాళ్ళందరిని చూసి ఆంజనేయులు తెగ మురిసిపోయాడు . కాని వాళ్ళు రావాటం రావటం తోనే , ఒకడు " వి ఆర్ ఫ్రం కస్టమ్స్ ..." అని , " మరొకడు వి ఆర్ ఫ్రం ఇన్కం టాక్స్ ..." మరొకడు " సేల్స్ టాక్స్ .." అని అందరు ఒకేసారి గుంపుగా ఆంజనేయులు మీద పడ్డారు .

ఇంకా తరువాత ఏమి జరిగి ఉంటుందో తెలిసిందే కాదా . మనవాడి షోరూం కి సీలు వేసి చక్కా పోయారు .
సంపాదించింది మొత్తం ఊడ్చుకుని పోవటం తో చేసేది లేక ఆనజనేయులు మళ్ళి అమెరికా బాట పట్టాడు .★★★

క్రైం సీరియల్



సీరియల్






# రక్షకుడు

డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

.

సమయం ఎనిమిది గంటలైంది. డ్రైవరు వస్తే వెంకటరమణని ఫామ్ హౌస్ కి పంపించి, తన స్నేహితుడు, రంగప్రసాదుని కలవాలనుకున్నాడు మాధవ్. కానీ డ్రైవరు జాడలేదు. ఇంతలో మాధవ్ మార్గదర్శకత్వంలో పిహెచ్.డీ చేస్తున్న శశికళ వచ్చింది.

మాధవ్ ఆమెను చూసి కాస్త ఆందోళంగా " నువ్వెందుకు వచ్చావు? నిన్న రాత్రి నీ థీసిస్ చాప్టర్లు సరి చేసి మెయిల్ చేసాను" అని అడిగాడు.

"పర్వాలేదు సర్! డాక్టర్లు నడవమనే చెప్తున్నారు. నిన్న మా అత్తగారికి ఆరోగ్య సమస్య వచ్చింది. అందువల్ల పెళ్ళికి రాలేక పోయాను. ఇంటికి వస్తే, మిమ్మల్ని, సారుని ఒకే సారి చూడవచ్చని వచ్చాను."

"రా! సారు ఈ గదిలో వున్నారు" అని మాధవ్ శశికళను వెంకట రమణ వున్న గదిలోకి తీసుకుని వెళ్ళాడు.

ఆ తర్వాత అతను వంటగదిలోకి వెళ్ళి, రమణితో, " పిన్నీ! ఒక స్కాలర్ వచ్చింది. ఆమె ఆరు నెలల గర్భవతి. కాసిని పాలు వేడి చెసి ఇస్తావా?" అని అడిగాడు.

"ఇస్తాను గానీ, ఇంక పాలు వుండవు. నీహా ఇంకా లేవలేదు. తనకి పాలు..."

"నేను ఇన్స్టాలో తెప్పిస్తా. పది నిమిషాల్లో వస్తాయి"

"సరే" అని ఆమె అతను కోరినట్లు ఒక కప్పు వేడిపాలు అతనికి ట్రే లో పెట్టి యిచ్చింది,

# క్రైం సీరియల్



**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

మాధవ్ పాలు తెచ్చి ఇవ్వగానే ఆమె సంభ్రమంతో, "సర్! మీరు తేవడమేమిటి? నన్ను పిలిస్తే, నేనే వచ్చితీసుకునేదాన్ని" అని కప్పు అందుకుంది.
ఇంతలో డ్రైవరు వచ్చి కారు సిద్ధం చేసి, ఫోన్ చేసాడు.
పాలు త్రాగిన తర్వాత, శశి కళ లేచి,"మేడం ని పిలిస్తే, కలిసి వెడతాను" అంది.
ఆమె నిద్ర లేవలేదని చెప్ప బుద్ధి కాక, " ఆమె వుదయమే రిసెర్చ్ పని మీద, స్నేహితురాలి ఇంటికి వెళ్ళింది" అని చెప్పాడు.
శశికళ రెండు వెండి దీపం కుందులు కానుకగా యిచ్చింది,
"ఎందుకమ్మా! ఇంత ఖరీదైనవి. అసలే ఖర్చుల్లో వున్నావు." అన్నాడు మాధవ్ నొచ్చుకుంటూ.
"మీకు యేమిచ్చినా నా ఋణం తీరదు" అంటూ ఆమె ఆ కానుక అతని చేతిలో పెట్టి, నమస్కరించి వెళ్ళిపోయింది. ఇదంతా దూరం నుంచి గమనిస్తున్న రమణి నొసలు చిట్లించింది.

మాధవ్, వెంకటరమణ, అలావెళ్ళారో లేదో, నీహారిక ఆవులిస్తూ, మేడ దిగి వచ్చింది. ఆమెను చూడగానే, చంద్రుని రాకతో వికసించిన కలువలా, రమణి ముఖం విప్పారింది.
" నాన్న యెటు వెడుతున్నాడు?"
"మీ ఆయన ఫామ్ హౌస్ కి తీసుకెడుతున్నాడు. ప్రొద్దున్నే ఒక గర్భవతి వచ్చి మీ ఆయనతో గుస గుసలాడి వెళ్ళింది.
ఇప్పుడు మీ నాన్న, ఫామ్ హౌస్ పిల్లకోసం అక్కడికి పోతున్నాడు. ఎంత వయసొచ్చినా మగవాడి బుద్ధి మారదు".
"నీ కన్నీ అనుమానాలే. ఆ అమ్మాయి మాధవ్ స్టూడెంట్. కాస్త కాఫీ ఇవ్వు. తలనొప్పిగా వుంది."
"నిద్ర లేకపోతే అలానే వుంటుంది. మాధవ్ ఉన్న పాలు ఆ పిల్లకిచ్చేసాడు"
ఇంతలో డోర్ బెల్ మ్రోగింది. ఇన్స్టా పాలు వచ్చాయి. రమణి అవి అందుకుని మౌనంగా వంట గదిలోకి .
వెళ్ళింది.
నీహారిక బద్ధకంగా సోఫాలో పడుకుని కళ్ళు మూసుకుంది.
"మీ ఆయన", "ఆ గర్భవతి పిల్ల". అని



మేనత్త అన్నమాటలకు, నీహారికకు నవ్వు వచ్చింది. మేనత్త అనుమానాల పుట్ట. మామయ్యని ఎన్నో ప్రశ్నలతో, సతాయిస్తూండేది. ఆ మహానుభావుడు, భరించలేక మౌనముని అయ్యాడు. అందువల్ల ఆయన కావ్యకి మంచి ఆలంబన కాలేక పోయాడు. అయితే, ఇప్పుడు కూతురి పెళ్ళి విషయంలో ఆయన మౌనం వీడాడు. ఎంత మంచి విషయం. దీనికి కారణం నాన్న. ఆయన ఎదుగుదల, ఆలోచనలు. చదువూ వుద్యోగం ఆడా మగా అనే తేడా లేకుండా అందరికీ ముఖ్యమనే ఆయన సిద్ధాంతం. ఆయన మాటలు, చేతలు కుటుంబంలో అందరికి ప్రేరణగా మారాయి.

నీహారిక అలోచనలకు అంతరాయం కలిగిస్తూ , రమణి ఆమె చేతికి కాఫీ కప్పు నందించి యిలా అంది.

"కావ్య ని చదివించాలని మీ మామయ్య పట్టు బడుతున్నాడు. మీ యూనివర్సిటీలోనే చేరతానంటోంది. నువ్వుంటావనే నా ధైర్యం. ఇంతకీ నీ కోర్సు ఇంకా ఎన్నేళ్ళుంటుంది?"

"కావ్య చదువు గురించి బెంగ పెట్టుకోకు. నేను చూసుకుంటా. నా లాగే హాస్టల్లో వుండి చదువుకోమను. టైము కలిసి వస్తుంది. అటూ ఇటూ తిరిగే కష్టముండదు."

" ఏమో తల్లీ, పెళ్ళి చేసేస్తే, బాగుండేది. ఈ వయసు పిల్లలకి మంచి సంబంధాలు వస్తాయి. వయసు పెరిగితే, సంబంధాలు రావని అనను గానీ ఖర్చులెక్కువ పెట్టాల్సి వస్తుంది."

"మనదేముంది అంతా భగవంతుడి దయ అని అంటావు కదా! మరి ఈ దిగులు మాటలెందుకు?"

" భయమే! ఏమవుతుందో తెలియని భయం. నీ విషయమే చూడు. ఎప్పుడైనా పని వాడు నీ మొగుడవుతాడని అనుకున్నామా? ఒక్క మొగుడే కాదు, ఆస్తికి వారసుడు, యజమాని అయ్యాడు. కూతురి పెళ్ళి అని ఏదో వుద్వేగంతో కన్నీరు పెట్టుకుంటే, నట్టింట్లో యేడవవద్దని మందలించాడు. కన్నకడుపు కోత ఎవరికి అర్థం అవుతుంది? మీ అమ్మ బ్రతికుంటే ఇలా జరిగేదా? ఇక్కడ మాధవ్, అక్కడ ఫామ్ హౌస్ లో కిరణ్మయి. మీ నాన్నకి వాళ్ళ మాటే వేదవాక్కు. ఎన్ని లక్షల ఆదాయం ఆ పిల్లకు కట్ట బెడుతున్నాడో మీ నాయన! లెక్క పెట్టేందుకు భార్య లేదు. నువ్వా చిన్న పిల్ల వు. మేమా పరాయి వాళ్ళము."

మేనత్త మాటలు మొదట అసంబద్ధమైన ఆరోపణలుగా అనిపించినా, లోతుగా పరిశీలిస్తే అవి అనుమానాస్పదంగా, విచారణ యోగ్యంగా అగుపించాయి. అనుమానిస్తే తప్పేముంది? అనుమానం పెనుభూతం అంటారు. మంచిదే కదా?నిజం తెలిసే దాకా, జాగ్రత్త పడేలా చేస్తుంది.

"నేను అంతా గమనించుకుంటాలే. ఊరికే ఆందోళన పడకు" అని

# క్రైం సీరియల్

నీహారిక రమణికి ధైర్యం చెప్పింది.

@@@@

నేడు రెండో రాత్రి నాటకానికి తెరలేచింది. నీహారిక ఎన్నో ప్రశ్నలతో గదిలోకి ప్రవేశించింది. మాధవ్ నిశ్చింతగా బాల్కనీలో వెనుకకు వాలే సోఫాలో కాళ్ళు ముందుకు చాచి విశ్రాంతిగా పడుకున్నాడు. అది చూసి నీహారిక నిరుత్సాహపడింది. నిన్న అక్షయ్ కి జరిగిన అవమానానికి బదులు తీర్చుకునేందుకు ఆమె ఆలోచనలు చేసింది. శశికళ తో అతని అనుబంధం నిష్కళంకమైనది కావచ్చు, కానీ నిలదీయడానికి ఒక మంచి అంశం. ఏదో ఒక స్పర్ధ, ఏదో ఒక జగడంలేకుంటే, భర్త కాని భర్తతో కాలం గడపాలంటే కష్టమే. రెండో రోజుకే, మనసు కుచించుకుపోతోంది. ఇలా ఎన్నాళ్ళు? మరణ భయంతో నాన్నఈ పరిస్థితి కల్పించారు. ఇది అక్షయ్ నుంచి నన్ను విడదీయడానికి చేసిన కుట్ర కాదు గదా?

పనిలేని సోమరి బుర్ర, దెయ్యాల కార్ఖానా, అన్నది నిజమే. నీచమైన ఆలోచనలు వస్తున్నాయి. ఋగ్వేద శ్లోకం:

"ఆనో భద్రా కృతవో యంతు విశ్వతో"

ఇలాంటి సమయంలో అనుసరణీయం.

అన్ని దిక్కులనుంచి మనకు ఉన్నతమైన ఆలోచనలు రావాలనన్నది దాని అర్థం. ఆలోచనలు సూర్య కిరణాల వంటివి. జ్ఞాన ప్రకాశానికి అజ్ఞాన చీకట్లు తొలగిపోతాయి. దివాకరుడు త్రిమూర్తి స్వరూపము. పూర్వులు సూర్యుడినుంచి స్ఫూర్తి పొంది జీవితం సాగించారు.

బ్రహ్మ స్వరూపమ్ ఉదయే, మధ్యాహ్నేతు మహేశ్వరః |
అస్తమానే స్వయం విష్ణు:
త్రయీమూర్తి: దివాకరః

ఉదయం అతను బ్రహ్మ. సృజనాత్మక శక్తినొసగు వాడు. మధ్యాహ్నం శివుడు అంటే క్రియా శక్తి ప్రదాత. సాయంత్రం విష్ణు మూర్తి సర్వార్థ రక్షకుడు.

రక్షకుడు అన్న పదం మదిలో మెదలగానే ఆమెకు మాధవ్ మైత్రేయికి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. మాధవ్ రక్షకుడు. ఆధ్యాత్మికంగా ఆలోచిస్తే అతను విష్ణు స్థానంలో నా వెంట వుంటున్నాడు. లౌకికంగా చూస్తే, రాజకీయ నేతలకు వుండే బాడీ గార్డ్. సినిమా వాళ్ళకు వుండే బౌన్సర్. కానీ నాన్న భయం వల్ల మొగుడయ్యాడు. సారీ! మళ్ళీ మళ్ళీ నాన్న దగ్గరికే వస్తున్నా. ఎలా వున్నారో? హాయిగా నిద్రపోతూండాలి. నా చిన్నతనంలో అమ్మ అడిగేది నువ్వు నాన్న కూచివా, అమ్మ చెల్లమా అని. నేను నాన్న కూచినంటే ఆవిడకు సంతోషంగా వుండేది. ఆవిడకు భర్త అంటే ప్రాణం. నీవే తల్లివి, తండ్రివి. నీవే నా తోడు నీడ. నీవే సఖుడవు అని భావిస్తూ భర్తని గౌరవించేది. నాకు అక్షయ్ భర్త అయితే, అటువటి భావం కలుగుతుందా?

అనుమానమే. రుక్మిణీ శ్రీకృష్ణుని వలచి సందేశం పంపింది.
"పురుష సింహమ! సింహముపాలి సొమ్ము గోమాయువు గోరు చందమున నన్ను...వడి దాగొనిపోయెద నంచు నున్నవాడు"
శ్రీకృష్ణుడు విని స్పందించాడు. భామినిని రణం చేసి మరీ సొంతం చేసుకున్నాడు. ఆ పని అక్షయ్ చెయ్యలేదు. ఒక మగువ మనోహరుడు చేయవలసిన ప్రయత్నం, చేయలేదు. పాటించవలసిన ధర్మం, పాటించలేదు.
అయినా నా మనసు, అతడిని క్షమిస్తోంది.
వేరే పనిలేక చర్విత చరణంగా నా గురించి ఆలోచిస్తున్నాను.
రేపు యూనివర్సిటీకి వెళ్ళిపోవాలి. ఒక్క సారి చదువులో పడితే, వేరే విషయాల గురించిన ఆలోచనలు అవంతట అవే మటు మాయమవుతాయి.
అలా అనుకున్నాక ఆమె మనసు తేలిక పడింది బయటికివెళ్ళి చూసింది.
మాధవ్ ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. అతడినలా చూస్తూంటే ఆమెకు 'ది లయన్ స్లీప్స్ టునైట్' పాట గుర్తుకు వచ్చింది. దాని అనుకరణగా ఇలా అనుకుంది.
వీహీహీహీ దీ హీహీహీహీ
వీఒహ్... అవీం అవయ్
సింహం నిద్రిస్తోంది
ఈ గాఢ నిశీధిలో, ఈ మూల భవంతిలో
సింహం నిద్రిస్తోంది.
ఈ వెరపెందుకు, ఈ వెతలెందుకు
సింహం నిద్రిస్తోంది.
వీహీహీహీ దీ హీహీహీహీ
వీఒహ్ ...అవీం అవయ్.
ఇదేమీ ఎరుగని మాధవ్, నిర్మల వదనంతో, ప్రశాంత చిత్తంతో, నిద్రాదేవి ఒడిలో సేద తీరుతున్నాడు.

@@@@

ఉదయం అయిదు గంటలకు మాధవ్ నిద్రలేచి, ఒళ్ళు విరుచుకున్నాడు. నీహారిక వచ్చే లోపు ఒక కునుకు తీయాలనుకుని పడుకున్నాడు. అదే గాఢ నిద్రగా మారింది. మరో రోజు ప్రారంభమైంది.
మళ్ళీ మామూలు రొటీన్ లో పడాలి అంటే, నా ఫ్లాట్ కి వెళ్ళిపోవాలి. అక్కడి నుంచే నా త్రిముఖవ్యూహాన్ని అమలు పరచాలి.
మొదటిది. గ్రామంలో వున్న పొలాన్ని అమ్మి వేసి, ఆ డబ్బును స్థిర డిపాజిట్లలో, మూచ్యువల్ ఫండ్స్ లో పెట్టాలి. అక్కడ వున్న ఇంటిని అమ్మడానికి రమణి ఒప్పుకోదు. అందువల్ల అందులో వాటాకు వెల కట్టి వసూలు చేయాలి. కానీ వాళ్ళ దగ్గర అంత డబ్బుండదు. ఈ పని వెంకట రమణ ఇప్పటికే చేసి వుండాల్సింది కానీ నిక్కచ్చిగా వ్యవహరించలేక చేయలేదు.
రెండవది అక్షయ్ ని రప్పించడం. అతడు వస్తే, అతడి బలహీనతలు, కళ్ళ ముందు కనబడతాయి. అవి అతని పట్ల విముఖతను పెంచుతాయి. నీహారిక అతని ఆకర్షణ నుంచి బయట పడుతుంది. మళ్ళీ

క్రొత్త జీవితం మొదలు పెడుతుంది.
మూడవది, నీహారికను కాపాడుకోవడం. అందుకోసం ఆమెకు తెలియకుండా ఆమె చుట్టూ ఒక రక్షక వలయం యేర్పాటు చేయడం. ఆ వలయంలో ఆమె ముగ్గురు స్నేహితులు, నాస్కాలర్లు, రంగ ప్రసాద్ మనుష్యులు వుంటారు. అవసరాన్నిబట్టి వారు చైతన్యవంతమై ఆమెకు అండగా వుంటారు.
ఇలా ఆలోచిస్తూ అతను కాలకృత్యాలు తీర్చుకుని, క్రిందికి వెళ్ళాడు. వెంకట రమణ హాలులో కూర్చుని వున్నారు. రమణి వంటగదిలో కాఫీ పెడుతోంది.
"సుప్రభాతం అల్లుడూ" అని వెంకట రమణ వుల్లాసంగా అన్నాడు. ఆ క్రొత్త పిలుపు ఆయనకు ఆనందానిస్తోంది.
" సుప్రభాతం మావయ్యగారు. ఇవాళ మీరు చెయ్యాలనుకున్న పనులేమన్నా వున్నాయా? "
" లేవనే చెప్పాలి. అన్నిపనులు పూర్తయ్యాయి. నిన్నకిరణ్మయికి చెప్పాను, నేను తోటకు రాకపోతే, నువ్వే రావాలి అని. అన్ని భారాలు నీ మీద మోపాను. ఆ పిలుపు వచ్చినా ఎటువంటి చింత లేదు,"
"ఉదయమే ఆ మాటలేమిటి? పనులున్నాయా అని అబ్బాయి అడిగాడు. ఉంటే వున్నాయని చెప్పు. లేకుంటే లేవని చెప్పు. ఈ వైరాగ్యం కబుర్లెందుకు?" రమణి కాఫీ యిస్తూ విరుచుకుపడింది.
వెంకట రమణ ఆమెకు బదులివ్వలేదు. కాఫీ త్రాగుతూ ఆమెనే చూస్తూ వుండిపోయాడు.
" వచ్చినపని అయిపోయింది. ఈ రోజు ఇంటికి వెడతాను. మళ్ళీ కావ్యను యూనివర్సిటీలో చేర్చడానికి వస్తాను." అంది రమణి.
" అలాగే. మాధవ్ ఆమెకు బస్ టికెట్ ..."అంటూ వెంకట రమణ గుండె మీద చెయ్యి వేసి శ్వాస ఆడక ఇబ్బంది పడసాగాడు. అకస్మాత్తుగా వచ్చిన ఈ మార్పుకు భయపడుతూ మాధవ్,మందు బిళ్ళ తెచ్చి ఆయన నాలుక క్రింద వుంచాడు. రమణి గట్టిగా నీహారికా, నీహారికా అని అరిచింది. నీహారిక వులిక్కిపడి క్రిందకు పరుగెత్తుకుని వచ్చి, తండ్రి చెంత నిలిచింది. తండ్రి పడుతున్న బాధను చూసి ఆమె మనసు విల విలలాడింది. తండ్రి బుగ్గ నిమురుతూ,' నాన్నా! తగ్గిపోతుంది" అంటూ కన్నీరు పెట్టింది.
(ఇంకా ఉంది )




జీవితం ఒక వస్తువుతో రూపొందించబడింది. దానిని దేవుడు అని పిలవండి, దానిని పదార్థం అని పిలవండి, విద్యుత్తు అని పిలవండి. ఒకటి మాత్రం ఖచ్చితంగా ఉంది – జీవితంలో ఒకే ఒక వస్తువు ఉంటుంది. అత్యంత లోతుగా, జీవితం ఒక ఐక్యత. మీరు దానిని మీకు నచ్చిన విధంగా పిలవవచ్చు. శాస్త్రవేత్తలు దీనిని పదార్థం అని పిలిచేవారు, ఇప్పుడు వారు దానిని విద్యుత్ అని పిలవాలని నిర్ణయించుకున్నారు. మతపరమైన ప్రజలు దానిని దేవుడు అని పిలవాలని నిర్ణయించుకున్నారు, మతం లేని వ్యక్తులు దానిని ప్రపంచం అని పిలవాలని నిర్ణయించుకున్నారు.

మానవ సంభావ్య ఉద్యమంలో బాబా బోధనలు బాగా ప్రశంసించబడ్డాయి కాబట్టి,బాబా వద్దకు వచ్చే వారిలో ఎక్కువ మందికి అతను వ్యక్తిగత సమస్యలు పరిష్కరించగలడనినమ్మేవాళ్ళు . వారి సమస్యలన్నింటికీ కారణం వారి అహంకారమేనని, ఈ సంఘర్షణలకు పరిష్కారం వారి అహంకారాలను అతనికి అప్పగించడమేనని బాబా వారికి చెప్పేవాడు .ఆశ్రమం లోని ధ్యాన కేంద్రం ప్రవేశద్వారం వద్ద ఉన్న ఒక బోర్డుపై ఈ పదాలు ఉన్నాయి: “బూట్లు మరియు మనస్సులను ఇక్కడ గేటు వద్ద వదిలివేయాలి.” “లొంగిపోయిన వారిని మాత్రమే అంగీకరిస్తారు, పూర్తిగా కట్టుబడి ఉన్నవారు, నాతో



**జరిగిన కథ:**
సుఖ్ భోగ బాబా అసలు పేరు చంద్ర చంద్ర మోహన్ . చిన్న తనం లోనే తల్లి తండ్రులను కొల్పోవటం తో , అనాధ ఆశ్రమం లో పెరుగుతాడు . చిన్నతనం నుండే ధ్యానం యోగా వంటివి నేర్చుకుని తనదైనా దారిలో బతకటం నేర్చుకున్నాడు . బాబా తన కూతుళ్ళను కిడ్నాప్ చేసాడని ప్రొ గంగాధర్ ప్రెస్ మీట్ పెడతాడు.పోలీసులు బాబా ఆశ్రమాన్ని తనిఖి చేస్తారు . ప్రొఫెసర్ కూతుళ్ళు తమంతట తామే వచ్చామని చెప్పటం తో చేసేది ఏమి లేక వేనుతిరుగుతారు .బాబా భక్తులకు ప్రసాదం లో మత్తు మంది కలిపి ఇచ్చి వాళ్ళను తన బానిసలుగా చేసుకుంటాడు .బాబా బోధలు గిట్టని వాళ్ళు ఆయన మీద దాడులు చేస్తారు .

**ఇక చదవండి**

ప్రేమలో పడిన వారిని మాత్రమే అంగీకరిస్తాను , నమ్మగలవారు మరియు ఎవరి నమ్మకం షరతులు లేనిది మరియు సంపూర్ణమైనది  అవుతుందో వారు మాత్రమె అంగీకరించబడతారు" అని బాబా చెప్పేవాడు .

బాబా  ఒక స్వయం ప్రకటిత ఆధ్యాత్మిక తిరుగుబాటుదారుడు, అతను తన "శిక్షణల" ద్వారా, ముఖ్యంగా భారతదేశంలో సృష్టించిన వివాదంలో వర్ధిల్లుతున్నాడు. బాబా ఆలోచన ప్రకారం, మనిషి సుఖవాద-దేవుడు, పూర్తిగా స్వయంప్రతిపత్తి కలిగినవాడు తన స్వంత రూపంలో విశ్వాన్ని చెక్కడానికి స్వేచ్ఛగా ఉంటాడు. అతను సార్వభౌమ ఆనంద అన్వేషకుడు, స్వీయ-అతిథి, ఎవరికీ ఏమీ రుణపడి ఉండడు. కుటుంబం అసహ్యకరమైనది, పిల్లలు అదనపు చెత్త. మరియు నవ-సన్యాసిని డబ్బు ఉన్నంత వరకు సరదా ప్రయాణం కొనసాగుతుంది. అయితే, తరువాత, అతను లేదా ఆమె సాధారణంగా పనికిరాని బాధితుడు. హత్యలు, అత్యాచారాలు, రహస్యమైన అదృశ్యాలు, బెదిరింపులు, మంటలు, పేలుళ్లు, వీధుల్లో ఇప్పుడు భిక్షాటన చేస్తున్న ఆశ్రమ పిల్లలు, మాదకద్రవ్యాల అరెస్టులు – ఇవన్నీ "ప్రేమ" అనే పదానికి కొత్త మరియు సాహసోపేతమైన పునర్నిర్వచనాలకు తాము మార్గదర్శకులు అని నమ్మే అద్భుతమైన సంకరజాతుల వాళ్ళు అక్కడ ఎక్కువగా ఉండే వాళ్ళు .

తన వద్దకు వచ్చే ప్రతి పాశ్చాత్యుడిని సన్యాస క్రమంలోకి సులభంగా ప్రవేశపెట్టే భగవాన్ ఆచారం చాలా మంది హిందూ సాంప్రదాయవాదులను ఆగ్రహానికి గురిచేసింది, వారు "స్వామి" అనే బిరుదును సంవత్సరాలుగా సన్నాహక అధ్యయనం మరియు ధ్యానంలో



గడిపిన వారికి మాత్రమే ఇవ్వవచ్చనే పురాతన నమ్మకాన్ని సమర్థిస్తారు. రజనీష్ సమాధానం ఏమిటంటే “పాశ్చాత్యులు త్వరగా విషయాలు కోరుకుంటారు, కాబట్టి మేము వాటిని వారికి వెంటనే ఇస్తాము.”

బాబా స్వీయ–భోగం మరియు ఇంద్రియాలను సమర్థించడం ద్వారా మరింత సన్యాసి హిందువులను మరింత బాధపెట్టాడు. “అతను తన శిష్యులను వారి ఆలోచనలు, భావాలు మరియు కోరికలను తిరస్కరించవద్దని, బదులుగా వాటిని పూర్తిగా అనుభవించాలని, ఆధ్యాత్మిక మార్గంలో మెట్లుగా ఉండాలని కోరేవాడు . భగవాన్ తరచుగా స్థాపించబడిన మతాల పట్ల తనకున్న వైరం గురించి బహిరంగంగానే చెబుతూ ఉంటాడు. “ఇది ఒక విప్లవం... నేను ఇక్కడ గ్రంథాలను తగలబెడుతున్నాను, సంప్రదాయాలను పెకిలిస్తున్నాను... నన్ను కాల్చి చంపకపోతే నేను సరైనవాడిని అని నిరూపించబడదు అని ఎప్పుడు చేపుతుండేవాడు .

బాబా ఉపన్యాసాల వాళ్ళ తరచు ప్రాణాలకు బెదిరింపులు వచ్చాయి. ఆశ్రమంలో ఎప్పుడు గట్టి కాపలా ఉండేది . ఆయుధాల కోసం ముందుగా శోధించకుండా ఎవరినీ లోపలికి అనుమతించే వాళ్ళు కాదు . తరువాత ఆశ్రమం సమీపంలో పేలుడు సంభవించింది.

దానితో భారత దేశం లో ఉండటం అంత సురక్షితం కాదని , బాబా అమెరికాకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు . బొంబాయిలోని అమెరికా కాన్సులేట్ భగవాన్‌కు టూరిస్ట్ వీసా జారీ చేసింది, దీని వలన అతను అమెరికాలో కనీసం ఒక సంవత్సరం పాటు ఉండటానికి అవకాశం లభించింది.

కొంత మంది సన్నిహిత శిష్యులతో రహస్యంగా న్యూయార్క్ వెళ్లాడు. ఆశ్రమం లోని అతని అనుచరులు తమ గురువు నిష్క్రమణ వార్త విని తీవ్ర దిక్కుతోచని స్థితిలో పడ్డారు బాబా ఆశ్రమం విడిచి పెట్టినప్పటి నుండి అతని అనుచరులు పశ్చిమ దేశాల అంతటా వ్యాపించారు. ప్రతి ప్రధాన యూరోపియన్ దేశంలో సన్యాసిన్ నగరం ఏర్పాటు చేయబడాలని .. నగరాలు స్వయం సహాయక, ప్రత్యామ్నాయ సమాజాలుగా ఉండాలని భగవాన్ సూచించారు, ఇంగ్లాండ్, హాలండ్, జర్మనీ మరియు ఇటలీలలో బాబా ఆశ్రమాలు స్థాపించా బడ్డాయి .(ఇంకా ఉంది )



# సీరియల్

భారతదేశంలోని అత్యంత ధనిక సాధువులు, బాబాలు మరియు వారి నికర విలువ ప్రపంచవ్యాప్తంగా దేవాలయాలు, గురుకులాలు మరియు ఆశ్రమాలను కలిగి ఉన్న నిత్యానంద ధ్యానపీఠం ఫౌండేషన్‌ను స్వామి నిత్యానంద స్థాపించారు. ఆయన నికర ఆస్తుల విలువ దాదాపు రూ. 10,000 కోట్లు ఉంటుందని భావిస్తున్నారు. ఆశారాం బాపు ప్రపంచవ్యాప్తంగా ఆశారాం బాపు నిర్వహిస్తున్న 350 ఆశ్రమాలు ఉన్నాయి. దీనికి తోడు ఆయనకు 17,000 బాల సంస్కార్ కేంద్రాలు కూడా ఉన్నాయి. 2021 నాటికి, ఆశారాం ట్రస్ట్ వార్షిక ఆదాయం సుమారు 350 కోట్ల రూపాయలు. బాబా రామ్‌దేవ్ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్‌ను ఆయుర్వేదం, వ్యాపారం, రాజకీయాలు మరియు వ్యవసాయంలో తన కార్యకలాపాలకు ప్రసిద్ధి చెందిన భారతీయ యోగా మాస్టర్ బాబా రాందేవ్ సహ-స్థాపించారు. ఆయన 1995లో దివ్య యోగ మందిర్ ట్రస్ట్‌ను స్థాపించారు. 2022 నాటికి, బాబా రాందేవ్ నికర విలువ రూ. 1,600 కోట్లకు పైగా ఉంది. భారతీయ గురువు శ్రీ శ్రీ రవిశంకర్ 1981లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్‌ను స్థాపించారు మరియు ఇప్పుడు దీనికి 151 దేశాలలో 300 మిలియన్ల మంది అనుచరుల నుండి మిలియన్ల మంది దాతలు ఉన్నారు. అంచనాల ప్రకారం, ఆయన ఆర్ట్ ఆఫ్ లివింగ్ కేంద్రాలు, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు మరియు ఫార్మసీలు ఆయన ఆస్తులలో ఉన్నాయి, వీటి విలువ రూ. 1000 కోట్లుగా అంచనా వేయబడింది. మాతా అమృతానందమయి
కేరళ హిందూ గురువు మరియు మానవతావాది మాతా అమృతానందమయి జన్మస్థలం. ఆమె సెప్టెంబర్ 27, 1953న జన్మించారు మరియు అమ్మ పేరు పెట్టారు. ఆమె అమృతానందమయి ట్రస్ట్‌కు బాధ్యత వహిస్తుంది, ఇది దాదాపు రూ. 1500 కోట్ల విలువైన ఆస్తులను కలిగి ఉందని చెబుతారు. సద్గురు జగ్గీ వాసుదేవ్,సద్గురు ప్రపంచవ్యాప్తంగా యోగా కార్యక్రమాలను అందించే NPO అయిన ఇషా ఫౌండేషన్‌ను స్థాపించారు. ఏప్రిల్ 13, 2017న, సద్గురును ప్రణబ్ ముఖర్జీ పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించారు. ఆయన నికర విలువ రూ. 18వేల కోట్లు అని అంచనా. అవధూత్ బాబా శివానందజీ మహారాజ్మనస్సు నుండి శరీరానికి అనుసంధాన ధ్యాన కార్యక్రమాలను అందించే లాభాపేక్షలేని సంస్థ శివయోగ్ స్థాపకుడిగా ఉండటంతో పాటు, ఆయన ఒక ఆధ్యాత్మిక గురువు. ఆయన నికర విలువ రూ. 43 కోట్లు అని అంచనా. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ ఇన్సాన్భారతదేశంలోని అత్యంత ధనవంతులైన ఆధ్యాత్మిక వ్యక్తులలో ఒకరు రామ్ రహీమ్. 1990 నుండి, అతను ఆ సంస్థ నాయకుడిగా పనిచేశాడు. రామ్ రహీమ్ సింగ్‌కు మద్దతు ఇచ్చే హరిజనులు మరియు దళితులు టన్నుల కొద్దీ ఉన్నారు. అతని నికర విలువ రూ. 1455 కోట్లు అని అంచనా.





ధారావాహిక

పాంచజన్య

# యూనివర్సిటీ కథలు –1

## “రెండిటికి చెడ్డ రేవడి “

ప్రతి యూనివర్సిటీ లో ఎవరి విగ్రహం ఉన్నా లేకపోయినా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం మాత్రం తప్పని సరిగా ఉంటుంది .ఎందుకంటే ప్రభుత్వ విశ్వ విద్యాలయాల్లో చదివేది ఎక్కువమంది దళిత విద్యార్థులే కాబట్టి , వారికి బాబా సాహెబ్ అత్యంత పుకనీయుడు కాబట్టి . వారికే కాదు మన దేశానికి అత్యున్నతమైనా రాజ్యాంగాన్ని ఇచ్చినందుకు అందరికి పూజనీయుడే ఆయన .అంత దాక ఎందుకు ప్రపంచం లోనే అతి ఎక్కువ విగ్రాహాలు ఉన్న వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ .

కొన్ని విశ్వవిద్యాలయాల్లో అయితే గాంధీ , నెహ్రూ , పులే , బాబు జగజ్జీవన్ రాం వంటి నేతల విగ్రహాలు కుడా ఉంటాయి . కొన్ని విశ్వవిద్యాలయాల్లో వీళ్ళ పేరు మీద రీసెర్చ్ సెంటర్లు కుడా నడుస్తున్నాయి . వారు సమాజానికి చేసిన సేవ , సమాజం పట్ల వారికున్న దృక్పథం ..ఇలా వివిధ అంశాల మీద స్కాలర్లు పరిశోధనలు చేస్తుంటారు .

అయితే రాజకీయ నాయకుల విగ్రహాలు విశ్వవిద్యాలయాల్లో ఉండటం , యువతను తప్పుదారి పట్టిస్తుందని వాడిన్చేవాళ్ళు లేకపోలేదు .నిజానికి పైన ఉదాహరించిన వాళ్ళు రాజకీయనాయకులైనా సమాజానికి ఎంతో మేలు చేసిన వాళ్ళు . అందుకనే వాళ్ళు ఆరాధ్యనీయులయ్యారు , వాళ్ళ విగ్రహాలు నెలకొల్పేటప్పుడు ఎవ్వరు అడ్డుచెప్పలేదు .

కాని మన రాజకీయ నాయకులు వాళ్ళ వాళ్ళ పార్టీకి చెందిన నేతల విగ్రహాలు పెట్టి పార్టీ

పెద్దల మన్ననలు పొంది తద్వారా ఎదో ఒక పదవి పొందుతూ ఉంటారు . ఇది అందరికి తెలిసిన కథే , కాని అనగనగా ఓ విశ్వవిద్యాలయానికి ఓ తాత్కాలిక కులపతి ఒక అడుగు ముందుకేసి , ఓ మాజీ ముఖ్య మంత్రి విగ్రహాన్ని విశ్వవిద్యాలయం లో స్థాపించాలని సంకల్పించటం తో పెద్ద ఎత్తున వివాదం చోటు చేసుకుంది .

కేవలము తన పదవిని పదిలం చేసుకోవటానికే ఆయన ఆ పని చేస్తున్నాడని, ఆయనంటే గిట్టని వారు ప్రచారం మొదలెట్టారు .

ఆయనకు మద్దతుగా నిలిచినా వాళ్ళు మాత్రం , మరో మాజీ ముఖ్యమంత్రి విగ్రహం మరో విస్వద్యాలయం లో ఉన్నప్పుడు , ఈ ముఖ్యమంత్రి విగ్రహం ఉంటె తప్పేమిటి అని ఎదురు దాడికి దిగారు.

నిజానికి ఆ మాజీ ముఖ్యమంత్రి విగ్రహాన్ని విశ్వవిద్యాలయం లో స్థాపించాలని అంతకు ముందు కులపతులే




నిర్ణయించి పాలకమండలి అనుమతులు కుడా తీసుకున్నాఋ కాని, అప్పటి రాజకీయ పరిస్తుతుల వల్ల విగ్రహాన్ని నెలకొల్పలేక పోయారు . ప్రభుత్వం మారటం తో , పర్సితితులు అనుకులించటం తో , తాత్కాలిక కులపతి విగ్రహాన్ని నెలకొల్పటానికి పూనుకున్నారు . విగ్రహాన్ని తయారు చెయ్యటం కోసం అప్పటికే చందాలు వాసులు చేసారు . కాని ఆ డబ్బు ఎటు పోయిందో ఎవ్వరికి తెలియదు . అందుకని మళ్ళి విగ్రహం కోసం చందాలు వాసులు చెయ్యటం మొదలు పెట్టారు .

సహజంగానే ప్రభుత్వ ప్రాపకం కోసం , కులపతి తో పనులు చేయించు కోటానికి , కొంత మంది కళా సాల్ల యజమానులు పెద్ద ఎత్తున చందాలు పోగేసి ఇచ్చారు .విగ్రహానికి అయిన ఖర్చుకన్న కులపతి జేబులో వేసుకుందే ఎక్కువ అని గిట్టని వాళ్ళు ప్రచారం మొదలు పెట్టారు .

నిజానికి ప్రభుత్వం లోని పెద్దలకు కుడా తం పార్టీ కి చెందినా ఆ మాజీ





ముఖ్యమంత్రి విగ్రహం పెట్టటం ఇష్టం లేదు , కాని తానై తానుగా వచ్చి విగ్రహం పెడతాను అంటే ఎవరు కాదంటారు చెప్పండి . కోరి వచ్చి భజన చేస్తాను అంటే వద్దని వారించే వాళ్ళు ఎవరుంటారు .

ప్రతి పక్షానికి చెందినా విద్యార్థి సంఘాలు ఓ రెండు రోజులు విగ్రహావిష్కరణకు వ్యతిరేకంగా ధర్నాలు కుడా చేసాయి . కాని ప్రభుత్వం అండ ఉండటం తో వారి ధర్నాను భాజ్ఞాన్ చేసారు పోలిసుల సహాయం తో .

మొత్తానికి అనేక విమర్శలు , ప్రతిఘటనల మధ్య విగ్రహాన్ని అవిశాక్రించటం జరిగింది . ఆవిష్కరణకు ప్రభుత్వం లోని పెద్ద తలకాయాలను పిలిచి తన విశ్వాసాన్ని వారి పట్ల ప్రకటించుకున్నారు కులపతి గారు . అప్పటినుండి ఆమబెద్కర్ , గాంధి వంటి వారి జయంతులు వర్ధంతులు జరిపినట్లు క్రమం తప్పకుండా మాజీ ముఖ్యమంత్రి గారి జయంతి , వర్ధంతి లను మర్చి పోకుండా ఘంగా జరిపిస్తూ ప్రభుత్వ పెద్దల మన్ననలను అందుకున్నారు .

తత్ఫలితంగా అయ్యవారి పదవి కుడా పదిలం అయ్యింది . అప్పటినుండి తనకు ఎదురు లేనట్లు తనకు ఇష్టమైన వారికి పదవులు ఇచ్చి , తనకు ఇష్టం వచ్చినట్లు విశ్వవిద్యాలయాన్ని పరిపాలించ సాగారు కులపతి మహానుభావులు .★★

కాలం మనం అనుకున్నట్లు నడవదు కాదా . ఓడలు బళ్ళు , బళ్ళు ఓడలు అవుతాయి .మళ్ళీ ఎన్నికలు రావటం , ప్రభుత్వం మారి పోవటం తో , కులపతి గారి పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకల తయారు



అయ్యింది . కొత్త ప్రభుత్వం రావటం రావటం తోనే , ఉన్న పళంగా కులపతులందరినీ రాజీనామాలు చేయ్యమంది .పదవి వచ్చి రెండేళ్ళు కుడా కాలేదు అప్పుడే రాజీనామానా అని భోరున విలపించారు కులపతి గారు .పదవి నిలుపుకోటానికి ఆయనకు ఏమి చెయ్యాలో తోచలేదు .వెంటానే పార్టీ మార్చేసి , కొత్త ప్రభుత్వ పెద్దలను కలసి తాను తన అనునాయులు మీకు దాసులం అని విన్నవించుకున్నాడు . కాని గతం లో విగ్రహ ప్రతిష్ట గురించి తెలిస్తి ఉన్నవాళ్లు కాబట్టి , ఆయన మాటలు నమ్మలేదు .

వాళ్ళను ఎలా నమ్మించాలో మన కులపతి గారికి అర్థం కాలేదు . చివరికి తన అనుంగ మిత్రుల సలహా మేర , తాను ప్రతిష్టించిన విగ్రహాన్ని తానే రాత్రికి రాత్రి జేసిబి ల సహాయం తో పెకలించి పారేసి , విగ్రహాన్ని ఓ మూలన పడేసారు .తాను చేసిన ఘనకార్యాన్ని కొత్త ప్రభుత్వ పెద్దలకు విన్నవించు కున్నారు .

మన కులపతి గారి కుతంత్రం తెలిసిన వాళ్ళు , రాజీనామా ఇవ్వవలిసిందే అని పట్టు బట్టారు .చివరికి చేసేది ఏమి లేక రాజీనామా చేసి మళ్లి , పాత ప్రభుత్వ పెద్దలను ఆశ్రయించాడు తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకోటానికి . కాని విగ్రహం తొలగించటం పాటలక కోపం తో ఉన్న వాళ్ళు ఆయన్ని దగ్గరకు కుడా రానివ్వలేదు . రెంటి కి చెడ్డ రేవడి లా అయ్యింది మన కులపతి గారి పరిస్థితి .

మరో కధతో మళ్ళీ కలుద్దాం...

★★★★





# ఓడిన గెలుపు

వాడపల్లి పూర్ణ కామేశ్వరి

"""మార్గశిర మాసం కదా అత్తయ్య. పైగా ఈ రోజు గురువారం. మార్గశిర లక్ష్మీవారం నోము పట్టానుగా, పూజ చేసుకుని తాంబూలాలు ఇచ్చుకుని వచ్చేసరికి ఈ వేళ అయ్యింది", కొంచెం కూడా సంకోచించకుండా తొణకని స్వరంతో అంది సుమ.

"అసలు ఇదీ మీ మావయ్యగారు ఎంతో ప్రీతిగా కట్టిన ఇంట్లో జరగవలసిన వేడుక. వీడా ఉద్యోగం పేరిట అన్ని ఊర్లూ తిరగడం, బదిలీ ఆయిన ఊర్లల్లోనే కాపురం పెట్టడం. నేనూ వాడితోనే అన్ని ఊర్లూ వెళ్ళడంతో ఇంటికి రావడమే అవ్వట్లేదు. మీరేమో అది ఉమ్మడి ఇల్లు అన్న సంగతి కూడా మర్చిపోతున్నారు. ఈ వేడుక అక్కడ జరిగుంటే ఎంతో బాగుండేది. మంచి చెడులకు కలుసుకోవడం కూడా అన్నదమ్ములకు అబ్బురమైపోతోంది. ఇలా పండక్కో పబ్బానికో కలుసుకున్నప్పుడు కూడా ఒక పూట ముందు రావాలని ఇంటికి పెద్దైన మీకు నేను చెప్పాలా. వచ్చి కలుపుగోలుగా ఉండాలని మీకే లేకపోతే ఎలాగమ్మా" నెమ్మదిగానే గడ్డి పెట్టింది సుశీలమ్మ.

"అత్తయ్యా, లేటుకు కారణం చెప్పాను. ఇల్లు సంగతి అంటారా, ఎవ్వరూ లేరని మేము ఇల్లంతా వాడుకుంటున్నామే కానీ, మీరు వస్తే కాదంటామా ఏమిటీ" పెడసరంగా చెపుతూనే........

"కాకపోతే మొన్న మరిదిగారు అప్పటికప్పుడు ఫోను చేసి, హిమ సీమంతం చెయ్యాలి, అక్కడికే వద్దామనుకుంటున్నామూ అంటే, పిల్లలిద్దరూ రెండు గదులూ

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

వాడుకుంటున్నారు ఇప్పటికిప్పుడంటే ఖాళీగా లేవు అన్నానే కానీ, వాళ్ళకీ భాగముందని తెలియకేం కాదు" పుల్లవిరుపుగా సమాధానం చెప్పింది పెద్ద కోడలు సుమ.

అక్కడ జరుగుతున్నదంతా చూస్తూ నోరు మెదపని పెద్దకొడుకు అసమర్థత తెలిసి కూడా అనవసరంగా మాట్లాడానని మనసులోనే అనుకుంది సుశీలమ్మ. మన బంగారం మంచిదైతే మరొకరిని అనవలసిన పనేముంటుంది. తనను తానే నిందించుకుంది. అంతకు మించి ఆ విషయం మాట్లాడడం అప్రస్తుతమని తోచి అంతలోనే తనను తాను సవరించుకుని "సర్లే పదండి అవతల చుట్టాలందరూ వేచి వున్నారు" పెద్దకోడల్ని తీసుకు వెళుతూ అంది.

ఉన్నదాంట్లో ఎంతో ఆనందంగా సీమంతం వేడుకలు జరిగాయి. తోటి కోడలూ, ఆడపడచులూ వచ్చి ఆశీర్వదించారని సంబర పడిపోయింది హేమ. ఏడో నెలలో జరిగే ఆ శుభకార్యంతో సుఖప్రసవం జరగాలని, దృష్టిదోషాలు తొలగిపోవాలని నల్లని గాజులతో సహా రంగురంగుల గాజులు తొడిగి ఆశీర్వదించారు. అలా జరుపుకునే పండుగలో అమ్మ లేని లోటు కూడా తెలియకుండా అత్తే అమ్మై అన్నీ చేసారు. కన్నుల పండుగగా జరిగింది. మనసంతా ఆనందంతో నిండిపోయింది హిమకు.

పండంటి మగ పిల్లవాడు పుట్టాడు. కారుణ్య అని పేరు పెట్టుకున్నారు. కారుణ్యకు మాటలు ముద్దు ముద్దుగా వస్తున్న సమయంలోనే, సరిగ్గా మూడేళ్లు తిరక్కుండా హిమకి రెండవ కాన్పులో అమ్మాయి పుట్టింది. కుందనపు బొమ్మ నా పాప అంటూ కుందన అన్న పేరు పెట్టుకున్నాడు గోవర్ధన్.

"రాష్ట్రంలోని ఐదు బ్రాంచీల్లో గోవర్ధన్ చూపించిన వ్యాపార ప్రగతిని దృష్టిలో పెట్టుకుని అతనికి కొత్త బాధ్యతను అప్పచెప్ప దలచింది యాజమాన్యం. ఇప్పుడు వెస్ట్ జోన్ లో అతని అవసరమున్నందున, గోవర్ధన్ ను అక్కడికి బదిలీ



చెయ్యడమవుతోంది" సెంట్రల్ ఆఫీసు మీటింగులో హై-టీ తో ఒక ముఖ్యమైన ప్రకటనను చేశారు జెనరల్ మేనేజర్.

"గోవర్ధన్, నిన్ను మన వెస్ట్ జోన్ బ్రాంచికి బదిలీ చేస్తున్నాము. బ్రాంచి మేనేజర్ గా ప్రమోషన్ ఇస్తూ. ఇన్నేళ్ళ నీ కృషిని దృష్టిలో పెట్టుకుని యాజమాన్యం నీకు ప్రమోషను ఇస్తూ నీ పై మరింత పెద్ద బాధ్యతను మోపుతున్నది. ఆ బ్రాంచితో నీ అవసరం చాలా వుంది. గత రెండేళ్లుగా బ్రాంచ్ పెర్ఫార్మన్స్ విపరీతంగా పడిపోతూ పదేళ్ళ ఆవరేజ్ ని కూడా దిగిపోయింది. వ్యాపారం విపరీతంగా దెబ్బ తినింది. ఇలాగే కొనసాగితే బ్రాంచినే మూసి వేయ వలసి వస్తుంది. నిర్విరామ కృషితో ఆ బ్రాంచ్ బిజినెస్ పెంచితే తప్ప దాన్ని నిలబెట్టుకోలేము. నువ్వే ఆ బాధ్యత తీసుకునేందుకు సరైనవాడివని మన ఎం.డి. గారు ప్రత్యేకం గా నీ పేరు సూచించారు. నీ శక్తి సామర్ధ్యాలతో తప్పక మునిగి పోతున్న బ్రాంచిని వడ్డుకు చేరుస్తావన్న నమ్మకం నీపై వుంచి ఈ నిర్ణయం తీసుకోవడమైనది. అంచేత ఆ బాధ్యతలను చేపట్టి నీ సామర్ధ్యతను నీ పై వుంచిన నమ్మకాన్ని నిజమేనని నిరూపించు" ఆర్డర్ చేతికి ఇస్తూ అన్నారు జెనరల్ మేనేజర్ కైలాష్.

"థాంక్ యు వెరీ మచ్ సర్. తప్పక కృషి చేసి ఆశించిన ఫలితాలను తేవడానికి ప్రయత్నిస్తాను సర్" వినయంగా చెప్పాడు గోవర్ధన్.

"హలో... అమ్మా, ఆ చెప్పమ్మా. అలాగా, వెంటనే వస్తున్నాను" సర్ మా ఆవిడకు పురిటి నొప్పులు వస్తున్నాయిట. వెంటనే వెళ్ళాలి. నాకు సెలవు ఇప్పిస్తే....... నాకు వారం రోజులు లీవ్ కూడా కావాలి" అభ్యర్థిస్తూ అన్నాడు.

"ఆల్ ది బెస్ట్. కావల్సొస్తుందని ముందుగానే చెప్పి వుంచావుగా. వెళ్ళిరా. మిగిలినవన్నీ తరువాత చూసుకుందాము" అతడి క్రమబద్ధతకు హర్షిస్తూ గోవర్ధన్ కేసి చూసి ఆమోదం తెలిపాడు కైలాశ్. "శుక్రవారం పూట మహాలక్ష్మి పుట్టింది" ఆనంద పడిపోతూ అంది సుశీలమ్మ.

అమ్మ నోటికి మిఠాయి అందిస్తూ ఆనందాన్ని మిఠాయిగా పంచాడు గోవర్ధన్.

నా తల్లి కుందనపు బొమ్మ. అంచేత కుందన అని పేరు పెట్టుకుంటాను. మూడో నెల్లో బాలసారె వేడుకలకు సన్నాహాలు చేస్తూ అన్నాడు గోవర్ధన్.

కారుణ్య, కుందనల ముద్దు మురిపాలు, ఆటపాటలతో ఆనందంగా సాగిపోతోంది వారి కాపురం.

"నా కొడుకు నాలా మెకానిక్ నుంచీ మొదలు పెట్టకూడదు. పెద్ద ఇంజినీరు అవుతాడు చూడు. వీళ్ళిద్దరినీ పెద్ద పెద్ద చదువులు చదివిస్తాను"



కుందనను ఎత్తుకుని ముద్దాడుతూ అన్నాడు గోవర్ధన్.

"అత్తయ్యా, చూశారా. మీ అబ్బాయికి ఎంత పెద్ద ఆశో. ఆ కలలు నెరవేరడం కోసం నేనూ పని చేస్తానంటే మాత్రం వినరు. మీరైనా చెప్పండి. నన్ను కూడా ఉద్యోగానికి వెళ్ళనివ్వండత్తయ్యా. మీరు చెపితేనైనా ఆయన వింటారు. ఇద్దరమూ సంపాదించి వెనకేసుకుంటే మనం మరింత గొప్ప చదువులు చదివించడం వీలవుతుందంటే అర్థం చేసుకోరూ....." స్వర్ణ కమలం భానుప్రియ కు ఏ మాత్రం తగ్గకుండా పెద్ద కళ్ళను గుండ్రంగా తిప్పుతూ పిండి రుబ్బుతున్న అత్తయ్యతో అంది హిమ.

"అవునురా గోవర్ధనా. అమ్మాయి అంటున్న దాంట్లోనూ నిజం లేకపోలేదు. అదీ ఉద్యోగం చేస్తే, వేన్నీళ్ళకు చన్నీళ్ళవుతాయి. ఓ జీతంతో సంసారం గడుపుతూ మరో జీతం వెనకేసుకోవచ్చు. ఇంటి పనులూ పిల్లల్ని చూసుకోవడానికే నేనున్నానుగా. నాకు ఓపిక వున్నన్నాళ్ళు నా పిల్లలకు వండి పెట్టుకోవడం, మనవల కబుర్లతో కాలక్షేపం చేయడం కంటే నాకు మాత్రం ఆనందం మరేముంటుంది. వచ్చే ఏడు చంటిదాన్ని కూడా బళ్ళో వేసేస్తారు. హిమకు కూడా ఏదైనా ఉద్యోగం చూసి, ఇద్దరూ సంపాదించుకుంటూ వెనకేసుకోండి. రేపు పిల్లలకు ఉపయోగపడుతుంది. దాన్ని ఉద్యోగానికి వెళ్ళనివ్వరా" గోవర్ధన్ తోటి అంది సుశీలమ్మ.

"అమ్మా, నువ్వు కూడా హిమతో వంతు పాడకు. ఇప్పుడు హిమ సంపాదిస్తే కానీ నేను పిల్లల్ని చదివించలేనా. నా సంపాదనలో నేను ప్రతీ నెలా కొంత డబ్బు దాస్తూనే వున్నాను. ఇల్లు, ఖర్చులు, పిల్లల చదువులు అన్నీ నేను చూసుకుంటానులే. హిమను కష్టపెట్టకుండా అన్నీ నేను చూసుకోవాలనే నా తాపత్రయం కానీ, మరో ఉద్దేశ్యమేమీ కాదుగా" అమ్మ చూడకుండా హిమ వెనుకగా వచ్చి ఆమె బుగ్గ గిల్లుతూ అన్నాడు గోవర్ధన్.

" "3......... అత్తగారు చూడకుండా చప్పుడు రాకుండా కళ్ళను రెండింతలు చేసి తిప్పుతూ వెక్కిరించింది హిమ. కళ్ళనైతే పెద్దవి చేసి చూస్తోందే కానీ, నాకేంటిలే, నాకేం తక్కువా అనే చిరుగర్వం తొణికిసలడగా గోవర్ధన్ ని చూస్తూ మురిసిపోయింది హిమ.

బుడి బుడి అడుగులు వేస్తున్న కుందన చేతిని పట్టుకుని, "ఇక్కడున్నాడా, అక్కడ దాకున్నాడా. దొంగను పట్టేద్దాములే" కారుణ్యను వెదుకుతూ దొంగా పోలీసు ఆట ఆడిస్తున్నాడు గోవర్ధన్. అత్తాకోడళ్ళిద్దరూ రోటి పనిలో వున్నారు. రుబ్బిన పిండిని



గిన్నెలోకి తీస్తున్న హిమ భుజంమీదకు వాలి పోయింది సుశీలమ్మ.

"అత్తయ్యగారు......"

హిమ చేతిలోని గిన్ని ఒక్కసారిగా కిందకు జారి పడింది. పిండంతా చింది పోయిందే గానీ, సుశీలమ్మ పుర్తిగా నేల మీదకు పడిపోకుండా ఆప గలిగాయి హిమ చేతులు.

"ఏవండీ" గావు కేకపెట్టింది.

కుందన, కారుణ్యలతో దోబూచులాడుతున్న గోవర్ధన్ ఒక్క పరుగున వచ్చాడు.

సృహ తప్పివున్న అమ్మను చూసి విలవిలలాడాడు.

"మీరు వెళ్లి ఆంబులెన్సుకు ఫోను చెయ్యండి. నేనీలోపు అత్తయ్యను చూసుకుంటాను" కంగారుగా చెప్పింది హిమ.

అత్తగారి తల కింద మెత్తగా తన చేతిలో వున్న తువ్వాలు మడతగా చేసి పెట్టి, వెంటనే పక్కనే చెంబులో వున్న నీళ్లను చిలకరించింది. చెమటలు పడుతున్న ఆమెకు తన చీర చెంగుతో విసురుతూ, గుండెల మీద స్వల్పంగా రాస్తూ, అత్తాయ్య అత్తయ్య అంటూ ఆమెకు స్పృహ తెప్పించడానికి శత విధాలా ప్రయత్నించింది. కాస్త మగత లోంచి తేరుకుంటోంది సుశీలమ్మ. కానీ బరువెక్కి వున్న కళ్ళు మూతలు పడిపోతున్నాయి. కళ్ళు ఎంత తెరుద్దామన్నా అస్సలు తెరవ బడట్లేదు. బరువెక్కిన రెక్కలు వాలిపోడానికే ప్రయత్నిస్తున్నాయి.

ఒకవేళ ఒంట్లో షుగరు తగ్గిందేమోనని అంతలోనే కాస్త తేనే తెచ్చి అత్తగారి నోటికి రాసింది హిమ.

ఆ తరువాత కళ్ళు కాస్త తెరుచుకున్నాయి కానీ మొహంలో ఇంకా ఆ తేటతనం రాలేదు.


వీధిలో నిలుచుని అంబులెన్సు కోసం ఆరాటపడుతున్న గోవర్ధన్ స్ట్రెచ్చర్ తీసుకుని వస్తున్న సిబ్బందికి సహాయ పడుతూ గబగబా లోపలికి తీసుకెళ్ళాడు. వెంటనే నిముషాల్లో ఆసుపత్రికి తరలించారు.

"ఫస్ట్ ఎయిడ్ వెంటనే సవ్యంగా లభ్యమవ్వడంతో ఆమెకు పెద్ద ప్రమాదం తప్పింది. కానీ అసలు అలా ఎందుకు అయ్యిందో తెలుసుకోవాలి. ఎకో కార్డియోగ్రామ్ మరియు బ్రెయిన్ కి సిటీ స్కాన్ చెయ్యాలి" అన్నారు డాక్టర్. వెను వెంటనే పరీక్షలకు ఏర్పాట్లు చేసారు. అన్ని పరీక్షలూ చకచకా చేసేసారు.

ఎకోలో ఏదో తేడా కనిపించింది. స్కాన్ కోసం వేచి వున్న డాక్టర్లకు అక్కడితో విషయంలో స్పష్టత వచ్చింది. వారు ఊహించినది నిజమై అయ్యింది. బ్రెయిన్ లో ట్యూమర్ వుందని తేలింది.

(ఇంకా ఉంది )





# నాలుగూ కోతి దేశాన్ని తగల బెడుతోంది !

ఇంట్లోనే మీకు టైమ్ బాంబ్ ఉందని మీకు తెలుసా?జాగ్రత్తగా చుట్టూ చూడండి. ప్రతి ఇంట్లో, ప్రతి వీధిలో, ప్రతి నగరంలో ఒక బాంబ్ టిక్ టాక్ మంటూ నడుస్తోంది. అది మీ కళ్లకు కనిపించకపో ccవచ్చు, కానీ దాని పేలుడు మీరు తప్పక అనుభవిస్తారు.

మనమందరం ఇప్పుడే నేపాల్‌లో జరుగుతున్నదాన్ని చూస్తున్నాం. ఒక దేశమంతా కాలిపోతోంది. దానికి నిప్పు పెట్టింది ఎవరు? జనరేషన్ Z.వాళ్లే తమ పార్లమెంట్‌ను, లగ్జరీ హోటళ్లు, దుకాణాలు, వీధులు అన్నిటిని తగలబెట్టారు. రాజకీయ నాయకులను వెంబడించారు, కొట్టారు, దహనం చేశారు. కానీ ఒక క్షణం ఆగి ఆలోచించండి. ఎవరి దేశాన్ని కాల్చేశారు? తమదే. ఎవరి ఇళ్లు బూడిదయ్యాయి? తమవే. ఆ నాశనంలో ఎవరు జీవించబోతున్నారు? వారే.

ఇది ఈ తరం “జ్ఞాన స్ధాయి.” కానీ ఎందుకు చేశారు? వాళ్ల ప్రియమైన ఆట బొమ్మ సోషియల్ మీడియా తీసేసారు కాబట్టి.మీ ఊర్లో కానీ, పట్టణంలో కానీ ఒకసారి నడవండి. పుస్తకాలు చేతిలో పట్టుకున్న Gen Z కనిపిస్తారా? లేదు. వాళ్ల చేతుల్లో ఫోన్లు మాత్రమే. రీల్స్‌లో మునిగిపోయి, నిరంతర హాస్య క్లిప్స్, శరీరాన్ని ఎగతాళి చేసే కంటెంట్, అర్ధంలేని స్టాండ్-అప్స్, పోరబాట్లతో నిండిన అశ్రద్ధా కంటెంట్. వేల గంటల జీవితాన్ని చెత్త కంటెంట్ తినేస్తోంది. ఏమీ చేయని వారిని సూపర్‌స్టార్లుగా మార్చేస్తోంది.

ఇప్పుడు ఊహించండి: ఆ ఆట బొమ్మను తీసేస్తే ఏమవుతుంది? అలవాటుపడ్డ బిడ్డ ఎలా ప్రవర్తిస్తాడు? కేకలు వేస్తాడు, కోపంగా నేలపై ఒరిగి కొడతాడు, తన్నుతాడు, ఏడుస్తాడు ,ఎక్కడ ఉన్నా, దేవాలయంలోనా, తోటలోనా, రహదారిపైనానా, ఏమి పట్టదు. అతని



## నాలుగో కోతి

చేతిలో ఆ బొమ్మ మళ్ళీ వచ్చేదాకా అతను ఆగడు. అదే ఈరోజు Gen Z.కానీ వాళ్లను ఇలా చేసింది ఎవరు? కేవలం సోషియల్ మీడియా కాదు. మనమందరం. తల్లిదండ్రులు వారిని ముద్దుపెట్టారు. సమాజం ఎప్పుడూ గీతలు గీయలేదు. పాఠశాలలు సమాచారం ఇచ్చాయి, కానీ విలువలు ఇవ్వలేదు. ప్రభుత్వాలు బిలియనీర్లు వాళ్ల అలవాటుపై డబ్బు సంపాదించడానికి అనుమతించాయి. కలిసికట్టుగా మనం ఒక తరం పెంచాం. అహంకారం, కోపం, అసహనం, సహనం లేని, గౌరవం లేని, వేర్లు లేని తరం.మన పాఠ్య పుస్తకాలు గత మహిమ మ్యూజియంలా ఉన్నాయి. కానీ పిల్లలు ఆ మ్యూజియంలో జీవించడం లేదు. వాళ్లు Instagram, YouTube, Netflix-లలో జీవిస్తున్నారు. మన దుస్తులు వేసుకోరు. మన ఆహారం తినరు. మన దేవాలయాలకు వెళ్ళరు. మన రచయితలను చదవరు. మన సంస్కృతిని శ్వాసించరు. వాళ్లు హాలీవుడ్‌కు హర్షధ్వానం చేస్తారు, తమ వారసత్వానికి కాదు. వారి ఆధార్ కార్డులో "ఇండియన్" అని ఉండొచ్చు. కానీ వాస్తవానికి ఏ దేశానికి వారు చెందుతారు?

మీరు మీరే అడగండి: Instagram ఒక దేశమైతే, మీ పిల్లవాడికి పౌరసత్వం ఎంచుకోవాల్సి వస్తేఅతను భారత్‌ను ఎంచుకుంటాడా లేక Instagramను?

సమాధానం మీకే తెలుసు. పుట్టిన రోజు నుంచే వాళ్లు వందల ప్రభావాల మధ్య పెరిగారు—ఫోన్లు, రీల్స్, యాడ్స్, సెలబ్రిటీలు, తప్పుడు మోడల్స్. వారిని రక్షించామా మనం? లేదు. బదులుగా, వారు జాంబీలుగా మారుతున్నప్పుడు మనం చప్పట్లు కొట్టాం—తమ ప్రజలతో, తమ సంస్కృతితో, తమ దేశంతో సంబంధం కోల్పోయినవారిగా.

Gen Zకి దేశం, స్మారక చిహ్నాలు, చరిత్ర, పండుగలు, మహానుభావులు—ఇవేవీ గౌరవం లేదు. తల్లిదండ్రులపైనా గౌరవం లేదు. వాళ్లు "బయట" మాత్రమే లేరు. ప్రతి ఇంట్లో ఉన్నారు. మీ పొరుగింట్లో ఉన్నారు. మీ ఇంట్లో ఉన్నారు.నేపాల్ దూరంగా లేదు. నేపాల్ ఇక్కడే ఉంది. మీ ఇంట్లో. మీ కుటుంబంలో. మీ పిల్లలో. టైమ్ బాంబ్ టిక్ టాక్ మంటూ నడుస్తోంది. ఎంతకాలం వేచి చూస్తారు? ఎప్పుడెప్పుడు మీరు మేల్కొని చర్య తీసుకుంటారు? ఇది తుపాకులు, ట్యాంకులతో యుద్ధం కాదు ఫోన్లు, రీల్స్, ధ్వంసమైన విలువలతో జరుగుతున్న యుద్ధం.

ప్రశ్న:నేపాల్ రక్షించబడుతుందా అనేది కాదు. ప్రశ్నీమీ ఇంటిని మీరు రక్షించగలరా, అది పేలే ముందు?

## సెటైర్

**నెట్టింటి రామాయణం**






# డబ్బేవరికి చేదు !

**ఈ. సాయి అలేఖ్య**

డబ్బేవరికి చేదు చెప్పండి . ' నిత్యం మనిషి తేలికిగా డబ్బు సంపాదించ టానికి దగ్గరి దారులు, వెతుకుతూనే వున్నాడు. నిత్యం మోస పోతూనే ఉన్నాడు

ఈ మధ్య మనదేశంలోని అత్యంత ధనికుల్లో ముకేష్ అంబాని పుత్రా రత్నం అవంతఅంబానీ, ఓ ఎ ఐ ఆధారిత అనువర్తనంతో (యాప్) కోట్లు సంపాదించవచ్చని చెపితే రాత్రికి రాత్రి కోటీశ్వరులు అయిపోవాలని చాలామంది ఆ యాప్ లో పీతుబడి పీతి మోసపోయారు .ప్రముఖ వ్యక్తులు " ప్రచారం చేసే ఒక వీడియో" సామజిక మాధ్య మాల్లో తెగ చెక్కరు కొడుతుంటే , నిజమా కాదా అని ఒకసారి చూసుకోకుండా గుడ్డిగా అందులో అందులో పెట్టు బడి పెట్టి చాలామంది అమాయకలు, డబ్బు పోగట్టుకున్నారు.

తరువాత స్వయానా ముఖేష్ అంబానీనే ఈ యాపు కు ప్రచారం చేస్తున్నట్టు వీడియోలు చూసి మరింకొంత మంది డబ్బు పొగట్టుకున్నారు. తరువాత ఇదే యాప్ గురించి సూపర్ స్టార్ అమితా బచ్చన్,ఐటి దిగ్గజం నారాయణ మూర్తి, ఆయన భార్య సుధా మూర్తి చాలా మంది ప్రచారం చేస్తున్నట్టు సామాజిక మాధ్య మాల్లో కనిపించారు. ఇంత మంది సమాజంలో పెద్ద మనుషులు చెప్పు తున్నాబు కదా? నిజమే అయి ఉంటుదని చాలా మంది పెట్టుబడి పేట్టి డబ్బు పోగొట్టుకున్నారు.

# నెట్టింటి రామాయణం

నిజానికి వీళ్ళు ఎవరు ఆ యాప్ కు ప్రచారం చెయ్యలేదు అదంతా దీప ఫేక్ ఫేర్ వీడియోల మాయా జాలం. ఆ మాయాజాలంలో పడిన అత్యా శా పరులు, నిజమేదో అబద్ధమేదో తెలుసు కోకుండా

జరిగి నట్టు ప్రతిపక్షాలు ఆర్థిక మంత్రిని నిలదిసినట్టు , దానికి ప్రతిగా ఆర్థిక మంత్రి ఇది చాల నమ్మకమైనా యాప్ అని వివరణ ఇచ్చి నట్లు ఉంది .

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాయంతో సైబర్

ముందుకు వేసి ఏకంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పినట్లు నకిలీ వీడియోలు తయారు చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. ఫేస్‌బుక్‌లో పలు వీడియోలు చక్కర్లు




మోసపోతున్నారు .

కొంత కాలం పాటు ఈ మోసగాళ్ళు సామాజిక మాధ్యమాల్లో కనపడ లేదు .వీళ్ళ పీడా వదిలింది అనుకున్నారూ చాలా మంది. కాని ఈ సారి ఈ మాయగాళ్ళు ఏకంగా పార్లమెంటులోనే ఈ ఎ ఐ యాప్ గురించి చర్చ

నేరగాళ్లు డీప్ ఫేక్ వీడియోలు తయారు చేసి మోసాలకు పాల్పడుతున్నారు. సెలబ్రిటీలు చెప్పినట్లు వీడియోలు విడుదల చేస్తు అమాయకులను మోసం చేస్తున్నారు. నిజంగానే అలాంటి పెట్టుబడి పథకాలు ఉన్నాయని నమ్మించి ఉన్నకాడికి దోచేస్తున్నారు. ఇప్పుడు మరో అడుగు

కొడుతున్నాయి. ఓ పెట్టుబడి స్కీమ్‌లో ఇన్వెస్ట్ చేస్తే ఒక్క రోజులో 3 రెట్లు, నెల రోజుల్లో 100 రెట్లు లాభాలు వస్తాయని ఆమె చెప్తున్నట్లు చూపించారు.

ఇదంతా ఓ పది సెకన్ల వీడియో . దీన్ని చుసిన చదువుకున్న వాళ్ళు కుడా నిజమే అనుకుంటారు



# సెటైర్

.చదువుకున్న వాళ్ళ పరిస్తితే ఇలా ఉంటె ఇంకా చదువు రాని  వాళ్ళ పరిస్థితి ఉహించ వచ్చు .

ఈ వీడియోలను తయారు చేసేవాళ్ళు చాలా తెలివిగా మన నమ్మకం మీద దెబ్బ కోడు తున్నారు. ఏ మాత్రం దూరాశకు పోయి, వీతిని నమ్మమో గోతిలో పడ్డట్టె .

మనం ఎ ఐ యుగం లో ఉనాము .ఈ యుగం లో నిత్యం  మనల్ని నమ్మించి మోసం చెయ్యటానికి ఇలాంటి వీడియోలు పుట్టుకోసూనే వుంటాయి. చావు లేని రాక్షసుడిలా.

మనం చెయ్యాల్సింది వీటికి ఏ  మాత్రం ఆశ పడకుండా దూరంగా ఉండటమే .

ఈ మోసగాళ్ళు ఈ మధ్య స్వామీజీలు కుడా ఈ యాప్ లో పెట్టుబడి పెడుతున్నారని , మీరు కూడా పెట్టుబడి పెట్టండని నమ్మకంగా భక్తులకు ఎర వేస్తున్నారు. కొంతమంది వలలో పడి పెద్ద ఎత్తున డబ్బు పోగొట్టుకున్నారు.

నమ్మకం ఎక్కడ ఉంటుందో మోసం అక్కడే ఉంటుంది. నిజానికి  మోసాలు జరిగేది ఎక్కువగా ఆశ్రమాల్లో , గుళ్ళు గోపురాల్లోనే . జేబుదొంగలు ఎక్కువగా ఉండేది గుళ్ళ లోనే. వాళ్ళు కనబడేటట్టు మనల్ని దోచుకుంటే, గుళ్ళో ని అధికారులు , ధర్మ కర్తలు మనల్ని కనపడ కుండా దోచుకుంటారు .అందుకే కాబోలు ఆ శ్రీనివాసుడికి నిలువు దోపిడీ అంటే ఇష్టం.

ఇంకా  ఉంటా మరి...

★★★








కర్ణాటక రాష్ట్రంలోని నేత్రావతి నదీ తీరం ధర్మస్థలలో కొలువై ఉన్న శ్రీ మంజునాథ స్వామి దేవాలయం 800 ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన ఆలయం. జైనులు నిర్మించిన ఈ ఆలయంలో శివుడు మంజునాథుడి రూపంలో దర్శనమిస్తారు. వైష్ణవులు అర్చకులుగా వ్యవహరిండం శైవక్షేత్రం ప్రత్యేకత. ఈ శైవక్షేత్రంలో శివలింగం, నంది విగ్రహాలే కాకుండా నలుగురు ధర్మ దేవతలు, అలాగే జైనులు భక్తి శ్రద్ధలతో ఆరాధించే బాహుబలి విగ్రహాన్ని ఇక్కడ దర్శించుకోవచ్చు. ముఖ్యంగా ఇక్కడ కార్తికమాసంలో నిర్వహించే లక్ష దీపోత్సవం చూడటానికి రెండు కళ్లు చాలవు.

దక్షిణ కర్ణాటకలోని మల్లార్మడి అనే గ్రామంలో ఉన్న ఈ ప్రాంతాన్ని మన పురాణాల ప్రకారం కుడుమ అని పిలిచేవారు. ఇక్కడ జైన అధిపతి అయిన బీర్మన్న పెర్గడే, అతని భార్య అమ్ము బల్లాల్తీ కుటుంబం నివసించేవారు. వీళ్లు చాలా ధర్మబద్ధంగా నడుచుకుంటూ అనేక సేవాకార్యక్రమాలు నిర్వహించేవారు. ఓరోజు వీళ్ల ఇంటికి ధర్మ దేవతలుగా పిలిచే కాళ రాహు, కలర్కాయ్, కుమారస్వామి, కన్యాకుమారి వీళ్లు

మారువేషంలో రావడంతో ఈ దంపతులు ఎప్పటిలానే వాళ్లని ఆదరించారు. అయితే ఆరోజు రాత్రి బీర్మన్నకు ఇంటికి వచ్చిన ధర్మదేవతలు కలలో

దేవతలే బీర్మన్నకు కలలో కనిపించి తమ విగ్రహాలు ప్రతిష్టించనమని చెప్పారట.

వాళ్లు చెప్పిన ప్రకారం బీర్మన్న ఆ దేవతల విగ్రహాలు ఏర్పాటు చేశారట. ఆ సమయంలో

భక్తుడు ఉడిపికి చెందిన వరదరాజస్వామి అనే పీఠాధిపతిని ఈ ఆలయాన్ని సందర్శించాల్సిందిగా ఆహ్వానించాడట. ఆ వరదరాజస్వామి స్వామీజీ ఈ ఆలయానికి విచ్చేసి



కనిపించి తమ గురించి తెలియజేశారు.

అంతేకాకుండా బీర్మన్న కుటుంబం ఉంటున్న ఇంటిని ధర్మస్థాపనకు ఉపయోగించుకోవాలి అనుకున్నట్లుగా చెప్పడంతో ఆ మరుసటి రోజే బీర్మన్న కుటుంబం ఆ ఇల్లు వదిలి వెళ్లిపోయారట. అలాగే మరికొన్ని రోజులకు ఆ

అక్కడ పూజాది కార్యక్రమాలు నిర్వహించేందుకు విచ్చేసిన బ్రాహ్మణులు ఇక్కడ శివలింగం కూడా ఉంటే శుభప్రదంగా ఉంటుందని చెప్పడంతో అన్నప్ప అనే మరో భక్తుడు వెంటనే శివలింగాన్ని తీసుకొచ్చి ప్రతిష్ఠించాడట. ఇలా జరుగుతున్న క్రమంలో కొన్ని రోజులకు భీర్మన్న వంశస్థుడైన దేవరాజ హెగ్గడే అనే మరో

ఇక్కడి శివలింగానికి విశేషమైన పూజలు నిర్వహించి అక్కడ జరుగుతున్న మంచి కార్యక్రమాలను పరిశీలించి.. ఈ క్షేత్రానికి ధర్మస్థల అని పేరు పెట్టారని.. అప్పటి నుంచి ఈ క్షేత్రం ధర్మస్థలగా పేరుగాంచిందని ప్రశస్తి. ధర్మస్థలిలోని శ్రీమంజునాథ స్వామి వారి దేవాలయం వేకువజామున 4 గంటలకు

తెరుచుకుంటుంది. శుద్ధి కార్యక్రమాల తర్వాత ఉదయం 6.30 గంటల నుంచి 11 గంటల వరకూ భక్తులను దర్శనానికి అనుమతి ఉంటుంది.

చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. ఈ ప్రదక్షిణ సమయంలో దర్శనాలు నిలిపివేస్తారు. అనంతరం ఈ ప్రదక్షిణలు పూర్తయ్యాక 12.15 నుంచి మధ్యాహ్నం 2.30 నిమిషాల వరకు భక్తులకు

మంగళూరు నుంచి అయితే 65 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. రైల్లో వెళ్లాలనుకునే భక్తులు మంగళూరు రైల్వేస్టేషన్‌లో దిగి అక్కడి నుంచి బస్సులు, ప్రైవేటు వాహనాల



అనంతరం ఉదయం 11.30 గంటలకు మంజునాథుడికి నైవేద్యం సమర్పించిన తర్వాత అన్నదానం ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటలకు గుడిలో మాహాపూజ జరుగుతుంది. ఈ సమయంలో పూజారులు ఆలయం

దర్శన భాగ్యం కల్పిస్తారు. ఆ తర్వాత సాయంత్రం 5.00 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు స్వామి వారి దర్శనం కొనసాగుతుంది. ఆ తర్వాత 8.30 గంటలకు మహాపూజ నిర్వహిస్తారు.

ఈ మంజునాథ ఆలయం బెంగళూరు నుంచి 300 కిలోమీటర్లు,

సాయంతో మంజునాథ ఆలయానికి చేరుకోవచ్చు. విమానంలో రావాలనుకునే భక్తులు మంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో దిగితే సౌకర్యంగా ఉంటుంది. అలాగే ఇక్కడ వసతి గదులను కేవలం ఆన్‌లైన్ విధానంలో వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.★★★






# కోడాక్ చేసిన తప్పు

ఒకప్పుడు ఫోటోగ్రఫీ పరిశ్రమలో
దిగ్గజంగా ఉన్న ఈస్ట్‌మన్ కోడాక్ కంపెనీ – కోడాక్ అని కూడా పిలుస్తారు – ఆధునిక వ్యాపార చరిత్రలో అత్యంత ఆకర్షణీయమైన బ్రాండ్. ఇది ఆవిష్కరణ, ప్రపంచ విజయం, క్లిష్టమైన వ్యూహాత్మక తప్పులు మరియు చివరికి తిరిగి ఆవిష్కరణలను మిళితం చేసే కథ. ఒకప్పుడు ఫోటోగ్రఫీని నిర్వచించిన ఒక సంస్థ మనుగడ కోసం ఎలా పోరాడుతుందో , ఇప్పుడు అది నిశ్శబ్దంగా, తిరిగి రావడానికి ఎలా కష్టపడుతుందో తెలుసుకుందాం .

1888లో జార్జ్ ఈస్ట్‌మన్ స్థాపించిన కోడాక్, ఫోటోగ్రఫీని ఒక ఉన్నత అభిరుచి నుండి ప్రజలకు అందుబాటులో ఉండే మాధ్యమంగా మార్చింది. ఈస్ట్‌మన్ ఫోటోగ్రఫీని పెన్సిల్ లాగా సౌకర్యవంతంగా చేయటానికి పూనుకుంది . కోడాక్ ఫిల్మ్‌తో ముందే లోడ్ చేయబడిన మొదటి యూజర్ ఫ్రెండ్లీ కెమెరాను ప్రవేశపెట్టింది . “మీరు బటన్ నొక్కండి, మిగిలినది మేము చేస్తాము” అనే నినాదాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చింది.20వ శతాబ్దం మధ్య నాటికి, కోడాక్ ఒక శక్తి కేంద్రంగా ఎదిగింది. గ్లోబల్ మార్కెట్ వాటా : US ఫోటోగ్రాఫిక్ ఫిల్మ్ మార్కెట్‌లో 90% కంటే ఎక్కువ కోడాక్ నియంత్రణలో ఉంది. 1996లో, కోడాక్ $16 బిలియన్ల ఆదాయాన్ని , $2.5 బిలియన్లకు పైగా లాభాలను ఆర్జించింది . దాని ఉచ్ఛస్థితిలో, కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 120,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.కోడాక్ కేవలం వాణిజ్యపరంగా విజయం సాధించలేదు – అది రోజువారీ సంస్కృతిలో భాగమైంది. “కోడాక్ మూమెంట్” అనే పదబంధం

# ఒకే ఒక తప్పు



విశ్వవ్యాప్తంగా అర్థమైంది. ప్రతి వివాహం, పుట్టినరోజు మరియు సెలవుల్లో కోడాక్ ఫిల్మ్ లేదా కెమెరాలు ఉండేవి

1975లో, కోడాక్ ఇంజనీర్ స్టీవెన్ సాసన్ ప్రపంచంలోనే మొట్టమొదటి డిజిటల్ కెమెరాను నిర్మించాడు. ఈ ప్రోటోటైప్ 0.01 మెగాపిక్సెల్‌ల వద్ద చిత్రాలను సంగ్రహించి క్యాసెట్ టేప్‌లో నిల్వ చేయగలదు. సాసన్ గర్వంగా ఆవిష్కరణను ప్రదర్శించాడు, కానీ కోడాక్ నాయకత్వం నుండి దీనికి ఉదాసీనత ఎదురైంది. ఎందుకు?

ఎందుకంటే డిజిటల్ కోడాక్ యొక్క ప్రధాన చలనచిత్ర వ్యాపారానికి ఉనికికి ముప్పుగా పరిణమించింది. డిజిటల్‌ను స్వీకరించడం వల్ల వారి అత్యంత లాభదాయకమైన చలనచిత్ర అమ్మకాలు నశించిపోతాయని ఎగ్జిక్యూటివ్ బృందం భయపడింది. భవిష్యత్తును స్వంతం చేసుకునే బదులు, కోడాక్ తన గతాన్ని రక్షించుకోవాలని ఎంచుకుంది. గతాన్ని పరిశీలిస్తే, ఇది అనేక వ్యూహాత్మక తప్పులలో కొన్ని..

కోడాక్ డిజిటల్ టెక్నాలజీని వాణిజ్యీకరించడంలో ఆలస్యం చేసింది, సోనీ మరియు కానన్ వంటి పోటీదారులు కొత్త విభాగంలో ఆధిపత్యం చెలాయించడానికి వీలు కల్పించింది.

బలమైన పరిశోధన మరియు అభివృద్ధి ఉన్నప్పటికీ, లెగసీ ఉత్పత్తులను రక్షించడానికి డిజిటల్ ఆవిష్కరణలు తరచుగా పక్కన పెట్టబడ్డాయి లేదా తక్కువ నిధులు సమకూర్చబడ్డాయి.

డిజిటల్ కెమెరాలను అభివృద్ధి చేయడంలో కంపెనీ బిలియన్ల కొద్దీ పెట్టుబడి పెట్టింది, కానీ కొత్త తరం పోటీదారులు త్వరగా నిర్మిస్తున్న సజావుగా ఉండే డిజిటల్ పర్యావరణ వ్యవస్థను (ఆపిల్ + ఐక్లౌడ్ అనుకోండి) సృష్టించడంలో విఫలమైంది. 1990ల చివరలో మరియు 2000ల ప్రారంభంలో పదునైన క్షీణత కనిపించింది.

డిజిటల్ కెమెరాలు ప్రధాన స్రవంతిలోకి రావడంతో కోడాక్ ఆదాయాలు తగ్గిపోయాయి. $16 బిలియన్ల గరిష్ట స్థాయి నుండి, 2000ల చివరి నాటికి అది క్రమంగా $10 బిలియన్ల దిగువకు పడిపోయింది.

డిజిటల్-మొదటి కంపెనీలు వినియోగదారు మరియు ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీలో కోడాక్ ఆధిపత్యాన్ని నాశనం చేశాయి.

ప్రింటర్లు మరియు ఇంక్‌లలో పివోట్ చేయడానికి చేసిన ప్రయత్నాలు పరిమిత విజయాన్ని సాధించాయి.

చివరగా, జనవరి 19, 2012 న , కోడాక్ చాప్టర్ 11 దివాలా రక్షణ కోసం దాఖలు చేసింది . దాఖలు ఆశ్చర్యకరమైన సంఖ్యలను

వెల్లడించింది.ఆస్తులు : $5.1 బిలియన్లుఅప్పులు : $6.75 బిలియన్లు

కోడాక్ తన కిరీట ఆభరణాలలో కొన్నింటిని, 1,100+ డిజిటల్ ఇమేజింగ్ పేటెంట్లను ఆపిల్, గూగుల్ మరియు మైక్రోసాఫ్ట్ నేతృత్వంలోని టెక్ కన్సార్టియానికి $525 మిలియన్లకు అమ్మవలసి వచ్చింది .

2013లో కోడాక్ దివాలా నుండి నిష్క్రమించింది, వినియోగదారు ఉత్పత్తుల కంటే B2B సేవలపై దృష్టి పెట్టింది. పునఃసృష్టి వ్యూహంలో ఇవి ఉన్నాయి:

1. వాణిజ్య ముద్రణ మరియు ప్యాకేజింగ్

కోడాక్ తన ఇమేజింగ్ నైపుణ్యాన్ని ప్యాకేజింగ్ మరియు ప్రచురణ పరిశ్రమల కోసం అధునాతన వాణిజ్య ముద్రణ పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి మళ్లించింది.

2. స్పెషాలిటీ కెమికల్స్ మరియు మెటీరియల్స్

వారు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, ఫంక్షనల్ ప్రింటింగ్ మరియు స్పెషాలిటీ ఇంక్‌ల కోసం ఫిల్మ్‌ను నిర్మించే స్థాయికి విస్తరించారు.

3. ఔషధ తయారీ

2020లో, కోడాక్ ఔషధ పదార్థాలను ఉత్పత్తి చేయడానికి అమెరికా ప్రభుత్వంతో భాగస్వామ్యాన్ని ప్రకటించింది, ఇది విదేశీ సరఫరాదారులపై అమెరికా ఆధారపడటాన్ని తగ్గించే లక్ష్యంతో ఉంది.

కోడాక్ ఒకప్పుడు ఉన్నంత దిగ్గజం కాదు, కానీ అది ఇకపై హెచ్చరిక కథ కూడా కాదు. నేడు, ప్రపంచవ్యాప్తంగా 4,500 కంటే తక్కువ మంది ఉద్యోగులతో, తక్కువ వయస్సు గల బృందాలతో పనిచేస్తుంది.

వార్షిక ఆదాయంలో దాదాపు $1.04 బిలియన్లు సంపాదిస్తారు (2024).

వాణిజ్య ముద్రణ, ఫార్మా తయారీ మరియు ESG-ఫార్వర్డ్ సొల్యూషన్స్‌లో ఆవిష్కరణలను కొనసాగిస్తుంది.

ఇటీవలే న్యూయార్క్‌లోని రోచెస్టర్‌లోని ఈస్ట్‌మన్ బిజినెస్ పార్క్‌లోని ఒక ఔషధ తయారీ ప్లాంట్‌లో $20 మిలియన్లు పెట్టుబడి పెట్టారు. కోడాక్ నుండి పాఠాలు మనం నేర్చుకోవాలి ,నిర్భయంగా ఆవిష్కరణలు చేయండి :కోడాక్ భవిష్యత్తును కనిపెట్టింది కానీ దానిని స్వీకరించే ధైర్యం లేదు.

భవిష్యత్తును పణంగా పెట్టి గతాన్ని రక్షించకండి వ్యాపార దృశ్యాలు వేగంగా మారుతాయి – అనుకూలత అంటే మనుగడ.పునః ఆవిష్కరణ సాధ్యమే అని నమ్మటం

★★★



# “పకోడీలు అమ్మే ఓ నిరుపేద బిడ్డ ఐఏఎస్”

రోడ్డుపై తోపుడుబండి తోసుకుంటూ పకోడీలు అమ్మే ఓ నిరుపేద వ్యక్తి ఓ బిడ్డను ఐఏఎస్ చేశారు... మరో ముగ్గురు బిడ్డలను డాక్టర్లను చేశారు. ఇలా తన బిడ్డల విజయంతో ఆ తండ్రి గెలిచాడు... ఈ ఆదర్శవంతమైన సక్సెస్ స్టోరీ గురించి ఇక్కడ తెలుసుకుందాం. పేదరికం మనుషులకే... మనం కనే కలలకు కాదని నిరూపించారు ఓ పకోడీవాలా కూతురు. చూస్తూ పెరిగిన కష్టాలే ఆమెలో మరింత పట్టుదలను పెంచాయి... అందుకే చిన్నాచితక లక్ష్యం కాదు కొడితే ఏనుగు కుంభస్థలాన్ని కొట్టాలని నిర్ణయించుకుంది.

పేదరికం వెక్కిరిస్తున్నా, ఇంత పెద్ద లక్ష్యం ఈమెకు ఎక్కడ సాధ్యమవుతుందని ఎంతోమంది నిరాశపర్చినా... ఆమె ఆత్మవిశ్వాసం ఏమాత్రం తగ్గలేదు. చివరకు అనుకున్నది సాధించి తన పేరుపక్కన IAS చేర్చుకుంది. ఇలా తోపుడుబండిపై పకోడీలు అమ్మే వ్యక్తి కూతురు దీపేష్ కుమారి సక్సెస్ స్టోరీని ఇక్కడ తెలుసుకుందాం.

రాజస్థాన్ రాష్ట్రం భరత్ పూర్ పట్టణంలోని అటల్ బంద్ ఏరియాలో గోవింద్ కుమార్ కుటుంబంతో కలిసి జీవించేవారు. అతడు రోడ్డుపై తోపుడుబండి పెట్టుకుని పకోడీ వంటి చిరుతిళ్లు అమ్మేవారు... ఇలా ఎండనక, వాననక రోజంతా కష్టపడినా వచ్చే ఆదాయం

చాలా తక్కువ. అయినా అతడు ఏనాడు కుటుంబ పోషనను, పిల్లల చదువును నిర్లక్ష్యం చేయలేదు. దీని ఫలితమే ఇప్పుడు అతడి పిల్లలు ఐఏఎస్, డాక్టర్లు అయ్యారు. ఈ పకోడీవాలా కూతురే జార్ఖండ్ కేడర్ ఐఎఎస్ ఆఫీసర్ దీపేష్ కుమారి. ఇలా పిల్లలను చదివించడంద్వారా ఆ తండ్రి సక్సెస్ అయ్యారు... ఇది ముమ్మాటికీ అతడి విజయమే.

దీపేష్ కుమారి తండ్రి పడుతున్న కష్టాన్ని చూస్తూ పెరిగింది. పేదరికం కారణంగా ఏడుగురు వ్యక్తులుండే కుటుంబం ఓ చిన్న గదిలో జీవనం సాగించడం చూసింది. ఆర్థిక కష్టాలు, అవమానాలు ఇలా ఎన్నో ఇబ్బందులు దీపేష్ కుమారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాయి. తమ కష్టాలకు పరిష్కారం చదువే అని గుర్తించిన ఆమె ఎంతో కసితో చదివేది... దీంతో మంచిమంచి కాలేజీల్లో విద్యాభ్యాసం సాధ్యమయ్యింది.

చిన్నతనంనుండే కష్టపడి చదువుతూ మంచి మార్కులు సాధిస్తూ వచ్చేది దీపేష్ కుమారి. ఇలా భరత్ పూర్ లోని శిశు ఆదర్శ్ విద్యామందిర్ స్కూల్లో చదివిన ఆమె పదో తరగతిలో 98శాతం మార్కులు సాధించారు... ఇంటర్మీడియట్ లో 89 శాతం మార్కులు సాధించారు. అనంతరం ఎంబిఎం ఇంజనీరింగ్ కాలేజీలో బిటెక్ సివిల్ ఇంజనీరింగ్ చేశారు.

ఇలా ఇంజనీరింగ్ చదివే రోజుల్లో ఆమె ఐఐటిలో సాధించాలని ఎంతో కష్టపడి చదివారు. అందుకు ప్రతిఫలంగా ఎంటెక్ ఐఐటి ముంబైలో చేసే అవకాశం దక్కింది. ఇలా దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థల్లో చదివే అవకాశం ఈ నిరుపేద ఆడబిడ్డ దిపేష్ కు వచ్చింది. ఎంటెక్ తర్వాత ఓ ప్రైవేట్ కంపెనీలో మంచి సాలరీతో ఉద్యోగంలో చేరారు. కానీ ఆమె లక్ష్యం ఇంత చిన్నది కాదు.. చాలా పెద్దది... అందుకే కొంతకాలానికే జాబ్ వదిలేసి లక్ష్యసాధనవైపు అడుగులేసింది దీపేష్.

పేద కుటుంబంలో పుట్టింది... పేదరికం చూస్తూ పెరిగింది కాబట్టి దీపేష్ కు ప్రజల కోసం పనిచేయాలనే తపన ఉండేది. ఇందుకు ప్రభుత్వ ఉద్యోగమే సరైనదని భావించిన ఆమె ప్రైవేట్ ఉద్యోగాన్ని మానేశారు. అయితే ప్రభుత్వంలోనూ ఉన్నత నిర్ణయాలు తీసుకునే స్థాయిలో ఉంటేనే ప్రజల కోసం ఏదైనా చేయగలమని తెలుసుకుని చిన్నాచితక ఉద్యోగం కాదు ఏకంగా సివిల్ సర్వీసెస్ సాధించాలని నిర్ణయించుకున్నారు. ఆ దిశగా అడుగులు వేసి రెండో ప్రయత్నంలో సక్సెస్ అయ్యారు.

మొదట యూపిఎస్సి పరీక్షకు సొంతంగానే ప్రిపేర్ అయ్యారు దీపేష్... కానీ సరైన గైడెన్స్ లేకపోవడంవల్ల ఆమె సక్సెస్ కాలేకపోయారు. 2020 లో మొదటిసారి సివిల్



సర్వీసెస్ పరీక్ష రాసి విజయం సాధించలేకపోవడం ఆమెలో కసిని మరింత పెంచింది... దీంతో మరింత జాగ్రత్తగా ప్రిపరేషన్ చేపట్టింది. ఢిల్లీకి వెళ్లి కోచింగ్ తీసుకుంది... అక్కడే ఉంటూ కష్టపడి చదివింది. దీంతో 2021 సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్ అద్భుతంగా రాశారు..దీంతో ఆలిండియా 93 ర్యాంకు సాధించారు. EWS (Economically Weaker Section, ఆర్థికంగా వెనబడిన తరగతులు) విభాగంలో 4వ ర్యాంకు సాధించారు.

ఇలా ఓ పకోడీవాలా కూతురు కాస్త ఐఏఎస్ అయ్యింది. దీపేష్ కుమారి ను జార్ఖండ్ రాష్ట్రానికి కేటాయించారు... ఇప్పుడు ఆమె జార్ఖండ్ రోడ్డు రవాణా, హైవేస్ విభాగానికి అసిస్టెంట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తన పనితీరుతో అక్కడ కూడా మంచి గుర్తింపు తెచ్చుకోవడమే కాదు ప్రజలకు అందుబాటులో ఉంటూ పీపుల్స్ ఐఏఎస్ గా మారారు.

కేవలం దీపేష్ కుమారి మాత్రమే కాదు ఆమె తోబుట్టువులంగా తండ్రి గోవింద్ కుమార్ కష్టాన్ని చూస్తూ పెరిగారు. అలాగే సోదరి సక్సెన్ కు కూడా చూశారు. ఇది వారిలో కూడా ఏదైనా సాధించాలి... తండ్రిని గర్వపడేలా చేయాలనే కసిని పెంచింది. ఇలా దీపేష్ లాగే ఓ సోదరి ఢిల్లీలోని సప్దార్ గంజ్ ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ గా చేస్తున్నారు. మరో సోదరుడు గౌహతి ఏఐఐఎంఎస్ లో ఎంబిబిఎస్ చేస్తున్నాడు. ఇంకో సోదరుడు లాతూరు లో ఎంబిబిఎస్ చదువుతున్నాడు. ఇలా పిల్లలను ప్రయోజకులను చేసిన పకోడీవాలా గోవింద్ కుమార్ ఇప్పుడు హాయిగా జీవిస్తున్నారు

★★★




# పుల్లారెడ్డి స్వీట్స్

1920 ఆగస్టు 12 వ తేదీన కర్నూలు జిల్లా ఆత్మకూరు తాలూకాలోని గోకవరం గ్రామంలో గుణంపల్లి హుస్సేన్ రెడ్డి, పుల్లమ్మారెడ్డి దంపతులకు జన్మించారు పుల్లారెడ్డి గారు . వారి శ్రీమతి నారాయణమ్మ. చిన్న బండి మీద స్వీట్స్ అమ్ముతూ ఆయన వ్యాపార జీవితం ప్రారంభించారు. ఇంతింతై వటుడింతై అన్న రీతిలో తన నిజాయతీ, కఠోర శ్రమ కారణంగా నేతి మిఠాయిల రంగంలో క్రమంగా ఆయనొక పెద్ద వ్యాపార సామ్రాజ్యాన్నే నిర్మించారు. హైస్కూల్ విద్యకూడా పూర్తి చేయకుండానే చదువుకు స్వస్తిచెప్పి వట్టి చేతులతో 1948 లో తన గ్రామం విడిచి కర్నూలు చేరిన ఆయన తన బంధువు కశిరెడ్డి వెంకటరెడ్డి గారి సలహా మేరకు కర్నూలు పాతనగరంలోని మార్కెట్ లో ఒక స్వీట్స్ దుకాణం ప్రారంభించారు. మొదట్లో ఒక వంటవాడిని నియమించుకున్న ఆయన అతడు తయారుచేసిన మిఠాయిలలో తాను ఆశించిన నాణ్యత, రుచి రాని కారణంగా మూడు నెలలపాటు తానే కష్టపడి పలు రకాల నాణ్యమైన మిఠాయిలు ఎలా తయారుచేయాలో క్షుణ్ణంగా నేర్చుకున్నారట. ఎట్టి పరిస్థితులలోనూ తాను వినియోగించే ముడి సరకుతో పాటు, తయారు చేసి అమ్మే సరకు నాణ్యత విషయంలో రాజీపడరాదనే మొట్టమొదటి వ్యాపార సూత్రాన్ని ఆయన అప్పుడే నేర్చుకున్నారు. వీరి అన్ని తీపి మరియు కారపు ఉత్పాదనలు స్వచ్ఛమైన ఆవు నెయ్యితోనే తయారుచేస్తారు. నాణ్యతలో రాజీపడని కారణంగానే నేటికీ వీరి ఉత్పాదనలకు మార్కెట్ లో డిమాండ్ నానాటికీ పెరుగుతున్నదే కానీ తగ్గడం లేదు. శరీరానికి అత్యంత ఆవశ్యకమైన ఒమేగా –3, ఒమేగా – 9 ఫాటీ యాసిడ్స్, ఏ, డి, ఇ మరియు కె విటమిన్లు నెయ్యిలో పుష్కలంగా ఉంటాయి. అంతేకాదు. స్వచ్ఛమైన నేతిలో కాంజుగేటెడ్ లినోలిక్ యాసిడ్ (CLA ),

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా




యాంటీ ఆక్సిడెంట్లు ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉండే కారణంగా నేతి మిఠాయిలు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. నెయ్యి అరుగుదలకు తోడ్పడడమే కాక దీర్ఘాయుష్షునూ, ధాతుపుష్టినీ కూడా ఇస్తుంది. శుద్ధమైన ఆవునెయ్యి కళ్ళకూ, చర్మానికి మేలు చేస్తుంది. ఇలా ఎన్నెన్నో సుగుణాలున్న స్వచ్ఛమైన ఆవునెయ్యిని, ఇతర స్వచ్ఛమైన ముడి సరకును వాడుతూ గత 70 ఏళ్లుగా పుల్లారెడ్డి స్వీట్స్ సంస్థ అప్రతిహతంగా పురోగమిస్తున్నది. మొదట 1948 లో కర్నూలులో ప్రారంభించిన ఈ నేతి మిఠాయిల దుకాణం 1957 నుంచి హైదరాబాద్ లో కూడా ఆబిడ్స్ సమీపంలోని నాంపల్లి స్టేషన్ రోడ్ లో ప్రారంభించబడింది. ఆ తరువాత పుల్లారెడ్డి గారి నిజాయతీ, నిరంతర కృషి కారణంగా ఆ సంస్థ జంటనగరాలలోనే ఎన్నో శాఖలు ప్రారంభించి, క్రమంగా భారతదేశంలోని పలు ఇతర నగరాలకూ వ్యాపించింది. ప్రస్తుతం విజయవాడలోనూ వీరి బ్రాంచ్ ఉంది. అంతేకాదు. అమెరికాలోని న్యూయార్క్ తదితర నగరాల్లోనూ వీరి శాఖలున్నాయి.

నిజాయతీగా వ్యాపారం చేసిన కారణంగా పుల్లారెడ్డి గారి పేరు ప్రతిష్ఠలు అనతికాలంలోనే దశదిశలా వ్యాపించాయి. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ గారికి అధీకృత మిఠాయిల సరఫరాదారుగా జి. పుల్లారెడ్డి స్వీట్స్ సంస్థ గుర్తింపు పొందింది. ఒకప్పటి భారత ప్రధానులు కీ.శే, మొరార్జీదేశాయ్, కీ. శే. అతల్ బిహారీ వాజపేయీ, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ. శే. యన్ టి ఆర్ వంటి మహామహులంతా ఈ మిఠాయిల రుచిని ఆస్వాదించినవారే. పుల్లారెడ్డి గారు సాధించిన ఈ విజయానికి అడ్డదారులేవీ లేవు. ఆయన శుద్ధమైన ముడి సరకును స్వయంగా కొనుగోలు చేసేవారు. సరకు తయారయ్యాక రుచి చూసి బాగుందని తాను సంతృప్తి చెందిన తరువాతనే అమ్మేవారు. తూకంలో కొనుగోలుదారుడికి ఒక తులం ఎక్కువ వెళ్లినా పరవాలేదుగానీ, తక్కువ మాత్రం తూచరాదని మొదటినుంచి నియమంగా పెట్టుకున్నారాయన. వృత్తి పరమైన నిజాయతీతో పాటు ఆయనలో సామాజిక సేవాతత్పరత కూడా ఉండేది. తన వ్యాపారంలో నిజాయతీ కారణంగా ఆయన కోట్లు ఆర్జించారు. హైదరాబాద్ నగర ప్రముఖులలో ఒకనిగా ఆయన పలు సమాజ కళ్యాణ కార్యక్రమాలకు ఆర్థిక సాయం అందించేవారు. ఇందుకోసం ఆయన 1975 లో పుల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి, పలు సామాజిక సేవా కార్యక్రమాలను

# వ్యక్తి నుంచి ..వ్యవస్థగా

నిర్వహించారు. సంస్కృత భాషా ప్రచార సమితి తరఫున సంస్కృత భారతీ గ్రంథమాల పేరిట డా. పుల్లెల శ్రీరామచంద్రుడు, శ్రీ చలమచర్ల వేంకట శేషాచార్యులు రాసిన సంస్కృత పాఠాలను వరుస పుస్తకాలుగా పుల్లారెడ్డి గారు ప్రచురించారు. ఇంజినీరింగ్ కళాశాలలు స్థాపించి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారాయన. ఆయన హిందూత్వ సంస్థల కార్యకలాపాలలోనూ చురుకుగా పాల్గొనేవారు. హైదరాబాద్ నగర రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) కి సంఘ్ చాలక్ గా వ్యవహరించారాయన. 1980 లో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షునిగానూ ఎన్నికయ్యారాయన. 87 ఏళ్ల వయసులో పుల్లారెడ్డి గారు 2007 మే 9 వ తేదీన కీర్తిశేషులయ్యాక ,వారి అనంతరం వారి కుమారులు శ్రీ జి. రాఘవరెడ్డి ఆ వ్యాపార సామ్రాజ్యానికి వారసులయ్యారు.

గీతాకారుడు కర్మయోగములో చెప్పిన “ యద్యదాచరతి శ్రేష్ఠ : తత్తదేవేతరో జనః | స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే || “ అన్న శ్లోకం పుల్లారెడ్డి గారికి అతికినట్లు సరిపోతుంది. ఆయన నడచిన మార్గం అందరికీ అనుసరణీయం. ఆయన నిజాయతీ, ఆయన కఠోర శ్రమ ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఆయన పాటించిన ఉన్నత ప్రమాణాలు, ఉత్తమ విలువలు అందరూ పాటించదగినవి. వారి స్మృతికి ప్రేమపూర్వకంగా అంజలి ఘటిస్తున్నాను. ఈ మధ్యవరకు వారి మిఠాయిల అట్టపెట్టెలపై ఒక మధురమైన సంప్రదాయం అని ముద్రించబడి ఉండేది. పుల్లారెడ్డి మిఠాయిలను తినడం, ఆ రుచిని తరాల తరబడి ఆస్వాదించడం నిజంగానే ఒక మధురమైన సంప్రదాయమే. వాటి మాధుర్యాన్ని అందరికీ అందించడమూ మధురమైన సంప్రదాయమే. ఆ సంప్రదాయాన్ని వారి కుటుంబ సభ్యులు నిబద్ధతతో కొనసాగిస్తూ ఉండడం విశేషం. స్వచ్ఛతకు, నిజాయతీకి పుల్లారెడ్డి గారు మారుపేరుగా నిలిచారు. అందుకే Hallmark of Purity and Taste గా నిలిచిన పుల్లారెడ్డి గారి చిత్రాన్నే ఆ సంస్థ తన ట్రేడ్ ఐకాన్ చేసుకోవడం గమనార్హం.



# సంక్రాంతి అల్లుడు

మొర్రి గోపి

రమణ ప్రభుత్వ కార్యాలయంలో గుమస్తాగా ఉద్యోగం చేస్తున్నాడు. సొంత ఇల్లు లేదు. అద్దె ఇంట్లో తల్లిదండ్రులు, ఇంటర్మీడియట్ చదువుతున్న చెల్లి సుబ్బలక్ష్మితో కలిసి ఉంటున్నాడు. తనకొచ్చే జీతంతో తల్లిదండ్రుల అవసరాలు ఇంటి అవసరాలు తీర్చడమే కాకుండా కాస్త పొదుపు కూడా చేస్తున్నాడు. అనవసరమైన ఖర్చులకు దూరంగా రమణ ఉంటాడు. ఆఫీసులో జరిగే పార్టీలకు కూడా దూరంగా ఉండేవాడు. ఎందుకంటే ఎవరో ఇచ్చిన పార్టీ ఇప్పుడు తీసుకుంటే, తాను కూడా పార్టీలు ఇవ్వాల్సిన అవసర ఏర్పడుతుంది. జేబుకు చిల్లు పడుతుందని ఆలోచించేవాడు. అందుకే ఆఫీసులో అందరూ రమణను పిసినారి రమణ అని పిలుచుకునేవారు. అయినా రమణ పట్టించుకునేవాడు కాదు.

రమణ ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అదే పట్నంలో ఉన్న గుమస్తా గా పదవి విరమణ చేసిన కామేశం తన కుమార్తె శ్రావణి తో చక్కని కట్న కానుకలు ఇచ్చి రమణకి వివాహం చేశాడు . పెళ్లికూడా మామ కామేశం ఘనంగా చేశాడు. రమణ పంట పండిందని అందరూ అనుకున్నారు. రమణ కి కూడా చాలా సంతోషంగా ఉంది. సంక్రాంతి వచ్చింది. మామయ్య కామేశం నుంచి రమణ కి సంక్రాంతికి ఇంటికి రమ్మని ఆహ్వానం అందింది. రమణ, శ్రావణిలు సంక్రాంతికి వెళ్లారు. కామేశంయిల్లు చాలా సందడిగా ఉంది. కామేశంకు ముగ్గురు తమ్ముళ్లు ఉన్నారు. వారికి ఇద్దరేసి పిల్లలు. వారంతా సంక్రాంతికి

కామేశం ఇంటికి వచ్చారు. కొత్త అల్లుడు రమణ కామేశం ఇంట్లో అడు గుపెట్టిన వెంటనే వాళ్ళందరూ "బావ "అంటూ రమణను పలకరిస్తూ చుట్టూ చేరారు. రమణకు చాలా ఆనందంగా ఉంది. భోజనం చక్కగా చేశాడు. భోజనం అయ్యాక కాస్త విశ్రమించే లోగా తన భార్య శ్రావణి చెల్లి కమల వొచ్చి"బావ! ఈరోజు సినిమాకి వెళ్దాం"అని వయ్యారం గా అడిగింది. రమణ హుషారుగా"సరే"అన్నాడు. వెంటనే కమల"బావ... మనకు మూడు కిలోమీటర్ల దూరంలో సినిమా హాలు ఉంది. అందుకే ఆటో బుక్ చేయండి"అని అంది."ఆటో ఎందుకు మీ నాన్న బైక్ ఉంది కదా దాంట్లో వెళ్ళిపోదాం లే"అన్నాడు రమణ."లేదు బావ... మా తమ్ముళ్లు చెల్లెలు కూడా వస్తామంటున్నారు. అందుకే ఆటో బుక్ చేయండి"అని గోముగా అంటూనే తన మొబైల్లో ఒక ఆటోను బుక్ చేసింది. సినిమా కి అందరు బయలుదేరారు.

ఆటోలో పదిమంది సినిమా హాలుకు చేరారు. రమణ ఆటో డబ్బులు ఇవ్వబడతాదనే ఉద్దేశంతో ముందు దిగి కాస్త ముందుకు వెళ్లిపోయాడు. ఇంతలో వెనకనుంచి శ్రావణి కేక వేసి"ఏమండీ... ఆటోవాలకు డబ్బులు ఇవ్వండి"అని అంది. తప్పని పరిస్థితుల్లో రమణ బాధపడుతూనే ఆటో చార్జి చెల్లించాడు. అందరూ ముందుకు నడిచారు. రమణ వెనకే ఉండిపోయాడు. టికెట్ కౌంటర్ దగ్గర కు వెళ్లిన శ్రావణి చెల్లి కమల"బావ... ఒక టిక్కెట్టు రెండు వందలరూపాయలు, మనం పదిమంది వచ్చాం. రెండు వేలు రూపాయలు ఇవ్వండి. టికెట్లు తీస్తా"అని అంది. ఏమి చేయాలో ఏమి అనాలో తెలియక రమణ జేబు నుంచి రెండు వేల రూపాయలు తీసి

కమల చేతిలో పెట్టాడు. అయ్యో! అనవసరంగా సినిమాకి వచ్చానని మనసులో అనుకున్నాడు. సినిమా చూస్తున్నాడే గాని అతను ఆలోచన అంతా ఆటో కి ఇచ్చిన సొమ్ము, టికెట్ సొమ్ము కోసమే ఆలోచిస్తున్నది. ఇంతలో ఇంటర్వెల్ అయింది."బావ... అందరికీ కూల్ డ్రింక్స్ తెస్తాను. స్నాక్స్ తెస్తాను. 500 రూపాయలు ఇవ్వు"అంటూ తన చిన్న మామ కొడుకు రాజు అడిగాడు. శ్రావణి తన భర్త రమణ పాకెట్ లో ఉన్న పర్సు తీసి 500 రూపాయలు నోటురాజుకి ఇచ్చింది. వాడు బయటికి వెళ్లి స్నాక్స్ కూల్డ్రింక్స్ పట్టుకుని వచ్చాడు. అందరికీ ఇచ్చాడు. మిగిలిన చిల్లర అసలు ఇవ్వనేలేదు. అప్పటికి రమణ" ఐదు వందల నోటు ఖర్చు అయిపోయిందా!"అని అడిగాడు. శ్రావణి చెల్లి



కమల కల్పించుకొని"బావ... యాబై గానివంద గానిమిగిలి ఉంటుంది. వాడి దగ్గర ఉండినీ"అని అనడంతో మరేమీ అనలేదు. సినిమా మీద మాత్రం రమణకు దృష్టి లేదు. అయిపోయిన ఖర్చు కోసం మాత్రమే ఆలోచిస్తున్నాడు.

వాళ్ళందరూ సినిమా చూస్తూ పడి పడి నవ్వుతున్న రమణకి మాత్రం నవ్వు రావడం లేదు. రమణకు ఇప్పుడు మరో ఖర్చు కనబడుతుంది. మరల ఇంటికి వెళ్లేటప్పుడు ఆటో చార్జీలుకూడా ఇవ్వాలనే ఆలోచన అతనికి సినిమా చూడనివ్వడం లేదు. సినిమా పూర్తయింది. బయటకు వచ్చారు. మరదలు కమల రమణతో"బావ! రాత్రి తొమ్మిది అయింది. మనం ఎలాగు టౌన్ కి సినిమాకి వచ్చాం కాబట్టి వంటేమీ చేయొద్దని అమ్మకు చెప్పాను. అదిగో ఆ హోటల్లో చక్కగా భోజనం చేసి ఇంటికి వెళ్దాం"అనే కబురు చావు కబురు చల్లగా చెప్పినట్టు రమణకు చెప్పింది. రమణకు గుండెల్లో పిడుగు పడినట్టు అయింది. తాను ఇంకా ఆటో ఖర్చు కోసం ఆలోచిస్తుంటే, ఇప్పుడు పదిమంది భోజనం ఖర్చు కూడా తనపై పిడుగులా పడుతుందని ముఖమంతా పాలిపోయింది. భార్య శ్రావణి కూడా"అవునండి... అమ్మ ఒక్కతే అన్ని చేయలేదు కదా!... అందుకే ఇక్కడ తినేసి వెళ్లిపోదాం"అని అనడంతో కాదనలేక హోటల్ వైపు అడుగులు వేశాడు.

హోటల్ కెళ్ళి అందరూ కూర్చున్నారు. సర్వర్ వచ్చి మెనూ బుక్ ఇచ్చాడు. ఒక్కొక్కరు ఆ మెనూ చూసి ఒక్కో ఐటెం ఆర్డర్ చేస్తుంటే రమణ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. బిర్యానీ చికెన్ ఫ్రై, రొయ్యల ఫ్రై, మటన్ ఫ్రై తమకు నచ్చినది అందరూ ఆర్డర్ పెట్టుకుని తృప్తిగా తిన్నారు. రమణ మాత్రం పప్పన్నము మాత్రమే తిన్నాడు. సర్వర్ తెచ్చిన బిల్లు చూసి రమణ గుండె గుభేల్ మంది. 5250 రూపాయల బిల్లు చూసి రమణ ప్రాణాలు గింజుకున్నాయి."బావ ఇక్కడ ఐటమ్స్ అన్ని చాలా బాగున్నాయి. నువ్వు పప్పన్నంతో సరిపెట్టుకున్నావు. నువ్వు కూడా చికెన్ బిర్యానీ తినుంటే బాగున్ను"అని వాళ్ళందరూ అంటూ ఉంటే రమణ ఒళ్లంతా మంట పుడుతున్నది. ఫోన్ పే ద్వారా బిల్లు చెల్లించి రమణ ఏడుపు ముఖంతో బయటపడ్డాడు. ఇక ఆటో ఖర్చైనా కలిసి రావాలని ఉద్దేశంతో"ఎలాగు తిన్నాం కదా... భోజనం చేశాక నడిస్తే మంచిదని  పెద్దలు అన్నారు. అందుకే ఇంటి వరకు నడిచి వెళ్ళిపోదామని"వాళ్లతో అన్నాడు. మరదలు కమల కల్పించుకొని"బావ... టేస్టీగా ఫుడ్ ఉందని బాగా లాగించేసాం. ఎవరు నడిచే స్థితిలో లేరు. ఆటోలో వెళ్లి పోదాం "అంది. రమణ చేసేదిలేక బాధతో మనసు గిజగిజలాడుతున్న చేసేదిలేక ఆటో మాట్లాడి ఇంటికి చేరుకున్నారు. రాత్రి రమణకు నిద్ర పట్టలేదు. నేరక పోయి సంక్రాంతికి వచ్చాను. పూర్తిగా పర్స్ కి క్షవరం అయిపోయిందని బాధపడ్డాడు. ఒక్క రోజులోనే పర్సు గుల్ల అయిపోతే ఇంకా ఇక్కడ మూడు

రోజులు ఉంటే నా బ్రతుకు బస్టాండ్ అయిపోతుందని, ఉదయం నిద్ర లేచిన వెంటనే "నాకు ఆఫీసులో అర్జెంటు పని ఉందని వెంటనే వెళ్లాలని"మామయ్య కామేశంతో అన్నాడు."అల్లుడు... మొదటి సంక్రాంతి కి వచ్చిన అల్లుడు మూడు రోజులు తప్పనిసరిగా ఉండాల్సిందే. నువ్వు ఒక్క రోజుకే వెళ్ళిపోతాను అంటే ఒప్పుకునేది. బయట మా పరువు పోతుంది. సంక్రాంతికి వచ్చిన అల్లుడు ఒక్క రోజే ఉన్నాడంటే చుట్టాలలో మాకు ఎంత చిన్నచూపు. అందుకే నువ్వు వెళ్లడానికి వీల్లేదు"నీ అత్తమామలు బలవంత పెట్టడంతో రమణ అత్తవారింట్లో ఉండక తప్పలేదు. రమణ టిఫిన్ చేశాక మామయ్య కామేశం"అల్లుడు! పదాల బజార్ కి వెళ్ళొద్దాం. మటన్ తీసుకుని వద్దాం"అని అల్లుడ్ని బయలుదేరించాడు. రమణకి మటన్ అనగానే నోరూరింది. మామయ్య కామేశంతో బజారుకు బయలుదేరాడు.

మటన్ షాప్ దగ్గర కామేశం రెండు కిలోల మటన్ తీసుకున్నాడు. మటన్ షాప్ వాడు డబ్బులు అడిగితే కామేశం జేబులు తడుముకున్నాడు. అల్లుడుతో"అయ్యో! ఇంటిదగ్గర పర్స్ మర్చిపోయాను. పదిహేను వందల రూపాయలు ఉంటే షాపు వాడికి ఇవ్వు "అనే రమణతో అన్నాడు. రమణ గుండె ఒక్కసారి పేలినట్టయింది. ముఖంలో నెత్తురు చుక్క లేదు. తన దగ్గర నుంచి పదిహేను వందల రూపాయలు షాపు వాడికి ఇచ్చాడు. బజార్లో స్వీట్స్, పండ్లు కామేశం తీసుకొని ఆ సొమ్ము కూడా రమణతోనే ఇప్పించాడు. రమణ ఈరోజు కూడా తాను ఉండి ఎంత తప్పు చేశానో అని లో లోపల మదనపడసాగాడు. ఇంటికి వచ్చాక మామయ్య కామేశం అల్లుడికి ఇవ్వాల్సిన డబ్బులు మరిచిపోయాడు. రమణ కి ఒళ్ళు మండిపోతున్నది. ఎవరిమీద కోపం చూపలేని పరిస్థితి. మధ్యాహ్న భోజనం ముందు కూర్చున్నాడే కానీ తృప్తిగా తినలేకపోయాడు. భోజనం అయ్యాక మరల మరదలు కమల వచ్చి"బావ... సాయంత్రం పార్క్ కి వెళ్దామా?"అంది. రమణ ముందు రోజు అనుభవంతో వద్దని తలాడించాడు డు. ఇంతలో అక్కడికొచ్చిన భార్య శ్రావణి "వెళ్దాం పదండి... అక్కడ చాలా బాగుంటుంది"అని అంది."నేనైతే రాలేను... మీకు నచ్చితే వెళ్ళండి"అని అన్నాడు. అప్పుడు భార్య శ్రావణి అందుకొని"అలాగేనండి మేము వెళ్తాంలే"అని వాళ్ళు సాయంత్రం వెళ్ళిపోయారు. రమణ వాళ్లు ఎలాగూ పార్క్ కి వెళ్లారు కదా అని కాస్త విశ్రమించాడు. ఇంతలో శ్రావణి మొబైల్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది."ఏవండీ...! పార్కులో అందరం ఐస్ క్రీమ్ తిన్నాం.మూడు



రూపాయలు అయింది. ఆ డబ్బులు మీ నెంబర్ నుంచి ఫోన్ పే చేయండి అంటూ ఐస్క్రీం వాడి ఫోన్ నెంబరు ఇచ్చింది. వెంటనే ఫోన్ కట్ చేసింది. రమణకేం చేయాలో పాలుపోక భార్య ఇచ్చిన నెంబర్ కి మూడు వందల రూపాయలు ఫోన్ పే చేశాడు. రమణ కు పిచ్చెక్కిపోయింది. మంచినీళ్ళలా వాళ్లు తన డబ్బులు ఖర్చు పెడుతుంటే మనసు పొయ్యి మీద పెనం లా మాడిపోతున్నది. ఇంతలో మామయ్య కామేశం "అల్లుడు... అలా బయటికి వెళ్లొద్దాం రా!"అని పిలిచారు."మామయ్య ఒంట్లో కొంచెం నలతగా ఉంది నేను ఎక్కడికి రాలేను"అని రమణ అన్నాడు."అయ్యయ్యో! చెప్పాలి కదా మాకు. పద దగ్గరలోనే క్లినిక్ ఉంది. అక్కడ చూపిద్దామంటూ"హడావుడి చేసి రమణ వద్దంటున్నా క్లినిక్ వైపు లాక్కెళ్ళాడు. రమణ తనకు అంత బాగానే ఉందని చెబుతున్నా మామయ్య కామేశం వినలేదు. క్లినిక్ దగ్గరికి వెళ్లిన వెంటనే అక్కడ ఉన్న నర్స్ కన్సల్టింగ్ ఫీజు ఐదు వందల రూపాయలు రమణ దగ్గర తీసుకుంది. డాక్టర్ని కలిసి ముందు కొన్ని టెస్టులు చేయాలని ఆ టెస్టులకు కూడా ఒక వెయ్యి రూపాయలు బిల్లు చేసి రమణ తో కట్టించుకుంది. రమణ"ఓరి దేవుడా"అని అనుకున్నాడు. రిపోర్టులు వచ్చేంతవరకు అక్కడే ఉన్నారు. రిపోర్టులు వచ్చాక డాక్టర్ దగ్గరకు వెళ్లారు. డాక్టర్ రిపోర్టులు రమణను పరిశీలించి "ఏం పర్వాలేదు... ఇదిగో నేను రాస్తున్న టానిక్కులు మందులు నెలరోజుల పాటు వాడండి. మీ ఆరోగ్యం బాగుంటుంది. అవి ఇక్కడే దొరుకుతాయి కొనుక్కోండి"అంటూ ఉచిత సలహా ఇచ్చి రమణకు కామేశంకు బయటకు పంపాడు. అక్కడ ఉన్న నర్స్ రమణ చేతిలో ఉన్న మందులచిటీ తీసుకొని అక్కడే ఉన్న మందులు షాప్ దగ్గరికి వెళ్లి టానిక్కులు టాబ్లెట్లు తీసుకుంది. వాటి బిల్లు రెండువేల రూపాయలు రమణ తో కట్టించింది. రమణకు ఇప్పుడు చుక్కలు కనిపిస్తున్నాయి. సంక్రాంతి కని అత్తవారింటికి వస్తే తన సొమ్మంతా హాం ఫట్ అయిందని బెంగపడిపోయాడు రమణ. మనసులో సొమ్ములు అనవసరంగా ఖర్చయిపోయేనే బాధతో నిజంగానే రోగం తెచ్చుకున్నాడు.

★★★





# సంబండం..... సంతకు...

. లోకునాధం ఆ వూరు లో ఒకటైన మిలన్ క్లబకు సెట్రటరీ. సూది నుండి గునపం లాటి వ్యవహారలాన్నిటిని తన లోబడ్జెట్ తో ముడి పెట్టే శాల్తీ ఫర్ ఎగ్జాంపుల్ కి భార్య రాసిన నెలసరి సామానుల లిస్ట్ ని సెన్సారు ఆఫిసర్లా ప్రతీ ఒక్క ఐటమ్ ని ఎన్నో కోణాలు నుండి పరిశీలించి ఫైనల్గా " యిన్ని సామానులు ఎందుకు? అంత అవసరమా? ఎండలు చల్లబడ్డావి రెండు పెద్ద సైజు గ్లూకోస్ బాటిల్స్ అవసరమా? ఒక్కటి చాలు! నాలుగు రకాల అప్పడాలు వడియాలు కేజీ అవసరమా? ధర ఎంతను కుంటున్నావ్? చేతిలో పెన్ను కాగితం ఉన్నదని రాస్సియడమే! ఆ.... మగాడి దగ్గర డబ్బులు ఉండి చచ్చావో తెలుసుకో నవసరం లేదా? అన్నా శిలవలు పలవాలా వైఖిరికి ఆమె తల పట్టుకున్న సందర్భాలు ఎన్నో ఎనెన్నో!!

ఒక సారి క్లబ్ అకౌంటెంట్ ఆచారి కుర్చీ కాలు విరిగి సుత్తివేలు గారిలా ఓ శుభ ముహుర్తాన్న లోకునాదంతో " పని చేస్తున్న కుర్చీ కాలు విరిగి వర్క్ చేయ్యడం కష్ట మైపోతుంది ఓ పర్యాయం కార్పెంటర్ని పిలిపించి రిపేర్ చేయియించండి. మహప్రభో! అని విన్నవించుకున్నాడు. లోకునాధంకి కోపం అరికాలు మంట నెత్తికేక్కి ఓ మారు ఎగాదిగా చూసి " నీకేమైన మైండ్ దొబ్బిందా ఏమిటి?..... ఈపాటి చిన్న పనికి కార్పెంటరే ఉండాలా.....? పిలుస్తే అటూ ఇటూ తిప్పి నిన్నూ నాన్ను వేర్రి వేధవల్ని చేసి రెండు మేకులు బిగించి ఓ నాలుగైదు వందలు గుంజేస్తాడు. అసలే ఈ మధ్య కూతురికి పెళ్లి చేయసాడేమో ఎక్కడా పైస విడిచి పెట్టడం లేదు. నీ దృష్ఠిలో నేను ఈపాటి రిపేరింగు చేయాలేనంత వాజామ్మలా కనబడుతున్నానా? " అని గోడకు కనిపించిన ఓ నాలుగు మేకులు ఊడపీకి సుత్తితో రెండే రెండు దెబ్బలు కొట్టిన పరిణామానికి నిక్షేపంగా ఉన్న మరో కాలు



విరిగిపడి అరచేతిలో మేకులు గుచ్చుకొని రక్తం పెల్లుబికింది. కుయ్యో మొర్రో అంటూ దగ్గరలో ఉన్న డాక్టర్ వైకుంఠం దగ్గరకు పరుగు తీసాడు. పాపం డాక్టర్ రాజశేఖరం గారిలా " అయ్యో.... అయ్యో..... యేమి జరిగినాది?... ఓల్డ్మకు గుచ్చినాది అంటే అది సీపిటిక్కు కాకుండా ఇంజక్షన్ యివ్వాలి అప్పుడు గాక ఇంజరి మానుకోదే!..... అని డ్రెస్సింగ్ చేసి ఓ వేయ్యి కి బిల్లు అందించాడు.

పక్కనే ఉన్న ఆచారి మనసులో దూల తీరింది వెధవకు అనుకోవడం తనవంతు అయ్యింది.

ఆ ఊరిలో ప్రతీ సం. శ్రీ సోలాపురి అమ్మవారి సంబరాలు ఘనంగా జరిపించడం ఆఖరు దినాన్న తిరువీధి మహోత్సవంనాడు భారతీయ సాంస్కృతికి చెందిన పురాణ భక్తి రస పాత్రలు కి అద్దం పట్టే పాత్రలుతో స్టేజులు (రంగస్థలం )యేర్పాటు జరిగి బహుమతులు అందజేయడం జరిగే ప్రక్రియ.

ఆ సం. మాత్రం పూజా కమిటీ మూడు బహుమతులు కాకుండ అన్నింటినీ మించిన ఒకే ఒక స్టేజుకు ఏబయ్ వేలు బహుమతి ప్రకటన చేశారు. వూల్లో క్లబ్బులన్నీ ఒక్కసారి ఖంగు తిని ఆ బహుమతి ఏదో వారి సొంతం చేసుకోదాలచి పోటీ కి సిద్ధమయ్యారు.

లోకునాధం అయితే ఒక్కసారిగా ఉబ్బి తబ్బి అదేదో తన క్లబ్ కు దక్కుతే సగం క్లబ్బుకు వినియోగించి మిగతా సగం నొక్కేయాలనుకున్నాడు. విషయం భార్యకు కూడా పొక్క నివ్వకుడాదని డీసైడ్ అయ్యాడు. ఆదినం నుండి లోకునాధం ప్రవర్తనలో ఓ సునామి! నిద్రలో కలవరింతలు! పిచ్చి పిచ్చి అరుపులు! నవ్వులు! ఆఫీసుకు టైంకి వెళ్లకపోవడం వెళ్లినా గంటా రెండు గంటల్లో ఇంటిని చేరుకోవడం, పిల్లలకు హోంవర్క్ చేయించే పక్రియ కు తెర పడడంతో వైదేహి భర్త ఆకస్మిక విచిత్ర మార్పుకి గుండెలు జారబెట్టుకొన్నాది. కప్పు పంచదారకు వెళ్లిన తాయారమ్మ ఓ దేవత లా కనిపించి భర్త వైఖరిని ఏకరువు పెట్టి కల్లోత్తుకున్నాది. తయారు ఆ వీక్నెస్సి ఓ ఆయుధంలా భావించి " ఈపాటి దానికే బెంబేలెత్తి పోతే ఏలా? ఈ మగాలంతా అర్ధ రాత్రి వరకు తిరిగి ఇల్లులు చేరుకుంటారు. ఏ గాలో సోకి వుంటాది. బెడ్రూంలో మంచం కింద ఓ చీపురు చేట చెప్పు పెట్టి chuudu" సలహా అందించి పంచదార పుట్టించుకొని వెళ్లి పోయింది.

వైదేహికి ఆ సలహా పిసరంత కూడా వర్కౌట్ కాక సారాసరి హైదరాబాద్ తల్లికి ఫోనులో భర్త నిర్వాకం పూసగుచ్చినట్లు

చెప్పి భోరుమన్నాది. అంతే తల్లి ఒక్క ఊపున సర్రునా తెలంగాణా శకుంతలలా " పెద్ద గా " ఎం చేపుతావే బిడ్డా అల్లుడోడు గిట్ల పరిషాన్ చేయిస్తావుంటాడా? నువ్వేమి ఫీకరు కాకుంఢ్రి ఈడ నుండి నా ఎంబడి ఇద్దరు పూరగాంఢ్రుని తోలుకు వస్తా బిడ్డా! మంచిగ లేకపోతే ఆడనే కాలో చేయ్యో తీయించి పారేస్తా జర మంచిగా వుండు " అంది

భల్లున తెల్లవారింది. ఇంటిముందు ఆటో శబ్దం తో ఆగింది. ఒక్క ఊపున వైదేహి వెళ్లి తల్లిని వాటేసుకొని కెవ్వు మంది. పక్కనే ఉన్న పిల్లలు కూడా రాగాలు తీసారు. అప్పటికే ఆ వాతావరణం అర్థంకాని బాల్కనీ నుండి విచిత్రంగా చూసే వారికి అయోమయంగా తోచిన ఓ ఆసామి " అయ్యోరామ ఆ ఇంట ఏ ఆపశృతి జరిదో! నిన్న రాత్ర వరకు అందరూ నిక్షేపంగా ఉంటిరి గదా? " అన్నాడు.

వెంటనే మరో ఆసామి ఏ వి ఎస్ గారిలా " పాపం లోకు గారికి మెంటల్ కాండిషన్ బాగోలేదట! అత్తగారు పరామశించాడానికి వచ్చినట్టు వున్నాది " అన్నాడు

అది వినిన మరో ఆసామి జయప్రకాష్ గారిలా " ఎమ్ సెపుతావుంటావాబ్బి..... రాత్ర నేను క్లబ్లో సూస్తిని గదా మంచిగానే వున్నాడే! నమ్మబోకుండా వున్నాదే! ఇదేదో ఫేకు న్యూస్! ఖండిస్తా వున్నాను.!" అన్నాడు పక్కన ఉన్న ఓ కుర్ర కుంక రాజబాబూలా " ఆమ్మో మెంతలే!..... నేను పోనబ్బా.... పోతే...... మా తూలమ్మత్త... సంపేస్తాది....!..... నిలువునా నరికి పోగులు పెడతాది.... ఆ!..... అంతే!.... మరి... " అన్నాడు.

మర్నాడు లోకునాదం క్లబ్ మెంబర్లుతో ఎమర్జెన్సీ మీయిటింగు కాల్పేర్ చేసి "మైడియర్ మెంబెర్స్ కొందరు సభ్యులు అటు ఇటు వెళ్లి పోవడం వలన కలెక్షన్స్ బాగా దెబ్బతిసి అన్నింటికీ ప్రాబ్లమ్ కలుగుతుంది. ఈసారి అమ్మవారి పూజల్లో ఉత్తమ స్టేజికి యేకంగా ఏబయ్ వేలు బహుమతి పెట్టారు. మనం ఆ బహుమతిని దక్కించుకొంటే క్లబ్బుని అందంగా తీర్చి దిద్దుకోవచ్చును. అందుకే అంతా లోబడ్జెట్తో హరిచంద్ర కాటికాపరి సీను డిసైడ్ చేసాను. మీ వంతు సహకారన్ని కోరుతున్నాను. " అన్నాడు.

వెంటనే అప్పారావు లేచి " నేను నా వంతుగా చంద్రమతికి కాస్టూమ్ స్పాన్సర్ చేయ్యగలను " అన్నాడు. ధర్మారావు నేను హరీషశచంద్రుడుకి కావలసిన అన్ని యేర్పాటు లు చేయ్య గలను " అన్నాడు.

శ్రీహరి " నేను లోహిదాసుడు కోసం భాద్యత తీసుకుంటాను " అన్నాడు. చివరిగా



హోల్సేల్ మార్చంట్ వామానరావు " ఆదినం మైక్, చైర్లు టీ టిఫిన్లు చూసుకుంటాను " అన్నాడు. దాంతో లోకునాథం ఉబ్బితబ్బి మనసులో నా మాస్టర్ ప్లాన్ గ్రాండ్ సక్సెస్..... సూపర్ గా వర్కౌట్ అవ్వింది " అనుకుంటుండగా ఎక్కడ నుండో " నీ.... బొందరా....... బొంద!....... ఎడిసినట్లుంది..... ఎదవ సచ్చినోడా! అన్న మాటలు వినిపించావి.

ఆదినం అమ్మావారి తిరువీధి మహోత్సవం. తెల్లవారే సరికల్లా మైకుల్లో ఒకటి రెండు భక్తి పాటల అనంతరం బూతు పాటలు రాజ్య మేలావి కోయి వాళ్ళ గెంతులు నృత్యాలు తో బాటు బరి తెగించిన శృంగార డాన్సలు పులివేషాలు మరో వైపు మందు బాబుల ఊగిశాలాటలతో వూరంతా ఒకటే సందడే సందడి!......!

అప్పారావు ఇంట తల్లి తన కొత్త చీర, జాకట్టు కనిపించక చిందులు తొక్కుతూ వెతకడం ప్రారంభించింది. పెద్దామ్మాయి చేరి " అమ్మా రాత్రి ఉతికి ఆరబెట్టిన కొత్త బ్రా కనిపించడం లేదు. " అంది దిగులుతో బామ్మ చేరి బుగ్గలు నొక్కుకొంటూ " ఏమిటి ఈ విడ్డురం? ఈ దినం పులిహోర చెయ్యధలచి కాళ్ళు ఈడుచుకొంటూ మార్కెట్ నుండి తీసుకొని వచ్చిన రెండు దబ్బా కాయలు వంట గదిలో నుండి మాయం అయ్యావి దొంగలు పడినట్లు వున్నారేపిల్ల " అన్న మాటలు యజమాని రాజారత్నం చెవీన పడి కోపం అరికాలు మంట నెత్తి కెక్కి కైకాల సత్యనారాయణ గారిలా " చ్చ అందరూ ఒక్కసారి నోర్లు మూసూకుంటారా? వింటే నవ్విపోతారు పట్టపగలు దొంగలు పడడం ఏమిటి? అదికూడా ఆఫ్టరాల్ ఓ బ్రా దాబ్బకాయలు కోసమా? మీడియా దృష్టిలో పడితే యింటి పరువు కాస్తా వీధిన పడతాది " – కసిరి కొట్టాడు.

ధర్మారావు తన తండ్రి వాసారలో చల్ల గాలికి కునుకుపాట్లు పడడం పసిగట్టి హరిచంద్రుడు కోసం ధోవతి చేతి కర్ర చెప్పులు కుండ కత్తి చాకచక్యంగా దొంగిలించి క్లబ్బుకు దారి తీసాడు.

శ్రీహరి లోహిదాసుడు కోసం తమ్ముడు షరాయి లాల్చి మాయం చేయాసి క్లబకు దారి తీసాడు.

సాయంత్రం నాలుగింటి సరికాలా మేకప్ మాన్ ముగ్గురుని కొట్టొచ్చినట్లు ఆయా పాత్రల్లో తీర్చిదిద్ది స్టేజి ఎక్కించాడు. ఆ సీనుని చూసిన ప్రతీ ఒక్కరు ఆఁహాఁ...... అద్భుతం...... అన్న మాటలు కి లోకునాథం ఒక్కసారిగా ఉబ్బి తబ్బి ఆ ఏబయ్ వేలు బహుమతి అందుకున్నాట్లు కలలు కంటూనే పోటీ పడిన మిగతా స్టేజులని పరిశీలించడానికి బయలు దేరాడు.

వాటిని పార్సిలిస్తూ మనసులో ' అబ్బే మన స్టేజి



ముందు ఇవి ఎపాటి?...
అంటూ వూహిస్తుండగా
జేబులో సెల్లు మోగింది.
అనుమానకారంగా
నెంబర్ పరిశీలించగా
అది హరిచంద్రుడు ది అని
తెలుసుకొని ఓ ఫోజుతో
" ఊc చెప్రా..... అంతా
ఓకే నా? "" అన్నాడు
కూతుహలంగా మన
కోటాగారిలా.

బాబూమోహన్ గారిలా "
ఎంటి ఓకే.....! తెచ్చుకున్న
కోటరు మందుసీసా ఖాళీ
అయిపోయింది చూస్తే
కాళ్ళు చేతులు ఒకటే వణికి
పోతున్నావి! అప్పటికి
రెండుసార్లు కత్ర కత్తి
చేతులోనుండి జారి
పడిపోయావి. అర్జెంట్గా
ఎవరితో అయినా పంపించు
అన్నా! అన్నాడు.

లోకునాధానికి బీ. పి.
బుస్సు మని " ఒరేయ్
ఎదవన్నర ఎదవమార్కులు
వేయ్యడానికి జడ్జిలు బయలు
దేరిపోయారురా యిలా
వేషాలు వేస్తే మార్కులు
బొక్కపెట్టేస్తారు పెట్టాయ్
ఫోను " కాసిరికొట్టాడు.

పది నిముషాలకు తిరిగి ఫోన్ చేయసాయ్ అప్పుడు గాక
హెచ్చరించింది.

ఈ పర్యాయంలోకునాదంకి
పిచ్చి ఎక్కినట్లుయ్ " నీ
యబ్బా మళ్ళీ ఏం కొంప
మునిగిందని ఫోన్
చేసావు... "

" అన్నా నిజంగానే
కొంపమునిగింది చూస్తే
బ్లాడరు నిండిపోయి
పాసుకి వెళ్ళాలి నేను
నీకు ముందే చెప్పాను
షుగరు పెశాంటునాని
వినిపించుకోక నేను వున్నాను.
అంటివి ఏదో డబ్బులిస్తావాని
కక్కుర్తి పడి తాలూపాను
దిగిపోమంటావా చెప్పు...!
అన్నాడు.

లోకునాధంకు జుత్తు
పికేసుకోవాలనిపించి
ఒరేయ్ మిమ్మల్ని నమ్ముకొని
సముద్రంలో దిగాను
ముంచేయ్యకండిరా! నేను
యిప్పుడే ఎలక్ట్రీషియనతో
మాట్లాడి ఓకే ఒక నిముషం
కోసం స్టేజి లైట్స్ ఆఫ్
చేయించేయిస్తాను నీదగ్గర
ఖాళీ మందు సిసా వున్నాది
కదా అందులోకి డౌన్ లోడ్

నీ పిడా నా పిడా విరగదు!
అన్నాడు.

రెండే రెండు క్షణనాల్లో తిరిగి
ఫోన్ శబ్దం చేసింది. మిస్టర్
లోకు గారికి చమట్లు పట్టి
మళ్ళీ ఏ మయ్యిందిరా?
ఐడియా చెప్పి తగలడ్డాను
కదరా " అన్నాడు

అన్న ఐడియా అయితే
సూపర్ కానీ వర్కవుట్
కానీదే!

" ఏం..... ఎందుకని..
? అన్నా ఎంత ట్రై
చేసినా నాది సీసా
మూత లోనికి పోవందే!
అనడంతో ఒక్కసారి
అయిపోయింది......
సంబందం..... సంతకు.

అనుకొంటూ ఒక్క ఊపున
స్టేజి ని చేరాడు.సదరు
చంద్రమతి లోకునాధాన్ని
చూడగానే " గురూ ఎక్కడా
మేకప్ మెన్...? అనగానే
లోకునాధంకి గుండెల్లో
బాంబు పేలి నట్ట వీడిదేం
కంప్లైంటో అనుకోని ఏం
ఎందుకూ? అడిగాడు



ఆత్రుతగా.

చంద్రమతి ఇంకేం జరగాలి...? చెప్పుతున్నా దాబ్బకాయాలని బ్రాలో బిగించి..

బిగించి..

మరీ కట్టేసాడు వూపిరి తీయిసుకోవడం కష్టమైపోతుంది! చూస్తే ఆ గుంటడు నెట్లో బూతులు చూసి పిసికి... పిసికి... లూజ్ చేయాడంతో ఒకటి జారి పడిపోతే చెంగు కప్పేసుకున్నాను. విగ్గు ఒకటే కంపు. ఎర్ర చీమలు కరిచేస్తున్నావి.! మాకేమిటి ఈ భాద...? అంది. లోకునాధంకి నావనాడులు కూచించుకుపోయి చేతులు జోడించి " ఏదో బుద్ధి గడ్డి తిని

డబ్బుకు కక్కుర్తి పడి ఈ సాహసం కి తలపెట్టాను యింత వరకు చాలా ఓపిక పట్టారు ఇంకొంచం పట్టండి మీకు యిస్తానాన్న అమౌంటికి మరో టూ పెరసంటూ ఎక్కువ ఇచ్చుకుంటాను.

నా పరువు నిలబెట్టండి " ప్రాధాయపడ్డాడు.

పాపం లోకునాదంకి ఎఅక్కడినుండో " దూల తీరింది యాదవకు అని మరోసారి వినిపించింది.★

# నమ్మకాలు- నిజాలు



## చంద్ర గ్రహణం అంటే ఏమిటీ?

## మన పిల్లలకు ఏ నిజాలు చెప్పాలి

చంద్ర గ్రహణం అంటే ఏమిటీ, ఏమిటో తెలియకనే ప్రచారం చేస్తున్నారా!

మన పిల్లలకు ఏ నిజాలు చెప్పాలి.

ఒకసారి తప్పుడు జ్ఞానాన్ని అందిస్తే మేధస్సు పెరుగుతుందా,

చంద్ర గ్రహణం గూర్చి ఒక్క మీడియా కూడా శాస్త్రాన్ని, శాస్త్ర విజ్ఞానాన్ని ప్రచారం చేయలేదు.

యూరపు సమాజం అంతా చంద్ర గ్రహణం పరిశీలన కోసం ఉపయోగించుకున్నారు.

భూమి కీ చంద్రుడు ఉపగ్రహం. సూర్యుడు భూమి చంద్రుడు మూడు ఒకే సరళ రేఖ పై వచ్చినపుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది. అంటే సూర్యుని కాంతి చంద్రునిపై పడకుండా భూమి అడ్డుపడుతుంది. చంద్రుడు స్వయం ప్రకాశం కాదు అందువలన, సూర్యుని వెలుతురు చంద్రుడు పై పడకపోతే అది చంద్రగ్రహణం అవుతుంది.

రాక్షసులున్నారా, రాహువు కేతువు ఉన్నారా! మన పిల్లలను అజ్ఞానంలో ఉంచాలా, జ్ఞానం అందించాలా!

అసలు గ్రహణం అంటే ఏంటి? అని అడిగితే.. అదొక ఆసక్తికర ఖగోళ ప్రక్రియ. ఒక గ్రహం నీడ మరో గ్రహంపై పడటమే గ్రహణం. సూర్యుని వెలుగు భూమి మీద పడకుండా మధ్యలో చంద్రుడు అడ్డంగా వస్తే అది సూర్యగ్రహణం అవుతుంది. సూర్యునికి చంద్రునికి మధ్య భూమి వస్తే చంద్రగ్రహణం అవుతుంది. అయితే, సూర్య గ్రహణాన్ని నేరుగా చూడకూడదు. సూర్య గ్రహణ సమయంలో కేవలం కంటికి మాత్రమే ఎఫెక్ట్ ఉంటుంది. ఈ సూర్య గ్రహణాన్ని నేరుగా చేస్తూ కంటి చూపు దెబ్బతినే ప్రమాదం అధికంగా ఉంటుంది. అయితే, గ్రహణం వ్యక్తులపై, వ్యక్తుల జీవితంపై చెడు ప్రభావం చూపుతుందనడానికి ఎలాంటి ఆధారాలు లేవని సైంటిస్టులు చెబుతున్నారు.

సైంటిస్టులు చెప్తున్న నిజాలు..

1. అన్నం తినొచ్చు, నీళ్లు తాగొచ్చు.

2. ఏ టైమ్‌లోనైనా తినొచ్చు.

3. కడుపులో బిడ్డకు హానీ జరగదు.

4. జన్మలో పాలతోనే మొర్రి.

5. నెగిటివ్ ఎనర్జీ విడుదల కాదు.

6. ఏం చేసినా ఏమీ కాదు.

★★★



# అంతరిక్ష యుద్ధాలు

చైనా ఇప్పుడు అంతరిక్షంలో ఉపగ్రహాలను నాశనం చేయగల ఆయుధాలను కూడా పరీక్షిస్తోంది. అమెరికా ,రష్యా ఇప్పటికే ఆ పని చేసాయి . ప్రస్తుతం భూకక్ష్యలో 11,700 యాక్టివ్ శాటిలైట్లు ఉన్నాయి . ఉపగ్రహాల నుంచి అందుకునే సంకేతాలతో వందలకోట్ల మంది ప్రజల రోజువారీ కమ్యూనికేషన్, సమాచార మార్పిడి జరుగుతోంది. 630 శాటిలైట్లను భద్రతా బలగాలు సెక్యూరిటీ కార్యకలాపాల్లో వినియోగిస్తున్నాయి. మొత్తం ఉపగ్రహాలలో సగం మిలటరీ శాటిలైట్లే. వీటిలో దాదాపు 300 ఉపగ్రహాలు అమెరికాకు చెందినవి. రష్యా, చైనాకు కూడా చాలా మిలటరీ శాటిలైట్లున్నాయి. మిలటరీ ఆపరేషన్లలో ఈ శాటిలైట్లు ఆర్మీకి కళ్లు, చెవుల్లా ఉంటాయి. ఈ శాటిలైట్ల వల్ల ఆర్మీ సామర్థ్యం బాగా పెరుగుతుంది.

1990లో జరిగిన గల్ఫ్ యుద్ధంలో ఇరాక్‌పై మిత్రరాజ్యాల బలగాల చర్యలలో ఉపగ్రహాలు ముఖ్యమైన పాత్ర పోషించాయి.ఎడారిలో సైనికులు, ట్యాంకులు, సాయుధ వాహనాలను సరైన మార్గంలో ఉంచడానికి ఉపగ్రహంతో పనిచేసే జీపీఎస్ ఉపయోగించారు. దీనిని ప్రపంచంలోనే మొట్టమొదటి అంతరిక్ష యుద్ధం అని కూడా పిలుస్తారు.2029 నాటికి 52 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించాలనే తన ప్రణాళికను వేగవంతం



చేస్తున్నట్టు జూన్‌లో భారత్ ప్రకటించింది. ఏ దేశమైనా ఉపగ్రహాన్ని ప్రయోగించే ముందు అంతరిక్ష ప్రయోగ వ్యవహారాలకు సంబంధించిన కార్యకలాపాలను పర్యవేక్షించే సంస్థ(యూఎన్‌ఓఓఎస్‌ఏ) కు తెలియజేయాలి . కానీ ఇప్పుడు చాలా దేశాలు తమ ఉపగ్రహాల గురించి పూర్తి సమాచారం ఇవ్వడం లేదు.1962లో, అమెరికా అంతరిక్షంలో ఒక అణు బాంబును పరీక్షించింది. దాని రేడియేషన్ అనేక కమ్యూనికేషన్ ఉపగ్రహాలను దెబ్బతీసింది.ఐదేళ్ల తర్వాత దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం అంతరిక్షంలో అణ్వాయుధాలు, రసాయన ఆయుధాల మోహరింపుపై నిషేధం అమల్లోకొచ్చింది. ఐక్యరాజ్యసమితి అంతరిక్ష సంస్థ ఇప్పుడు దీనిని పర్యవేక్షిస్తోంది.

అయితే అంతరిక్షంలో సంప్రదాయ ఆయుధాల మోహరింపును నిరోధించే ఎటువంటి నిబంధన ఈ ఒప్పందంలో లేదు. సంప్రదాయ ఆయుధాలు కూడా భారీ నష్టాన్ని కలిగిస్తాయి. ఇది పెద్ద ప్రమాదం.

కొన్ని సంవత్సరాలుగా, అంతరిక్షంలో వాణిజ్య ఉపగ్రహాల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ కంపెనీకి చెందిన 8వేలకు పైగా శాటిలైట్లు అంతరిక్షంలో ఉన్నాయి. బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్, ఇతర సౌకర్యాల కోసం ప్రైవేట్ కంపెనీలకు చెందిన ఉపగ్రహాలు అంతరిక్షంలో ఉన్నాయి.అంతరిక్షంలో ఉపగ్రహాల సంఖ్య పెరుగుతున్న కొద్దీ, దేశాల మధ్య ఉద్రిక్తతలు కూడా పెరుగుతున్నాయి. ఒకదేశం ఉద్దేశపూర్వకంగా మరొక దేశ ఉపగ్రహాన్ని నాశనం చేయడానికి ప్రయత్నిస్తే ఏం జరుగుతుంది?ఇది లక్ష్మణ రేఖ, ఇంకా ఎవరూ దీనిని దాటలేదు. అయితే ఉపగ్రహాలు సిగ్నల్స్‌కు అంతరాయం కలిగించి తప్పుడు సిగ్నల్స్‌ను సృష్టించిన ఘటనలు ఉన్నాయి.

ప్రస్తుతం అంతరిక్ష నిబంధనలను నాటో వాషింగ్టన్ ఒప్పందంలోని ఆర్టికల్ 5లో చేర్చారని, అంటే ఎవరైనా నాటో సభ్యదేశ ఉపగ్రహంపై దాడి చేస్తే, నాటో ఒప్పందంలోని ఆర్టికల్ 5 ప్రకారం దానిపై దాడి చేసే దేశంపై చర్య తీసుకోవచ్చు . ఉపగ్రహం దెబ్బతినడానికి గల కారణం వెంటనే తెలియకపోవడం కూడా అపార్థాలకు దారితీస్తుంది.

ముఖ్యంగా ఆ ఉపగ్రహ కార్యకలాపాల సమాచారాన్ని ముందుగానే పంచుకోకపోతే. ప్రపంచంలో అమెరికా, రష్యా, చైనా, భారత్‌కు పెద్ద సైన్యాలున్నాయి. ఈ సైన్యాలన్నీ అంతరిక్షంలో ఇతర ఉపగ్రహాలను నాశనం చేయగల ఆయుధాలను అభివృద్ధి చేశాయి.

# కరెంట అఫైర్స్



ఇవి సామూహిక విధ్వంసక ఆయుధాలు కావు, కాబట్టి అంతరిక్షంలో వాటిని పరీక్షించడంపై ఎలాంటి నిషేధం లేదు.

అంతరిక్షంలో అమెరికా అతిపెద్ద శక్తి ,2008లో, అది తన ఉపగ్రహాలలో ఒకదాన్ని నాశనం చేసింది. దీంతో పాటు, అమెరికా ఇతర ప్రణాళికలలో కూడా పెట్టుబడి పెడుతోంది. ఉదాహరణకు, ఇతర ఉపగ్రహాల మాదిరిగానే రాకెట్‌ని ఉపయోగించి అంతరిక్షంలోకి ప్రయోగించగల ఎక్స్-37 అంతరిక్ష విమానాన్ని అభివృద్ధి చేస్తోంది. ఈ విమానం రెండు సంవత్సరాలు అంతరిక్షంలో ఉండి, ఆపై దానంతట అదే భూమికి తిరిగి రాగలదు.

కమ్యూనికేషన్ల కోసం జీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా లేజర్ టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి కూడా అమెరికా ప్రయత్నిస్తోంది.

1957లో భూకక్ష్యలో మొదటి ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా అంతరిక్షరంగం పోటీలో అమెరికాను రష్యా ఓడించింది. కానీ ఆ తర్వాత అంతరిక్షరంగంలో రష్యా వెనకబడింది.

యుక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యాపై విధించిన ఆంక్షలు కూడా దాని అంతరిక్ష ప్రణాళికలను ప్రభావితం చేశాయి. మరోవైపు నిఘా, కమ్యూనికేషన్ కోసం అమెరికా ఉపగ్రహాలపై ఎక్కువగా ఆధారపడి ఉంది.దీనిని అమెరికా బలహీనతగా భావిస్తోన్న రష్యా, ఉపగ్రహాలను లక్ష్యంగా చేసుకునే ఆయుధాలను అభివృద్ధి చేస్తోంది. చైనా కూడా ఈ రంగంలో వెనుకబడి లేదు.

2024లో 100 ఉపగ్రహాలను ప్రయోగించడం చైనా లక్ష్యం. కానీ అది 30 మాత్రమే పంపగలిగింది. ఉపగ్రహాలను లక్ష్యంగా చేసుకునే ఆయుధాలను చైనా వేగంగా అభివృద్ధి చేస్తోంది. అదే సమయంలో, దాని ఉపగ్రహాలు ఇతర ఉపగ్రహాల చుట్టూ వేగంగా కదిలే సామర్థ్యాన్ని సంపాదించాయి. ప్రమాదకరంగా కొన్ని ఉపగ్రహాలు ఇతర దేశాల ఉపగ్రహాలకు దగ్గరగా కూడా చేరుకున్నాయి. ఉపగ్రహాలు అంతరిక్షంలో అధిక వేగంతో తిరుగుతాయి. అవి ఒకదానికొకటి ఢీకొంటే, వాటి ముక్కలు అంతరిక్షంలో చెల్లాచెదురుగా పడతాయి. ఒక సెంటీమీటర్ ముక్క కూడా, అధిక వేగంతో కదులుతుంటే, హ్యాండ్ గ్రెనేడ్ కలిగించేంత నష్టాన్ని కలిగిస్తుంది. అంతరిక్ష వాతావరణం ప్రమాదకరంగా మారుతుంది.ఆ పరిస్థితుల్లో యాంటీ శాటిలైట్ ఉపయోగిస్తే భయంకరమైన విధ్వంసానికి దారితీస్తుండి .ఉదాహరణకు, రష్యా అంతరిక్షంలో అలాంటి



ఆయుధాన్ని ఉపయోగిస్తే, ఉపగ్రహం విచ్ఛిన్నం కావడం వల్ల ఉత్పత్తి అయ్యే ముక్కలు దాని సొంత ఉపగ్రహాలను కూడా దెబ్బతీస్తాయిఇటీవల, చైనా, రష్యా చంద్రునిపై అణు రియాక్టర్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకరించాయి. భవిష్యత్తులో అక్కడ పరిశోధనల కోసం విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి దీనిని ఉపయోగిస్తారు. క్షిపణులను గుర్తించడానికి వేల ఉపగ్రహాలు అవసరం. ఉపగ్రహాల నుంచి అందుకున్న డేటాను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో త్వరగా విశ్లేషించి, చర్య తీసుకునే సామర్థ్యం సైన్యానికి ఉంటుంది. ఇది రక్షణ రంగానికి కొత్త సామర్థ్యాన్ని జోడించగలదు. ఉద్రిక్తతలకు కూడా కారణం కావచ్చు.ఈ టెక్నాలజీని డెవలప్ చేయడంలో అమెరికా, చైనా ఇతర దేశాల కంటే చాలా ముందున్నాయి .

ప్రజలకు వివిధ రకాల సేవలను అందించే వేలాది ఉపగ్రహాలు అంతరిక్షంలో ఉన్నందున, అంతరిక్షంలో ఉపగ్రహ యుద్ధం జరిగితే కలిగే నష్టాన్ని, ఆ ప్రభావాన్ని కచ్చితంగా అంచనా వేయడం కష్టము . అంతరిక్షంలో ప్రత్యక్ష దాడికి అవకాశాలు చాలా తక్కువ. అంతరిక్షంలో ప్రత్యామ్నాయ ఉపగ్రహాలను మోహరించాల్సి ఉంటుంది లేదా ఉపగ్రహాలు లేకుండా పనిచేయగల పరికరాల నెట్‌వర్క్‌ను భూమిపై నిర్మించాల్సి ఉంటుంది – అవి ఉపగ్రహాల్లా ప్రభావవంతంగా ఉండకపోవచ్చు గానీ అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగకరంగా ఉండొచ్చు. కానీ ఉపగ్రహాలపై ఎప్పుడు, ఎలా దాడి జరుగుతుందో అంచనా వేయడం చాలా కష్టం.

అంతరిక్షంలో అతి చిన్న సహజ లేదా మానవ నిర్మిత వస్తువు కూడా ప్రమాదకరం కావచ్చు. అంతరిక్షంలో 12 వేలకు పైగా ఉపగ్రహాలు ఉన్నాయి. ఉపగ్రహాలను ఆయుధంగా ఉపయోగించకూడదు. కానీ సాంకేతికత ఇప్పుడు వాణిజ్య, సైనిక ఉపగ్రహాల మధ్య తేడాను చెరిపివేస్తోంది. అనేక దేశాలు తమ సొంత ఉపగ్రహాలను నాశనం చేయడం ద్వారా ఈ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నిరూపించుకున్నాయి. కానీ ఒక దేశం మరొక దేశ ఉపగ్రహాన్ని నాశనం చేస్తే, ఆ ఉపగ్రహం ముక్కల వల్ల ఆ దేశం, దాని మిత్రదేశాల ఉపగ్రహాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.

★★★



# అదేపనిగా రీల్స్ చూడటం వల్ల ..
# మెదడులో ఏం జరుగుతోంది?

ఫోన్ మాట్లాడుతూ, మరో చేత్తో ఫోన్ ఎక్కడ పెట్టానా అని వెతకడం, నీళ్లు తాగడం కోసం వంటగదిలోకి వెళ్లి అది మర్చిపోయి ఇంకో పని చేసి రావడం, వెంటనే మీరు చేసిన పని గుర్తొచ్చి నవ్వుకుంటున్నారా?అయితే, మీ బ్రెయిన్‌లో ఏదో జరగరానిది జరుగుతున్నట్లే...

ఇంకో సందర్భం చూద్దాం.

ఫ్రెండ్‌తో లేదా ఇంట్లో వాళ్లతో వీడియో కాల్ మాట్లాడుతున్నప్పుడు తెలియకుండానే రీల్స్ ఓపెన్ చేస్తారా? క్షణం ఖాళీగా ఉన్నా ఇన్‌స్టాగ్రామ్ తెరవడం, బయట రోడ్డు మీద నడుస్తూ, క్యూలైన్లలో నిల్చున్నప్పుడు కూడా రీల్స్ చూస్తూ వాటిని ఫ్రెండ్స్‌కు షేర్ చేస్తున్నారా? అయితే, ఇలా రోజూ ఉద్యమంలా రీల్స్, షార్ట్ వీడియోలు చూస్తున్నది మీరొక్కరే కాదు. ఇన్‌స్టా రీల్స్, టిక్‌టాక్ వీడియోలు, యూట్యూబ్ షార్ట్‌లు చూడటం మంచిది కాదని న్యూరో సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు.

ఒకదాని తర్వాత మరొకటి రీల్స్ స్క్రోల్ చేస్తుండటం వల్ల దాన్ని ప్రాసెస్ చేయడానికి మెదడు వేగంగా పనిచేయాల్సి వస్తుందని, ఈ క్రమంలో దాని ఫోకస్ సామర్థ్యం దెబ్బతింటుందని, ఓవరాల్‌గా కాగ్నిటివ్ ఫంక్షనింగ్ (ప్రజ్ఞా సామర్థ్యం)పై ప్రభావం పడుతుందని చైనాకు చెందిన టియాంజిన్ నార్మల్ యూనివర్సిటీ చేసిన ఒక అధ్యయనం తేల్చింది.

ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈ షార్ట్ వీడియో ఫార్మాట్ (SVF) రాజ్యమేలుతోంది.తక్కువ నిడివి గల వీడియోలుగా యూజర్లకు అయిదేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన రీల్స్ ఇప్పుడు భారత షార్ట్ వీడియో ఫార్మాట్‌లో అగ్రస్థానంలో దూసుకుపోతున్నాయి.

తాము సర్వే చేసిన వారిలో, ప్రతీ వందమందిలో 97 మంది రోజూ షార్ట్ ఫామ్ వీడియోలు చూస్తున్నారని, తమ ఇతర ప్లాట్‌ఫామ్స్ ఎఫ్‌బీ, యూట్యూబ్‌లతో పోలిస్తే ఇన్‌స్టా వైపే యూజర్లు మొగ్గు చూపుతున్నారని, సర్వేలో పాల్గొన్నవారిలో 92 శాతం మంది యూజర్లు ఇన్‌స్టా రీల్స్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారని తాము నిర్వహించిన ఐపీఎస్‌ఓఎస్ అధ్యయనం తేల్చిందని మెటా ప్రకటించింది. వీడియో వీక్షణకు సంబంధించి భారత్‌లో ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా 3500 మందిపై సర్వే నిర్వహించగా, అందులో 97 శాతం మంది ఇదే పని చేస్తున్నారని తేలింది.

షార్ట్ వీడియో అడిక్షన్ అనేది ఇప్పుడు ప్రపంచ ప్రజారోగ్యానికి ముప్పు వంటిదని టియాంజిన్ నార్మల్ యూనివర్సిటీ నిర్వహించిన అధ్యయనానికి నేతృత్వం వహించిన, సైకాలజీ ప్రొఫెసర్ క్వింగ్ వాంగ్ అన్నారు.చైనాలో షార్ట్ వీడియోల రోజువారీ సగటు సమయం 151 నిమిషాలు. 95.5 శాతం ఇంటర్నెట్ యూజర్లు వీటిని చూస్తారు. రీల్స్ అతిగా చూడటం వల్ల అటెన్షన్, నిద్ర, మానసిక ఆరోగ్యం దెబ్బ తినడంతో పాటు డిప్రెషన్ వచ్చే రిస్క్ కూడా పెరుగుతుంది.

రీల్స్ ఎక్కువగా చూడటం వల్ల పిల్లల్లో ఒకే అంశంపై దృష్టి సారించలేకపోవడం, అన్నీ తమకు నచ్చినట్లుగానే జరగాలని కోరుకునే మనస్తత్వం పెరగడం వంటివి జరుగుతాయని బీబీసీతో హైదరాబాద్‌కు చెందిన న్యూరాలజిస్ట్ సుధీర్ కుమార్ చెప్పారు. రీల్స్ చూస్తున్నప్పుడు పిల్లలు తమకు నచ్చిన వాటిని చూస్తుంటారు. నచ్చని వాటిని వెంటనే పైకి తోసేస్తారు. బోరింగ్ అనిపించిన వాటిని ఫాస్ట్ ఫార్వర్డ్ చేస్తుంటారు. దీన్నే వాళ్లు జీవితానికి కూడా ఆపాదించుకుంటారు. అంతా తమకు నచ్చినట్లుగానే జరగాలని అనుకుంటారు. వేర్వేరు అంశాలకు సంబంధించిన రీల్స్ ఒక్కొక్కటిగా వస్తూ పోతుంటాయి. ఇలా వారి దృష్టి ఒక అంశం నుంచి మరో అంశానికి వెంటవెంటనే మారుతుంది. పెద్దవారు నిరంతరం రీల్స్ చూడటం వల్ల డిమెన్షియా, అల్జీమర్స్ బారిన పడే ప్రమాదం పెరుగుతుందని ఆయన అన్నారు. రీల్స్ అలా చూస్తుండటం వల్ల బ్రెయిన్ పెద్దగా ఎంగేజ్ అవ్వకపోవడం కారణంగానే ఇలా జరుగుతుంది . యూజర్లు తమకు నచ్చినవి లేదా ఉద్వేగభరితమైన రీల్స్ చూస్తున్నప్పుడు మెదడు డోపమైన్‌ను విడుదల చేస్తుందది . ఇది ఇలాగే కొనసాగితే ఆ తర్వాత డోపమైన్ క్షీణత ఏర్పడుతుందని, శరీరంలోని ఇంద్రియాలు ప్రేరేపితం అయినప్పుడు మెదడు డోపమైన్‌ను విడుదల చేయలేని పరిస్థితి తలెత్తి, ఒక వ్యక్తి అనూహ్య ప్రవర్తనకు దారి తీస్తుంది . ఏదైనా మంచి పని చేసినప్పుడు, మనకు ఇష్టమైన ఆహారం తిన్నప్పుడు, లేదా ఒక మంచి

# అవగాహన

సినిమా చూసినప్పుడు మనకు ఆనందం, సంతోషం కలుగుతాయి కదా? ఆ సంతోషాన్ని కలిగించేదే ఈ డోపమైన్. సంతోషాన్ని కలిగించడంతో పాటు మన కదలికలు, మూడ్, జ్ఞాపకశక్తి వంటి వాటికి కూడా ఇది కీలకం. షార్ట్ వీడియోలకు అలవాటు పడటం వల్ల ఒక అంశంపై శ్రద్ధ తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.రీల్స్ నిరంతరం కొత్తదనాన్ని, వైవిధ్యమైన కంటెంట్ అందిస్తాయి. వెంట వెంటనే ఒక సందర్భం నుంచి మరో సందర్భానికి మారుతుంటాయి.కాబట్టి మీరు లోతైన ఆలోచన చేయకుండా కొత్తదనం వెంటే పరుగులు తీస్తారని దీనివల్ల మెదడులోని ప్రిఫ్రంటల్ కార్టెక్స్ ప్రభావితమవుతుంది.

రాత్రిపూట స్క్రీన్ చూస్తున్నట్లతే సిర్కాడియన్ రిథమ్ దెబ్బతింటుంది. మనం పడుకునే, నిద్రలేచే సమయం కలగాపులగం అవుతుంది. దీనివల్ల మన జ్ఞాపకశక్తికి, నేర్చుకోవడానికి కారణమయ్యే బ్రెయిన్‌లో హిప్పోకాంపస్ ప్రభావితం అవుతుంది. మీరు ఒక కొత్త ప్రదేశానికి వెళ్ళినప్పుడు, ఆ దారిని గుర్తుపెట్టుకోవడానికి, లేదా ఒక కొత్త వ్యక్తిని కలిసినప్పుడు వారి పేరు గుర్తుంచుకోవడానికి ఈ భాగం ఉపయోగపడుతుంది. ఈ హిప్పోకాంపస్ సరిగ్గా పనిచేయకపోతే కొత్త విషయాలు నేర్చుకోవడం, పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. ఈ దుష్ప్రభావాల నుంచి తప్పించుకోవాలంటే రీల్స్ చూడటానికి పరిమితి విధించుకోవాలి .





## యువత తెలుసుకో
## నిన్ను నువ్వు మలుచుకో



### క్షమా వీరస్య భూషణం శక్తిమతాం క్షమా శ్రేయః

ఓర్పు అనేది మనసును నియంత్రించే ఒక శక్తి. సనా తన ధర్మంలో ఇది ఒక అత్యున్నత విలువగా పరిగణించబడింది. భగ వద్గీతలో శ్రీ కృష్ణుడు కష్టాలను, సుఖాలను సమంగా చూడమని అర్జును డికి ఉపదేశిస్తాడు. అదే నిజమైన జ్ఞానా నికి, స్థిరత్వానికి పునాది అని వివరిస్తాడు.

క్షమా వీరస్య భూషణం శక్తిమతాం క్షమా శ్రేయః

ఓర్పు అనేది వీరులకు ఆభరణం. శక్తిమం తులకు ఓర్పు ఒక గొప్ప ధర్మం. ఈ సూక్తి ఓర్పును బలహీనతగా కాకుండా, అత్యంత ఉన్నతమైన ధైర్యంగా, శక్తిగా గుర్తిస్తుంది. నిజ మైన బలం శారీరక శక్తిలో కాదు, ప్రతికూల పరిస్థితుల్లో కూడా శాంతంగా, స్థిరంగా ఉండ గల మానసిక శక్తిలో ఉందని ఇది నొక్కి చెబు తుంది.

శానైర్గచ్ఛన్ శనైర్గచ్ఛన్ పంథాః సంపూర్ణో భవతి

నెమ్మదిగా, ఓర్పుతో అడుగులు వేసేవాడు దారిని పూర్తిగా చేరుకుంటాడు. అంటే, ఓర్పుతో, నిలకడగా కృషి చేసేవారు ఖచ్చి తంగా తమ గమ్యాన్ని చేరుకుంటారు. ఇది ఆధునిక జీవితంలో కూడా అంతే సత్యం.

# వ్యక్తిత వికాసం



విజయం సాధించడా నికి
రోజూ కొంతసేపు చదవాలి.
ఒక్క రోజులో కాదు.
ఒక వ్యాపారం విజయ
వంతం కావడానికి ఎన్నో
ఏళ్ల నిరంతర కృషి, ఓర్పు
అవసరం. ఓర్పు అనేది
మన లక్ష్యంపై మనకున్న
నమ్మకాన్ని, నిబద్ధతను
ప్రతిబింబిస్తుంది.

క్షమా బలం అశక్తానాం,
శక్తానాం భూషణం క్షమా

ఓర్పు అనేది బలహీనులకు
బలం, శక్తి మంతులకు
ఆభరణం. ఓర్పును
అలవరచుకో వడం ద్వారా
బలహీనులు కూడా
శక్తివంతు లుగా మారగలరు.
అది ఒక శక్తిమంతుని కీర్తిని,
గౌరవాన్ని పెంచుతుంది.
ఈ సూక్తి ఓర్పు సార్వత్రిక
శక్తిని, అది అందరికీ
ఎలా ప్రయోజనకరంగా
ఉంటుందో స్పష్టం చేస్తుంది.

ఓర్పు అనేది కేవలం
నిరీక్షించడం కాదు, అది
జీవితాన్ని అర్థవంతంగా,
ప్రశాంతంగా జీవించే
ఒక గొప్ప కళ. ఓర్పును
అలవరచుకో వడం ద్వారా
మనం అనవసరమైన
ఆందోళ నల నుండి విముక్తి
పొందవచ్చు, ప్రశాంతంగా
ఆలోచించి సరైన నిర్ణయాలు
తీసుకోవచ్చు. కష్టాల
పర్వతాలను చిన్న మెట్లుగా
మార్చగల శక్తి ఓర్పుకు
మాత్రమే ఉంది. ఓర్పు అనే
బలం మనకు జీవితంలో
ఎలాంటి తుఫానులనైనా
ఎదుర్కొనే ధైర్యాన్ని,
ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది. ఈ
గొప్ప గుణాన్ని మన జీవితంలో
నిత్యం సాధన చేయడం
ద్వారా విజయం, ప్రశాంతత,
ఆనందం తప్పక లభిస్తాయి.

★★★



# ఊడలమర్రి ఉపన్యాసాలు

## మూరు వేషాలు



విక్రమార్కుడు ఊడల మర్రి చేరుకునే సరికి స్మశానం  మొత్తం నిశ్శబ్దంగా వుంది.

విక్ర మార్కుడు చుట్టూ పరికించి చూసాడు, ఎక్కడా ఒక్క దెయ్యం జాడ కూడా కనిపించలేదు.

"అనవవసరంగా వచ్చాను...' అని మనసులోనే తిట్టుకుంటు , స్మశానం నుండి బయట పడిరోడ్డు మీదకు వచ్చాడు

రోడ్డు పక్కనే వున్న ఓ తీ కొట్టు దగ్గర కోలా హలంగా వుంటే, ఏమిటో? అని అటుకేసి నడిచాడు.

టీ కొట్టు  దగ్గర ఓ నాలుగు దెయ్యలు కూర్చుని టీతాగుతున్నాయి

విక్రమార్కుడు కూడా వాటి పక్కనే కూర్చుని  'ఓ ఛాయ్ బోలో  భాయ్.." అన్నాడు

"విత్ షుగర్ ఆర్ వితౌట్ షుగర్ " అంటూ కోట్లో  నుంచి ఓ గొంతు  వినపడింది.

ఆ గొంతు ఎక్కడో విన్నట్టు వుండటంతో తల పైకెత్తి చూశాడు విక్ర మార్కుడు.

తీరా చూస్తే, కొట్టు లోపల టీ కాస్తూ కనపడ్డాడు భేతాళుడు.

భేతాళుడి అవతారం చూసి ఆశ్చర్యపోయిన విక) మార్కుడు

'ఏమిటి భేతాళా ఏమిటీ అవతారం... అసలు ఎమయ్యింది నీకు "అంటూ అమాయకంగా భేతాళుడి వంక చూస్తూ అన్నాడు.

దీనికి ప్రతిగా భేతాళుడు నోటి మీద వేలు వేసుకుని " ఉష్... " అంతు తలతిప్పేసాడు "

విక) మార్కుడికి ఏమి అర్థం కాక అయోమయంగా చూడసాగాడు

ఇంతలో అక్కడున్న పిల్ల దెయ్యం, విక్ర మార్కుడిని దూరంగా చూడమని గొణిగింది.

విక్రమార్కుడికి దూరంగా ఎవరో కెమేరాతో షూటింగ్ చేస్తూ కనబడ్డారు

"ఏమిటి ఇదంతా. "అంటూ మెల్లగా పిల్ల దెయ్యం చెవిలో గొణిగాడు విక్ర మార్కుడు

దొరవారు ప్రజల కష్టాలు తెలుసు కుంటున్నారు, దాన్ని చిత్రీకరిస్తున్నాము.. అంటు వినపడి వినపడ నట్టు జవాబిచ్చాడు

"ప్రజల కష్ట్వాలు తెలుసు కోవటమా? ఇదేమి పద్ధతి ! "అంటూ ప్రశ్నించాడు.

. 'అవును సార్, టీకాట్టులో టీ కాసి, తీ కొట్టు వాడు పడే కష్టాన్నీ మా దొరవారు స్వయంగా తెలుసుకుంటు న్నారు.. మొన్న టికి మొన్న ఆటో నడిపి ఆటోడ్రై వర్ కష్టాలు, చెప్పులు కుట్టి చెప్పలు కుట్టే వాళ్ళ కష్టాలు. ఇలా ప్రతి ఒక్కళ్ళ కష్టాలు తను స్వయంగా అనుభ వించి తెలుసు కుంటున్నారు.. దాన్నే మేము చిత్రీకరిస్తున్నాం "అంటు చెప్పుకొచ్చింది పిల్లదెయ్యం.

"ప్రజల కస్టాలు తెలుసుకోవటం వరకు బాగుంది ,మరి చిత్రీకరణ ఎందుకు ...

"మా దొరవారు పడుతున్న కష్టం జనానికి తెలియాలిగా అందుకని ఈ చిత్రీకరణ 'అసలు నిజం ఒప్పుకుంది పిల్ల దెయ్యం

"దీన్ని చిత్రీకరణ అనరు సెల్ఫ్ డబ్బా అంటారు .ఆరు రూపాయల పనికి అరవై వేలు ఖర్చు. ఇంత ఖర్చ్ అవసరమా .మేము కూడా ప్రజల కష్టాలు తెలుసుకున్నాము. కాని, ఇలా ఆర్భాటాలకు పోలేదు .రాత్రి పుటా ఎవరికీ తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా , పైసా ఖర్చులేకుండా ప్రజల కష్టాలు తెలుకునే వాళ్ళం .. 'అంటూ' విక్ర మార్కుడు కాస్త కోపం ప్రదర్శించాడు.

మీరంటే రాజులు, మీ గురించి అందరికీ తెలుసు .అదే మా దెయ్యాల గురించి, అది భేతాళుడి గురించి ఎవరికి తెలుసు, అందుకే ఇలా..



'మేము మారువేషాల్లో,
రాత్రి పుట రహస్యంగా ,
ఎవ్వరికి తెలియకుండా
వెళ్ళి ప్రజల బాగోగులు,
తెలుసుకు నేవాళ్ళం..
అప్పుడే మనకు వాస్తవాలు
తెలుస్తాయి.. 'అంటూ తామ
చేసే కార్యక్రమాల గురించి
చెప్పాడు

"అలా చేస్తే, మమ్మల్ని
పోలీసులు కుక్కల్ని కొట్టి
నట్టు కొద తారు, ఏ డ్రంక్
అండ్ డ్రైవ్ కేసులో ఇరికించి
బొక్కలో తోస్తారు . అయినా
అల చేస్త్యే మాకేమి
వస్తుంది .మాకు కావాల్సింది
ప్రచారం .. అందుకని..
ఇలా "సమర్థించుకుంది పిల్ల
దెయ్యం

ఇంతలో షూటింగ్
పూర్తవ్వటంతో భేతాళుడు
మేకప్ తీసి బయటకొచ్చి


" ఏం మిత్ర మా ఎలావుంది
మా నటన.. అంటూ
అడిగాడు

నటన అని నువ్వే
అంటున్నావుగా.. నాటాకాలు
. నాటకాల్లాగానే వుంటాయి
కాని నిజాలు కాలేవు'
అన్నాడు కాస్త కటువుగా

'అవును మిత్రమా ఈ
రోజుల్లో వాస్తవాలు ఎవ్వరికీ
అవసరం లేను. నాటకాలనే
నమ్ము తున్నారు . అందుకనే
ఇలా..తప్పదు మరి ,
త్వరలో ఎన్నికలున్నాయిగా
"అంటూ నవ్వేశాడు.
భేతాళుడు

అంత నిస్సిగ్గుగా
మాట్లాడుతుంటే ఏం
చేయాలో తెలియక అక్కడ
నుంచి జవాబు చెప్పకుండా
నిష్క) మించాడు
విక్రమార్కుడు .

★★★




# శశి రేఖ

శశిరేఖ, ప్రఖ్యాత తెలుగు రచయిత గుడిపాటి వెంకటచలం వ్రాసిన ఒక రచన. చలంపై ఒక ప్రవాహానికి పాదులు తీశాడు. తెలుగు భాషను శాసించాడు. సంఘాన్ని ధిక్కరించాడు. అవసరమైనప్పుడల్లా తన నాయికల గొంతుతో ప్రశ్నించాడు. చలంకు "శశిరేఖ" మొదటి నవలే అయినా అప్పటి సంఘపు నీతి నియమాలను ప్రశ్నించాడు. కానీ అవే పద్ధతులు ఇప్పటికీ కొనసాగటం గమనార్హం. సమాజాన్ని, కట్టుబాట్లను ఒంటరిగా ఎదిరించేందుకు సాహసించిన చలం తన మిగిలిన రచనల్లో ఆ పద్ధతిని కొనసాగించాడు. 'శశిరేఖ ' గురించి రాస్తూ శివశంకరశాస్త్రి తన పీఠికలో –'ప్రేమ శాశ్వతమా చంచలమా అని కొందరు ప్రశ్నిస్తారు. గాఢానురాగం శాశ్వతము కాదని యెవరనగలరు? అయితే జీవితంలో ప్రేమ ఒకసారి కలుగుతుందా, అనేక పర్యాయములు ఉదయిస్తుందా? ఈ విషయంలో భేదాలున్నవి. ప్రేమామృత ఝరి హృదయంలో నిరంతరమూ ప్రవహించేవారు ఎక్కువసార్లు ప్రేమించగలరు. ఏక కాలములో ఇద్దరు వ్యక్తులను మాత్రము సమానముగా ప్రేమించడం అసంభవం. ఒకరిమీద అనురాగం సడలిపోయిన తర్వాత ఇంకొకరిమీదికి ప్రసరించవచ్చును ' అని కథానాయికను జాగ్రత్తగా సమర్థిస్తూ ' ఈ కథానాయిక సామాన్య స్త్రీ కాదు. ఈమె ప్రేమైక జీవిని. అందుచేతనే తనకు

యోగ్యుడైన ప్రియునికోసమై ఎట్టి త్యాగమైనా చేసింది. స్వాతంత్ర్యములేని సామాన్య స్త్రీలవంటి పతివ్రత ఈమె కాదు ' అని రూలింగ్ ఇచ్చాడు.

రామ్మూర్తి రత్నమ్మ, చలం–కృష్ణశాస్త్రి. సత్యవతి వీరి సంబంధాలను వ్యావహారిక జగత్తు నుంచి విడదీసి చూడడానికి తాత్త్వికమైన ప్రాతిపదికను శాస్త్రి తమ పీఠికలో తెచ్చిఇచ్చాడు. శశిరేఖ గురించి చలమే ముగింపులో దేవదూతచేత ఇలా అనిపిస్తాడు– 'అవును, ఈమె ఆ లోకంలో ఉండతగినది కాదు. ఎక్కడ ప్రేమకు అంతంలేదో, అంతా ప్రేమమయమో, ఎక్కడ ప్రేమకు నీతిదుర్నీతి అనునవి లేవో, అట్టి లోకానికి ఒస్తోందీమె. తన మనోకల్పితములైన దివ్య ప్రేమమూర్తులతో లీలలకై ఈమెకు వరమీయబడినది. ప్రేమించినవారికి పాపములేదు. ప్రేమ మూర్తి, ప్రేమాగ్నిలో తప్తమైన పరిశుద్ధమైన దీమె ఆత్మ. ధన్యురాలు, ప్రేమించినది' అని వర్ణించారు .

శశిరేఖ– చలం మాటల్లో చెప్పాలంటే ఏమీ తెలియని ముగ్ధ. అప్పుడే మారుతున్న సమాజంలో నవతరానికి ప్రతినిధిగా కనిపిస్తుంది మొదట్లో. చిన్న వయసులో తనకు ఏమాత్రం ఇష్టం లేని పెళ్లి చేసినందుకు అమ్మతో వాదనకు దిగుతుంది. తనను ఇష్టపడిన రామారావు సీమనుండి వచ్చి తనను వివాహం చేసుకునేవాడు గదా అని ప్రశ్నిస్తుంది. తనకు ఇష్టంలేని వాడితో "కార్యం"కు ఎలా ఒప్పుకోనంటూ నిలదీస్తుంది. ధైర్యంగా భర్తతో చెబుతుంది. "నువ్వంటే ఇష్టం లేదు, కార్యం ఇష్టం లేదు, బలవంతం చేయటం న్యాయమా..?" అని. అతను అర్ధం చేసికొనక పోవటంతో కార్యం ముందురోజు రాత్రి తాను ఇష్టపడిన గోవిందపురం లాకుల అధికారి కొడుకు, కృష్ణుడితో ఊరు వదలి వాడపిల్లి వచ్చేస్తుంది.

కృష్ణుడు–శశిరేఖ, ఇద్దరూ ప్రకృతి ప్రేమికులు. అందాన్ని ఆస్వాదిస్తూ అన్నపానాలను మరచిపోయేవాళ్లు. కృష్ణుడు శశిరేఖ తనతో ఉంటే చాలుననుకుంటాడు. ఆమె కోసం వైద్యవిద్యను మధ్యలో వదిలేసి వచ్చేస్తాడు. అప్పుడే పూసిన మొగ్గల్లే ఉన్న తనని అపురూపంగా చూసుకుంటాడు. ఒకరికి ఒకరు ఎదురు ఉంటే చాలు ఆకలిదప్పులు ఉండవనుకుంటారు. వాడపిల్లిలో ఉన్న కృష్ణుడి మిత్రుడు, డాక్టరు సుందర రావు ఆశ్రయం పొందిన వీరు ప్రకృతిని ఆస్వాదిస్తూ కాలం గడిపేస్తారు. మూడేళ్ల తర్వాత తిరిగి సొంతఊరు గోవిందపురం వచ్చేస్తారు, మిత్రుడు సుందర రావుతో సహా!

ఒకనాటి రాత్రి పడవలో షికారుకి వెళ్లినప్పుడు కాలువలో పడిపోతుంది.



సుందర రావు దగ్గర వైద్యం చేయించుకుంటుంది. సుందర రావుకి ఆమెపై కోరిక ఉండటం, తనకూ అతనంటే ఇష్టం కలగటం వలన బలవంతంగా అతనితో ఒకరాత్రి గడుపుతుంది. కృష్ణుడిపై ప్రేమ తగ్గిపోయినప్పుడు అతని వద్ద ఉండటం నీతి కాదని సుందర రావుతో ఊరువదలి వచ్చేస్తుంది. తనకోసం ఎదురుచూస్తున్న కృష్ణుడికి తనను మరచిపొమ్మని చీటీ పంపిస్తుంది.

ఈ సంఘటనకు ఉపోద్ఘాతముగా, చలం అంటాడు.. “ఆమె పాదములకు నమస్కరించి, తాకిన ఆమె దేహమెక్కడ కందునో అని ఆమెను దేవతగ పూజించు భక్తునితో ఆమెకవసరము తీరినది. ఆమెను నలిపి జీవన రసమును పిండి, తాగి మూర్ఛనొందించగల ప్రేమనామె వాంచించెను. అగ్ని వలె తాపమున దహించు తృష్ణకు, ఉపశమనముగ మహా ప్రళయ, మేఘముల గర్జించు చండవర్షమే కావలెను.”

శశిరేఖతో ఎన్నో అందమైన ప్రదేశాలు తిరిగిన తర్వాత సుందర రావు బళ్లారిజిల్లాలో ఉద్యోగంలో చేరుతాడు. కాలం గడచిన కొద్దీ, ఆమెను అనుభవించిన కొద్దీ శశిరేఖపై మోహం పోయి ఆమె అతనికి భారంగా కనిపిస్తుంది. అందముగా కనబడేకొద్దీ ఆమెను మాటలతో హింసించాలని చూస్తాడు. చివరికి అతనిపై ప్రేమ మాయమై, అతనిని విడిచి తిరిగి గోవిందపురం వెళ్లటానికి బయల్దేరుతుంది. కానీ సుందర రావుకి ప్రమాదం జరగటం వలన ఆగిపోవలసి వస్తుంది. నెలరోజులపాటు అతనికి సేవలు చేసి ఆరోగ్యం కుదుటపడేలా చేస్తుంది. ఫలితంగా అతను ఆమెతో మళ్లీ ప్రేమగా ఉండాలనుకుంటాడు. సుందర రావుకి వైద్యం చేస్తున్న డాక్టరుని ఎక్కడో చూసిన గుర్తుతో వివరాలు సేకరిస్తుంది. అతనే తనను పెళ్లి చేసుకుంటానన్న రామారావని తెలుసుకుని స్నేహం చేస్తుంది.

రామారావుకి తన గతం గురించి చెప్తుంది శశిరేఖ. బ్రహ్మ సమాజంలో తిరిగే అతను ఆమెను పెళ్లి చేసుకుంటానంటాడు. సుందర రావుని వదలి తనతో వచ్చేయమంటాడు. తీసుకెళ్లి వేరే ఇంటిలో ఉంచి పదిహేనురోజుల తర్వాత పెళ్లి అంటాడు. తనతోపాటే ఉంటానంటుంది శశిరేఖ. పెళ్లికి ముందు కలిసి ఉండటం సమాజం హర్షించదంటాడు రామారావు. ఈలోపు సుందరరావు వస్తాడు. పాతవన్నీ గుర్తు చేసి శశిరేఖను చెన్నపట్నం తీసుకునిపోతాడు. ఆమె తనమీద ఆధారపడి ఉన్నదన్న అహంకారంతో మళ్లీ హింసించటం



మొదలుపెడతాడు.

సుందర రావుమీద అసహ్యంతో ఇల్లు వదలి వచ్చిన శశిరేఖను బ్రహ్మమత ప్రచారకుడు, నవజీవనదాసు ఆదరిస్తాడు. కన్న బిడ్డలా చూసుకుంటాడు. ఆమె గతం తెలుసుకున్న తర్వాత తనకు తెలిసిన ధర్మారావుతో పెళ్లి చేద్దామనుకుంటాడు. కాని, పెళ్లి మీద ఏమాత్రం నమ్మకం లేని శశిరేఖ గట్టిగా వ్యతిరేకిస్తుంది. ప్రేమ లేని చోట తానుండలేనని, పెళ్లి అంటే ప్రేమను వదులుకోవటమే అంటుంది. అడవిలో స్వేచ్ఛగా తిరిగే చిలుకను పంజరంలో బంధించటమే పెళ్లి అంటుంది.

తన మనసు మార్చేందుకు బ్రహ్మ సమాజ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరతాడు నవజీవన దాసు. కలకత్తాలో జరిగే సమావేశాలకు హాజరైతే ఆమె గతంలో చేసిన తప్పులను తెలిసికొంటుందనీ, ఈశ్వర ప్రేమకు పాత్రురాలవుందనీ తద్వారా.. ధర్మారావుని పెళ్లి చేసుకుంటుందని ఆశిస్తాడు.

అప్పటికే బ్రహ్మసమాజంలో ఉన్న రామారావు, శశిరేఖను కలకత్తాలో కలుస్తాడు. తనను మోసం చేసిందని నిందిస్తాడు. "నా మనసు నీకే అర్పితం" అంటుంది శశిరేఖ. బ్రహ్మ సమాజంలోని వారిని చూసి ఎంత సంతోషముగా ఉన్నారో అని అనుకుంటుంది. తనను పెళ్లి చేసుకుంటే ఇక్కడే ఉండిపోయేలా ఏర్పాట్లు చేస్తానంటాడు ధర్మారావు. తన మౌనాన్ని అంగీకారంగా భావించిన ధర్మారావు నవజీవనదాసుతో శశిరేఖ పెళ్లికి ఒప్పుకుందని చెప్తాడు.


ఈవిషయం రామారావుకి తెలిసి శశిరేఖను నిలదీస్తాడు. తను, "నేను నీ సొంతం" అంటుంది. పెళ్లికి మాత్రం ఒప్పుకోకుండా తనతో ఉండిపోమంటుంది. మగ స్నేహితుల వలే కలిసి ఉందామంటుంది. వివాహమనే బంధం లేకుండా స్త్రీపురుషులు కలిసి ఉండటాన్ని సంఘం హర్షించదంటాడు రామారావు. పెళ్లి చేసుకునేందుకు ఒప్పుకోమంటాడు. చిన్నప్పుడు చేసిన వాగ్దానాన్ని నిలుపుకునేందుకే తనను పెళ్లి ఒటానంటున్నావంటుంది శశిరేఖ. సాయంత్రం లోపు నిర్ణయం చెప్పమని వెళ్లిపోతాడు రామారావు.

ఆరోజు సాయంత్రం శశిరేఖ రామారావుని శారీరకంగా కూడా కలుస్తుంది. అంతా అయిపోయాక కళ్లుతెరిచిన రామారావు ఆమెను అక్కడే వదిలేసి వెళ్లి పోతాడు. తన తప్పు తెలుసుకుని తిరిగివచ్చేసరికి ఆమె కొన ఊపిరితో ఉంటుంది. చివరికి అతని చేతిలో కన్నుమూస్తుంది.



## కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్






శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**











దాదా ఫాల్కే అవార్డు గ్రహీత

# విలక్షణ నటుడు మోహన్ లాల్



సినీ రంగంలో అందించే అత్యుత్తమ అవార్డ్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ఈసారి మలయాళ నటుడు  మోహన్ లాల్కు దక్కింది . భారతీయ సినిమా పితామహుడు"గా పరిగనించ బడే  ఫాల్కే (1870–1944) భారతదేశపు మొట్టమొదటి పూర్తి-నిడివి చలనచిత్రం రాజా హరిశ్చంద్ర (1913) దర్శకత్వం వహించిన భారతీయ చిత్రనిర్మాత .. 1980లో సినిమాల్లో అడుగుపెట్టిన మోహన్ లాల్ దాదాపు 350కి పైగా సినిమాల్లో నటించారు. మంజిల్ విరింజ పూక్కళ్ అనే చిత్రంతో మలయాళ ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చారు. దాదాపు 45 ఏళ్ల తన సినీ కెరీర్లో మలయాళంతోపాటు తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లోనూ నటించారు. తెలుగులో జనతా గ్యారేజ్ మూవీతో ఫేమ్ తెచ్చుకున్న మోహన్ లాల్.. కంప్లీట్ యాక్టర్ అనే పేరును సంపాదించుకున్నారు. మలయాళంలోనే కాకుండా ప్రధాన భారతీయ భాషల్లోనూ పలు చిత్రాలలో నటించిన 'కంప్లీట్ యాక్టర్' మోహన్ లాల్ . తాజాగా దాదా సాహెబ్ ఫాల్కే అవార్డ్ ప్రకటనతో ఆయన నట సామర్థ్యానికి తగిన గౌరవం దక్కిందని సినీ ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగంలో ఉన్న మోహన్ లాల్.. మలయాళంతో పాటు తమిళం, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో 400కి పైగా చిత్రాల్లో నటించారు. ఆయన నటనకు ఇప్పటికే పలు జాతీయ అవార్డులు, పద్మశ్రీ, పద్మ భూషణ్ వంటి పురస్కారాలు లభించాయి. మలయాళ సినీ పరిశ్రమ నుంచి దాదాసాహెబ్ ఫాల్కే



అవార్డు అందుకుంటున్న రెండో వ్యక్తి మోహన్ లాల్. గతంలో ప్రముఖ దర్శకుడు అడూర్ గోపాలకృష్ణన్‌కు ఈ అవార్డు లభించింది.

1978లో 18 సంవత్సరాల వయసులో మలయాళ చిత్రం తిరనోట్టం ద్వారా మోహన్ లాల్ తన నటనా రంగ ప్రవేశం చేసాడు , కానీ సెన్సార్ సమస్యల కారణంగా ఈ చిత్రం 25 సంవత్సరాలు విడుదలలో ఆలస్యం అయింది. 1980లో వచ్చిన ప్రేమకథ చిత్రం మంజిల్ విరింజ పూక్కల్ లో ఆయన తెరంగేట్రం చేశారు , దీనిలో ఆయన విలన్ పాత్రలు పోషించారు. ఆయన ప్రతినాయక పాత్రలు చేస్తూనే ఉన్నారు మరియు తరువాతి సంవత్సరాల్లో ద్వితీయ ప్రధాన పాత్రలకు ఎదిగారు. 1980ల మధ్య నాటికి, ఆయన తనను తాను లాభదాయకమైన ప్రముఖ నటుడిగా స్థిరపరచుకున్నారు మరియు 1986లో అనేక విజయవంతమైన చిత్రాలలో నటించిన తర్వాత స్టార్ డమ్‌ను పొందారు; ఆ సంవత్సరం విడుదలైన క్రైమ్ డ్రామా రాజావింటే మకన్ ఆయన స్టార్ డమ్‌ను పెంచింది. మోహన్ లాల్ మలయాళ చిత్రాలలో పనిచేయడానికి ఇష్టపడతారు, కానీ ఆయన ఇతర భాషా చిత్రాలలో కూడా నటించారు.




ఆయన బాగా తెలిసిన మలయాళేతర చిత్రాలలో కొన్ని తమిళ రాజకీయ నాటకం ఇరువర్ (1997), హిందీ క్రైమ్ డ్రామా కంపెనీ (2002) మరియు తెలుగు చిత్రం జనతా గ్యారేజ్ (2016) ఉన్నాయి.

మోహన్ లాల్ ఐదు జాతీయ చలనచిత్ర అవార్డులను గెలుచుకున్నారు —— రెండు ఉత్తమ నటుడు , ఒక ప్రత్యేక జ్యూరీ ప్రస్తావన మరియు నటనకు ప్రత్యేక జ్యూరీ అవార్డు , మరియు ఉత్తమ చలనచిత్రంగా (నిర్మాతగా) అవార్డు, అలాగే తొమ్మిది కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డులు మరియు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సౌత్ మరియు అనేక ఇతర ప్రశంసలు పొందారు . 2010లో శ్రీ శంకరాచార్య సంస్కృత విశ్వవిద్యాలయం నుండి, 2018లో




కాలికట్ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌లను పొందాడు . నటుడిగా, నిర్మాతగా, పంపిణీ దారుడిగా మలయాళ చిత్రసీమలో తనదైన ముద్రను వేసిన మోహన్ లాల్ గత యేడాది 'బారోజ్' మూవీతో దర్శకుడిగా మారారు. దీనిని త్రీడీలో ఆయన రూపొందించారు. అయితే 'బారోజ్' ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధించలేదు. ఆరున్నర పదుల వయసులోనూ మోహన్ లాల్ నాన్ స్టాప్ గా సినిమాలు చేస్తున్నారు. 'ఎంపురాన్' లాంటి భారీ యాక్షన్ సినిమాలనే కాకుండా... 'తుడరుమ్' లాంటి మీడియం బడ్జెట్ చిత్రంలోనూ ఆయన నటించారు. ఇటీవల విడుదలైన 'కన్నప్ప'లోనూ మోహన్ లాల్ గెస్ట్ అప్పీయరెన్స్ ఇచ్చారు. ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ 'వృషభ' టీజర్ ఇటీవల విడుదలైంది. ఈ సినిమా దీపావళికి జాతీయ స్థాయిలో వివిధ భాషల్లో విడుదల కానుంది. అలానే 'పేట్రియాట్' మూవీ సెట్స్ పై ఉండగా, 'దృశ్యం –3' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను జరుపుకుంటోంది





## కొత్త సీరియల్

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?



కొండగుంట వెంకటేష్.

### జరిగిన కథ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను స్మిత ఓదారుస్తుంది .హోం మినిస్టరుచిదమబరం కూతురు తప్పిపోతుంది .ఆమె ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నం చేస్తుంటారు .ఆమెలాగే మేఘమాలా ఉండటం తో ఆశ్చర్యపోతారు .విశాల్ మేఘమాల విషయం కనుగొనాలని ప్రయత్నిస్తుంటాడు .మంత్రి పి ఏ ని చంపేస్తారు శత్రువులు .లండన్లో ఉన్న మేఘమాల హోం మినిస్టర్ కూతుర్ ఒక్కరేనా అని నిరుపించాతానికి బయలుదేరతాడు విశాల్

**ఇక చదవండి**

“మేఘమాల డాక్టర్ గారు వచ్చారు. నిన్ను చెక్ చెయ్యాలంట”అంది బెర్లీ.

అప్పుడే భోజనం చేసి రిలాక్స్ అవుతోంది మేఘమాల. పది నిమిషాలకు ముందే విశాల్ కాల్ చేశాడు. తను చేసిన ఏర్పాట్ల గురించి చెప్పాడు.

“దేవుడి దయవల్ల అంతా సక్రమంగా జరిగింది. ఎల్లుండి రాత్రి పదకొండుగంటలకు నువ్వు తయారుగా ఉండు. కాని జాగ్రర్త. మీ వాళ్ళకు కొంచం కూడా అనుమానం రాకూడదు. గుర్తుపెట్టుకో”అని హెచ్చరించాడు.

“అలాగే అంది మేఘమాల.

తరువాత తాము ప్రయాణం చేస్తున్న విమానం ఏఏ దేశాలనుంచి వెళుతుందో చెప్పాడు. అది విని చాల ఎక్సైటింగ్ గా ఫీలయింది మేఘమాల.

చివరగా ఆమెను మాములుగా ఉండమని మరి మరి హెచ్చరించాడు అతను.

సెల్ యధాస్థానంలో పెట్టిన తరువాత పడుకుని కళ్ళు మూసుకుంది. అప్పుడే బెర్లీ వచ్చి డాక్టర్ వచ్చినట్టు చెప్పింది.

లేచి హాలులోకి వెళ్ళింది. సోఫాలో కూర్చుని టీవి చూస్తున్నాడు రాజేష్. మేఘమాలను చూసి పలకరింపుగా నవ్వాడు. ఆమె వెళ్ళి అతని పక్కన కూర్చుంది.

"ఇప్పుడు ఎలా ఉంది"ఆమె చేతిని పట్టుకుని అడిగాడు.

"బాగానే ఉన్నాను"అంది పేలవంగా నవ్వుతూ. ఆమె ఎప్పుడు రాజేష్ దగ్గర అలాగే ఉంటుంది. అందుకే అతనికి కొంచం కూడా అనుమానం రాలేదు.

"పీడకలలు వస్తున్నాయా తగ్గాయా"అడిగాడు.

"బాగా తగ్గాయి. ఇంతకుముందులా రోజు రావటం లేదు. వారానికి ఒకటి రెండు సార్లు వస్తున్నాయి. అయిన తరుచూ వచ్చిన నేను భయపడను. ధైర్యంగా ఎదురుకుంటాను"అంది కావాలనే.

రాజేష్ స్పందన ఎలా ఉంటుందో చూడాలని ఆమె ఉద్దేశం.

ఆమె ఊహించినట్టుగానే జరిగింది. దెబ్బతిన్నట్టు మొహం పెట్టాడు రాజేష్. ఆశ్చర్యంగా మేఘమాల వైపు చూశాడు.

"నిజంగానే చెప్పుతున్నావా? అడిగాడు నమ్మలేనట్టుగా.

"అబద్దం ఎందుకు చెప్తాను. దాని వల్ల నాకేం ఉపయోగం"అంది కించిత్ ఎగతాళిగా.

అయిన నమ్మలేదు రాజేష్. అందుకే మేఘమాలను తరిచితరిచి చూశాడు.

అతని చూపులు పట్టించుకోలేదు ఆమె. చాల క్యాజువల్ గా ఉండిపోయింది.

తరువాత ఏం అనుకున్నాడో ఏమో మొహం మాములుగా పెట్టి" చాల సంతోషంగా ఉంది. త్వరలోనే నీకు పూర్తిగా నయం అవుతుంది. ఈ టాబ్లెట్స్ ఇస్తున్నను. రోజు రాత్రి ఒకటి మాత్రం వేసుకో. అది భోజనం చేసిన తరువాత అర్థమైందా"అన్నాడు.

తలూపింది మేఘమాల.

తన బ్యాగ్ లోంచి ఒక టాబ్లెట్ స్ట్రీప్ తీసి మేఘమాల చేతిలో పెట్టాడు.

"ఒక విషయం చెప్పటం మరిచిపోయాను. ఇంకో మూడు రోజులలో మనం వెళ్ళిపోతున్నాం"అన్నాడు.

"ఎక్కడికి?

"వేరే చోటుకి. నీకు స్థలం మార్పుడి ఉంటే బాగుంటుందని నాకు తోస్తుంది. అందుకే ఒక



మంచి చోటు సెలక్ట్ చేశాను. అక్కడికి వెళితే నీకు త్వరగా నయం అవుతుంది. పైగా నాకు రోజు రావటానికి తేలిక అవుతుంది. మా ఇల్లు ఆ చోటుకు చాల దగ్గర"అన్నాడు.

"అలాగే డాక్టర్. మీరు ఎలా చెపితే అలా చేద్దాం"అంది మేఘమాల.

"సరే ఈ రోజు పన్నెండు. పదమూడవ తారీఖు ఉదయం పదిగంటలకు బయలుదేరుదాం. నీతో పాటు బెర్లీ టోని కూడా వస్తారు. అడ్రస్సు బెర్లీకి టోనికి తెలుసు"అని లేచాడు రాజేష్.

తన పని అయిపోయిందని అనుకుని మేఘమాల కూడా లేచి తన గదికేసి నడిచింది. రాజేష్, బెర్లీని టోనిని పిలిచి ఏదో రహస్యంగా చెప్పాడు. వాళ్ళిద్దరు అలాగే అని తలూపారు. ఈ విషయం మేఘమాల గమనించిన గమనించనట్టుగా ఉండిపోయింది. అది ఆమెకు అవసరంగా తోచలేదు. ఎలాగు ఎల్లుండి వెళ్ళిపోతుంది. వాళ్ళతో సంబంధం పూర్తిగా తెగిపోతుంది. అలాంటప్పుడు వాటిని పట్టించుకోవటం మూర్ఖత్వం అనిపించుకుంటుంది. అందుకే వెనక్కి చూడకుండ గదిలోకి వెళ్ళి తలుపులు వేసుకుంది.

ఆమె లోపలనుంచి గడియపెట్టుకోవటం ముగ్గురు గమనించారు. అయిన సీరియస్ గా తీసుకోలేదు. ఆమె బద్రంగా గదిలో ఉంటే చాలు వాళ్ళకు.

గదిలోకి వచ్చిన మేఘమాల అలమార పైన ఉన్న బ్యాగ్ తీసింది. అందులో రెండు జతలబట్టలు కొన్ని సామానులు సర్దింది. పాస్ పోర్ట్ కూడా అందులోనే పెట్టింది. బ్యాగ్ జీప్ పెట్టి తిరిగి అలమార పైన పెట్టింది. తరువాత పడుకుని కళ్ళుమూసుకుంది.

పడుకున్న వెంటనే గాఢనిద్రలోకి జారుకుంది. ఎంతసేపయిందో తెలియదు. తిరిగి కళ్ళుతెరిచేసరికి మెల్లగా చీకటిపడుతోంది. గదిలో కూడా వెలుతురు బాగా తగ్గిపోయింది. లైటు ఆన్ చేసి కిటికి దగ్గరకు వెళ్ళి నిల్చుంది. బయటపిల్లలు కేరింతలు కొడ్తూ ఆడుకుంటున్నారు. పెద్ద వాళ్ళు లాన్ లోకూర్చుని మాట్లాడుకుంటున్నారు. అప్పుడే తలుపు మీద చప్పుడు వినిపించింది. వెళ్ళితలుపు తీసింది మేఘమాల. బెర్లీ కాఫీ టిఫిన్ ట్రే తెచ్చి టీపాయ్ మీద పెట్టింది.

"ఏమిటమ్మా చాల సేపు తలుపులు వేసుకున్నావు"అంది బెర్లీ నవ్వుతూ.

"నిశబ్దంగా ఉంటే నాకు చాల ఇష్టం. బయటమీరు మాట్లాడుతున్నారు కదా. అందుకే గడియవేసి పడుకున్నాను"అంది మేఘమాల.

బెర్లీ నమ్మిందో లేదో తెలియదు. అలాగా అని తలూపి వెళ్ళిపోయింది. టిఫిన్ కాఫీ పూర్తిచేసి మళ్ళి కిటికి దగ్గర నిలబడింది. ఇంకో నలబై ఎనిమిది గంటలు ఓపికపట్టాలి. తరువాత తను ఏమిటో తన గతం ఏమిటో తెలుస్తుంది. ఈ పరిస్థితి కలిగించినవారి గురించి కూడా తెలుస్తుంది.

అప్పుడే విశాల్ దగ్గరనుంచి కాల్ వచ్చింది.

రింగ్ బెర్లీకి వినిపింస్తుందని దాన్నివైబ్రేట్ మోడ్ లో పెట్టింది.అయిన ఫోన్ గిర్రున తిరుగుతూ సన్నగా చప్పుడు చేసింది.

వెంటనే ఆన్ చేసి "చెప్పు విశాల్"అంది.

"రేపు నువ్వు కాని బయటకు వస్తున్నావా"అడిగాడు.

"ఎందుకు అడుగుతున్నావు"అంది.

"నీ పాస్ పోర్ట్ ను అప్ డేట్ చేయించాలి. రేపు నాకు ఇస్తే మిగత వ్యవహారాలు పూర్తిచేస్తాను."

"రేపు బెర్లీతో కలిసి బయటకు వస్తాను. సాయంత్రం అయిదుగంటలకు వస్తాను. ఫర్వాలేదా."

"చాలు . పార్కులోకలుసుకుందాం. మీరు కూర్చునే చోటుకుఎదురుగా ఒక పెద్ద చెట్టు ఉంది. దాని వెనుక నక్కి ఉంటాను. నువ్వు నీ వాళ్ళకు ఏదో చెప్పి అక్కడికి వచ్చి పాస్ పోర్ట్ ఇవ్వు సరేనా?

"డన్"అంది.

వెంటనే లైన్ కట్ చేశాడు విశాల్.

వెంటనే మేఘమాల సెల్ ఆఫ్ చేసి పక్క కింద దాచేసింది.

అప్పుడే బెర్లీ వచ్చింది.

XXXX

"ఈ రోజు సాయంత్రం మనం పార్కుకు వెళదాం"అంది మేఘమాల బెర్లీతో.

ఆశ్చర్యంగా చూసింది బెర్లీ.

"ఇంట్లో ఏం తోచటం లేదు. పార్కులో కొంచం సేపు గడిపితే మనస్సుకు హాయిగా ఉంటుంది"అంది తిరిగి మేఘమాల.

"సరే అలాగే వెళదాం. కాని"అని నసిగింది.

"ఏమైంది?

"టోని లేడు. కారు ఎవరు డ్రైవ్ చేస్తారు."

"నువ్వు ఉన్నావు కదా. నీకు డ్రైవింగ్ వచ్చుకదా"

"వచ్చనుకో కాని ఎప్పుడు డ్రైవ్ చెయ్యలేదు"అంది మెల్లగా.

"ఒక డ్రైవర్ ను ఎంగేజ్ చేసుకుందాం. గంటకు ఇంత అని మాట్లాడుకుందాం"అంది మేఘమాల.

"అవసరం లేదు. నేనే

డ్రైవ్ చేస్తాను"అంది బెర్లీ కంగారుగా.

అమె అలా స్పందిస్తుందని మేఘమాలకు తెలుసు. ఆ ఉద్దేశంతోనే డ్రైవర్ ప్రస్తావన తీసుకువచ్చింది.

"సాయంత్రం అయిదు గంటలకు బయలుదేరుదాం. ఏడుగంటలవరకు ఉందాం"అని చెప్పి అవతలకు తిరిగింది మేఘమాల.

బెర్లీ వెళ్ళిపోయిన తరువాత రహస్యంగా విశాల్ కు కాల్ చేసింది. జరిగింది చెప్పింది.

"గుడ్ నేను మీ కంటే ముందే చెప్పిన చోటులో దాక్కుంటాను. నా వెనుక పబ్లిక్ బాత్రూంలు చాల ఉన్నాయి. నువ్వు ఏదో చెప్పి అటువైపు రా. నాకు పాస్ పోర్ట్ ఇచ్చి అక్కడికి వెళ్ళు. అప్పుడే మీ వాళ్ళకు అనుమానం రాదు"అన్నాడు విశాల్.

"అలాగే. ఇంకోసారి నీకు ద్యాంక్స్"అంది మేఘమాల.

"ముందు నీ గతం గుర్తుకురానీ. తరువాత తీరుబడిగా ద్యాంక్స్ చెప్పు. ఉంటాను. ప్రయాణానికి ఏర్పాట్లు చేసుకోవాలి కదా బై "అన్నాడు.

సెల్ ఆఫ్ చేసి వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది. ఈ చెరనుంచి తప్పించుకుని వెళుతున్నందుకు చాల ఆనందంగా ఉంది ఆమెకు. అదే సమయంలో తన గతం గురించి తెలుసుకోబోతుంది. ఆ విషయంతలుచుకుంటే చాల ఉద్వేకంగా ఉంది. ఆమెకు తెలియకుండానే శరీరం సన్నగా జలధరిస్తోంది. ఒక రకమైన ట్రాన్స్ లోకి వెళ్ళిపోయింది ఆమె.

XXXX

సాయంత్రం అయిదు కావస్తోంది. లండన్ వాతావరణం తెలిసిందే. ఏ సమయంలో ఎలా ఉంటుందో ఎవరు ఊహించలేరు. ఆ రోజు కూడా వాతావరణం ఒకలా ఉంది. ఆకాశం తెల్లని మబ్బులతో కప్పడిపోయింది. ఒక అందమైన అమ్మాయి తెల్లచీర కప్పుకున్నట్టుగా ఉంది.

ఉత్సాహంగా తయారయింది మేఘమాల. జీన్స్ దాని మీద టీషర్ట్ వేసుకుంది. పాస్ పోర్ట్ ను జాగ్రర్తగా జీన్స్ ప్యాంటులో దోపుకుంది. దాని మీద షర్ట్ వేసుకోవటంవల్ల బయటకు కనిపించదు. అద్దంలో తనను తాను ఒకసారి చూసుకుని గదిలోంచి బయటకు వచ్చింది.

అప్పటికే బెర్లీ తయారయింది. ఫోన్ లో మాట్లాడుతోంది. బహుశా తన బాస్ తో అయిఉంటుంది. లేకపోతే డాక్టర్ రాజేష్ తో అయిఉంటుంది.

ఎవరితో ఏం మాట్లాడిన మేఘమాల మాత్రం భయపడటం లేదు. జరగవలసింది ఎప్పుడో జరిగిపోయింది. ఇక పెద్దగా

జరగాల్సింది ఏం లేదు.

బెర్లీ కారు డ్రైవింగ్ సీటులో కూర్చుంది. ఆమె పక్కన కూర్చుంది మేఘమాల. కారు వేగంగా పార్క్ వైపు వెళ్ళింది. పావుగంటలో పార్క్ చేరుకున్నారు. కారును పార్కింగ్ స్పేస్ లో పార్క్ చేసి ఇద్దరు లోపలికి వెళ్ళారు. ఖాళీగా ఉన్న బెంచిమీద కూర్చున్నారు. అప్పటికే పార్క్ సందడిగా గోలగోలగా ఉంది. ఇంతలో ఎవరో స్త్రీ వచ్చి బెర్లీని నవ్వుతూ పలకరించింది.

ఇద్దరు కబుర్లు చెప్పుకోవటంలో మునిగిపోయారు. మేఘమాల విషయం తాత్కాలికంగా మరిచిపోయారు. అయిదు నిమిషాల తరువాత లేచింది మేఘమాల. బెర్లీ కి బాత్రూం అని సైగ చేసి బాత్రూం వైపు నడిచింది. సరిగ్గా ఆమె చెట్టు దగ్గరకు వచ్చి నిలబడింది. చెట్టు వెనుక ఉన్నాడు విశాల్. ఆమె చేతిలో ఉన్న పాస్ పోర్ట్ ను తీసుకుని అటునుంచి అటే వెళ్ళిపోయాడు. ఇదంతా మెరుపు వేగంతో జరిగిపోయింది.

బెర్లీ కాని ఆమె స్నేహితురాలు కాని ఇది గమనించలేదు. పిచ్చాపాటిలో మునిగిపోయారు. బాత్రూం వెళ్ళి తిరిగి వచ్చి బెంచీమీద కూర్చుంది మేఘమాల.

ఇప్పుడు ఆమె మనస్సు ప్రశాంతంగా ఉంది. హాయిగా చల్లగాలి పీలుస్తూ గంటసేపు ఒంటరిగా గడిపింది మేఘమాల. మెల్లగా చీకటిపడుతోంది. పార్కులో అప్పుడే లైట్లు వెలిగాయి. బెర్లీ ఆమె స్నేహితురాలు మాత్రం ఇంకా మాట్లాడుకుంటునే ఉన్నారు.

“ఇక వెళదాం బెర్లీ”అంది మేఘమాల.

“మళ్ళి కలుద్దాం”అని తన ఫ్రెండ్ కు చెప్పి ఇద్దరు బయలుదేరారు.

XXXX

మరుసటి రోజు ప్రశాంతంగా గడిచింది. మేఘమాల విశాల్ తో మాట్లాడుదామని అనుకుంది. కాని తరువాత ఎందుకులే అనుకుంది. ఒక వైపు మేఘమాల విశాల్ తప్పించుకోవటానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఇంకో వైపు మేఘమాలను ఇంకో చోటుకు తీసుకువెళ్ళటానికి ప్రయత్నాలు మొదలయ్యాయి. బెర్లీ టోని చేస్తున్న హడావిడి ఆమె గమనిస్తునే ఉంది.

ఎక్కడికి తీసుకువెళుతున్నారని అడగాలని అనుకుంది కాని తరువాత మనస్సు మార్చుకుంది. ఎక్కడికి వెళ్ళిన తనకు ఒరిగేది ఏం లేదు. అందుకే కమ్ గా ఉండిపోయింది. ఆ రోజు మరుసటి రోజు సాయంత్రం వరకు ప్రశాంతంగా



ఉంది మేఘమాల. రాత్రి మాత్రం కొంచం ఉద్వేకంతో చలించిపోయింది. సరిగ్గా పదకొండుగంటలకు విశాల్ కారు తీసుకుని వస్తానని చెప్పాడు. అదే సమయంలో ఆమె ఇంట్లోంచి బయటపడాలి. ఆ టైంకు బెర్లీ టోని నిద్రపోతుండాలి. అప్పుడు కాని ఆమె ఇంట్లోంచి బయటపడలేదు.

ఈ విషయాలు తలుచుకుంటే ఆమెకు చాల టెన్షన్ గా ఉంది. అసహనంగా ఫీలయింది. భోజనం తరువాత తన గదిలోకి వెళ్ళిపోయింది మేఘమాల. సామానులు ఒకసారి చెక్ చేసుకుంది. తరువాత మెల్లగా గదిలోంచి బయటకు వచ్చింది. హాలులో బెర్లీ టీవి చూస్తోంది. పదిగంటలవరకు ఆమె రోజు టీవి చూస్తుంది. తరువాత ఒక గ్లాసు పాలుతాగి పడుకుంటుంది.

మెల్లగా కిచెన్ లోకి వెళ్ళింది మేఘమాల. స్టౌమీద పాలు ఉన్నాయి. అందులో నాలుగు నిద్రమాత్రలు కలిపింది. తరువాత చెంచాతో బాగా కలిపి తన గదిలోకి వచ్చేసింది. వేళ్ళు నలుపుకుంటు మంచం మీద కూర్చుంది. టీవిలో ఏదో ఇంగ్లీష్ సీరియల్ వస్తోంది. దీక్షగా చూస్తుంది బెర్లీ. ఓపికగా సీరియల్ అయిపోయేంతవరకు కాచుకుంది మేఘమాల.

సరిగ్గా పదిన్నరకు సీరియల్ అయిపోయింది. టీవి కట్టేసి కిచెన్ లోకి వెళ్ళింది బెర్లీ. గ్లాసులో పాలు పోసుకుని తాగుతూ తన గదిలోకి వెళ్ళింది. తేలికగా గాలీ పీల్చి తన బ్యాగ్ అందుకుంది మేఘమాల.

క్షణాలు నిమిషాలు గడుస్తున్నాయి.

సరిగ్గా పదకొండుగంటలైంది. బ్యాగ్ తీసుకుని మేఘమాల గదిలోంచి బయటకు వచ్చింది. హాలులో పూర్తిగా చీకటిగా ఉంది. ఒక చిన్న జీరోవాట్ బల్బ్ మాత్రం గుడ్డిగా వెలుగుతోంది. టోని ఎలాగు ఇక్కడ ఉండడు. వెనుక అవుట్ హౌస్ లో ఉంటాడు. తలుపులు మెల్లగా తెరిచి బయటకు నడిచింది. ఎందుకైన మంచిదని బయట నుంచి తలుపులకు గడియపెట్టింది.

తరువాత వేగంగా కిందికి వెళ్ళింది. ఎడంవైపుకు వెళ్ళింది. అక్కడ కారులో కూర్చుని సిద్ధంగా ఉన్నాడు విశాల్. మేఘమాలను చూసి తేలికగా నవ్వి తలుపుతీశాడు. ఆమె కూర్చున్న వెంటనే డ్రైవర్ కారు స్టార్ట్ చేశాడు. కారు వేగంగా ఏయిర్ స్ట్రీప్ వైపు వెళుతోంది.

"మీ వాళ్ళు నిద్రపోయారా"అడిగాడు విశాల్.

"బాగా నిద్రపోయిఉంటుంది. పాలలో నిద్రమాత్రలు కలిపాను కదా"అంది నవ్వుతూ.

చాల రోజుల తరువాత నవ్వుతోంది ఆమె. ఈ విషయం ఆమె గ్రహించింది.

"మన కోసం ఒక ప్రవైట్ విమానం సిద్ధంగా



ఉంది. దాదాపు ఎనిమిది గంటలప్రయాణం. మన విమానం ఏడుదేశాలమీదుగా వెళ్ళి కాట్మండు చేరుకుంటుంది. నీ పాస్ పోర్ట్ ను అపడేట్ చేయించాను. ఎంబసి నుంచి రికమెండేషన్ లెటర్ తీసుకున్నాను. ఒక వేళ ఎవరైన ఆపిన మనకు ఏం కాదు"అన్నాడు విశాల్.

"కాట్మండులో ఎక్కడ ఉంటాం. అక్కడ మనకు ఎవరు తెలియదు కదా"అంది మేఘమాల.

"హోటల్ లో రూమ్ బుక్ చేశాను. డబుల్ రూమ్. డిలక్స్ సూట్. ఒక పూట హోటల్ లో విశ్రాంతి తీసుకుందాం. తరువాత డాక్టర్ బహదూర్ ను కలుసుకుందాం. నీ మిస్టరీ ఏమిటో అతనే చెప్తాడు"అన్నాడు విశాల్.

అరగంట తరువాత కారు ఏయిర్ స్ట్రీప్ దగ్గర ఆగింది. రన్ వే మీద విమానం సిద్ధంగా ఉంది. చివరిక్షణంలో టెక్నిషియన్ దాన్ని పూర్తిగా చెక్ చేస్తున్నాడు. విమానం పక్కన పైలెట్ నిలబడిఉన్నాడు.

క్యాబ్ ఫేర్ చెల్లించి విమానం దగ్గరకు చేరుకున్నారు ఇద్దరు. విశాల్ మేఘమాలను పైలెట్ కు పరిచయం చేశాడు.

"లోపల కూర్చోండి. అయిదు నిమిషాలలో బయలుదేరుదాం"అన్నాడు పైలెట్.

ఇద్దరు లోపలికి వెళ్ళి కూర్చున్నారు. అది ఫైవ్ సీటర్ విమానం. చాల అందంగా ఖరీదుగా ఉంది. చెప్పినట్టుగానే అయిదు నిమిషాల తరువాత విమానం బయలుదేరింది. ముందు రన్ వే మీద పరిగెత్తి తరువాత టేకాఫ్ అందుకుంది. క్షణంలో ఆకాశంలోకి దూసుకుపోయింది.

"హమ్మయ్య అనుకుంది మేఘమాల.

కాఫీ టిఫిన్ భోజనం గురించి భయపడవలసిన అవసరం లేదు. అన్ని విమానంలో దొరుకుతుంది. దానికి ప్రత్యేకంగా డబ్బు కట్టాడు విశాల్.

ముందు వేడి సాండ్ విచ్ సర్వ్ చేశాడు స్టీవర్డ్. తరువాత వేడి కాఫీ ఇచ్చాడు.

ఇద్దరు కొంచం సేపు మాట్లాడుకున్నారు. తరువాత తనకు నిద్రవస్తుందని చెప్పి మేఘమాల కళ్ళు మూసుకుంది. క్షణంలో ఆమె గాఢనిద్రలోకి జారుకుంది. విశాల్ మాత్రం నిద్రపోలేదు. ఇప్పటివరకు అంతా సవ్యంగా జరిగింది. తరువాత ఎలా ఉంటుందో చెప్పలేదు. ఇంకా తమ గురించి శత్రువులకు తెలిసిఉండదు. తెల్లవారిన తరువాత కాని తెలియదు. ఈ లోగా తాము చాల దూరం వెళ్ళిపోతారు. కాట్మండు చేరుకునే ముందు ఇరాన్ ఇరాక్ బంగ్లాదేశ్ ఇండియా మొదలైన దేశాలమీదుగా విమానం ప్రయాణం చేస్తుంది.

ఆలోచిస్తునే కళ్ళు ముసుకున్నాడు. ఎప్పుడు నిద్రపోయాడో తెలియదు. తిరిగి కళ్ళు తెరిచేసరికి బాగా తెల్లవారిపోయింది. మేఘమాల కూడా లేచి కాఫీ తాగుతోంది.త

"నిన్ను లేపాలని అనుకున్నాను. కాని బాగా నిద్రపోతున్నావు. ఎందుకులే అనుకుని నేను మాత్రం కాఫీ తాగుతున్నాను"అంది చలోక్తిగా.

రిఫ్రెష్అయి తను కాఫీ తీసుకున్నాడు.

ఇంకో గంటలో మనం కాట్మండులో లాండ్ అవుతాం"అని పైలెట్ గొంతు స్పీకర్ లో వినిపించింది.

సరిగ్గా గంట తరువాత విమానం మెత్తగా కాట్మండు ఏయిర్ పోర్ట్ లో లాండ్ అయింది. ఇద్దరు భారతీయులు కనుక వాళ్ళకు వీసా లేదు. వీసా లేకుండ నేపాల్ లో తిరగవచ్చు. ఏయిర్ పోర్ట్ ఫార్మాలిటిస్ ముగించుకుని ఇద్దరు సామానులు తీసుకుని బయటకు వచ్చారు.

టాక్సిలో హోటల్ హోటల్ పామ్ గ్రో చేరుకున్నారు. ఒకరోజు ముందే ఆన్ లైన్ లో డబుల్ రూమ్ బుక్ చేశాడు విశాల్. వాళ్ళకు రెండో అంతస్థులో రూమ్ అలాట్ అయింది. బాయ్ సామానులు తెచ్చి గదిలోపెట్టాడు. వాడికి టిప్ ఇచ్చి తరువాత గది తలుపులు వేశాడు.

కొంచం విశాలంగా అందంగా కళాత్మకంగా ఉంది గది. పక్కపక్కన రెండు డబుల్ కాట్ మంచాలు. గదిమధ్యలో మూడు కూర్చీలు. వాటి మద్య టీపాయ్.


మంచం దాని మీద తెల్లని దుప్పటిని చూడగానే ఇద్దరికి నిద్రపోవాలనిపించింది. రూమ్ సర్వీస్ కు కాల్ చేసి ముందు కాఫీ తెప్పించుకున్నారు. తరువాత తలుపులు గడియవేసి చెరో మంచం మీద పడుకున్నారు. కొన్ని గంటలపాటు ప్రయాణం చెయ్యటం వల్ల ఇద్దరు మానసీకంగా శారీరకంగా అలసిపోయారు. వెంటనే మత్తుగా నిద్రలోకి జారుకున్నారు.

(ఇంకా ఉంది )



# లోహ ముద్ర






స్టువర్ట్ పురం పేరు మన ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మందికి తెలియదు. చిన్నప్పటి విందులలో ఒంగోలు వెళ్ళేటప్పుడు విన్న ఈ పేరు, ఈ నవల ద్వారా ఇప్పుడు చారిత్రక, సామాజిక ప్రాముఖ్యతతో మన ముందుకు వస్తోంది. సమాజం "దొంగల ఊరు"గా పరిగణించే ఈ ప్రాంతం వెనుక ఉన్న జీవిత పోరాటాన్ని సలీం గారి రచన లోతుగా ప్రతిబింబిస్తుంది.

పాత్రల ద్వారా వ్యక్తిగత పోరాటాలు

నవల ప్రారంభంలో శ్రీను కుటుంబం పరిచయం అవుతుంది. చిన్న చిన్న దొంగతనాలతో పొట్ట పూరించే జీవితం, పెద్ద దోపిడి సమయంలో అనవసర చావుకు కారణం, శిక్ష అనుభవం – వీటిని సలీం గారు నైపుణ్యంతో చూపిస్తారు.

శ్రీను – దొంగతనం మానుకుని, సెటిల్మెంట్‌లో నీతి జీవితం వైపు అడుగులు వేస్తాడు, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటాడు.

## చదవాల్సిన పుస్తకం

ప్రసాద్ – చెడు స్నేహాల ప్రభావం, జైలు శిక్ష తర్వాత మార్పు, నిజమైన మార్గాన్ని ఎంచుకుంటాడు.

గౌరి – హాస్టల్ చదువుతో టీచర్ అవుతుంది, వ్యక్తిగత విజయాన్ని అందుకుంటుంది.

తిలక్ – భవిష్యత్తుకు కలలు కంటూ సమాజానికి ఒక మెరుగైన మార్గాన్ని ఆశిస్తాడు.

ఈ తరతరాలుగా వ్యక్తిగత మార్పులను చూపడం ద్వారా రచయిత సమాజపు, చారిత్రక సందర్భాల మధ్య వ్యక్తిగత కథను మెలికలతో చేర్చారు.

చారిత్రక నేపథ్యం

నవలలో బ్రిటీష్ పాలనలో హరాల్డ్ స్టువర్ట్ ఆధ్వర్యంలో ఏర్పడిన పునరావాస కాలనీ, మత మార్పులు, సాల్వేషన్ ఆర్మీ సేవా కార్యక్రమాలు, గాంధీ–ప్రకాశం పంతుల ఉద్యమాలు, చీరాల పేరాల ఉద్యమం వంటి చారిత్రక ఘటనలు వివరంగా ఉన్నాయి.

సలీం గారి పరిశోధన పద్ధతి పాఠకులకు చరిత్రను సులభంగా అవగాహన చేసుకోగల మార్గంలో అందిస్తుంది. యువత ఈ నవల ద్వారా పునరావాస కాలనీల చరిత్ర, ప్రాంతీయ రాజకీయ పరిస్థితులు, సమాజం ఎదుర్కొన్న కష్టాలను నేరుగా తెలుసుకోవచ్చు.

సామాజిక–విహిత విశ్లేషణ

దొంగలుగా గుర్తించబడిన సమాజంలో మార్పు సాధించడానికి తరతరాల కృషి.

కుల సమస్య, విద్య ప్రాధాన్యం, సమాజపు నింద—అవమానం.

వ్యక్తిగత పోరాటాల ద్వారా సమాజం ఎదుర్కొన్న ప్రతికూలతలను అధిగమించడం.

వీటిని సలీం గారు నైపుణ్యంగా నవలలో చేర్చడం, పాఠకులకు సమాజపరిశీలనకు అవకాశం కల్పిస్తుంది.

తీర్మానం

లోహ ముద్ర ,ఒక చారిత్రక – సామాజిక నవలగా నిలుస్తుంది. వ్యక్తిగత పోరాటాలు, సమాజపు అవమానాలు, చారిత్రక సంఘటనల విలీనాన్ని సాహిత్యరూపంలో ప్రతిబింబిస్తూ, పాఠకులకు చరిత్ర, సమాజ, వ్యక్తిగత విలువలపై అవగాహన కలిగిస్తుంది.


సలీం గారి పరిశోధన, కథన పద్ధతి, సమాజం విశ్లేషణ సామర్థ్యం ఈ నవల ప్రత్యేకత. ఈ కథ యువతలో చరిత్రపై ఆసక్తిని, సమాజపరమైన అవగాహనను పెంచేలా ఉంటుంది.

★★★

## చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# 'దేవదాసు






ఈదర శ్రీవిద్య

దేవదాసు.. సుమారు 15భాషలలో సినిమాగా నిర్మించబడ్డ ఒకే ఒక బెంగాలీ రచయిత శరత్ చంద్ర నవల. ఎన్ని భాషలలో తీసినా తెలుగు లో నాగేశ్వరరావు లాగా ఎవరు నటించలేదనేది చరిత్ర చెప్పిన వాస్తవం.26 జూన్ 1953 న విడుదల అయి, అక్కినేని నట జీవితంలో కీర్తి కిరీటం గా నిలిచి,ఇండియా లోని గొప్ప 100 సినిమాల లో ఒకటి అయింది. హిందీ లో నటించిన దిలీప్ కుమార్ సైతం అక్కినేని కి దండం పెట్టి మీలా నేను చేయలేక పోయాను అన్నాడు. మహానటి సావిత్రి ఈ మూవీ లో పార్వతి గా ఆ పాత్ర కి జీవం పోసింది. సుబ్బురామన్ సంగీతం లో ఘంటసాల వారి పాటలు ఈ నాటికీ సజీవంగా నే ఉంటాయి.కుడి ఎడమైతే, జగమే మాయ,పల్లెకు పోదాం పారుని చూద్దాం, ఓ దేవదా. ,కల ఇదనీ నిజమీదనీ పాటలు తెలుగు వాడి కి ఎప్పుడూ గుర్తుంటాయి. మార్కస్ బార్ట్లే ఛాయా గ్రహణం ప్రతిభ,ఆ లైటింగ్ ఫిక్స్ చేయటం,బాక్ గ్రౌండ్ లో పొగ ఇవన్నీ సినిమా ని కలకాలం గుర్తుండిపోయే లా చేశాయి. క్లైమాక్స్ లో నాగేశ్వర రావు



# చూడాల్సిన సినిమా




నటన మళ్ళీ ఆయనకూడా చేయ లేడేమో. కొందరు అక్కినేని తాగి నటించాడని, భోజనం మానేసి నటించాడని అనుకునేవారు.ఆయన మాత్రం నేను నిద్ర మాని నటించడం వల్ల ఆ ఎఫెక్ట్ ముఖం లో కనిపించిందని చెప్పారు.ఎన్ని సార్లు రీ రిలీజ్ అయిందో, ఎన్ని సార్లు వంద రోజులు ఆడిందో గుర్తులేదు. రీ రిలీజ్ లో ఒక సారి 365రోజులు కూడా ఆడినట్లు గుర్తు. మరచిపోలేని మనోహర దృశ్య కావ్యం.

దేవదాసు (అక్కినేని నాగేశ్వరరావు ) రావులపల్లి జమీందారు నారాయణ రావు (యస్.వీ.రంగారావు) గారి ద్వితీయ పుత్రుడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన పార్వతి (సావిత్రి), దేవదాసులు చిన్ననాటి నుండి స్నేహితులు. పార్వతి చిన్నతనం నుండే దేవదాసు పైన్ నోరు పారేసుకోవటం, దేవాదాసు పార్వతిని దండించటం పరిపాటిగా జరుగుతూ ఉంటుంది. చదువు పట్ల శ్రద్ధ చూపకుండా అల్లరి చిల్లరగా తిరిగే దేవదాసుని చూసి అన్న లాగా జూదవ్యసనుడౌతాడన్న భయంతో, పై చదువుల కోసం జమీందారు అతనిని పట్నం (బహుశా మద్రాసు) పంపుతాడు. చదువు పూర్తి చేసిన దేవదాసు తిరిగి ఇంటికి వస్తాడు. యుక్తవయసుకి మళ్ళిన ఇరువురి మధ్య చనువుని చూసి సంతోషించిన పార్వతి తండ్రి పెళ్ళి గురించి మాట్లాడటానికి దేవదాసు ఇంటికి వెళతారు. ఆస్తి, కులం తక్కువ అని వారిని జమీందారు అవమానపరుస్తారు. తండ్రిని ఒప్పించటంతో దేవదాసు విఫలుడౌతాడు. తనని చంపి దేవదాసు ఇష్టం వచ్చినట్టు చేసుకొనవచ్చునన్న బెదిరింపుకి దేవదాసు లొంగిపోతాడు. ఆ రాత్రే దేవదాసుని ఒంటరిగా కలుసుకొన్న పార్వతికి తల్లిదండ్రులని ఎదిరించి పెళ్ళి చేస్కోలేనని తెలుపుతాడు. దేవదాసు పాదాల వద్ద చోటిస్తే, ఎంతటి కష్టాలనైనా ఎదుర్కొనటానికి సిద్ధమన్న పార్వతి మాటలకి సమయం కోరుతాడు దేవదాసు. ఆ తర్వాతి రోజునే దేవదాసు పార్వతికి చెప్పకుండా పట్నం బయలుదేరి వెళ్ళిపోతాడు.

జమీందారు వద్ద మాట పడ్డ పార్వతి తండ్రి అంతకన్నా మంచి సంబంధం తెచ్చుకోగలమని భార్యని పోగొట్టుకొని,

పిల్లలు గల నలభై ఏళ్ళ దుర్గాపురం ఊరి జమీందారు భుజంగరావు (సి.యస్. ఆర్. ఆంజనేయులు) తో సంబంధం కుదుర్చుకొని వస్తాడు. తనని మరచిపొమ్మని దేవదాసు అదివరకే పంపిన ఉత్తరంతో



పార్వతి ఆ వివాహానికి ఒప్పుకొంటుంది. పార్వతిని మరచిపోలేని దేవదాసు తిరిగి ఊరి బాట పడతాడు. కానీ అప్పటికే పార్వతి పెళ్ళి వేరొకరితో నిశ్చయం అయిపోయినదని తెలుసుకొని భగ్నహృదయుడౌతాడు. పార్వతిని మరచిపోవటానికి విఫల యత్నాలు చేస్తున్న దేవదాసుకి సరదాగా స్నేహితుడు భగవాన్ (శివరాం పేకేటి) మద్యాన్ని ఇస్తాడు. భగవాన్ వారిస్తున్ననూ దేవదాసు తాగుడుకి బానిసౌతాడు. ఊరికి వచ్చిన దేవాదాసుని పార్వతి కలిసి తనతో పాటే తన ఊరు రమ్మంటుంది. పోయేలోపు ఒకసారి వస్తానని వాగ్దానం చేస్తాడు దేవదాసు.

చంద్రముఖి (లలిత) అనే వేశ్యతో భగవాన్ ద్వారా దేవదాసుకి పరిచయం అవుతుంది. పార్వతి పట్ల దేవదాసుకి ఉన్న ప్రేమని చూసి చలించిపోతుంది. దేవదాసుకు ఇష్టం లేకపోవటంతో తన వేశ్యావృత్తిని త్యజించి, దేవదాసునే పూజిస్తూ అతనికి సేవలు చేస్తూ ఉంటుంది. తన పట్ల అంతటి మమకారాన్ని పెంచుకొన్న చంద్రముఖిని దేవదాసు అభిమానించటం మొదలు పెడతాడు. కానీ ఈ జన్మకి మాత్రం తాను ప్రేమ, పెళ్ళిళ్ళకి దూరమని తెలుపుతాడు.



## చూడాల్సిన సినిమా




మితి మీరిన తాగుడు వలన కాలం గడిచే కొద్దీ దేవదాసు ఆరోగ్యం పాడవుతుంది. ఇది తెలిసిన తండ్రి మరణిస్తాడు. అన్న దేవదాసుకి ఆస్తిలో వాటా ఇవ్వకుండా జాగ్రత్తపడతాడు. మరణించే లోపు ఒక్కసారైనా పార్వతిని చూడాలని పార్వతి మెట్టిన ఊరికి దేవదాసు బయలుదేరతాడు. పార్వతి ఇంటి వద్దనే తనని చూడకనే మరణిస్తాడు. మరణించినది దేవదాసే అని తెలుసుకొని పార్వతి కూడా అతనిని చూడకనే మరణించటంతో కథ ఖేదాంతం అవుతుంది.

ఇక తర్వాత రోజుల్లో విజయనిర్మల తన దర్శకత్వం లో 6 డిసెంబర్ 1974 న కృష్ణ ను దేవదాసు గా చూపించాలనే ప్రయత్నం దారుణం గా బెడిసి కొట్టింది . టెక్నికల్ గా గొప్పగా ఉన్నా, రస సిద్ధి లోపించి,జనం మరీ దారుణంగా కొన్ని రోజులకే డబ్బాలు వెనక్కి పంపేశారు. ఈ చిత్రంలో పాటలు రమేష్ నాయుడు సంగీత దర్శకత్వం లో శ్రావ్యం గానే ఉంటాయి. ఇది నిశీద సమయం,కల చెదిరింది కథ మారింది, జీవితం ఏమిటీ వెలుతురు చీకటి..లాంటి పాటలు చాలా బాగుంటాయి. అసలు మళ్ళీ ఆ ప్రయత్నం చేయటమే ఒక సాహసం.. దుస్సాహసం... అప్పుడే అక్కినేని దేవదాసు రీ రిలీజ్ చేశారు.. కృష్ణ దేవదాసు ను కాదని పాత దేవదాసు నే మళ్లీ చూసారు ప్రేక్షకులు.

ఆ తర్వాత మళ్లీ కొన్నాళ్లకే 1978 లో దాసరి దర్శకత్వం లో నాగేశ్వర రావు తో దేవదాసు మళ్ళీ పుట్టాడు తీశారు. సావిత్రి బ్రతికి ఉండటం తో దాసరి వారికి వచ్చిన ఆలోచన తో తీసిన ఈ సినిమా లో పాత దేవదాసు లో నటించిన ముగ్గురు మళ్ళీ నటించారు. అక్కినేని, సావిత్రి, జి వి జి అని దేవదాసు లో పార్వతి పెద్ద కొడుకు గా నటించిన వారు. ఈ సినిమా పెద్దగా ఆడలేదు కానీ విమర్శకుల ప్రశంసలు అందుకుంది.ఈ చిత్రంలో పాటలు కూడా బాగుంటాయి. ఎవరికి ఎవరు చివరికి ఎవరు, దిక్కులు కలిసే సమయం, అనురాగమే ఒక ఆలయం. నడి వీధిని దీపం ఒకటి.. పాటలు రాజేశ్వరరావు గారి సంగీతం లో చక్కగా ఉంటాయి.

మొత్తం మీద దేవదాసు తో తెలుగు ప్రేక్షకులకు ఎప్పటికి మరచి పోలేని ఒక విడదీయరాని బంధం.

★★★★



# “ మనం చేసుకుంటున్నది పండగేనా?

ఒకప్పుడు ఊరికో, వార్డు కో వినాయక విగ్రహం పెట్టి చందాలు వసూలు చేసి భారీ ఎత్తున ఊరేగింపు లు చేసేవాళ్ళు .కాని ఇవాళ, సాను సందుకు వినాయక విగ్రహాలు వెలుస్తున్నాయి. ఇంకా చెప్పాలంటే వీధి కి ఆచివర ఈ చివర రెండు విగ్రహాలు పెట్టినసందర్భాలు కోకొల్లలు . ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రాహాలు పర్యావరణానికి హాని చేస్తాయి, మట్టి విగ్రహాలు వాడండని ఎంత మొత్తుకున్నా వినే వాళ్ళు లేకుండా పోయారు

ఇక వినాయకుడి పేరు చెప్పి చందాలు సరే సరి . రౌడిదందాలు కన్నా ఘోరంగా మారిపోయాయి ఈ చందాలు .మరీ ముఖ్యంగా సందుల్లో తిరిగే ఆకతాయి కుర్రాళ్ళు అందరు కలసి, ఓ చోటా రాజాకీయ నాయకుడిని బతిమాలుకుని ఓ విగ్రహం తీసుకొచ్చి ప్రతిష్టిస్తారు. ఆతరువాత ఊరి మీద పడి చందా లంటు జనాన్ని పీక్కు తింటారు. ఇటు వంటి ధోరణికి చివరికి స్కూలు పిల్లలు కూడా దీనికి అలవాటు పడుతున్నారు. . ఇదో రకం వ్యాపారం లేదా దోపిడి లా మారి పోయింది. .

పోనె వీళ్ళకేమన్నా వినాయకుడి మీద భక్తి ప్రపతులు వున్నాయా అంటే, అస్సలు లేవు అని ఘంటా పధంగా చెప్ప వచ్చు, చందాలు మీద వున్న ప్రేమ దేవుడి మీద లేదు.నవరాత్రుల తొమ్మిది రోజులు , వీళ్ళు వినాయక మండ పం దగ్గర ఏ మాత్రం కనపడరు . ఏ పూజారో లేక ఏపెద్దాయనో రోజు పూజ చేసి ప్రసాదం పెట్టి పెళ్ళి పోతాడు.

## కబుర్లు... ఉత్తినే



వీళ్ళు పగలంతా కోట్ల చుట్టూ , తిరిగి చందాలు పోగేసుకుని, ఏ రాత్రికో మండపం చేరుకుంటారు.

రాత్రి తెల్లివార్లు పెద్ద పెద్ద స్పీకర్లు, డిజెలు పెట్టుకుని డాన్సులు చేస్తూ గడుపుతారు, చివరికి ఏ తెల్ల వారో అలిసిపోయి ఒకరి ఒకరిమీద మరొకడు

పది నిద్ర పోతాడు . వీళ్ళ వాళ్ళ చుట్టూ పక్కల వాళ్ళకు భయంకరమైన శబ్దాలతో నిద్రా భంగం . పోనే ఎవరన్నా ఇఒదెమిత్ అని అడిగితే ఇంకా అంతే ..కొట్టినంత పనిచేస్తారు .

ఈ మధ్య వినాయక చందా ఇవ్వలేదని ఓ కుటుంబాన్నిఊళ్ళో వాళ్ళు వెలి వేసారు .

మొత్తానికి వినాయక నిమజ్జ నం ప్రశాంతంగా పూర్తి చేసి, విఘ్న నాయకుడిని తిరిగి కైలాసం పంపించేశాము అని ఆనందంగా చేతులు దులుపుకుంటున్నారుగాని, నాకైతే వినాయకుడు, వినాయక చవితి ఆరంభమైన ఒకటి రెండు రోజుల్లోనే పారిపోయాడు అనిపిస్తోంది.

అసలు వినాయక చవితిని ఏ ఉద్దేశంలో మన పూర్వీకులు, పెద్దవారు ప్రారంభించారో తెలుసుకోకుండా దానికి విరుద్ధంగా, పండగు జరుపుతూ వుండటం వల్లే గజాననుడు అలిగి వెళ్ళి పోయాడు.

ఒక్క వినాయకుడిని తప్ప అందరి దేవుళ్ళను పూలతో పూజిస్తారు. వినాయకుడిని మాత్రం... పత్రాలతో (ఆకులతో) పూజిస్తారు ఎందుకో తెలుసా ?

వినాయక చవితి వర్షాకాలంలో వస్తుంది. వర్షాకాలంలో వర్షాల వల్ల ఇళ్ళ చుట్టు గాడి , పిచ్చి మొక్కలు ఇతర పనికి రాని మోక్కలు పెరిగి పర్యావరణానికి చేటు చేసే అవకాశం వుంది. అందుకని పండగ పేరుతో, వాటిని వినాయకుడికి ప్రీతీపాత్రమైనవి అని చెపితే ఎక్కడెక్కడి గడ్డి, ఉమ్మెత్త , గన్నేరు!! తెల్ల జిల్లేడు వంటి మొక్కలను పట్టు కొచ్చి దేవుడికి పూజు చెయ్యటం మొదలు పెట్టారు. నిజానికి వినాయకుడికి సమర్పించే పత్రాలలో చాల మట్టుకు మనుషులకు హాని చేసేవే .ఉమ్మెత్త ,, గన్నేరు , జిల్లెడు వంటివి విషపూరితం . అందుకనే వీటిని పీకి పార్యఎతానికి మరో మార్గం కనిపించక పండగ వంక పెట్టి వాటితో పూజ చెయ్యటం ఆనవాయితీగా పెట్టుకున్నారు .కాని రాను రాను వీటిని కొచ్చి వీధుల్లో అమ్మటం మొదలుపెట్టారు.వీటిని అమ్మగా మిగిలిపోయిన చెత్త మొత్తం, పండగ మర్నాడు వీధుల నిండా నిండిపోయి దుర్వాసన వేస్తూ ఉంటుంది . ఏ ప్రయోజనం ఆశించి ఈ విధానం మొదలు పెట్టారో దైకే ఇది విఘాతంగా మారింది .



మన ఇంటి చుట్టు పెరిగిన పిచ్చి మొక్కులను పీకి భక్తి తో దేవుడికి పూజ చెయ్యమని చెపితే, మనం ఈ పిచ్చిమొక్కల్ని కూడా మార్కెట్ల కొనుక్కొచ్చి పూజ చేస్తూ మన ఇంటిని మాత్రం పిచ్చి ముక్కల నిలయంగా మార్చు కుంటున్నామని తెలుసుకో లేక పోతున్నారు .

చేసుకోవచ్చు . నిమజ్జననానికి పెద్దా వాహనం , దాని వనుకా మరో వాహనం లో డి జే సౌండు బాక్సులతో ,భయనకరమియన్ శబ్దాలతో పాటలు . కుర్రాళ్ళందరూ మందు కొట్టి ఒకటే చిందులు . తలకు కాషాయం రిబ్బన్లు కట్టుకుని గులాములు చల్లుకుంటూ డాన్సులు ,

చిందు వేయమని గోల చేస్తారు వీళ్ళు .

మరో సంగతి చెప్పటం మర్చి పోయా ...అదే లడ్డు వేలం పాట . ఎవరు మొదలు పెట్టారో కాని వినాయక చవితి లడ్డు కొంటె అదృష్టం కలిసి వస్తుందనే మూడనమ్మకం తో లక్షలు పోసి కొంటున్నారు లదుని



ఇంక నిమజ్జననం రోజైతే ఈ కుర్రాళ్ళ హదావిదిని ఎవ్వరు పట్టుకోలేరు. చివరికి నిమజ్జనం రోజు ప్రతి వినాయక పందిరి దగ్గర పోలీసులు కాపలా ఉంటున్నారు అంటే ఎంత గోలా చేస్తున్నారో అర్థం

టపాకాయలు , ఒకటేమిటి ..అసలు ఆ తతంగాన్ని చూస్తే ఇదేనా వినాయక చవితి పండగ అని అనుమానం వస్తోంది . నిజంగా యా వినాయకుడే వస్తే ఆయనకు కుడా కాస్త మందు పోసి

. జనం అమాయకత్వం ఆసరాగా తీసుకుని ఓ వ్యాపారస్తుడు బంగారపు లడ్డు లను తయారు చేసి అదేనండి బంగారపు రేకు పూసిన లాడ్డులను కిలో 20వేలకు అమ్మకానికి పెట్టాడు . ఈ సారి



# కబుర్లు ...ఉత్తినే

బాలాపూర్ లడ్డుని 35 లక్షలకు లింగాల దశ్రాద్ పాడుకున్నాడు . ఇతనో రియల్ ఎస్టేట్ వ్యాపారి. కీర్తి రిచ్మండ్ విల్లల్లో ఉండే వాళ్ళు ఈసారి లడ్డుని 2 కోట్ల పైన పాడి రికార్డు నమోదు చేసారు .ఈ వేలంపాటలు చూసి ఇప్పుడు ప్రతి వినాయక మండపం దగ్గర ఓ లడ్డు పెట్టి వేలం పాట పాడటం మొదలు పెట్టారు .గుడ్డి భక్తులు ఎవరో ఒకళ్ళు వాటిని ఎక్కువ మొత్తం పెట్టి కొంటునే ఉన్నారు .పోనీ వేలం వేయగా వచ్చిన డబ్బు తో మంచి ఒపానులు ఎమన్నా చేస్తున్నారా అంటే అది లేదు . ఆ డబ్బు తో తాగి తందనాలు వెయ్యటం తప్ప ఇంకోటి లేదు.

ఈ పిచ్చి స్కూళ్ళకు , కాలేజీలకు కుడా పాకింది . అక్కడ కుడా వినాయక మండపాలు పెట్టి చందాలు పోగేసి గోల చెయ్యటం మొదలుపెట్టారు కుర్రకారు .మన యువతకు ఇదేనా మన సంప్రదాయం నేర్పేది. పండగ అంటే మనకు ఆనందం , సంతోషం , సంప్రదాయాన్ని నేర్పెడిగా ఉండాలి గాని . మన సంస్కృతిని,




పార్యవరణా న్ని నాశనం చేసేదిగా ఉండ కూడదు .


ఏ దేవుడు ఆకాశాన్ని అంటే విగ్రహాన్ని పెట్టి , కొండంత లడ్డు సమర్పించమని కోరాడు . నిర్మలమైన భక్తి తో రెండు చుక్కలు నీళ్ళు పోసినా , ఒక పువ్వో లేదా ఒక ఆకును భక్తితో సమర్పిస్తే చాలు కరుణిస్తాడు .

ఇలాంటి వినాయక నిమజ్జనాలు ఎన్ని చేసినా, చేసిన పాపాలు మాత్రం పోవు . ఇంకో మాట వినాయక నిమజ్జనమ్ చేసిన తరువాత , హుస్సేను సాగర్ లో నుంచి వ్యర్థ పదార్థాలను తియ్యటానికి 72 లక్షలు ఖర్చయ్యింది. మొత్తం 9600 టన్నుల వ్యర్థ పదార్థాలను వెలికి తీసారు. విగ్రహాలను తాయారు చెయ్యటానికి ఉపయోగించిన 1500 టన్నుల ఇనుప కడ్డీలు వెలికి తీస్తే 20లక్షల రూపాయాలు ఆదాయం వచ్చింది .

భక్తి వ్యాపారం గా మారి పోయిన తరువాత దీన్ని ఎవరు ఆపలేరు ఒక్క ప్రభుత్వం తప్ప. ప్రభుత్వాలు ఎప్పుడు ఆ ఆలోచన చెయ్యవు. వాటికి వోట్లు కావలి కాని నాశనం అవుతున్న పర్యావరణం సంస్కృతి ఏ మాత్రం పట్టవు .

★★★★





# భీష్ముడు చెప్పిన కథలు గృధ్రజంబుకోపాఖ్యానం



**ఆచార్య ఇరపని మాధవి**

విదిశాపట్టణంలో ఒక పిల్లవాడు చనిపోయాడు. వాడిని అతడి చుట్టాలు స్మశానానికి తీసికొనిపోయారు. వారంతా పట్టలేనంత దుఃఖంతో ఒంటిమీద తెలివిలేకుండా గోడుగోడుమని ఏడుస్తున్నారు. ఒక గద్ద వచ్చి "మీరు ఈ వల్లకాటిలో భయపడుతూ ఏడుస్తూ ఉండటం మంచిదికాదు. చీకటి పడుతుంది. ఈ సమయంలో రాక్షసులు, భూతాలూ, పిశాచాలు పీనుగులను చీల్చుకొని తినటానికి చెలరేగి వస్తాయి. చావు పుట్టుకలు ఇంతకు ముందు లేనివా ఏంటి, చనిపోయిన బిడ్డతో మీరంతా పోవటానికి సిద్ధపడుతున్నారా? తొందరగా పీనుగును పాతేసి వెళ్లండి. చచ్చిపోయినవారు ఎంత ఏడ్చినా తిరిగిరారు. పిచ్చిగా ఏడవటం మానుకోక ఆలశ్యం చేశారంటే మీరూ చావగలరు" అని అంది.

విడిచిపెట్టిపోవాలి అనుకుంటున్నప్పుడు కలుగులో నుండి అపుడే వస్తున్న నక్క "గ్రద్ద మాటలకు అంత భయపడటం దేనికి? అయ్యో! చక్కటి పిల్లవాడిని ఇక్కడ పాతిపెట్టి పోవటానికి మీకు కాళ్లెలావచ్చాయి? మీ కడుపుశోకం తీరిపోయేదాకా ఈ వల్లకాటిలోనే కాసేపు ఏడ్వండి. అంతలో బ్రహ్మ దయ ఉంటే ఈ పిల్లవాడు ఊపిరి మళ్లీ

పోసుకుంటాడేమో? మీకేమి తెలుసు, ఇంకా సరిగ్గా పొద్దుగుంకనూ లేదు. మీరు భయపడకుండా ఉండండి" అని చెప్పింది. అప్పుడు అక్కడ ఉన్నవాళ్లకు ఆశ కలిగి తిరిగి వచ్చారు. గ్రద్ద వాళ్లను చూచి " ఈ మందమతి నక్క మాటలు వినవచ్చా? శవం రూపం చెడింది. పోయిన ప్రాణాలు మళ్లీ వస్తాయా ఏమి? యముడు చాలా కటికగుండెవాడు. కుయ్యో మొర్రో అని బాధపడుతుండగా ప్రాణాలు తీసికొని వెళ్లిపోతాడు. మీ పిల్లవాడు ప్రాణాలతో తిరిగి వస్తాడనే ఆశలు పెట్టుకోవద్దు. దానధర్మాలు చేసి ఆ పిల్లవాడికి పుణ్యగతులు కలిగించండి "అని చెప్పింది.

అలా చెప్పిన గద్ద మాటలను నక్క కాదని " గద్దది రాతిగుండె. మీరు ఇలాంటి బిడ్డను చూస్తూ చూస్తూ వదలివెళ్లటానికి ఎలా తట్టుకుంటారో, నావంటి వాళ్లకే కళ్లు చెమ్మగిల్లుతున్నాయి. నిర్దయగా పోవటం ఎందుకు? పంతంపట్టి తలపడండి. దైవం కలసివస్తే మీరంతా సంతోషించేటట్లు ఆ పిల్లవాడు లేచి వస్తాడు. అలా కాకపోతే అప్పుడే పోవచ్చు" అని చెప్పింది. వెంటనే గద్ద " నేను పుట్టి 1500ల ఏళ్లయింది. ఇంత సుదీర్ఘ కాలంలోనూ చచ్చి తిరిగి బతికివచ్చిన పసివాడినిగానీ, కుర్రవాడినిగానీ, వయసు వచ్చినవాడినిగానీ, ముసలివాడినిగానీ ఎక్కడా చూడలేదు చనిపోయినవారు.

మరోజన్మ ఎత్తుతారు. జిత్తులమారి నక్కకు ఇదేమి బుద్ధి, శవం ఎక్కడైనా తిరిగి బ్రతుకుతుందా? ఇలాంటి వింతలున్నాయా?" అని చెప్పింది. గ్రద్ద అలా అనగానే పైకి వెక్కి వెక్కి ఏడుస్తూ ఆ పిల్లవాడిని అక్కడే పాతిపెట్టి అక్కడే పాతిపెట్టి వెళ్లబోతున్న వారికి నక్క అడ్డుపడింది.

" ఒక్క మాట వినండి. ముందు రాముడు ప్రాణం పోయిన బ్రాహ్మణుడి కొడుకును బ్రతికించలేదా? నారదుడు తన మహిమ చూపి సృంజయుడనే రాజు కుమారుడికి ప్రాణాలు పోయలేదా? ఆ విధంగానే ఒక సిద్ధుడైన దివ్యపురుషుడు మీ శోకాలు చెవినిబడి మీ పిల్లవాడికి ఊపిరి పోయవచ్చు. ఇది మీకు మంచిదే కదా! " అని నక్క చెప్పగానే వారు వెనక్కి తిరిగి వచ్చి మరల ఏడవనారంభించారు. అంతలో సూర్యాస్తమయమైంది.

ఆ గద్దా నక్కా ఆకలికి నకనకలాడుతూ 3

దేనిమటుకు అది ఆ పిల్లవాడి పీనుగును పీక్కుతినాలని ఇలా తమ మాటకారితనం చూపాయి. ఆ పీనుగు చుట్టాలను వెనుకకు మళ్లించాయి. చీకటి పడితే గ్రద్ద ఉండలేదు. కాబట్టి చీకటి పడకముందే వారు తిరిగి వెళ్లేటట్లు మాట్లాడింది. రాత్రి అయితే నక్కకు మేలు కాబట్టి వారు ఆలస్యం చేయటానికి అనువుగా చెప్పింది. ఇలా చెప్పటం ఆ జంతువుల స్వభావం.



శ్మశానవాటికలో
విహరించాలనే అపేక్ష
కల దయాళువైన శివుడు
ఆ సమయంలో బిడ్డను
తల్చుకొని ఏడుస్తున్న
అక్కడి వారి ఎదుట
ప్రత్యక్షమై మీకేమి కావాలో
కోరుకొనండి అన్నాడు.
అప్పుడు వారు ఎంతో
సంతోషంగా ఆ శివుడికి
భక్తితో మ్రొక్కి ఆ పిల్లవాడిని
బ్రతికించమని వేడారు.
శివుడు ఆ పిల్లవాడిని
బ్రతికించి, నిండు నూరేండ్లు
బ్రతికేటట్లు ఆశీర్వదించాడు.
ఆ గ్రద్ద నక్కలను కూడా
కనికరించి ఎప్పటికీ
ఆకలి లేకుండేటట్లు చేసి
అదృశ్యమయ్యాడు. ఆ
పిల్లవాడి బంధువులు
సంతోషంగా పిల్లవాడిని
ఎత్తుకొని వెళ్లారు. తమ ఆకలి
తీరటం కోసమే ఏవో మాయ
మాటలు చెప్పినప్పటికీ
శివ దర్శనంతో గద్ద, నక్క
సంతోషంతో ఉప్పొంగిపోతూ
తమతమ కులంలో
గొప్పవయ్యాయి.

★★★

## కొత్త సినిమా –కథా కమీషు




# “లిటిల్ హార్ట్స్ ”

‘90S మిడిల్ క్లాస్ బయోపిక్’ ఫేమ్ మౌళి తనుజ్, ‘అంబాజీపేట మ్యారేజి బ్యాండు’ ఫేమ్ హీరోయిన్ శివానీ నాగరం జంటగా నటించిన తాజా చిత్రం ‘లిటిల్ హార్ట్స్’. సాయి మార్తాండ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం చూడతగ్గది .

ఈ సినిమా కథ 2009–2020 మధ్య కాలంలో సాగుతుంది. నల్లి అఖిల్(మౌళి తనూజ్ ) చదువులో చాలా వీక్. అతన్ని ఇంజనీర్ చేయాలానేది తండ్రి గోపాలరావు(రాజీవ్ కనకాల) ఆశయం. కానీ అఖిల్ ఎంసెట్లో క్వాలిఫై కూడా కాడు. తనవల్ల కాదని చెప్పినా వినకుండా లాంగ్ టర్మ్ కోచింగ్కి పంపిస్తాడు తండ్రి. ఆ కోచింగ్ సెంటర్లో ఉన్న కాత్యాయని (శివానీ నాగారం ) పరిస్థితి కూడా అంతే. ఆమెకు మెడిసిన్ చదవడం ఇష్టం ఉండదు. కానీ పెరెంట్స్ బలవంతంగా లాంగ్ టర్మ్ కోచింగ్కి పంపిస్తారు. అక్కడే అఖిల్కి కాత్యాయని పరిచయం అవుతుంది. అది కాస్త ప్రేమకు దారి తీస్తుంది. అఖిల్ తన ప్రేమ విషయాన్ని బయట పెట్టగానే.. కాత్యాయని




ఓ సీక్రెట్ విషయాన్ని వెల్లడిస్తుంది. అదేంటి? అఖిల్, కాత్యాయనిల ప్రేమకు ఎదురైన సమస్యలు ఏంటి? వాటిని వీరిద్దరు ఎలా ఎదుర్కొని.. ఒకటయ్యారు? అనేదే ఈ సినిమా కథ. కొన్ని సినిమాల కథలు చాలా సింపుల్గా, రొటీన్గా ఉన్నా.. తెరపై చూస్తుంటే బోర్ కొట్టదు. ఊహించే మలుపు ఉన్నా.. ఎక్కడో చూసిన సన్నివేశాలు కనిపించినా.. ఎంటర్టైన్ అవుతుంటాం. లిటిల్ హార్ట్స్ ఆ కోవలోకి చెందిన చిత్రమే. కథగా చెప్పాలంటే ఇందులో కొత్తదనం ఏమి ఉండదు. రెగ్యులర్ రొటీన్ టీనేజ్ లవ్ స్టోరీ. కానీ దర్శకుడు రాసుకున్న సన్నివేశాలు.. పంచ్ డైలాగులు సినిమాను నిలబెట్టాయి. ప్రారంభం నుంచి ముగింపు వరకు ఆద్యంతం వినోదాత్మకంగా సాగే చిత్రమిది. టీనేజ్ అమ్మాయి/అబ్బాయిలు బాగా ఎంజాయ్ చేస్తారు. ముఖ్యంగా 2009 – 2020 మధ్య కాలేజీ చదివిన వాళ్లు ఈ కథకు బాగా కనెక్ట్ అవుతారు.

జియో సిమ్ రాకముందు అంటూ హీరోహీరోయిన్లు, వాళ్ల ఫ్యామిలీ నేపథ్యాన్ని పరిచయం చేస్తూ కథను ప్రారంభించారు. కోచింగ్ సెంటర్లో హీరోహీరోయిన్ల పరిచయం తర్వాత కథనం మరింత ఎంటర్టైనింగ్గా సాగుతుంది. కాత్యాయని ఇంప్రెస్ చేసేందుకు అఖిల్ చేసే ప్రయత్నాలు.. ఈ క్రమంలో స్నేహితుడు వేసే పంచులు నవ్వులు పూయిస్తాయి. ఇంటర్వెల్కి ముందు వచ్చే ట్విస్ట్ అదిరిపోతుంది. ఇక సెకండాఫ్లో కామెడీ డబుల్ అవుతుంది. హీరోయిన్కి దగ్గరయ్యేందుకు హీరో చేసే ప్రయత్నాలు.. ఆమె బర్త్ డే కోసం అఖిల్ చేసే సర్ప్రైజ్.. అవి ఇంట్లో వాళ్లకు తెలిసిన తర్వాత ఎదురయ్యే చిక్కులు.. ఇవన్నీ నవ్వులు పూయిస్తాయి.

అయితే హీరోహీరోయిన్లు కలిసేందుకు చిన్న పిల్లలను వాడుకోవడం.. వారి మధ్య వచ్చే సన్నివేశాలు కాస్త ఎబ్బెట్టుగా అనిపిస్తాయి. అలాగే ఒకటి రెండు చోట్ల డైలాగులు ఫ్యామిలీ ఆడియన్స్ని ఇబ్బందికి గురి చేస్తాయి. అయితే ప్రస్తుతం వస్తున్న యూత్ఫుల్ కామెడీ చిత్రాలతో పోలిస్తే.. ఇందులో వల్గారిటీ చాలా తక్కువనే చెప్పాలి. బూతు సన్నివేశాలేవి లేకుండానే కామెడీ పండించారు. ఈ విషయంలో దర్శకుడిని మెచ్చుకోవాల్సిందే. 'గోల్స్ ఎప్పుడు అందంగా ఉండాలి' అంటూ హీరోతో ఒక డైలాగ్ చెప్పించడమే కాకుండా.. క్లైమాక్స్లో దాని రిజల్ట్ ఎలా ఉంటుందో కూడా చూపించారు. యూత్ అయితే ఈ సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారు.

★★




# "మిస్త్రీ"

రామ్ కపూర్ ప్రధాన పాత్రలో తెరకెక్కించిన డిటెక్టివ్ థ్రిల్లర్ సిరీస్ 'మిస్త్రీ'. అసలే ఓటీటీలో ఇలాంటి డిటెక్టివ్, సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ సిరీస్‌లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి తరుణంలో దీపక్ ధర్, నీలాంబర్ సంయుక్తంగా ఈ సిరీస్‌ను నిర్మించారు. రిత్విక్ జోషి, ఆర్ష్ వోరా కథకు రిషబ్ సేత్ దర్శకత్వం వహించారు. ఇక 'మిస్త్రీ' డిటెక్టివ్ థ్రిల్లర్ ఎలా ఉందో చూద్దాం.

భార్యని పోగొట్టుకుని మానసికంగా కుంగిపోయి నార్మల్ స్టేజ్‌లోకి రాని ఓ సస్పెండెడ్ పోలీస్ ఆఫీసర్ అర్మాన్ మిస్త్రీ (రామ్ కపూర్). తన భార్య లాయర్ (సుష్మ) మరణానికి సంబంధించిన కేసుని పరిష్కరించలేకపోతోన్నా అనే బాధలో ఉంటారు అర్మాన్ మిస్త్రీ. ఈ క్రమంలో నగరంలో జరిగే రకరకాల క్రైమ్స్‌ని పరిష్కరించేందుకు అనధికారికంగా అర్మాన్ మిస్త్రీని పోలీస్ డిపార్ట్ వాడుకుంటుంది. అర్మాన్ మేధస్సుని వాడుకుని పోలీస్ డిపార్ట్మెంట్ కేసుల్ని ఛేదిస్తుంటుంది? ఓసీడీతో బాధపడే అర్మాన్ మిస్త్రీ ఆ కేసుల్ని ఎలా హ్యాండిల్ చేస్తారు? ఎలాంటి క్లూస్ లేకపోయినా ఓ కేసుని అర్మాన్ మిస్త్రీ ఎంత తెలివిగా కేసుల్ని క్లోజ్ చేస్తారు? చివరకు తన భార్య మరణానికి సంబంధించిన లీడ్స్‌ను అర్మాన్ కనిపెట్టారా? డిపార్ట్మెంట్‌లో మళ్లీ తిరిగి జాయిన్ అవ్వాలని మిస్త్రీ చేసే ప్రయత్నాలు సఫలం అవుతాయా.. ఈ విషయంలో ఏసీపీ షెహ్మత్ సిద్దిఖీ (మోనా సింగ్) మిస్త్రీకి సాయం చేస్తుందా? ఓసీడీతో చిత్రవిచిత్రంగా ప్రవర్తించే ఈ మిస్త్రీ చివరకు ఏం చేస్తారు? అన్నదే కథ.



ఓ మహిళ మర్డర్‌తో కథ ప్రారంభం అవుతుంది. ఆ తరువాత రాజకీయ నాయకుడిపై హత్యాయత్నం జరుగుతుంది. ఈ రెండు కేసుల్లోనూ మిస్త్రీకి ఓ చిన్న లీడ్ దొరుకుతుంది. ఆ రెండు కేసుల్లో హంతకుడు ఒక్కరే అని.. అతని హైట్ ద్వారా అంచనా వేస్తాడు మిస్త్రీ. ఇక మిస్త్రీ చిన్న చిన్న విషయాల్ని కూడా ఎంతో నిశితంగా పరిశీలిస్తారు. అందరి కళ్లు ఒకలా చూస్తే.. మిస్త్రీ కళ్లు ఎవ్వరూ చూడనివి చూస్తాయి.. అతని మైండ్ ఎవ్వరూ ఆలోచించనివి ఆలోచిస్తాయి. డిటెక్టివ్ బ్రెయిన్ ఎలా ఉండాలో అలా ఉంటుంది మిస్త్రీకి.

ఇందులో ఏడు ఎపిసోడ్స్ ఉంటాయి. ఏడు ఎపిసోడ్స్‌లోనూ ఏడు రకరకాల క్రైమ్స్ జరుగుతుంటాయి. ఎందులోనూ క్లూ కనిపించదు. కానీ మిస్త్రీ మాత్రం తన తెలివితో అన్ని కేసుల్ని పరిష్కరిస్తూ వెళ్తుంటారు. అలా అని ఇదేదో సీరియస్ డ్రామా అని అనుకోవద్దు. ఇక్కడే రైటర్స్, డైరెక్టర్స్ కాస్త రూటుని మార్చారు. మామూలుగా అయితే ఇలాంటి కథలకు ఓ సీరియస్ పోలీస్ ఆఫీసర్, సీరియస్ కారెక్టర్‌ను పెడతారు. కానీ ఇక్కడ ఓసీడీతో బాధపడే ఓ ఆఫీసర్‌ను పెట్టారు. ఏదైనా నీట్‌గా లేకపోయినా, ఎవరైనా నీట్‌గా కనిపించకపోయినా మిస్త్రీ గందరగోళానికి గురి అవుతుంటాడు.

అతడి చేష్టలు నవ్విస్తూనే.. అతను కనిపెట్టే క్లూస్, కేసుని సాల్వ్ చేసే విధానం ఆశ్చర్యంగా అనిపిస్తుంది. అలా ఈ ఓసీడీ డిటెక్టివ్ ఆఫీసర్ చేసే విన్యాసాలు, కేసుల్ని పరిష్కరించే తీరుతో ప్రతీ ఎపిసోడ్ ఎంతో ఉత్కంఠగా మారుతుంది. అయితే ప్రతీ ఎపిసోడ్‌లో తన భార్య సుష్మ మరణానికి సంబంధించిన ట్రాక్‌ను కూడా చూపిస్తుంటారు. అలా చివరి ఎపిసోడ్ మొత్తం కూడా తన భార్య మరణం వెనుకున్న రహస్యాల్ని తెలుసుకునేందుకు మిస్త్రీ చేసే పనులు ఆకట్టుకుంటాయి.

ప్రతీ కేసులోని లీడ్స్‌ను మిస్త్రీ గమనించే తీరు.. క్రిమినల్స్ ఎక్కడో ఓ చోట చేసే తప్పుతో దొరికిపోతుంటారు.. ఆ తప్పుల్ని మిస్త్రీ ఎంతో చాకచక్యంగా పట్టుకుంటారు.. క్రిమినల్స్ వాడే వస్తువులు కావొచ్చు.. పర్ఫ్యూమ్స్ కావొచ్చు.. ఇలా ఏదో ఒక అంశంతో మిస్త్రీ లాజిక్‌లను తీసి కేసుల్ని క్రాక్ చేస్తుంటారు. క్రాక్ చేసేశాను అని మిస్త్రీ అంటే.. కేసు క్లోజ్ అయినట్టే. అలా ప్రతీ ఎపిసోడ్ మాత్రం ఎంతో ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తుంది. ఎక్కడా బోర్ కొట్టదు. పైగా రెండో సీజన్ కోసం మంచి ఇంట్రెస్ట్ కలిగేలా చేశారు. రెండో సీజన్ మరింతగా అదిరిపోయేలా ఉంటుందనిపిస్తోంది.

టెక్నికల్‌గా మిస్త్రీ మెప్పిస్తుంది. విజువల్స్,



మ్యూజిక్ ఇలా అన్నీ కూడా డిటెక్టివ్, సస్పెన్స్, థ్రిల్లర్ జానర్లకు తగ్గట్టుగా ఉంటాయి. ఈ సిరీస్‌కు ముఖ్యంగా రైటింగ్ ప్రధాన బలం. రైటింగ్‌లో తెలివిని ప్రదర్శించారు కాబట్టే తెరపై డిటెక్టివ్ మిస్త్రీ అంతగా ఆకట్టుకోగలిగారు. తెలుగులో డబ్బింగ్ కూడా బాగానే సెట్ అయింది. మొదటి సీజన్ అయితే తెలుగు వారిని మెప్పించేలానే కనిపిస్తోంది.

ఈ సిరీస్‌లో రామ్ కపూర్ (అర్మాన్ మిస్త్రీ) సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలుస్తాడు. మిస్త్రీ పక్కనే ఉంటూ శరణ్య (శిఖా తల్సేనియా) నవ్వులు పూయిస్తుంటుంది. వీరిద్దరి కాంబినేషన్ బాగుంటుంది. ఇక ఏసీపీ షెహ్మత్‌గా మోనా శర్మ మెప్పిస్తుంది. ఎస్సై బంటి సిరీస్ మొత్తం ఉంటారు. ఒక్కో కేసులో కనిపించే వివిధ ఆర్టిస్టులు కూడా ఆకట్టుకుంటారు. మిస్త్రీ, శరణ్య, షెహ్మత్ పాత్రలు మాత్రం సిరీస్ మొత్తం ట్రావెల్ చేస్తుంటాయి.

డిటెక్టివ్ స్టోరీలు, సస్పెన్స్ , క్రైమ్, థ్రిల్లర్‌లను ఇష్టపడే ఆడియెన్స్‌కి ఈ మిస్త్రీ నచ్చేస్తాడు. పైగా ఇందులో సీరియస్ డ్రామా కాకుండా కావాల్సినంత వినోదం కూడా ఉంటుంది. ఏడు ఎపిసోడ్స్‌లో ఏ ఒక్క చోట కూడా బోర్ కొట్టకుండా దర్శకుడు నడిపిస్తాడు. కాకపోతే ఇది సీఐడీ సీరియల్ మాదిరిగా కనిపిస్తుంది. టీవీలో సీఐడీ సీరియల్ అంటూ రోజుకి ఒక ఎపిసోడ్ వస్తుంది. ఇక్కడ ఈ మిస్త్రీలో ఏడు ఎపిసోడ్స్ కలిపి ఒక సీజన్‌లో కనిపిస్తాయి. కానీ ఈ ఏడు ఎపిసోడ్స్ వేటికవే ప్రత్యేకంగా, ఆసక్తికరంగా సాగుతాయి.

★★★

కొత్త సీరియల్

సీరియల్





# పడిలేచిన కెరటం

**యశోదా కైలాష్**

కాలానికి వేగం ఎక్కున్నట్లుగా, తనకు ఎవరితోనూ సంబంధం లేదన్నట్లుగా పరుగెడుతోంది.

మహిమ ఇంటర్ రెండో సంవత్సరంలోకి అడుగుపెట్టింది. చాలా కష్టపడి చదువుతోంది. మొదటినుండి దానికి చదువుమీద ఇంట్రెస్ట్. తల్లి చెప్పకుండానే చదువుకుంటుంది.

ఆరోజు మహిమ ఒక గంట ముందుగా ఇంటికొచ్చేసింది. ఏమిటో పొద్దుట నుండి తలనొప్పిగా ఉంటోంది. ఆ మధ్య అప్పుడప్పుడు కాస్త కళ్లు తిరుగుతుంటుంటే డాక్టర్ కి చూపించుకుంటే బి.పి కాస్త ఎక్కువ ఉన్నట్లు తెలిసింది. మీరు ఎందుకో బాగా స్ట్రెస్ లో ఉన్నారనిపిస్తోంది. దాన్ని తగ్గించుకుంటే మంచిదంటూ బి.పి కి మందులు రాసిచ్చాడు. బ్రేంచ్ మేనేజర్ గా తనకు బాధ్యతలు ఎక్కువే. తను పనిచేస్తేనే, తన స్టాఫ్ కూడా పనిచేస్తారు. అందరినీ మేనేజ్ చేయడమే కాదు, సన్నిహితంగా, స్నేహపూర్వకంగా ఉంటేనే పని జరుగుతుంది. ముక్కు సూటిగా మాట్లాడితే తన వెనుక లెక్కలేనన్ని కామెంట్లు చేస్తారు.

ఇంటికి రాగానే కాఫీ చేసుకుని రిలాక్స్ గా సోఫాలో కూర్చుని నెమ్మదిగా సిప్ చేస్తోంది. ఇంతలో కాలింగ్ బెల్ మోగింది. వాల్ క్లాక్ వైపు చూసింది. మహీ కాలేజ్ నుండి రావడానికి ఒక గంట పైనే పడుతుంది. ఎవరొచ్చారో అనుకుంటూ నెమ్మదిగా లేచి మెయిన్ డోర్ తెరిచింది. ఎదురుగా ఒక అగంతకుడు నిలబడి ఉన్నాడు. గడ్డం బాగా పెరిగి ఉన్నమూలాన కళ్లకు కళ్లజోడు ఉన్న మూలాన ఎవరో తెలియలేదు. "లోపలకు రావచ్చా మేడమ్ అనగానే" ఆ స్వరం సుపరిచితంగా అనిపించి అతనివైపు తేరిపార చూసింది.

ఆమె సమాధానంతో సంబంధం లేకుండా ఆమెను తోసుకుంటూ హాల్ లోకి వచ్చి సోఫాలో కూర్చున్నాడు. కళ్లజోడు తీసేసాడు. అప్పుడు గానీ గుర్తు పట్టలేకపోయింది.

"అతను...అతను శ్రీకాంత్!"

సోఫాలో విలాసంగా కూర్చుని ఇంటినంతటినీ పరిశీలిస్తూ,"ఇల్లు చాలా బాగా కట్టించుకున్నావే?" ఎన్ని ఇళ్లు కొన్నావేమిటి?" బాగానే సంపాదిస్తున్నావుగా!" ఎన్నైనా కొనగలవంటూ వెటకరించేసరికి మహిమ ఆగ్రహంతో ఊగిపోయింది. కళ్లల్లో నిప్పులు కురిపిస్తూ "నా అనుమతి లేకుండా లోపలికి రావడానికి నీకెంత ధైర్యం, ముందిక్కడినుండి నడువంటూ హుంకరించింది.

"అలాగే వెళ్లిపోతాను, నాకో ఏభై లక్షలు పడేయి. అర్జంట్!"

"నేనెందుకివ్వాలి నీకు తీక్షణంగా ప్రశ్నించింది?"

"ఎందుకా!" ఒకప్పటి నీ మొగుడ్ని కాబట్టి; నీకు సుఖాన్నిచ్చాను కాబట్టి; నీ బిడ్డకు తండ్రి మీ బావే అయినా, నా పేరు చెప్పుకుని చలామణి అవుతున్నావు కాబట్టి!"

"అతనన్న ఆఖరి మాటలకు మహిమ మనస్సు గునపాలతో పొడుస్తున్నట్లుగా విలవిల్లాడిపోయింది." అతన్ని చెప్పు తీసుకుని కొట్టాలన్న రోషంతో ఊగిపోయింది.

చిద్విలాసంగా సిగరెట్ పొగ వదుల్తూ నిర్లక్ష్యంగా జవాబిస్తున్న అతన్ని చూస్తుంటే మహిమకు అసహ్యం వచ్చేస్తోంది.

బాగా తాగుతున్నాడన్న నిదర్శనంగా కళ్లు ఉబ్బి ఉన్నాయి.

"చూడూ, నాకు డబ్బు చాలా అవసరం. ఎన్నో వ్యాపారాలు చేసాను. నష్ట పోయాను. నీవు డబ్బివ్వక పోతే నేను జైలుకి వెళ్లవలసి వస్తుంది".

"నీతో ఇప్పుడు నాకు ఏ సంబంధం ఉందని నీకు డబ్బివ్వాలి, అసహ్యం నిండిని గొంతుకతో అంది"

"చెప్పానుగా ఇంతకముందు."

"మన మధ్య ఉన్న బంధానికి తెర పడింది శ్రీకాంత్. కోర్టులో మన విడాకులు ఎప్పుడో అయిపోయాయి. నీకూ నాకూ ఏ సంబంధం లేదు, గెటౌట్ అంటూ" తర్జనతో మెయిన్ డోర్ వైపు చేయి చూపించింది.

"ఏమిటే ఎంత పొగరు నీకు?" బాగా సంపాదిస్తున్నానన్న గర్వం ఒంటినిండా కనిపిస్తోంది. నీవు డబ్బిచ్చేవరకు కదలనంటూ" హఠం వేసాడు.

"ఒక్క పైసా ఇవ్వను నీకు. ఏమిటే, గీమిటే అంటే ఊరుకునేది లేదు. పోలీసులకు ఫోన్ చేస్తే వెంటనే జైలులో వేస్తారు. అప్పుడు ఏభై లక్షలతో పనే ఉండదు."

"ఏమి కూసావే కుంతి ముం........!"

"దొంగ రాస్కెల్, నా ఇంటికి నా అనుమతీ లేకుండా మరీ జొరపడి నన్నే అంటావురా?"

"అవును కుంతి దాన్నే!" కానీ ఒకటి మాత్రం తెలుసుకో".

"అవిటితనం కనబడే శరీరానిది కాదు. కవ్వించి నవ్వుకునే మనుషులది, అంటే నీది, నీ మనసుది. నీవు ఇక్కడినుండి పోతావా, లేక పోలీసులకు ఫోన్ చేయనా?" ఇకనుండి నా జోలికి వచ్చేవంటే నా అసలు స్వరూపం చూస్తావురా ఇడియట్. ఇక్కనుండి ఫో ముందు!"

"పోతానే, పోతాను, నీ నుండి డబ్బెలా గుంజుకోవాలో నాకు తెలుసంటూ, టీపాయ్ మీద ఉన్న ఫ్లవర్ వాజ్ ను అందుకుని నేలకు విసిరికొట్టి వెళ్లిపోయాడు." గ్లాసుదేమో భళ్లున శబ్దం చేస్తూ ముక్కలు గా చితికిపోయి చిన్న చిన్న ముక్కలు ఆ ప్రదేశాన్నంతా విరజిమ్మాయి.

అతని ప్రవర్తనకు నిశ్చేష్టితురాలైంది. వెళ్లినందుకు "హమ్మయ్య" అనుకుంటూ అక్కడే సోఫాలో నిస్సత్తువుగా కూర్చుండిపోయింది.

కొందరు తప్పులు చేసినా కాలం గడిచేకొద్దీ వారిలో పరివర్తన వస్తుంది. కానీ ఇటువంటి మృగాలలో ఎప్పటికీ మార్పు అన్నది రాదు.

నిర్లిప్తంగా అలా కూర్చుండిపోయిన తపస్వి కి దుఖం తన్నుకొస్తోంది. అంతగా ప్రేమించానని చెప్పి, పెళ్లి చేసుకుందామని తన వెంటపడిన అతనికి తన డబ్బు, ఐశ్వర్యం మాత్రమే నచ్చింది. తనుకాదు. తామిద్దరి మధ్యనున్నది కేవలం డబ్బు బంధమేనన్న సత్యాన్ని ఎప్పటికోగానీ గుర్తించనే లేదు తను.

తనలోని ఆవేదనను పంచుకుందామని, జరిగిన విషయాన్ని తన తండ్రి

లాంటి బావకు చెప్పాలని ఫోన్ చేసింది.

బావ ఫోన్ ఎత్తగానే భోరుమంటూ ఏడ్చేసింది.

"ఏమైంది తల్లీ, ఎందుకేడుస్తున్నావంటూ సందీప్ ఆత్రంగా అడిగాడు."

"బావా శ్రీకాంత్ వచ్చి డబ్బుకావాలంటూ బెదిరించాడు. ఏభై లక్షలిమ్మంటూ నోటికి వచ్చిన కారుకూతలు కూసాడు. ఛస్తే ఇవ్వనని మొండికేసేసరికి తిట్టుకుంటూ వెళ్లిపోయాడు. పోలీసులకు ఫోన్ చేద్దామనుకున్నాను బావా. రచ్చ రచ్చ అవుతుందని, కేసులు, గొడవలు అవుతాయేమోనని భయపడ్డాను. మహీ భవిష్యత్ పై ఇటువంటి సంఘటనలు పడకూడదని సంశయించాను. సమయానికి అది లేదు కాబట్టి సరిపోయింది."

"అరెరే, అంత జరిగిందా!", మళ్ళీ వచ్చాడా, అదీ దాదాపు పదమూడు సంవత్సరాల తరువాత?" బుద్ధి, జ్ఞానం లేని పశువు అతను."

"దేనికీ భయపడకమ్మా, ఊరికే బెదిరిస్తాడు గానీ, అతనికీ తెలుసు, పోలీస్ లకు ఫోన్ చేస్తే అతన్నే తీసుకుపోతారని. నీవు భయపడిపోతూ ఎంతో కొంత రాలుస్తావేమోనని భావించాడు. కానీ నీవు గట్టిగా బెదిరించేసరికి వెళ్లిపోయాడు. అతనికి డబ్బు దొరికే మార్గాలన్నీ మూసుకుపోయిన మూలాన, ఆఖరి అస్త్రం నీ మీద ప్రయోగించి ఉంటాడు. నీవు అదే ధైర్యంతో ఉండు తపస్వీ."

"నీకు మేము లేమా తల్లీ!" బావ అంత ఆత్మీయంగా మాట్లాడుతుంటుంటే ఇంకా దుఃఖం ఎక్కువైంది తపస్వికి.

"అసలు నేనే నీకు ఫోన్ చేయాలనుకుంటుంటే నీవే చేసావు. వినోద్ కి హైద్రాబాద్ లో జాబ్ వచ్చింది. కేంపస్ లో సెలక్ట్ అయ్యాడు. మీ అక్కకు వంటమనిషి కావాలని, ఎవరైనా నమ్మకం గా పనిచేసే వాళ్లు ఉంటే పంపమని ఫోన్ చేసావుట ఆ మధ్య. మీ వంట మనిషి మానేసిందని నీవు చెప్పేసరికి మీ అక్క ఒకటే బాధపడిపోయింది. "అయ్యో మా చెల్లి ఎలాగ చేసుకోగలదో అంటూ!". ఆఘమేఘాలమీద జల్లెడ పట్టేసి ఒక మంచి వంటమనిషిని మాట్లాడింది. పాపం పెద్దావిడ. ముందూ, వెనుకా ఎవరూ లేరట. రెండు రోజుల్లో వినోద్ ఆమెను తీసుకుని నీ దగ్గరకు వస్తాడు."

"బావా ఎంతటి శుభవార్త చెప్పావు. వినోద్ ఇంక ఇక్కడే మా ఇంట్లోనే ఉండి ఆఫీస్ కు వెడ్తాడు. హాస్టల్, గెస్టల్ అంటే ఊరుకోనని చెప్పు."

"అలాగే, మీతోనే

ఉంటాడు!" మీ అక్క అప్పుడే ప్లేన్లు వేసేస్తోంది తెలుసా?" నా సర్వీస్ ఇంకా రెండు సంవత్సరాలు ఉంది కదా. వినోద్ కెలాగూ హైద్రాబాద్ లో జాబ్ వచ్చింది కాబట్టి, మీరూ నేను మాత్రం ఒంటరిగా ఇక్కడెందుకు? అక్కడో ఫ్లేట్ కొనేయండి. అందరం ఒకేచోట ఉండచ్చు, మా చెల్లికూడా అక్కడే ఉంది కదా అని."

"బావా, ఎంత మంచి ఆలోచన!" నేను ఆరోజు కోసం ఎప్పుడా, ఎప్పుడా అని ఎదురుచూస్తూంటాను."

"ఎలా ఉంది మా బంగారుతల్లి?"

"దానికేం బావా, బాగుంది. బాగా చదువుకుంటోంది. వినోద్ వస్తున్నాడంటే ఆనందంతో ఎగిరి గంతులేస్తుంది."

"అది కాలేజ్ నుండి వచ్చే వేళ అయింది బావా. ఉంటాను మరి. తరువాక మాట్లాడతానంటూ ఫోన్ పెట్టేసింది."

మహీ వచ్చేసరికి ఇల్లంతా శుభ్రం చేసి, తనుకూడా ఫ్రెష్ గా తయారయింది. మహీ సునిశిత దృష్టి ని తప్పించుకోడం కష్టం.

(ఇంకా ఉంది )



# వారసులు

ఈదర శ్రీనివాస రెడ్డి

“ఏవండీ, ఏమిటీ మొద్దు నిద్ర… అవతల మీ చెల్లెలు ఇప్పటికి నాలుగు సార్లు ఫోన్ చేసింది… “విసుక్కుంది కమల

“విషయం ఏమిటో కనుక్కోకపోయావా? అన్ని సార్లు ఫోన్ చెయ్యక పోతే… “ముసుగు తీయకుండానే. జవాబిచ్చాడు వామన రావు

“మీ అన్నయ్యగారు చనిపోయారట…” నింపాదిగా చెప్పింది కమల

ఆ మాటలు విన్న నామన రావు ఒక్క ఉదుటున పైకి లేచి” ఆ మాట ఇప్పుడా చెప్పేది? “ అంటూ భార్య వంక కోపంగా చూసాడువంక కోపంగా చుసాడు

“ఆ విషయం మీ చెల్లెల్ని అడగండి. మూడు సార్లు చేసింది కాని, విషయం చెప్పదు . చివరకు గట్టిగా  అడిగితే.. ఇప్పుడు చెప్పింది… “తన తప్పేమిలేదు అన్నట్టు భర్త మొహం మీదే చెప్పింది కమల

వెంటనే మంచం మీదనుండిలేచి, పక్కనే టేబుల్ మీద వున్న మొబైల్ తీసుకుని చెల్లెలు రజని కి ఫోన్ చేసాడు

చెల్లెలు ఫోన్ తీయగానే, "ఏరా రజనీ నేవిన్నది నిజమేనా... "అంటూ అడిగాడు

"నిజమేరా?.. నీకు ఫోన్ చేస్తుంటే లైను కలవట్లేదట.. అందు కని నాకు చేసింది వదిన "సమాధానం ఇచ్చింది రజని

"ఎప్పుడు పోయారట

"ఒక రాత్రి నిద్రలోనే పోయారట.. తెల్లారి లేచి చూస్తే మనిషిలో చలనం లేదట... " చెల్లెలి సమాధానం

పక్క నుంచి వింటున్న కమల, "అదృష్ట వంతులు అలాంటి చావు అందరికీ రాదు ..." అంటూ గొణిగింది

"ఏమదృష్టం లే మనకులాగా ఆయనకు పిల్లా ..జెల్లా .. ఒంటరి బతుకులు..బతుకుతున్నారు ..ఇప్పుడు చూడు కొరివి ఎవరు పెడతారు "వామనరావు భార్య వంక చూస్తూ వెటకారంగా అన్నాడు

ఫోన్లో ఆ మాటలు విన్నదేమో, "అవున్రా నేను ఎన్నిసార్లు చెప్పాను మావాడిని దత్తత తీసుకోమని విన్నాడా.. ఇప్పుడు చూడు " ఎత్తిపొడుస్తూ అన్నది రజని "

" ఆ మాటకొస్తే నా కూతురు లేదా ఏమిటి..."అంటూ చెల్లెలి నోరు ముయించ బోయాడు

"నీ కూతురు కొరివి పెట్టటానికి పనికి రాదు గా ?..'సాగ దీసింది రజని

" ఆ మాటకొస్తే మీ వాడు మాత్రం ఎలా పెడతాడు ఇంటి పేరు వేరు కదా ...సరే సరే ఇంతకీ కార్యక్రమం ఎప్పుడంట.. "ఆ చర్చను ముగిస్తూ అడిగాడు వామనరావు

"ఎప్పుడేముంది.. మనం ఎప్పుడు వెళితే అప్పుడే.. మనం తప్ప ఇంకెవరున్నారు అయిన వాళ్ళు... " రజని గొంతులో ఏదా ధీమా తారికిసలాడింది.

'వదిన తరుపు వాళ్ళు ... "అడిగాడు వామనరావు

" నాకు తెలిసినంతవరకు ఆవిడకు ఎవరూ తోటుట్టువులు లేరు ... వస్తే గిస్తే ఎవరన్నా దూరపు బంధువులు రావాలి' తనకు తెలిసింది చెప్పింది రజని

'ఏం మనుషులో ఏమో... కనీసం పోయేటప్పుడు ఓ నలుగురి అవసరం వస్తుంది అనే

విషయం గుర్తుంచు కోరు... ఎంతసేపటికి తమ కడుపు తమస్వార్థం తప్ప" అంటు గొణుక్కున్నాడు నామనరావు

"అవున్రా అన్నయ్య ఇప్పుడు చూడు తలకొరివి పెట్టేవాడు లేకుండా పోయాడు ...అదే నా కొడుకుని ... "రజని మాటలు పూర్తి కాక ముందే

" ఏం, నేను లేనా ఏమిటి.. అన్నయ్య కు కొరివి పెట్టటానికి.. "గొంతు పెద్దది చేసి అరిచినట్టు చెప్పాడు నామన రావు

"ఒరేయ్, నేనప్పుడే అనుకున్నా.. నువ్వు ఇలాంటి దేదో చేస్తావని... తలకొరివి పెట్టాను కదా అని అన్నయ్య ఆస్తి కొట్టేద్దామని చూస్తున్నావేమో.. అదేమి కుదరదు ... నాకు రావాల్సిన వాటా రావాల్సిందే" రజని కూడా గొంతు పెంచింది

" నీకెందుకు వస్తుంది వాటా ....నిన్ను చదివించి , భారిగా కట్నం ఇచ్చి పెళ్లి చేసాడు ..."ఇంకేమి ఇవ్వాలి

" అలా అయితే నీ కుతురికి కుడా పుట్టినప్పుడే బ్యాంకు లో 5లక్షలు ఫిక్స్డ్ చేసాడుగా .."మాటకు మాట జవాబిచ్చింది రజని

'అవన్నీ అనవవసరం.... అన్నకు తమ్ముడిగా ఆయన అస్తులన్నిటికి .... వారసుడిని నేను .నేనే హక్కు దారుడిని.. "అరిచినంత పని చేసాడు వామనరావు

ఆ అరుపులు వింటున్న కమల,"ఇప్పుడు అవన్నీ ఎందుకండి.. అమన భార్య ఇంకా బతికే వుంది. ముందు జరగాల్సింది చూడండి... "అంటూ కసిరింది.

★★★★★

రాఘవరావు ఉద్యోగంలో చేరిన ఏడాదికే తల్లిదండు) లిద్దరూ ఒకరి తరువాత ఒకళ్ళు కూడబలుక్కున్నట్లు ఆ భాగావతుడిని చేరుకున్నారు . దానితో ఇంటర్ చదువుతున్న వామనరావు, టెన్త్ చదువుతున్న చెల్లెలు రజని బాధ్యతలు రాఘవరావు మోయక తప్పలేదు.

వాళ్లిద్దరి చదువులు పూర్తయి, ఒకింటి వాళ్ళు అయ్యేంత వరకు తన పెళ్ళిని వాయిదా వేసుకున్నాడు. అవన్నీ పూర్తయ్యేదాకా కాలం ఆగదు కదా? రాఘవరావు వయస్సు కూడా పెరగడంతో ఎవ్వరూ పిల్లని ఇవ్వటానికి ముందుకు రాలేదు



చివరకు, అప్పటికే భర్త మరణించి ఆదరణ  కరువై, తమ ఆఫీసులోనే  పనిచేస్తున్న సుమతి పరిచయం అవ్వటంతో, వేరే కులం అయినా వద్దని అందరూ వారిస్తున్నా, గుడిలో గుట్టు చప్పుడుకాకుండా పెళ్ళి చేసుకున్నాడు రాఘవరావు ఎవరికి చెప్పకుండా

అసలు తమ అన్నయ్య పెళ్ళి చేసుకోకుండా తమకే అంకితం అవుతాడు అని అనుకున్నారో ఏమో జీవితాంతం, అప్పటి నుండి, తమ్ముడు వామనరావు, చెల్లెలు రజని సుమతి తక్కువ కులం కావటం తో రాఘవరావు పట్ల చిన్న చూపు చూడటమే కాక ,రాక పోకలు కుడా తగ్గించారు.

రాఘవరావు అదృష్టమో, దురదృష్టమో లేక అప్పటికే ఇద్దరూ జీవితంలో మోయలేని బరువులు మోయటం వల్ల రాఘవరావు దంపతులే వద్దనుకున్నారో ఏమో మరి ... వాళ్లకు పిల్లలు పుట్టలేదు.

అప్పటి నుండి తమపిల్లల్ని దత్తత తీసుకోమని అడగటం మొదలు పెట్టారు వామన రావు, రజని వామనరావుకి ఆడిపిల్ల, మగపిల్లలులేరు. అందుకని రజని తన కొడుకుని దత్తత తీసుకోమని వెంటపడేది.

కాని రాఘవరావు మాత్రం వాళ్లిద్దరి అభ్యర్ధనలను తిరస్కరించటంతో, అప్పటికే అంతంత మాత్రంగా వున్న వాళ్ళ అనుబంధాలు మెల్లాగా కరిగిపోసాగాయి.

మనుషులకు లేనిది, జంతువులకు వున్నది కృతఘ్నుత, విశ్వాసం. గుప్పెడు మెతుకులు విసిరితే  జీవితాంతం మన మట్టా తిరుగుతాయి జంతువులు. కాని మనుషులు, పెంచి పెద్ద చేసి, పెళ్ళిళ్ళు చేసి, జీవితాన్ని ఇచ్చిన అన్నయ్యకు కృతఘ్నుతతో వుండటం మాని .. ఇంకా ఏదో ఆశతో తమ పిల్లల్ని దత్తత తీసుకోలేదని దూరంగా వుండటం మొదలు పెట్టారు అన్నా చెల్లెళ్ళు,

★★★★

“మన పెళ్లయిన దగ్గర నుండి, మీ అన్నయ్యను పిలిచి ఏనాడన్నా కడుపునిండా భోజనం పెట్టారా ?.... భర్త ను నిలదీసింది కమల

సమాధానం దొరకక మౌనంగా వుండి పోయాడు వామనరావు

“పోన్, మీ అన్నయ్య పెళ్ళి చేసుకున్న తరువాతన్నా , ఒక్కరోజున్నా మీరు గాని, మీ చేల్లెలు కాని ఇంటికి పిలిచి ఓగుడ్డ ముక్కన్నా కొనిచ్చారా? ‘ వామనరావు తప్పు ఎత్తి చూపింది



కమల

“మనకంటే పిల్లలు, వాళ్ళ గాడవతోనే సరిపోతోంది ...అయినా ఆయనా మనం ఒకటేనా? “ సమర్ధించుకోబోయాడు వామనరావు

“దయన్న కూడా అలా అనుకునుంది. ఇప్పుడు మీరు 6 ఎక్కఉండే వాళ్ళు ... ఆయన ‘ 2. ఆయన స్వార్థం ఆయన చూస్తు కుని, పెళ్ళి చేసుకునుంటే.. మీరిద్ద రూ రోడ్డున పడే వాళ్ళు ‘ భర్తకు వాస్త వం చెప్పింది కమల

“ఇప్పుడు జరిగిపోయినవి తలుచుకోవటం అవసరమా... అందుకే కదా ఆయనకు తలకొరివి పెడతానంటోంది”

“మీరెందుకు తలకొరివి పెడతారంటున్నారో నాకు, తెలియదా? తలకొరివి పెట్టిన వాడే వారసుడి కింద లెక్క. ఆ హక్కుతో మీ అన్నయ్య ఆస్తి కొట్టేయాలని చూస్తున్నారు... అంతేగా” వామనరావు ఆలోచనను బయటపెట్టింది కమల

ఆమాటలకు తేలు కుట్టిన దొంగలా, “ఆయనేమి కోట్లు సంపాదించలేదు నేను దోచుకోటానికి. నాకు తెలిసి నంత వరకూ ఊళ్ళో వాళ్ళను ఉద్ధరించటానికీ ఆయన జీతం మొత్తం ఖర్చు పెట్టేవాడని చెపుతారు “ తనీమి ఆశించటం లేదన్నట్టు భార్యకు సంజాయిషీ ఇచ్చాడు □

“ఇప్పటికై నా మించి పోయింది లేదు. మీ అన్నయ్య మీకు చేసిన సహాయానికి రుణం తీర్చుకునే అవకాశం భగవంతుడు ఇచ్చాడు. ఇప్పడన్నా ఆయన రుణం తీర్చుకోండి.. లేక పోతే మనము మనుషులం అన్న మాటకు అర్ధం లేకుండా పోతుంది”తను చెప్పాల్సింది చెప్పింది భర్తకు కమల ఖరాకండిగా

మనుషుల్లో మార్పు అంత త్వరగా రాదు అనటానికి గుర్తుగా... వామనరావు భార్యకు సమాధానం ఏమి ఇవ్వకుండా మౌనంగా వుండి పోయాడు

★★★★

వామన రావు కుటుంబం, చెల్లలు రజని కుటుంబం అందరూ కలసి రాఘవరావు చివరి చూపులు చూడటానికి ఇన్నోవా బాడుగకు మాట్లాడుకుని బయల్దేరారు .

మార్గ మధ్యంలో ఓ రెండు సార్లు ఫోన్ చేసింది సుమతి, “ఎంత దాకా వచ్చారని’

"అక్క ఫోన్ చేస్తోంది. ఎక్కడదాకా వచ్చాము ... ఎంత సేపు పడుతుందని... అడుగుతుంది" భర్త వంక చూస్తూ అన్నది కమల

"ఆవిడ అలాగే అంటుంది ఒదినా... అన్నయ్యను చూడటానికి ఎవ్వరూ వచ్చి వుండరు ,మనం వస్తామో రామో అని ఆవిడ కంగారు .... తలకొరివి పెట్టాలిగా .. ఆఖరి ప్రయాణానికి నలుగురు మనుషులు కావాలిగా... అందుకే అంత కంగారు" వెనుకనుంచి సీట్లో ఉన్న రజని బదులిచ్చింది. నమెకెనుంచి

" అవునవును"అంటూ చెల్లలికి వంతపాడాడు వామనరావు కూడా,

"మనం వెళ్ళేంత వరకు అక్కడ ఏ కార్యక్రమం జరగదు.. కంగారు పడకండి అక్కయ్య "అంటూ వాళ్ళతో జతకలిసాడు రజిని భర్త

'ఇక వీళ్ళు మారరు.. "అని మనసులోనే తిట్టుకుంట మౌనంగా వుండి పోయింది కమల

★★★★

అందరూ రాఘవరావు ఇల్లు చేరుకునేసరికి పెద్ద ఊరేగింపు ఎదురొచ్చింది. తమ కారు పక్కకు తప్పించి, ఎవరిదా  ఆ ఊరేగింపు అన్నట్టు, కారు అద్దాలలో నుంచి తొంగి చూసారు అందరు

ఓ పెద్ద లారీ మీద రాఘువరావు పార్టీవ దేహం పడుకోబెట్టి వుంది, పక్కనే సుమతి మార్చుని వుంది ఏడుస్తూ .చుట్టి అనేక మంది పిల్లలు, శవం మీద పూలు చల్లుతున్నారు. అందరూ పది, పదిహేను సంవత్సరాల వాళ్ళే . వాహనం వెనకాల ఓవందమంది దాకా మౌనంగా అనుసరిస్తున్నారు.

ఆ దృశ్యం చూసిన వామన రావు కి , రజిని, ఆమె భర్త తిరుపతి రావుకి నోట మాట రాలేదు.

శవాన్ని తీయటానికి నలుగురు మనుషులు కూడా రారు, తమకోసం ఎదురు చూస్తూ వుంటారు లే  అనుకున్న వాళ్ళ అహంకారం, ఆ దృశ్యం కళ్ళలో పడిగానే నీరుగారి పోయింది.

అందురూ మౌనంగా కారు దిగి ఊరేగింపును అనుసరించారు నడుచుకుంటూ వెనకాలే

ఉరేగింపు మహాప్రస్థానం చేరుకోగానే, వాహనం పైనున్న పిల్లలే నెమ్మదిగా రాఘువరావు దేహాన్ని దింపి  కింద పడుకో బెట్టారు. "వారసులు ఎవరన్నా వుంటే వచ్చి శవాన్ని తీసుకచ్చి

చితి మీద పడుకోబెట్టండి... " అని అక్క ఉన్న కాటి కాపరి అనటంతో వామనరావు, రజిని ఆమె భర్త పిల్లలు కమల అందరూ ముందుకు రాబోయారు. కాని ఇంతలోనే అక్కడున్న పిల్లలందరూ, రాఘవరావు శవాన్ని భుజాలకెత్తుకుని ముందుకు నడవసాగారు.

ఈలోపు వామన రావు దబదబా వెళ్ళి, పక్కనే వున్న కుళాయి కిందకూర్చుని వళ్ళు తడుపుకుని వచ్చాడు, తలకొరివి పెట్టటానికి అన్నట్టు.

కాని అప్పటికే ఓ పదేళ్ళ కుర్రాడు తడిబట్టలాతో , నీళ్ళ కుండతో చితి పక్కనే నిలబడి వుండటం చూసిన నామనరావుకి నోట మాట రాలేదు

అంతలోనే తేరుకుని, "మా అన్నయ్య అనాథకాదు. ఊళ్ళో వాళ్ళు ఎవరో కొరివి పెట్టటానికి, మా అన్నయ్యకు నెనున్నాను అంటూ కుర్రాడి చేతిలోవున్నా నీళ్ళ కుండను అందుకో బోయాడు

'ఆగండి మరిదిగారు, మీ అన్నయ్య ఆఖరి కోరిక మీదే ఇదంతా జరుగుతోంది. మీరు పక్కకు

తప్పుకోండి... "అన్నది సుమతి అందరూ వినేట్టు

ఆ మాటలు విన్న వామన రావు చేసేదేమిలేక , అక్కడ ఉన్న వాళ్ళ వంక చూస్తూ ," మీరన్న చెప్పండి .." అన్నాడు

అక్కడ వున్న గుంపులో ఓ పెద్దాయన, "అదేమిటమ్మా ఎక్కడైనా వారసులే కొరివి పెడతారు, లేక పోతే చచ్చిన వాళ్ళ ఆత్మ క్షోభిస్తుంది. మీరు చేస్తోంది తప్పు " అంటూ నచ్చ చెప్పబోయాడు

" వారసులంటే కేవలం రక్త సంబంధీకులో లేక అస్తులకు వారసులో మాత్రమే కాదు, ఎవరైతే తమ ఆశయాలను అర్ధంచేసుకుని తగినట్టు నడుచుకుంటారోవాళ్ళే వారసులు .ఇక్కడున్న ఈ అనాథ పిల్లలందరూ అయన వారసులే. ఆయన కోరిక మేరకే ఈ పని చేస్తున్నా "అంటూ సుమతి ముందుగాన్ ఇటువంటిది ఏదో జరుగుతుందని ఉహించి , అప్పటి దాకా తన చేతి లో ఉన్న పర్సులో దాచుకున్న ఓ ఉత్తరాన్ని తీసి ఆ పెద్దాయనకు అందించింది .

ఆ ఉత్తరం చదివిన పెద్దాయనకు ఏమి మాట్లాడాలో అర్ధంకాక మౌనంగా మిన్నకుండి పోయాడు.

దానితో ఇంకయెవ్వరు అడ్డుచెప్పక పోవటంతో జరగాల్సిన కార్యక్రమాన్ని కాటికాపరి చక



చకా జరిపించ సాగాడు

జరుగుతున్నదంతా మింగుడు పడని వామనరావు మెల్లగా పెద్దాయన పక్కన చేరి, నవ్వుతూ ఆయన చేతిలోని ఉత్తరాన్ని తీసుకుని, సమూహం నుండి పక్కకు జరిగి చదవసాగాడు

వామనరావు కంటే ఎక్కువ టెన్షన్తో వున్న రజని కూడా వామన రావు వెనుక చేరి కళ్ళతో ఉత్తరాన్ని చదవసాగింది, అప్పటిదాకా జరుగుతున్నదంతా మౌన ప్రేక్షకురాలిగా చూస్తున్న రజని

★★★

" నాకు ఉద్యోగం వచ్చేనాటికి, నేనునా తమ్ముడు చెల్లి అనాథలుగా మిగిలిపోయాము. మాతల్లి తండ్రులిద్దరూ మరణించటంతో కష్టపడి తమ్ముడిని , చెల్లిని పెంచి పెద్ద చేసి పెళ్ళిళ్ళు చేసి జీవితంలో స్థిర పడేట్టు చేసాను. అప్పటికీ గాని నాకు ఈ సమాజంలో అనాథలైన వాళ్ళు పడే కష్టాలు అర్థం కాలేదు. అందుకనే వాళ్ళకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాను. అదే విషయం సుమతికి కూడా చెప్పాను. సుమతి అర్థం చేసుకోవటమేకాక, నా ఆశయానికి పిల్లల్ని కంటే ఎక్కడ అడ్డువస్తారో అని, తన గర్భసంచి తొలగించుకుని నాకు అండగానిలబడింది. ఈ విషయాలేవి తెలియని నా తమ్ముడు, చెల్లెలు మాత్రం వాళ్ళ పిల్లల్ని దత్తత తీసుకోమని ఇబ్బంది పెట్టారు. తీసుకోనందుకు నాతో మాట్లాడటం కూడా మానేశారు. అయినా బాధపడలేదు. నేను, నా భార్య నలుగురు అనాథ పిల్లలకు అండగా నిలవాలని నిర్ణయించుకున్నాము. అందుకే అనాథాశ్రమాన్ని దత్తత తీసుకుని నడుపుతున్నాము. రేపు నేను మరణించినా నా ఆశయం మరణించకూడదు. అందుకే అనాధాశ్రమంలోని పిల్ల లే నాకు తలకొరివి పెట్టాలి. ఈ విషయం ప్రపంచానికి తెలియాలి, అప్పుడే నా ఆశయం ముందుకు వెళుతుంది.

ఇట్లు

రాఘవరావు

ఉత్తరం చదవటం పూర్త య్యే సరికి వామన రావు, రజని కళ్ళలో కన్నీటి వర్షం ధారాపాతంగా కురవసాగాయి.

ఉత్తరం                                    చదవకపోయినా, ఏమిరాసి వుంటుందో ఊహించిన కమల భర్త చేయి పట్టుకుని," వెళ్దాం  పదండి ' అన్నది అక్కడ ఉంది ప్రయోజనం లేనట్టు

అప్పటికే సిగ్గు తో చచ్చిపోయిన వామనరావు కమల వెంట నడుస్తూ , వదిన గారి వంకా చూస్తూ చేతులు రెండు  జోడించాడు క్షమించమన్నట్టు . వామనరావు కళ్ళలో పశ్చాత్తాపం కొట్టొచ్చినట్టు కనపడింది సుమతి కి .

★★★★





# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

. దేవాలయంలోని దేవుడిని దర్శించుకున్న తరువాత తీర్థం.. ప్రసాదం ఇస్తారు. చాలామంది ఎవరికి ఇష్టం వచ్చినట్లు తీసుకుంటారు. కొంతమంది తీర్థం తీసుకున్న చేతిని తలపై తుడుచుకుంటారు. ప్రసాదాన్ని మొత్తం ఒకేసారి నోట్లో వేసేసుకుంటారు. ఇలా చేస్తే చాలా అపచారమని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. మరి సాధారణంగా తీర్థాన్ని ఉద్దరణితో (స్పూన్) మూడు సార్లు ఇస్తారు. ఆలయాలకు వెళ్తాము కానీ అక్కడ ఇచ్చే దేవుడి ప్రసాదాలను ఎలాతినాలో చాలామందికి తెలియదు . శివయ్య గుడిలో బిల్వ తీర్థం ఇస్తే...వెంకయ్య గుడిలో తులసిదళం తీర్థం ఇస్తారు కొంతమంది స్వయంగా చేతిలో తీసుకుంటారు... ఇంకొంతమంది వేరొకరి చేతి నుండి వారి చేతుల్లోకి ఒంపుకుంటారు.. గుళ్లోకి వెళ్లినప్పుడు తప్పకుండా తీర్థం తీసుకోవాలి. తీర్థాన్ని తీసుకునేటప్పుడు... మగవారు తన భుజంపై ఉన్న ఉత్తరీయం లేదా కండువాను, ఆడవారు తమ చీర లేదా చున్ని పైట కొంగును ఎడమ చేతిలో నాలుగు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. ఆ తరువాత ఎడమచేతిపై కుడి చేతిని పెట్టి.. బొటన వేలు మడిచి దానిపై చూపుడువేలును నడిమి వ్రేలి క్రింద కణుపునకు పెట్టి గట్టిగా నొక్కి పట్టి తీర్థం క్రింద పడనీయకుండా.. నోటి శబ్దం.. రాకుండా ....ఓం అచ్యుత, అనంతా, గోవిందా అనే నామాలను స్మరిస్తూ భక్తిశ్రద్ధలతో వినమ్ర పూర్వకంగా త్రాగాలి. తీర్థం తాగేటప్పుడు చేతిలోకి తీసుకున్న తరువాత రెండు కళ్లకు చూపించి.. దేవుడిని స్మరిస్తూ తాగాలి. చాలామంది తీర్థం తాగాక తలపై తుడుచుకుంటారు. అలా చేయకూడదు.... ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు. మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణం చేసిన వారమవుతాం. రెండు చేతులను ఒకదానికొకటి తుడుచుకోవాలి. తీర్థం త్రాగునప్పుడు జుర్రుమని శబ్దం రాకుండా తాగాలి. అయితే అసలు తీర్థం మూడు సార్లు ఎందుకు తాగాలో అనే విషయం చాలామందికి తెలియదు. మొదటి సారి తీసుకునే తీర్థంతో శారీరక, మానసిక శుద్ధి జరుగుతుంది. .. రెండోసారి తీర్థం న్యాయ ధర్మ ప్రవర్తనలు చక్కదిద్దుకుంటాయి...మూడోది పవిత్రమైన పరమేశ్వరుని పరమ పదం అనుకుంటూ తీసుకోవాలి.

# పిల్లల సైన్స్ కథలు ..




## రుడాల్ఫ్ డీజిల్

రుడాల్ఫ్ డీజిల్ (జననం మార్చి 18, 1858, పారిస్ , ఫ్రాన్స్) సెప్టెంబర్ 29, 1913న ఇంగ్లీష్ ఛానల్‌లోని సముద్రంలో మరణించారు. రుడాల్ఫ్ డీజిల్ ఒక జర్మన్ థర్మల్ ఇంజనీర్, అతను అంతర్గత దహన శక్తిని కనుగొన్నాడు. డీజిల్ తన సమయాన్ని ఎక్కువగా కార్నోట్ చక్రం యొక్క సైద్ధాంతిక సామర్థ్యాన్ని చేరుకునే అంతర్గత దహన యంత్రాన్ని అభివృద్ధి చేయడంలో నిమగ్నమయ్యాడు . కొంతకాలం అతను అమ్మోనియాను ఉపయోగించి విస్తరణ ఇంజిన్‌తో ప్రయోగాలు చేశాడు. 1890లో, ఆ సంవత్సరంలో అతను బెర్లిన్‌లోని లిండే సంస్థతో కొత్త పదవికి మారాడు , డీజిల్ ఇంజిన్ కోసం ఆలోచనను రూపొందించాడు . 1892లో జర్మన్ డెవలప్‌మెంట్ పేటెంట్‌ను పొందాడు .మరుసటి సంవత్సరం థియరీ ఉండ్ కన్స్ట్రక్షన్ ఐన్స్ రేషనల్లెన్ వేరెమోటర్స్ ( థియరీ అండ్ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఎ రేషనల్ హీట్ మోటార్ ) అనే శీర్షికతో తన ఇంజిన్ యొక్క వివరణను ప్రచురించాడు . మాస్చినెన్‌ఫాబ్రిక్ ఆగ్స్‌బర్గ్ మరియు క్రుప్ సంస్థల మద్దతుతో, అతను పెరుగుతున్న విజయవంతమైన మోడళ్ల శ్రేణిని ఉత్పత్తి చేశాడు, 1897లో 25-హార్స్‌పవర్, ఫోర్-స్ట్రోక్, సింగిల్ వర్టికల్ సిలిండర్ కంప్రెషన్ ఇంజిన్‌ను ప్రదర్శించడంలో ఇది ముగిసింది. డీజిల్ ఇంజిన్ యొక్క అధిక సామర్థ్యం, దాని తులనాత్మక సరళతతో కలిసి, దానిని తక్షణ వాణిజ్య విజయంగా మార్చింది. రాయల్టీ ఫీజులు దాని ఆవిష్కర్తకు గొప్ప సంపదను తెచ్చిపెట్టాయి.

# తాతయ్య కథలు ..





## దేవుడే కాపాడుతాడు

అనగనగా ఒక నది గట్టున ఒక ఊరు వుండేది. ఊళ్ళో జనాలంతా ప్రశాంతంగా, కలిసి కట్టుగా ఉండేవారు.

ఆ ఊళ్ళో ఒక గుడి వుండేది. రోజు గ్రామ ప్రజలు ఆ ఊళ్ళో పూజలు చేసేవారు. గుడిలో పూజారిని ఆదరించి వారు.

అలాంటి పండంటి ఊళ్ళో ఒక సంవత్సరం ఉద్ధృతం గా వర్షాలు పడి, నది పొంగి, వరదలు వచ్చాయి. ఊరంతా నీళ్ళు నిండి పోవడం మొదలయ్యింది.

ఊళ్ళో వున్న వారంతా వరదనుంచి తప్పించుకోవటానికి, తమ ఇళ్ళను వదిలేసి పయి ప్రాంతాలకు బయలుద్యారారు.

అందులో ఒక పెద్దమనిషి గుడి వైపు పరిగెత్తి అందులోని పూజారి గారిని కూడా వారితో వచ్చేయమని ప్రాధేయ పడ్డాడు– “వరద నీళ్ళు ఊళ్ళోకి వచ్చేసాయి, ఇంటి గడపల దాకా నీళ్ళున్నాయి, పరిస్థితి ప్రమాదకరంగా వుంది. మేము అందరం ఊరు వదిలి వెళ్లి పోతున్నాము, మీరు కూడా మాతో వచ్చేయండి!”

ఆ పూజారి ప్రశాంతంగా, “నా గురించి దిగులు పడకండి, నేను నిత్యం సేవించే నా స్వామే నన్ను కాపాడుతాడు. మీరు వెళ్ళండి.” అన్నారు. ఈ మాట విని ఆ పెద్దమనిషి వెళ్ళిపోయాడు.

కొంత సేపటికి నీళ్ళు నడుము దాకా వచ్చేసాయి. పూజరిగారు గుడి గట్టున నుంచొని జపం చేసుకుంటుంటే ఒక గుర్రపు బండిలో పోతున్న వారు కొంత మంది ఆగి, పూజారిగారిని కూడా బండి యెక్క మన్నారు. కానీ పూజారిగారు మట్టుకు, “నన్ను దేవుడే కాపాడతాడు!” అని గుడిలోనే వుండిపోయారు. ఇంకొంచం సేపటికి నీళ్ళు మెడ దాకా వచ్చేసాయి. పడవలో ప్రయాణం చేస్తున్న కొందరు చూసి వారితో వచ్చేయమని బ్రతిమాలుకున్నారు. “మీరు ఇంకా ఇక్కడే వున్నారా! ఇక్కడ వుండడం చాలా ప్రమాదం, నీళ్ళు చాలా వేగంగా వచ్చేస్తున్నాయి, మీరు మాతో రండి!” అన్నారు.

కాని వారితో కూడా పూజరిగారు, “మీరు వెళ్ళండి, నన్ను దేవుడే కాపాడతాడు” అన్నారు. చలితో వణుకుతూ ఆ పూజారి ముక్కు దాకా నీళ్ళు వచ్చేసరికి ఇంక ఖంగారు పడ్డాడు. అతి త్వరలో గుడి మొత్తం నీళ్ళు నిండిపోయాయి. పూజరిగారు దేవుడి ధ్యానం చేసుకుంటూనే గుడి గోపురం ఎక్కి కూర్చున్నారు. కొంత సేపటికి దిగులు మొదలయ్యింది. ఎప్పటికీ వాన ఆగటంలేదు, చలి గా వుంది, నీళ్ళ ప్రవాహం ఎక్కడా ఆగేలా కనిపించటంలేదు.

“దేవుడా! నేను నీకు ఏమి తక్కువ చేసాను? రోజు శ్రద్ధగా పూజలు చేసాను. నిన్నే నమ్ముకున్నాను! అయినా నన్ను కాపాడడానికి రావేంటి!” అని దేవుడితో ఫిరియాదు చేసుకోవడం మొదలెట్టాడు.


దేవుడు ప్రత్యక్షం అయ్యాడు. “మూర్ఖుడా! నీకు మనిషిని పంపించాను, బండిని పంపించాను, పడవను పంపించాను! నువ్వే రాకుండా ఇక్కడ తిష్ట వేసావు. నువ్వు నన్ను గుర్తు పట్టకపోతే అది నా తప్పా?” అని మందలించి మాయమయిపోయాడు.పూజారికి వెంటనే గ్యానోదయం అయ్యింది. చేసిన పొరపాటు గ్రహించి, క్షమాపణ కోరాడు.

కొంత సేపటికి మరో పడవలో కొంత మంది కనిపించారు. “పూజారి గారు! మీరు ఇంకా ఇకాడే వున్నారని తెలిసింది, మాతో రండి, ఇక్కడ వుండడం మంచిది కాదు!” అన్నారు.

పూజారి గారు మరో మాట మాట్లాడకుండా పడవ ఎక్కి ప్రాణాలను కాపాడుకున్నారు.

★★


# సృజన









**దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి**



## తేడాలు కనిపెట్టండి



## తప్పులు కనిపెట్టండి



**బొమ్మకు రంగులు వెయ్యండి**





# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....



కొలుకుల చంద్ర శేఖర్




ఈ నెల మీకు మంచి సమయం ఉంటుంది. గ్రహాల సంచారం, ముఖ్యంగా నెల రెండవ భాగంలో, విజయం, అభివృద్ధి మరియు పాత సమస్యల పరిష్కారాన్ని సూచిస్తుంది. శని సంచారం కొన్ని ఖర్చులకు కారణం కావచ్చు, కానీ మొత్తం మీద మీ జీవితంలోని అనేక రంగాలలో పురోగతికి శక్తి చాలా అనుకూలంగా ఉంది.




ఈ నెల మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. శని మరియు గురుని బలమైన స్థానాలు ఆదాయం మరియు వృత్తి విషయాలలో నిరంతర మద్దతును వాగ్దానం చేస్తున్నాయి, కానీ వేగంగా కదిలే గ్రహాలు ఓర్పు మరియు కఠోర శ్రమ అవసరమయ్యే సవాళ్లను సూచిస్తున్నాయి. ఉద్యోగం లేదా ప్రదేశం మారే అవకాశం ఉంది. నెల రెండవ భాగం విద్యార్థులకు మరియు సృజనాత్మక వృత్తి నిపుణులకు మంచి ఏకాగ్రతను తెస్తుంది.




మొత్తం మీద ఈ నెల మీకు మంచి ఫలితాలు ఉంటాయి. మీ వృత్తి జీవితంలో మార్పు మరియు గుర్తింపు కోసం అవకాశాలతో సానుకూల పరిణామాలు కనిపిస్తాయి. కుటుంబ జీవితం అద్భుతంగా ఉంటుంది, అయితే ఆర్థిక విషయాలలో జాగ్రత్తగా నిర్వహణ అవసరం. నెల మధ్యలో గ్రహాల దృష్టి మీ గృహ వాతావరణంపైకి మారుతుంది, ఇది మీ ఇంటి జీవితంలో అవకాశాలు మరియు బాధ్యతలు రెండింటినీ తెస్తుంది.




ఈ నెల మీకు మంచి ఫలితాలు ఉంటాయి. గ్రహ సంచారాలు మీ ధైర్యం, సంభాషణ మరియు ఆర్థిక స్థితిని మెరుగుపరచడానికి అనుకూలంగా ఉన్నాయి. మీ స్వంత ప్రయత్నాల ద్వారా మీరు విజయం సాధిస్తారు మరియు మీ చుట్టూ ఉన్నవారి నుండి మద్దతు పొందుతారు. ఇది వృత్తిపరంగా మరియు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఒక మంచి నెల, అలాగే కుటుంబ పరంగా కూడా శుభవార్తలు ఉంటాయి.




ఈ నెల మీకు మిశ్రమ ఫలితాలు లభిస్తాయి. శుభగ్రహమైన గురుడు మీ ఆదాయానికి బలమైన మద్దతును అందిస్తుండగా, శని, రాహువు మరియు కేతువుల సవాలుతో కూడిన సంచారాలు మీ వృత్తి, సంబంధాలు మరియు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచిస్తున్నాయి. ఈ నెలను అధిగమించడానికి మీ అహాన్ని నిర్వహించడం, ఆలోచనాత్మకంగా మాట్లాడటం మరియు ఓపికగా ఉండటం చాలా ముఖ్యం.




ఈ నెల మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. మీ రాశ్యాధిపతి అయిన బుధుడు తన ఉచ్ఛ స్థితిలో మీ రాశిలోకి రావడం వలన మేధోపరమైన చురుకుదనం మరియు వ్యక్తిగత ఏకాగ్రత పెరుగుతుంది. అయితే, దీనికి ప్రతిగా పెరిగిన పనిభారం మరియు భాగస్వామ్యాలలో ఒత్తిడి ఉంటుంది. ఆర్థిక విషయాలను జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉంటుంది, కానీ కుటుంబ జీవితం చాలావరకు సానుకూలంగా ఉంటుంది.

# రాశి ఫలాలు





## ఈ నెల మీ అదృష్టం....




ఈ నెల మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. నెల మొదటి భాగం మంచి సంబంధాలను మరియు లాభాలను వాగ్దానం చేస్తుంది, అయితే రెండవ భాగంలో వృత్తిపరమైన సవాళ్లను మరియు వ్యక్తిగత స్వభావాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. ఆర్థికంగా, ఈ నెల బలంగా ఉంది మరియు కుటుంబ జీవితం సహాయకరంగా ఉంటుంది. మీ శక్తి స్థాయిలు ఎక్కువగా ఉంటాయి, కానీ వాటిని నిర్మాణాత్మకంగా ఉపయోగించాలి.




ఈ నెల మంచి ఫలితాలను ఇస్తుంది. నెల రెండవ భాగంలో గ్రహాల దృష్టి మీ వృత్తి వైపు బలంగా మారుతుంది, ఇది విజయం మరియు గుర్తింపును వాగ్దానం చేస్తుంది. మీ ఆదాయ ప్రవాహం బలంగా ఉంటుంది, అయినప్పటికీ మీ ఇల్లు లేదా ఆస్తికి సంబంధించిన ఖర్చులు ఉండే అవకాశం ఉంది. కుటుంబ జీవితం సహాయకరంగా ఉంటుంది మరియు గురుని శుభ ప్రభావంతో మీ సంబంధాలు వృద్ధి చెందుతాయి.




. ఈ నెల మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. గ్రహ సంచారాలు, ముఖ్యంగా మీ వృత్తి మరియు ఆర్థిక విషయాలలో సవాళ్లతో కూడిన కాలాన్ని సూచిస్తున్నాయి, దీనికి ఓపిక మరియు జాగ్రత్తగా ప్రణాళిక అవసరం. అయితే, మీ జీవిత భాగస్వామి నుండి మద్దతు మరియు విద్యార్థులకు అనుకూలమైన గురు సంచారం కొన్ని నిర్దిష్ట రంగాలలో ఉపశమనం మరియు వృద్ధికి అవకాశాలను అందిస్తాయి.




ఈ నెల మీకు అద్భుతమైన సమయం ఉంటుంది. గ్రహ సంచారాలు, ముఖ్యంగా మీ వృత్తి మరియు ఆర్థిక విషయాలలో చాలా అనుకూలంగా ఉన్నాయి. మీ 10వ మరియు 11వ ఇళ్లలోకి శక్తివంతమైన సంచారాలు గుర్తింపు, పదోన్నతి మరియు గణనీయమైన లాభాలను వాగ్దానం చేస్తున్నాయి. ఇది మీ జీవితంలోని చాలా రంగాలలో అభివృద్ధి మరియు విజయం సాధించే కాలం.




ఈ నెల మీకు కొంత సాధారణ సమయం ఉంటుంది. నెల మొదటి భాగంలో, ముఖ్యంగా పనిలో ఓపిక అవసరం. రెండవ భాగం ఒక ముఖ్యమైన మార్పును తెస్తుంది, కుజుడు మీ వృత్తి గృహాన్ని ఉత్తేజపరుస్తాడు మరియు ఇతర గ్రహాలు మీ అదృష్టాన్ని పెంచుతాయి. ఆర్థిక విషయాలకు జాగ్రత్తగా నిర్వహణ అవసరం కాగా, కుటుంబ జీవితం బలానికి మూలంగా ఉంటుంది.




ఈ నెల మీకు మిశ్రమ ఫలితాలు ఉంటాయి. కుటుంబ జీవితం మరియు ఆర్థిక విషయాలు సానుకూలంగా కనిపిస్తున్నప్పటికీ, 'జన్మ శని' (మీ రాశిలో శని) యొక్క కొనసాగుతున్న ప్రభావం మరియు మీ వృత్తి మరియు ఆరోగ్య రంగాలలో సవాలుతో కూడిన సంచారాలు జాగ్రత్త మరియు ఓపికను కోరుతున్నాయి. నెల రెండవ భాగం భాగస్వామ్యాలకు చాలా క్లిష్టమైనది మరియు జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com


**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.


**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక
రూ.200 విలువచేసే పుస్తకాలను
ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది
నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే
చెయ్యండి
7 8 9 3 1 1 1 9 8 5
చందా కట్టిన వారికి ప్రతి నెల
flip బుక్ పాస్ వర్డ్ తో
పంపబడును

